సంపుటిము - VI
నెం: 6

24 జూలై, 1998;
శుక్రవారము,
(శక సం: 1920,
శ్రావణం - 2)

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాపములు

## అధికార నివేదిక

### విషయ సూచిక

పేజి·నెం:


1· సభా కార్యక్రమము: .. 427
వాయిదా తీర్మానముల అనుమతి గురించి·

2· ప్రశ్నలు - వాగ్రూప సమాధానములు· .. 437

3· జీరో అవర్· .. 462

4· అర్జీల సమర్పణ· .. 474

5· సభా సమక్షములో ఉంచిన పత్రము· .. 477

6· అనుసూచిత వర్ణముల సంక్షేమ సమితి .. 477
మూడవ నివేదిక సమర్పణ·

7· ప్రకటన:

బిల్లులకు సవరణలను ప్రతిపాదించుట గురించి· .. 477

8· ప్రభుత్వ బిల్లు: .. 478
1998, ఆంధ్రప్రదేశ్ అబ్కారీ (సవరణ) బిల్లు·
(ప్రవేశపెట్టబడినది)


(తరువాయి నాలుగవ కవరులో

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ముద్రణాలయ కమీషనర్‌గారిచే శాసనసభ
ముద్రణాలయము, హైదరాబాదునందు ముద్రించబడినది,
1999·

## ఆంధ్రప్రదేశ్ శాసనసభ

## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | : | శ్రీ యనమల రామకృష్ణుడు |
| ఉప సభాపతి | : | శ్రీ ఎన్. మహమ్మద్ ఫరూక్ |
| అధ్యక్షుల పేర్ల పట్టిక | : | శ్రీ పి. చంద్రశేఖర్ |
| | | శ్రీమతి కె. ప్రతిభాభారతి |
| | | డా॥ అబ్దుల్ రెహమాన్, ఎస్. |
| | | శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్ |
| | | శ్రీ డి. రాజగోపాల్ |
| ప్రత్యేక కార్యదర్శి | : | శ్రీ సి. వెంకటేశన్ |
| కార్యదర్శి | : | శ్రీ ఎస్.డి. కమలాకర్ |
| సంయుక్త కార్యదర్శులు | : | శ్రీ బి.వి. శర్మ |
| | | శ్రీ కె. తుల్జానందసింగ్ |
| ఉపకార్యదర్శులు | : | శ్రీమతి టి. అంజన్‌బాయి |
| | | శ్రీ టి.వి. సత్యనారాయణ |
| | | శ్రీ కె.వి. డేవిడ్ జ్ఞానకన్ |
| | | శ్రీ ఆర్. భాస్కరన్ |
| | | శ్రీ లైకూర్ రెహమాన్ అన్సారి |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీ ఆర్. అంజయ్య |
| | | శ్రీ సయ్యద్ అహమద్ |
| | | శ్రీ ఎస్.వి. రామిరెడ్డి |
| | | శ్రీమతి వి. జయకుమారి |
| | | శ్రీమతి ఇందిరాగాంధి |
| | | శ్రీ పి. కాశిరాజు |
| | | శ్రీ కె. హరినారాయణరావు |
| | | శ్రీ పి. వెంకటరామారావు |
| | | శ్రీ ఎమ్.ఎ. సిద్దిఖీ |
| | | శ్రీ ఎస్.ఆర్.సి. నర్సరాజు |
| | | శ్రీ బి. పద్మారెడ్డి |
| | | శ్రీ మహమ్మద్ దావూద్ అలీ |
| చీఫ్ రిపోర్టర్ | : | శ్రీ ఎస్. రాజ సదారామ్ |

## ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు

## అధికార నివేదిక

## (పదునాల్గవ సమావేశము : ఆరవ రోజు)

---

శుక్రవారము, జూలై 24, 1998·

---

(సభ ఉదయం 9·00 గంటలకు సమావేశమైనది)

(గౌరవ సభాపతి అధ్యక్ష స్థానములో వున్నారు)

### సభా కార్యక్రమము

### వాయిదా తీర్మానముల అనుమతి గురించి

మిస్టర్ స్పీకర్:- క్వశ్చన్ నంబర్ ·····

శ్రీ పి· జనార్ధన్‌రెడ్డి (ఖైరతాబాద్):- సార్, నిత్యావసర వస్తువుల ధరలు రోజు రోజుకి పెరిగిపోతున్నాయి·····

శ్రీ పువ్వాడ నాగేశ్వరరావు (ఖమ్మం):- సార్, ఎరువులు దొరకడం లేదు· ఎక్కడ చూసినా నకిలీ ఎరువులు, కల్తీ విత్తనాలు, రైతులు చాల ఇబ్బందిపడుతున్నారు ····

(కాంగ్రెస్, సి·పి·ఐ·, సి·పి·ఐ·(ఎం) సభ్యులు తమ తమ స్థానాల వద్ద నిలబడి ఉన్నారు)

Mr. Speaker:- Let me read out the Adjournment Motions first. I have received three notices for Adjournment Motions. First one is from Smt. N. Laxmi Parvathi, Sri H. Appaiah Dora and TSL Naicker with regard to the Day to day increase in prices of all essential commodities resulting in hardship to millions of poor people has been Disallowed. They can come in another form.

The Second notice was given by Sri P. Nageswara Rao, Sri Ch. Rajeswara Rao, Sri Vanka Satyanarayana, Sri M. Anjaneyulu, Sri Ch. Vittal Reddy, Sri K. Subba Raju, Sri K. Ramakrishna, Sri D. Chinna Mallaiah, Sri M.B. Chowhan, Sri U. Narayana Rao, Sri G.M.N.V. Prasad, Sri V. Abbaiah, Sri G. Demudu, Sri G. Yadagiri Reddy, Sri G. Mallesh, Sri P. Saraiah and



J.No. 212-1

Sri B. Pullaiah, with regard to the sale of spurious Seeds and Fertilisers by the traders deceiving innocent farmers during the onset of Khariff Season in several districts of Andhra Pradesh has been Disallowed. Any way, Short Discussion is there and they can raise their view points at that time.

Third notice for Adjournment Motion was given by Sri P. Janardhana Reddy, Sri M. Kodanda Reddy, Sri Gade Venkata Reddy, Sri Kanna Laxminarayana, Sri J.C. Diwakar Reddy, Sri D.L. Ravindra Reddy, Sri D.S. Redya Naik, Sri K.R. Suresh Reddy, Sri D. Nagender, Sri E. Pratap Reddy, Sri T. Jeevan Reddy, Sri N. Varadarajulu Reddy, Sri Sompalli Sambaiah, Sri Y.S. Vivekananda Reddy, Sri M. Sikhamani, Sri Gudibanda Venkata Reddy, Sri N. Venkata Rama Raju, Sri R. Damodar Reddy, Sri G. Muddukrishnama Naidu, Sri M. Narasimhulu, Sri Kotha Kota Prakash Reddy, Sri K. Rambhupal Reddy, Sri M. Sashidhar Reddy, Smt. K. Jyothi Devi and M. Narayan Reddy with regard to "Failure of the Government in controlling the day-to-day increase of prices of essential commodities causing great hardship to the lower class and middle class people in the State", has been Disallowed. They can raise the issue in another form.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- ఉల్లిగడ్డల ధరలు రోజు రోజుకి పెరిగిపోతున్నాయి.

Mr. Speaker:- You can speak about the same in the Agricultural Policy Discussion.

శ్రీ ఇ. ప్రతాపరెడ్డి (ఆత్మకూరు):- సభలో చర్చకు ఎప్పుడు వస్తుంది?

Mr. Speaker:- It was posted in today's agenda. You can have a Short Discussion on the topic.

(Interruptions)

Let us not waste the time of the House. If you want to raise the issue, you can come in another form. Today we have to

complete the Short Discussion on Agricultural Policy. Please co-operate with the Chair.

(Interruptions)

శ్రీ జె.సి. దివాకరరెడ్డి (తాడిపత్రి):- హౌజ్‌ను ఒక వీక్ ఎక్స్‌టెండ్ చేయండి...

Mr. Speaker:- No, that will not be done. This Session will only be upto 28th of this month. No extension will be there.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- ఉల్లిగడ్డల ధరలు రోజు రోజుకి పెరిగిపోతున్నాయి. నిత్యావసర వస్తువుల ధరలు పెరిగిపోతున్నాయి....

Mr. Speaker:- If you want to raise, you can do so in Zero Hour. There is no need to disturb the Question Hour. Everybody wants to raise his point of view without observing the time of the House. Zero Hour provision is there. You can very well utilise that opportunity.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- సార్, ఎక్కడ ఉంది టైమ్?

Mr. Speaker:- That I cannot help. I have to observe the time. Everyday nearly 10 to 15 minutes were being wasted during Question Hour with regard to Adjournment Motions. This is not a good practice.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- టమేటోలు కిలో 11 రూ.లు ఉంటే, ఈ రోజు 24 రూ.లు అమ్ముతున్నారు ....

Mr. Speaker:- Every day nearly 15 minutes are being wasted in Question Hour. This is not a good practice. Due to the same reason, yesterday all questions were not answered. If this is the case, I have to reconsider my stand. I have to discuss with the Floor Leaders on this issue. You can raise your view point at the time of Zero Hour. Why can't you utilise that provision?

(Interruptions)

I had already told you that I will not allow to raise the topic in the Question Hour.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- సార్, ఇది ఇంపార్టెంట్. నిత్యావసర వస్తువుల ధరలు...

Mr. Speaker:- I am sorry. Your issue is not the only issue before the House. There are also other important issues to be discussed. Please co-operate with the Chair and save the time of the House.

శ్రీ టి. జీవన్‌రెడ్డి (జగిత్యాల):- సార్, ఈ ఇష్యూ ఇంపార్టెంట్ ఇష్యూ ....

Mr. Speaker:- There are also many other important issues pending before the House. They have also to be discussed. Every day we are losing 10 to 15 minutes of the Question Hour time. If this is the case, there is no meaning in posting the questions in the agenda.

(కాంగ్రెస్ సభ్యులు అలాగే తమ తమ స్థానాల వద్ద నిలబడి ఉన్నారు)

There are other means through which you can raise the issue. Utilise the Zero Hour provision. Please resume your seats.

శ్రీ టి. జీవన్‌రెడ్డి:- సామాన్య ప్రజల యొక్క సమస్యల్ని సభలో లేవనెత్తడం పద్ధతి కాదా?

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- ముఖ్యమంత్రి ఒక కమిటీని ఏర్పాటు చేశామన్నారు. ఆ కమిటీ ఏమి చేస్తున్నది? ....

Mr. Speaker:- Jeevan Reddy garu, why do you unnecessarily waste the time of the House. Everyday this became a practice. If this is the case, I have to do something.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- వారు ఏమన్నారు? సెంట్రల్ గవర్నమెంట్‌తో సంప్రదిస్తామన్నారు.

Mr. Speaker:- I already told you that I will not permit you to raise the issue. Then why do you waste time?

శ్రీ ఇ. ప్రతాపరెడ్డి:- ఇంత ఇంపార్టెంట్ ఇష్యూని సభకు పట్టుకొని వస్తే మీరు కాదంటారేమిటి అధ్యక్షా?

శ్రీ టి. జీవన్‌రెడ్డి:- సార్, సమస్య యొక్క ప్రాధాన్యతను దృష్టిలో పెట్టుకోండి.

**Mr. Speaker:-** I am sorry. I cannot help. If this is the case, I have to reconsider the existing practice with regard to Adjournment Motions.

శ్రీ టి. జీవన్‌రెడ్డి:- ప్రభుత్వాన్ని స్టేట్‌మెంట్ ఇవ్వమని చెప్పండి.

**Mr. Speaker:-** How can I compel like that. It is Government's lookout whether to give or not to give a statement. If this is the case, I have to discuss with all the Floor Leaders with regard to Adjournment Motions in Question Hour.

(కాంగ్రెస్ సభ్యులు తమ తమ స్థానాల వద్ద నిలబడి ఉన్నారు)

శ్రీ ఎం. కోదండరెడ్డి (ముషీరాబాద్):- జీరో అవర్ తరువాత స్టేట్‌మెంట్ ఇవ్వమనండి.

**Mr. Speaker:-** I have given permission for discussion on Agricultural Policy. Moreover, if you want to raise, you can do so in the Zero Hour.

శ్రీ టి. జీవన్‌రెడ్డి:- నిత్యావసర వస్తువుల ధరల పెరుగుదల గురించి మాట్లాడకపోతే ఎట్లా?

శ్రీ ఇ. ప్రతాపరెడ్డి:- సామాన్య ప్రజలు బ్రతకలేకపోతున్నారు.

**Mr. Speaker:-** I am sorry. This is not correct. You have to raise these things only after Question Hour. You are not supposed to deviate from the topic. For one day it is alright but you are daily wasting 10 to 15 minutes of the Question Hour time.

శ్రీ టి. జీవన్‌రెడ్డి:- క్వశ్చన్ అవర్ వాయిదా వేయండి అధ్యక్షా ....

Mr. Speaker:- Then why do we post questions? No, I will not allow you to raise anything in Question Hour. You can do so only in the Zero Hour. Sri Kodanda Reddy garu, If this is the case, I cannot help. You please control your Members.

శ్రీ టి. జీవన్‌రెడ్డి:- ప్రభుత్వానికి స్పందన లేదు. స్టేట్‌మెంట్‌ను ఇవ్వమనండి.

Mr. Speaker:- You can raise all these points in Zero Hour.

శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్ (డోర్నకల్):- సార్, ఉల్లిగడ్డల ధర 15 రూ.లు అయింది. సామాన్య మానవుడు ఎట్లా బ్రతుకుతాడు?

Mr. Speaker:- You can discuss the same in the Zero Hour. For one day I can understand. But every day it is happening. Then why do you force for questions? Straightaway we can go to Adjournment Motions. What is the use of Zero Hour, if you are not in a position to utilise the same? I think I have to discuss with all the Floor Leaders with regard to Adjournment Motions.

శ్రీ ఎం. కోదండరెడ్డి:- మాకు జీరో అవర్‌లో అవకాశం ఇవ్వండి.

Mr. Speaker:- Yes, in Zero Hour you can raise the issue. Zero Hour is actually meant for that.

9.10 ఉ. శ్రీ ఎం. కోదండరెడ్డి:- మాకు స్పెషల్ మెన్షన్ కావాలి.

Mr. Speaker:- No, I have removed Special Mention. There is no Special Mention.

శ్రీ ఇ. ప్రతాపరెడ్డి:- 50 సంవత్సరాల్లో ఎప్పుడూ ఇట్లా లేదు. మీ ప్రభుత్వం లోనే ఇలా ధరలు పెరిగిపోతున్నాయి.

మిస్టర్ స్పీకర్:- క్వశ్చన్ నంబర్ 7467 ... మినిస్టర్ ఫర్ సోషల్ వెల్ఫేర్....

శ్రీ టి. జీవన్‌రెడ్డి:- సార్, సమస్య యొక్క ప్రాధాన్యతను దృష్టిలో పెట్టుకోండి. ఇది అందరికీ సంబంధించినది. ముఖ్యంగా సామాన్య ప్రజలకు సంబంధించినది.

Mr. Speaker:- So, you can raise the same in Zero Hour. Zero Hour is there to mention such type of things.

శ్రీ పాటూరు రామయ్య (నిడుమోలు):- మినిస్టర్‌గారిని స్టేట్‌మెంట్ ఇవ్వమనండి. నిత్యావసర వస్తువుల ధరలు పెరిగిపోతున్నాయి ...

Mr. Speaker:- I do not compel the Government on this. It is for them to give or not to give answer. But you can raise the same in Zero Hour. I am assuring you that the Government will answer to your point.

శ్రీ పాటూరు రామయ్య:- చర్చించమనికాదు, స్టేట్‌మెంట్ ఇప్పించండి.

Mr. Speaker:- Yes, you first rise the issue in the Zero Hour.

శ్రీ పాటూరు రామయ్య:- స్టేట్‌మెంట్ ఇప్పించండి.

Mr. Speaker:- I am sorry. I am asking you; why then the Zero Hour. If that is the case, there is no need to fix the agenda and post the questions? Straightaway we can take up the Adjournment Motions. జీరో అవర్‌లోనే ఇటువంటి విషయాలు చర్చించాలి. అందుకే జీరో అవర్ ఉంది.

శ్రీ టి. జీవన్‌రెడ్డి:- నియోజకవర్గాల్లో ప్రజలు తిరగబడుతున్నారు ...

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- సార్, స్టేట్‌మెంట్ ఇవ్వమనండి.

Mr. Speaker:- Why do you insist on that. Please co-operate with the Chair.

శ్రీ టి. జీవన్‌రెడ్డి:- అధ్యక్షా, మేము సభకు సహకరిస్తాం. సహకరిస్తాం కాబట్టే స్టేట్‌మెంట్ ఇవ్వమని చెపుతున్నాను...

Mr. Speaker:- Zero Hour is meant for such things. You can raise this particular issue in the Zero Hour. I will certainly ask the Government to answer your point.

శ్రీ ఎం.ఎ. గఫూర్ (కర్నూల్):- సార్, క్వశ్చన్ అవర్ తరువాత స్టేట్‌మెంట్ ఇవ్వమనండి.

Mr. Speaker:- I am sorry, I do not ask for that. It is left to the Government. You raise the issue in Zero Hour and ask the Government for a written statement. How can it be done?

(కాంగ్రెస్ పార్టీ సభ్యులు నిలబడే ఉన్నారు)

You do not want to discuss Agricultural Policy. You do not discuss anything but want to stall the proceedings of the House.

శ్రీ టి. జీవన్‌రెడ్డి:- సార్, అత్యంత ప్రాధాన్యత కలది. నాట్ ఇన్ జీరో అవర్...

Mr. Speaker:- That is why I am asking you to raise the issue in Zero Hour. I am assuring you that the Government will answer to your point.

శ్రీ టి. జీవన్‌రెడ్డి:- సార్, మీరు మీ నియోజకవర్గానికి వెళ్ళారా?

Mr. Speaker:- Rajeswara Rao garu, this is not the way to raise any issue. I request all the Floor Leaders to co-operate with the Chair. If this is the thing, I will not run the House.

Sri Ch. Rejeshwara Rao:- Sir, suo-mottu the Government can come with such a statement. They have to respond.

Mr. Speaker:- Yes, it is for the Government to respond?

శ్రీ టి. జీవన్‌రెడ్డి:- ప్రభుత్వం తీసుకొంటున్న చర్యలేమిటో చెప్పమనండి.

శ్రీ ఎం. కోదండరెడ్డి:- ప్రభుత్వం యొక్క పాలసీ ఏమిటో చెప్పమనండి.

(శ్రీ పి. చంద్రశేఖర్‌రెడ్డి నుండి అంతరాయం)

శ్రీ టి. జీవన్‌రెడ్డి:- సామాన్య మానవుడు జీవించలేకపోతున్నాడు చంద్రశేఖర్ రెడ్డిగారూ, ఒక స్టేట్‌మెంట్ ఇప్పించండి.

Mr. Speaker:- How can you demand like that, I do not understand? You cannot compel the Government. You can compel any one. I am sorry, this is not correct. You are all senior Members. You should know this. Sharply by 10.00 a.m. I will close the Question Hour.

శ్రీ ఎం. కోదండరెడ్డి:- గవర్నమెంట్‌ను సూ-మోటోగా స్టేట్‌మెంట్ ఇవ్వమనండి

Mr. Speaker:- If this is the case, why should we proceed with Question Hour? Then I will remove everything. Zero Hour is there to raise these things.

(Interruptions)

I am sorry. I am not allowing anything. Zero Hour is there to raise such things. But I do not allow any discussion at this stage.

శ్రీ టి. జీవన్‌రెడ్డి:- మీరు దయచేసి అడగండి. whether they are prepared to give a statement or not?

Mr. Speaker:- I cannot compel anyone. I am sorry. Please resume your seat.

శ్రీ ఎం. కోదండరెడ్డి:- సార్, జీరో అవర్‌లో రెయిజ్ చేస్తాం ....

Mr. Speaker:- That is what I am asking you to do. I will close the Question Hour by 10.00 a.m. sharp. I will also take a decision that hereafter I will not give even a single supplementary. I am very sorry.

శ్రీ టి. జీవన్‌రెడ్డి:- సార్, ప్రభుత్వానికి ఇంత మొండిపట్టుదల పనికిరాదండి...

శ్రీ డి. నాగేందర్ (ఆసిఫ్‌నగర్):- సార్, ఫైనాన్స్‌మినిస్టర్‌గారితో స్టేట్‌మెంట్ ఇప్పించండి హౌస్ .....

Mr. Speaker:- No, I will not allow anything. This is too much. You please resume your seat.

శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్:- ఉల్లిగడ్డల రేట్లు ఆకాశాన్ని అంటుతున్నాయి....

Mr. Speaker:- We got lot of unfinished agenda. In BAC it was decided to hold Short Discussions on eight topics. I am sorry to tell that we have made very little progress in this direction.

శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్:- ధరలు పెరిగిపోతూ ఉంటే, ప్రభుత్వం చూస్తూ కూర్చొన్నది. బియ్యం రేట్లు 50 శాతం వరకు పెరిగాయి. ప్రభుత్వ స్పందన మాకు కావాలి.

శ్రీ ఎం. కోదండరెడ్డి:- సార్, స్టేట్‌మెంట్ ఇప్పించమనండి...

Mr. Speaker:- I will send a message to the Minister and it is left to him whether to give or not to give a statement.

శ్రీ డి. నాగేందర్:- సార్, అగ్రికల్చర్ మినిస్టర్‌తో స్టేట్‌మెంట్ ఇప్పించండి....

Mr. Speaker:- I do not allow anything. I already made my stand very clear. During Question Hour at any cost I will not allow anything. Hereafter, I do not want to give even a single supplementary.

శ్రీ టి. జీవన్‌రెడ్డి:- సార్, సమస్య యొక్క ప్రాధాన్యతను దృష్టిలో పెట్టుకోండి.

Mr. Speaker:- Why do you have zero hour? Let me know. You do not have sense of time. I am sorry, I do not allow anything.

శ్రీ టి. జీవన్‌రెడ్డి:- మేము వేస్టు చేయడం లేదు. మేము ఎప్పుడు చేయలేదు. కాని ప్రభుత్వమే స్పదించడం లేదు.

శ్రీ జె.సి. దివాకరరెడ్డి:- సార్, ఒక అవకాశం ఇవ్వండి ....

Mr. Speaker:- I do not allow any thing. If you want to stall the proceedings I cannot help. Do whatever you want.

శ్రీ టి. జీవన్‌రెడ్డి:- స్టేట్‌మెంట్ ఇవ్వమనండి. ప్రభుత్వాన్ని స్పందించమనండి.

Mr. Speaker:- You are a party to fixing up the agenda but you are not following. Why do you stall the question hour

15-20 minutes every day? I can wait upto 10'0 clock. After that I do not allow anything.

(Interruptions)

I do not allow anything during question hour. I will pass on the message to the Government so that they will respond to it later. Yesterday also you have asked it and I have passed it to the Government and Government gave reply. Everyday you are losing 20 minutes in question hour. You should have coordination.

(Members belonging to Congress Party resumed their seats)

ప్రశ్నలు - వాగ్రూప సమాధానములు·

Mr. Speaker:- Question No. (6033) is postponed at the request of the Member.

Sri T. Jeevan Reddy:- Don't postpone this question, Sir.

Mr. Speaker:- It is not your question. Several times I had postponed the question at your request also. It has been requested by the Member to postpone the question. Why do you make noise?

9·20 ఉ· 62- బలహీనవర్గాల గృహనిర్మాణ పథకం క్రింద భూమి సేకరణ

*7467-సర్వశ్రీ కన్నా లక్ష్మీనారాయణ (పెదకూరపాడు), పి· జనార్ధన్‌రెడ్డి, గాదె వెంకటరెడ్డి (పర్చూర్), జె·సి· దివాకరరెడ్డి, ఎం· కోదండరెడ్డి, డి·ఎల్· రవీంద్రారెడ్డి (మైదుకూర్), కె· రాంభూపాల్‌రెడ్డి (పాణ్యం):-సాంఘిక సంక్షేమ శాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) విశాఖపట్టణం జిల్లాలోని అనకాపల్లికి చాలా సమీపాన వున్న ఒక గ్రామంలో బలహీనవర్గాల గృహనిర్మాణ పథకం క్రింద ఇళ్ళను నిర్మించుటకై భూమిని సేకరించిన విషయం వాస్తవమేనా;

(అ) అధికారుల కుమ్మక్కుతో ఎకరా ఒక్కింటికి రూ. 50,000/- ఖరీదు చేసే భూమిని ఎకరా ఒక్కింటికి 3 లక్షల రూపాయల విపరీతమైన రేటుకు పైన చెప్పిన గ్రామంలో ఇటీవల సేకరించిన విషయం వాస్తవమేనా;

(ఇ) ఇందుకు సంబంధించి ఏదైనా ఎ.సి.బి. విచారణను జరిపించారా;

(ఈ) అయినచో, ఈ విషయంలో తీసుకున్న చర్యఏమి?

సాంఘిక సంక్షేమ శాఖామంత్రి (శ్రీ కడియం శ్రీహరి):- (అ) అవునండి.

(అ) పిసినికాడ గ్రామంలో సేకరించిన 19.87 ఎకరాల భూమికి, ఎకరా ఒక్కింటికి రూ. 11,500/-ల రేటును భూసేకరణ అధికారి నిర్ణయించారు. 27-4-1991 తేదీనాటి ఓ.పి.నెం. 21/87లో ఇచ్చిన సివిలు కోర్టు డిక్రీ, తీర్పు ద్వారా అనకాపల్లి సబ్-కోర్టు ఈ భూమి ధరను ఎకరాకు రూ. 11,500/-ల నుండి రూ. 55,000/- లకు పెంచింది. భూ యజమానులు పెట్టుకొన్న అపీలు మీద హైకోర్టు ఆ భూముల మార్కెటు విలువను రూ.55,000/-ల నుండి రూ. 96,000/- లకు మరింత పెంచింది. ఈ తీర్పుపై భూసేకరణ అధికారి సుప్రీం కోర్టులో స్పెషల్ లీవ్ పిటీషన్‌ను దాఖలు చేశారు. ఈ అప్పీలు విచారణ సుప్రీం కోర్టులో ఇంకా పెండింగులో వుంది.

(ఇ) అవునండి.

(ఈ) దరిమిలా ప్రభుత్వం ఈ విషయంలో విచారణకోసం 22-11-1997 తేదీనాటి రెవిన్యూ (ఎల్.ఎ) శాఖ ఎం.ఎస్.నెం.982 జి.ఓ. ద్వారా ఉత్తరువు చేసింది. విచారణ కమీషనరుగా నియమితులైన శ్రీ జస్టిస్ బి.కె. సోమశేఖర ప్రస్తుతం ఈ విషయంలో విచారణ నిర్వహిస్తున్నారు.

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ:- అధ్యక్షా, ఇది మరొక ఏలేరు స్కామ్ లాంటిది. మంత్రిగారు సమాధానం చెబుతూ మొదట రూ. 11,500 ఎలాట్ చేశారని అన్నారు. దాని మీద అనకాపల్లి సబ్ కోర్టు రూ. 11,500 నుండి రూ. 55,000 లకు పెంచింది అన్నారు. తరువాత హైకోర్టు రూ. 55,000 ల నుండి రూ. 96,000 లకు పెంచిందని చెప్పారు. సుప్రీం కోర్టులో లీవ్ పిటీషన్ పెండింగ్‌లో వుండగా ఏ రేటు మీద ఎమౌంట్ డ్రా చేశారు? ల్యాండ్ ఓనర్సుకు డ్రా చేశారా, లేదా? చేస్తే ఏ రేటు మీద ఎమౌంట్ డ్రా చేశారు? దీని మీద ఎ.సి.బి. విచారణ నడిచిందా అంటే ఔను అన్నారు. ఏ పరిస్థితులలో దానిని ఎ.సి.బి. విచారణకు ఆర్డర్ చేయవలసి వచ్చింది? మూడవ ప్రశ్నకు సంబంధించి శ్రీ జస్టిస్ బి.కె. సోమశేఖర్‌గారికి కేసు రిఫర్ చేశామని అన్నారు. ఎప్పుడు ఈ కేసును రిఫర్ చేశారు? ఎందుకంటే ఏలేరు స్కామ్ గురించి చేసినప్పుడు పిసినికాడగ్రామం భూముల విషయం కూడా చర్చకు వచ్చింది. అప్పుడు టర్మ్స్ ఆఫ్ రిఫరెన్స్‌లో ఈ సబ్జెక్టు రెఫర్ చేయలేదని అన్నారు. దీనిని ఎప్పుడు జస్టిస్ బి.కె. సోమశేఖర్‌గారికి రిఫర్ చేశారు?

శ్రీ కడియం శ్రీహరి:- అధ్యక్షా, ఈ సబ్జెక్టు ఇంతకుముందే అసెంబ్లీలో చర్చకు వచ్చింది. అసెంబ్లీలో చర్చకు వచ్చిన సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం సోషల్ వెల్ఫేర్ డిపార్ట్‌మెంట్ ప్రిన్సిపల్ సెక్రటరీగారిని విచారణ అధికారిగా అక్కడకు పంపించడం జరిగింది. వారి రిపోర్టును ఆధారం చేసుకొని ఈ కేసును మొత్తంగా జ్యుడీషియల్ ఎంక్వయిరీకి యివ్వడం జరిగింది. 1997వ సంవత్సరం నవంబరు 22వ తేదీన జస్టిస్ సోమశేఖర్, సిట్టింగ్ జడ్జిని విచారణ అధికారిగా నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. వారు నోటిఫికేషన్‌ను ఇష్యూ చేశారు. ప్రస్తుతం వారు ఈ ఇష్యూ మీద హైకోర్టులో సిటింగ్స్ కూడా కండక్టు చేస్తున్నారు. ఎవ్వరయినా వారికి సమాచారం అందించదలచు కున్నట్లయితే అందించడానికి అవకాశం కూడా వున్నది. ఎవరికి ఎలాంటి అభ్యంతరాలు వున్నా, ఎవరి దగ్గర ఎలాంటి సమాచారం వున్నా వారికి అందజేసి ఈ కేసుకు మరింత బలం చేకూర్చవలసిందిగా నేను కోరుతున్నాను.

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ:- ల్యాండ్ ఓనర్స్‌కు ఎంత ఎమౌంట్ డ్రా చేశారు?

శ్రీ కడియం శ్రీహరి:- ల్యాండ్ ఓనర్స్ కాదు సర్. అప్పటి సబ్ కోర్టు జడ్జి ఆదేశాల మేరకు మొత్తం రూ. 94,14,030 లు కోర్టు ముందు డిపాజిట్ చేయడం జరిగింది.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- అధ్యక్షా, పిసినికాడ గ్రామంలో 19 ఎకరాల 87 కుంటల భూమిని సేకరించడం జరిగింది. మొట్టమొదట రూ. 11,500 ల రేటును భూసేకరణ అధికారి నిర్ణయించారు. దాని తరువాత సబ్‌కోర్టు రూ. 11,500ల నుండి రూ. 55,000లు అన్నది. తరువాత హైకోర్టు రూ. 96,000 లు అన్నది. హైకోర్టు ఆర్డరు ఇచ్చిన తరువాత సుప్రీం కోర్టుకు వెళ్లి స్పెషల్ లీవు పిటీషన్ వేసినందున ఎమౌంట్ పే చేయకూడ దనే ఆర్డరు వున్నది. ఆ ఆర్డరు వున్న తరువాత రూ. 94,000 లు ఎలాట్ చేయడం జరిగింది. సుప్రీంకోర్టు ఆర్డరు ప్రకారం ఎమౌంట్ పే చేయవద్దని స్టే ఇచ్చిన తరువాత ఏ విధంగా పే చేశారు? పే చేసిన అధికారిపైన ఏమి చర్య తీసుకున్నారు? ఏలేరు స్కాము విషయంలో జ్యుడీషియల్ విచారణకు ఒప్పుకోవడం జరిగింది. ఏలేరు స్కాముకు సంబంధించి కానీ, ఈ పిసినికాడ గ్రామ భూములకు సంబంధించి కానీ చిన్న, చిన్న అధికారులు ఆర్.డి.ఒ.లు మరియు క్లర్కులు వాళ్లను సస్పెండ్ చేశారు. సెక్రటేరియట్ లెవల్‌లో ఇవన్నీ పే చేసిన పై అధికారుల మీద ఎలాంటి చర్య తీసుకోలేదు. వాళ్లు బాగానే వున్నారు. నేను తమ ద్వారా మనవిచేసేది ఏమిటంటే ఎస్.ఆర్. నాయక్‌ను మార్చి సోమశేఖర్‌ను వేశారు. ఆయన హైకోర్టు సిట్టింగ్ జడ్జిగా వున్నప్పుడు ఆరు నెలల క్రితమో, లేక ఏడాది క్రితమో వేశారు. ఆరు నెలల్లో విచారణ అయిపోతుందని అనుకున్నారు కానీ ఇంతవరకు పూర్తి కాలేదు. మరి ఆయన రిటైర్ అయిపోయారు. మరల ఎక్స్‌టెన్షన్ ఇస్తున్నారా? ఎందుకు విచారణ త్వరగా కావడం లేదు? ఏదయినా టైమ్ బౌండ్ ప్రోగ్రాం పెట్టారా? పేమెంట్ చేయవద్దని సుప్రీంకోర్టులో లీవు పిటీషన్ వుండగా ఆఫీసరు ఎమౌంట్ పే చేశారు. మరి ఆ ఆఫీసర్‌ను ఎందుకు సస్పెండ్ చేయలేదు?

శ్రీ కడియం శ్రీహరి:- సుప్రీంకోర్టు నుంచి స్టే పొందిన తరువాత గౌరవసభ్యులు సూచించిన విధంగా పే చేయవలసిన అవసరం లేదు. అయితే సబ్‌కోర్టు జడ్జి డిపాజిట్ చేయమని ఉత్తర్వులు జారీ చేశారు. ఆ ఉత్తర్వుల మేరకు రూ. 94,14,030 లు డిపాజిట్ కలెక్టు చేయడం జరిగింది. అయితే ఈ ఎమౌంట్‌ను కూడా తిరిగి సబ్‌కోర్టు జడ్జి ఆదేశాల మేరకు డ్రా చేయడం జరిగింది. సబ్‌కోర్టు జడ్జి ఆదేశాల మేరకు మేము ఎమౌంట్ డిపాజిట్ చేశాము. స్టే వుండగానే సబ్‌కోర్టు జడ్జి తిరిగి ఆ ఎమౌంట్‌ను విత్‌డ్రా చేశారు. ల్యాండ్ ఓనర్‌కు అనుకూలంగా చేశారు. దానిపైననే అప్పటి కలెక్టర్ గోపాల్‌గారు రిజిస్ట్రార్ ఆఫ్ హైకోర్టుకు లెటర్ వ్రాయడం, ఆ తరువాత ఈ ఇష్యూ అంతా రావడం, దానిని బేస్ చేసుకొని మా ప్రిన్సిపల్ సెక్రటరీ రేగారిని విచారణాధికారిగా వేయడం, ఆయన విచారణ జరిపిన తరువాతనే ఈ రోజు విచారణా కమీషనర్‌ను వేయడం జరిగింది. సోమశేఖర్‌గారు హైకోర్టులో రెగ్యులర్ సిట్టింగ్ జడ్జిగా ఎవరి దగ్గర ఏ సమాచారం వున్నా వారికి సమర్పించే అవకాశం వున్నది. దీనికి బాధ్యులైన ఏ అధికారిని కూడా ప్రభుత్వం వెనకేసుకరావడానికి ప్రయత్నం చేయడం లేదు. ఎవరు దీనిలో ఇన్వాల్వ్ అయినా, చట్ట వ్యతిరేకంగా ఎవరు పని చేసినా అలాంటి వారిపైన ప్రభుత్వం తప్పనిసరిగా చట్టరీత్యా చర్య తీసుకుంటుందని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

శ్రీ గాదె వెంకటరెడ్డి:- అధ్యక్షా, ల్యాండ్ ఎక్విజిషన్ 19 ఎకరాల 80 సెంట్లు. హైకోర్టు ఆర్డరు ప్రకారం భూమి ధర రూ. 96,000 లు. 1,00,000 అనుకోండి. అంటే రూ. 19,87,000 ల వరకు డ్రా చేయవలసిన ఎమౌంట్ రూ. 94,14,030 లకు ఎలా వచ్చింది? మెయిన్ పాయింట్ అది చెప్పకుండా ఏదో చేశామనే మాట కాదు. రెండవది సుప్రీంకోర్టులో అప్పీల్ చేసిన తరువాత వన్‌థర్డ్ ఎమౌంట్ డిపాజిట్ చేయమని అంటే ఫుల్ ఎమౌంట్ ఎందుకు డిపాజిట్ చేయవలసి వచ్చింది? తరువాత ఎ.సి.బి. ఎంక్వయిరీ అయిన తరువాత సెక్రటరీయే దీనికంతా రెస్పాన్సిబులిటీ. సెక్రటరీ సంతకం పెడితే మంత్రిగారి సంతకం పడింది. దీనిలో బాధ్యులు అయిన సెక్రటరీ, బాధ్యులు అయిన మంత్రిగారు ఏమి సమాధానం చెబుతారు? దాదాపు 94 లక్షలు డిపాజిట్ చేయడం ఏమిటి? మొత్తం డిపాజిట్ చేయమని అనలేదు. వన్‌థర్డ్ మాత్రమే డిపాజిట్ చేయమని అన్నారు. కానీ మొత్తం రిలీజ్ చేశారు. ఊరికె జ్యుడీషియల్ విచారణ అంటే కథ కాదు. దీనిలో ప్రాపర్ అండర్‌స్టాండింగ్ లేదు. సంబంధిత అధికారుల మీద చర్య తీసుకోవలసిన అవసరం వున్నది. చర్య తీసుకోకుండా సి.బి.సి.ఐ.డి.కి ఎంట్రస్టు చేసి టైపిస్టుల మీద గుమస్తాల మీద చర్య తీసుకొంటే ఎలా? సెక్రటేరియట్‌లో వున్న రెస్పాన్సిబుల్ ఆఫీసర్స్ మీద ఏమి ఫిక్స్ చేశారు? We have to suspect the Government if they do not come out with facts.

9.30 ఉ. శ్రీ కడియం శ్రీహరి:- అధ్యక్షా, కోర్టు విచక్షణాధికారాన్ని గురించి నేను మాట్లాడే ప్రశ్న లేదు.

(అంతరాయం)

భూమిరేటు రూ. 11,500 అని ఫిక్స్ చేస్తే అనకాపల్లి సబ్ కోర్టు దానిని రూ. 55,000 లుగా ఫిక్స్ చేసింది. తరువాత వాళ్ళు హైకోర్టుకు వెడితే రూ. 55,000ల నుండి రూ. 96,000 లకు ఫిక్స్ చేశారు. రెండు డెసిషన్స్ జడ్జెస్ తీసుకున్నారు. మేము తీసుకున్నది కాదు. వారి యొక్క విచక్షణాధికారంలోకి మేము వెళ్ళడానికి అవకాశం లేదు. సుప్రీం కోర్టులో స్టే వుండగానే అనకాపల్లి సబ్ కోర్టు జడ్జి (ఆనాడు వున్న జడ్జి) ఈ ఎమౌంట్ మొత్తాన్ని డిపాజిట్ చేయమని చెప్పారు.

శ్రీ ఎం.ఎ. గఫూర్:– డబ్బులు ఎంత డిపాజిట్ చేశారో చెప్పమనండి.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి (నక్రేకల్):– సభ్యులు అడిగిన ప్రశ్న ఏమిటి, మంత్రిగారు చెప్పే జవాబు ఏమిటి?

శ్రీ కడియం శ్రీహరి:– దయచేసి రెండు నిమిషాలు పూర్తిగా వినమని కోరుతున్నాను. పెంచడం అనేది సబ్ కోర్టులో జరిగింది. జరిగిన తరువాత సుప్రీం కోర్టులో స్పెషల్ లీవు పిటీషన్ వేశారు. స్టే వచ్చింది. ఆనాడు వున్న అనకాపల్లి సబ్ కోర్టు జడ్జి మొత్తం ఎమౌంట్‌ను డిపాజిట్ చేయమని అన్నారు.

మిస్టర్ స్పీకర్:– ఎంత ఎమౌంట్ డిపాజిట్ చేశారు?

శ్రీ కడియం శ్రీహరి:– అధ్యక్షా, రూ. 94,14,030 లు డిపాజిట్ చేశారు. ఈ ఎమౌంట్ డిపాజిట్ చేయకపోతే కలెక్టర్‌గారి వెహికల్‌ను అటాచ్ చేశారు. ఆ వెహికల్‌ను అటాచ్ చేసిన తరువాత ఈ ఎమౌంట్‌ను మొత్తం డిపాజిట్ చేయమని గవర్నమెంట్‌కు వ్రాస్తూ రిజిస్ట్రార్ ఆఫ్ హైకోర్టుకు కూడా జడ్జిమెంట్ గురించి వారు వ్రాయడం జరిగింది. అయితే ఆ కలెక్టర్‌గారి ప్రాపర్టీస్ ఎటాచ్ అయి వున్నాయి కాబట్టి వెంటనే ఈ ఎమౌంట్ మొత్తం రూ. 94,14,030 లు డిపాజిట్ చేయడం జరిగింది. అది హైకోర్టు రిజిస్ట్రార్‌కు ఒక కాపీ కూడా పంపిస్తూ మేము ఈ ఎమౌంట్‌ను డిపాజిట్ చేశాము. అప్పటి సబ్ కోర్టు జడ్జి ఏమి చేశారంటే ఈ ఎమౌంట్‌ను విత్‌డ్రా చేసి ల్యాండ్ ఓనర్స్‌కు అంద జేయడం జరిగింది. ఇదంతా ప్రభుత్వ దృష్టికి వచ్చిన తరువాత ప్రభుత్వం వెంటనే స్పందించి ప్రిన్సిపల్ సెక్రటరీ రేగారిని విచారణాధికారిగా పంపించడం జరిగింది. వారి రిపోర్టు ఆధారంగా మేము ఈ రోజు ఒక సిట్టింగ్ జడ్జితో విచారణ చేయించడం జరుగుతున్నది. ఆ అంశం విచారణ జరుగుతున్నది. దీనిలో ఎవరు దోషులనేది తేలిన తరువాత వారెవ్వైన తప్పనిసరిగా ఈ ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకొంటుందని మనవి చేస్తున్నాను.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి (నక్రేకల్):– 20 ఎకరాలకు రూ. 94 లక్షలు ఎలా అవుతుంది? తమరే అడగండి.

మిస్టర్ స్పీకర్:– నేను క్వశ్చన్ అడగకూడదు. మీకు టైమ్ ఇస్తాను. అప్పుడు మీరు క్వశ్చన్ అడగవచ్చు. రవీంద్రరెడ్డిగారు మాట్లాడండి.

శ్రీ పి. రామస్వామి:– ప్రజలు కూడా వింటున్నారు. ఇక్కడ సబ్జెక్టు ముఖ్యం. సుప్రీం కోర్టు స్టే ఇచ్చిన తరువాత ఎలా డిపాజిట్ వేశారు? రూ. 94 లక్షలు ఎలా వేశారు?

మిస్టర్ స్పీకర్:– నేను మిమ్ముల్ని పర్మిట్ చేయలేదు. మీరు కూర్చోండి. రవీంద్రారెడ్డిగారిని పిలిచాను.

డాక్టర్ డి.ఎల్. రవీంద్రారెడ్డి:– పిసినికాడ గ్రామంలో దళితులకు ఇళ్ళ స్థలాల కోసం అని 20 ఎకరాల భూమిని సేకరించాలనే ప్రయత్నం చేశారు. 20 ఎకరాల భూమి ధర విషయంలో హైకోర్టు పెంచిన రేటు వేసుకున్నా కూడా రూ. 20 లక్షలే డిపాజిట్ చేయాలి. మరి రూ. 94 లక్షలు ఎందుకు డిపాజిట్ చేశారు? ఎందుకు ఈ తప్పుడు నిర్ణయం తీసుకున్నారు? తప్పుడు నిర్ణయం తీసుకున్న అధికారులు కానీ, మంత్రులు కానీ ఇంత మొత్తాన్ని రిలీజ్ చేయాలంటే ఫైనాన్స్ మినిస్టర్‌కు కూడా ఫైల్ వెళ్ళాలి. కావున దయచేసి దానికి సంబంధించిన ఫైల్స్ స్పీకర్ ఛేంబర్‌లో పెడతారా? సుప్రీం కోర్టులో స్టే వుండగా సబ్ జడ్జి ఏ విధంగా రిలీజ్ చేశారు? ఇది చాలా ముఖ్యమైన ప్రశ్న. ప్రభుత్వం ఎవరినో కాపాడాలనే ఉద్దేశ్యంతో ఇలా చేస్తున్నట్లు కనిపిస్తున్నది. ఏలేరు స్కాంలో ప్రజలు దీని విషయం మరచిపోయారు. మంత్రిగారి సమాధానం కూడా సరిగా లేదు. ఈ రూ. 94 లక్షలు రిలీజ్ చేసింది ఎవరు? ఎందుకు చేయవలసి వచ్చింది? ల్యాండు ఎక్విజిషనుకు
9.40 ఉ. వచ్చినప్పుడు సంబంధిత డిపార్టుమెంటు ఎంత ఎమౌంటు డిపాజిట్ చేస్తారనేది రిక్విజిషను చేయాలి. మరి రూ. 94 లక్షలు డిపాజిట్ చేయమని ఎవరు రాశారు? ఎందుకు రాశారు? రెండవది, స్పెషల్ లీవ్ పిటీషను పెండింగులో వుండగా సబ్‌జడ్జి రిలీజు చేశారంటున్నారు. సబ్‌జడ్జి మీద హైకోర్టు చర్య తీసుకుందా లేదా? మూడవది, పీలా పోతినాయుడు పాత్ర యిందులో ఉందా? ఇంతవరకూ ఎంతమది అధికారులను సస్పెండు చేశారు? మీ ప్రిన్సిపల్ సెక్రటరీ ఎంక్వయిరీ చేశారంటున్నారు. ఆయన ప్రైమా ఫేసీగా ఎవరి మీద తప్పు మోపారు? దీనిలో ఏ అదికారులు, నాయకుల పేర్లు వచ్చాయో వాటిని బయట పెట్టండి.

శ్రీ కడియం శ్రీహరి:– అధ్యక్షా, రవీంద్రారెడ్డిగారు యింపార్టెంటు క్వశ్చన్ రెయిజ్ చేశారు. ఎకరానికి రూ. 96 వేలు అయితే రూ. 20 లక్షలు కావాలి గానీ రూ:94 లక్షలు ఎట్లా అయిందన్నారు. దీనిలో భూమితో బాటు చెట్లు కూడా వున్నాయి. భూమితో బాటు చెట్లకు కూడా ధర కట్టారు. ఆ చెట్లకు ధర హైకోర్టులో కట్టారు. 10 వేల బిగ్ పాల్మరీ చెట్లు, 4 వేల 500 చిన్న పాల్మరీ చెట్లు ఉన్నట్లుగా హైకోర్టు నిర్ధారించి వాటికి ధర కట్టడం జరిగింది. ఈ మొత్తం చెట్లకు, భూమి ధరతోబాటు రూ. 94 లక్షలు డిపాజిట్ చేయడం జరిగింది. రెండవది, హైకోర్టు యిప్పటికే అనకాపల్లి సబ్‌కోర్టుకు సంబంధించిన జడ్జిని సస్పెండు చేయడం జరిగింది. వారి మీద యాక్షన్ తీసుకున్నారు.

హైకోర్టు సిబిసిఐడి వారిని టోకన్‌గా ఎంక్వయిరీ వేయమని చెప్పింది. సిబిసిఐడి వారు ఎంక్వయిరీ వేసి హైకోర్టుకు రిపోర్టు సబ్మిట్ చేశారని గౌరవసభ్యులకు తెలియజేస్తున్నాను.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:– అధ్యక్షా, పేద హరిజనుల గృహ నిర్మాణం కొరకు భూసేకరణ చేయడం జరిగింది. నేను మనవిచేసేదేమిటంటే, యిది పై విధంగా వుంది: భూసేకరణలో రూ. 11,500 లకు ఎకరం చొప్పున లెక్క కట్టి ఒక రేటు ఫిక్సు చేశారు. అప్పుడు చెట్లు ఉన్నాయి. చెట్లకు కూడా రేటు ఫిక్సు చేశారు. మళ్లీ సబ్‌కోర్టుకు పోయే వరకు ఆ రేటు రూ. 55 వేలు అయింది. ఆ చెట్లకు రేటు పెరిగింది. హైకోర్టుకు పోయే వరకు ఆ చెట్లు ఆకవీగా మారిపోయాయి. అక్కడ తాడి చెట్టు వుంటే దానికి రూ. 15 వేలు రేటు ఫిక్సు చేశారు. తుమ్మ చెట్లకు రూ. 20 వేలు ఛార్జి చేశారు. నిమ్మ చెట్లకు రూ. 50 వేలు వేశారు. ఇట్లా చెట్ల రేట్లు లక్ష రూపాయల వరకూ పెంచారు.

మిస్టర్ స్పీకర్:– ఎవరు పెంచారంటారు?

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:– ఎవరు పెంచారు, ఎట్లా పెంచారు అంటే ప్రభుత్వం తరఫున ...

శ్రీ పి. రామస్వామి (మహారాజ్‌గంజ్):– మినిస్టరుగారు ఎంత రేటు ఫిక్సు చేశారో చెప్పలేదు.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:– చెట్లు హైకోర్టులో పెరిగాయో, సబ్‌కోర్టులో పెరిగాయో నాకు తెలియదు. అక్కడైతే లేవు.

మిస్టర్ స్పీకర్:– చెట్లు హైకోర్టులోనూ, సబ్‌కోర్టులోనూ వుండవు.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:– చెట్ల రేట్లు బాగా పెరిగిపోయాయని సుప్రీం కోర్టు స్టే యివ్వడం జరిగింది. సుప్రీం కోర్టు స్టే యిచ్చేక న్యూస్‌పేపర్లలో వచ్చేక, మా మెంబర్లు ప్రెస్ కాన్ఫరెన్సు పెట్టాక అన్ని రాజకీయపార్టీలు, ప్రత్యేకంగా మా కాంగ్రెస్ పార్టీ మెంబర్లు, ప్రెస్ కాన్ఫరెన్సు పెట్టేక, రే గారిని ఆ తర్వాత పంపించడం జరిగింది. నేను మనవిచేసేది, సబ్‌కోర్టు కలెక్టరుగారి వెహికిల్‌ను ఎటాచ్‌మెంటు చేయమని ఆర్డర్సు యిస్తే, జిల్లా కలెక్టరుగారికి, అడ్మినిస్ట్రేషన్ హెడ్‌గా వున్న వారికి, సుప్రీంకోర్టులో స్పెషల్ లీవ్ పిటీషను వున్నదన్న సంగతి తెలియదా? కలెక్టరుగారి ద్వారానే యిది జరిగివుంటుంది కదా! మరి ఎందుకు ఆపలేదు? దీనిలో కలెక్టరుగారికి కూడా సంబంధం వుంది. నేను మనవి చేసేది, సెక్రటేరియట్‌లో వుండే సెక్రటరీలకు యిందులో సంబంధం వుంది. ఎవరైతే ఎమౌంటు రిలీజు చేశారో చెప్పాలి. దాని మీద మంత్రిగారు, ఫైనాన్సు మినిస్టరుగారు, ముఖ్యమంత్రిగారు కూడా సంతకాలు చేశారు. వీరందరి యిన్‌వాల్వ్‌మెంటూ వుంది. అందుకే ఈ ఎమౌంటు రిలీజు అయింది. నేను మనవిచేసేది, సుప్రీం కోర్టులో స్పెషల్ లీవ్ పిటీషను వేసాక, స్టే యిచ్చేక, సబ్‌కోర్టుకు ఏమి అధికారం వుంది మనీ పే చేయమనడానికి?

Mr. Speaker:- Please conclude.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- సదకోర్టు జడ్జిని సస్పెండు చేశామని చెబుతున్నారు. ఎప్పుడు చేశారు?

మిస్టర్ స్పీకర్:- వాళ్ళు కాదు సస్పెండు చేసింది, హైకోర్టు చేసింది.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- వాళ్ళ బండారం బయట పడింది. పేద ప్రజల డబ్బు రాష్ట్ర ప్రభుత్వంలోవున్న మంత్రిగారు, ముఖ్యమంత్రిగారు, తినేయడం జరుగుతోంది. మైకు యివ్వండి సార్.

Mr. Speaker:- I have disconnected it. ఆధారాలు లేకుండా ఎట్లా ఎలిగేషన్సు వేస్తారు?

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- హరిజనులకు భూసేకరణ చేసి డబ్బు తిన్నారు. ఈ గవర్న మెంటుకు ధైర్యం వుందా? నిన్న కరప్షను, ఈ రోజు పేదప్రజల డబ్బు తిన్నారు.

Mr. Speaker:- How many times you repeat. This is the Question Hour. What is your supplementary?

శ్రీ కడియం శ్రీహరి:- వారు పసలేని ఆరోపణలు చేస్తున్నారు. వాస్తవాలు సభ ముందు పెట్టడానికి నేను ప్రయత్నం చేస్తున్నాను. స్పీకరుగారు ఆదేశిస్తే మొత్తం ఫైలు స్పీకరుగారి ముందు పెట్టడానికి సిద్ధంగా వున్నాను. జనార్ధన్‌రెడ్డిగారూ మీ చరిత్ర అందరికీ తెలుసు. అధ్యక్షా, మీరు ఆదేశిస్తే ఫైలు మీ ముందు పెట్టడానికి యిప్పుడే సిద్ధంగా వున్నాను. మీతో బాటు ఫ్లోరు లీడర్సు కూడా ఆ ఫైలు చూడడానికి అవకాశం వుంటుంది. నేను మనవిచేసేది, రాష్ట్ర ప్రభుత్వం ఏ దోషినీ వెనకేసుకు రావడానికి సిద్ధంగా లేదు. వారెవ్వైన కఠినమైన చర్యలు తీసుకుంటాము. జనార్ధన్‌రెడ్డిగారికి తెలియజేసేదే మిటంటే, దాని మీద మంత్రిగారు, ఫైనాన్సు మినిస్టరుగారి, ముఖ్యమంత్రిగారు సంతకం చేశారంటున్నారు. రూ. 94 లక్షల రిలీజుకు సంబంధించి మా ప్రిన్సిపల్ సెక్రటరీ గానీ, నేను గానీ, ఫైనాన్సు మినిస్టరుగారు గానీ, గౌరవ ముఖ్యమంత్రిగారు గానీ ఎవరూ సంతకం చేయలేదు. ఫైలును మీరు పరిశీలించండి. ఒకవేళ మేము సంతకం చేసినట్లు మీరు అబ్జర్వ్ చేస్తే బాధ్యత తప్పకుండా వహించడానికి సిద్ధంగా వున్నాము. పారిపోవడం లేదు.

ఒకటి మనవిచేస్తున్నాను, ఈ విషయంలో తప్పులు దొర్లాయి. మా దృష్టికి అనేక విషయాలు వచ్చాయి. వీటిని దృష్టిలో వుంచుకుని మా రే గారి రిపోర్టును ఆధారం చేసుకుని మేము దీనిని జుడీషియల్ ఎంక్వయిరీకి యిచ్చాం. ఇంకో విషయం. ఏ యొక్క అధికారినీ క్షమించేది లేదు. సిబిసిఐడి వారు హైకోర్టుకు రిపోర్టు యిచ్చి, మాకొక కాపీ

యిచ్చారు. ఆ రిపోర్టు ఆధారం చేసుకుని ఎసిబి ఎంక్వయిరీకి ఉత్తర్వు యిచ్చాము. ఎసిబి వారు ఒక ఐ.ఎ.ఎస్. ఆఫీసరును ప్రాసిక్యూట్ చేయడానికి పర్మిషను కోరారు. మేము ఆ ఐ.ఎ.ఎస్. అధికారిపై కేసు రిజిస్టరు చేయడానికి కూడా అనుమతి యివ్వడం జరిగింది. ఇంతకన్నా రాష్ట్ర ప్రభుత్వం ఎవరిని ఏమి చేస్తుంది? అవినీతిని ప్రోత్సహించడం లేదు. ఏ అధికారినీ క్షమించేది లేదు. తప్పనిసరిగా వారిపై చర్య తీసుకుంటాము.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- అధ్యక్షా, అధ్యక్షా ....

Mr. Speaker:- What is your supplementary? He has already replied.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- అధ్యక్షా, మంత్రిగారు చెప్పడం జరిగింది. మంత్రిగారి సంతకం, ముఖ్యమంత్రిగారి సంతకం లేదని. మరి ఏలేరు స్కాములో...

(అంతరాయం)

దానికీ దీనికి లింకు వుంది సార్.

Mr. Speaker:- You have asked so many supplementaries. You are not allowing back benches to pose questions.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- నేను మనవిచేసేది, అవినీతిపరులైన అధికారులను వెనకేసుకురామని అన్నారు. మరి సుప్రీం కోర్టులో స్పెషల్ లీవు పిటిషను వేశాక ఎమౌంటు ఎందుకు రిలీజు చేశారు? దానికి సంబంధించిన అధికారులను ఎందుకు సస్పెండు చేయలేదు? రే గారి రిపోర్టు, సిబిసిఐడి రిపోర్టు, మొగతా ఫైల్సు అన్నీ ఈ రోజే టేబుల్ మీద పెడతామంటున్నారు, పెట్టమనండి. ఆ విధంగా డైరెక్షన్సు యివ్వండి. ఐ.ఎ.ఎస్. అధికారిని ప్రాసిక్యూట్ చేస్తామన్నారు, ఆయన పేరేమిటి? ఎందుకాయనను సస్పెండు చేయలేదు?

9.50 ఉ. శ్రీ కడియం శ్రీహరి:- మీ రూలింగ్ ఒకటి కావాలి.

Mr. Speaker:- Just one minute. Let all the Members express their views first. You can reply later.

శ్రీ కడియం శ్రీహరి:- వాళ్లు మాట్లాడింది ఒక చిన్న పాయింటు మీకు చెప్పాలి. దీనిని సిటింగ్ జడ్జి సోమశేఖరగారు విచారణ జరుపుతున్నారు. జస్టిస్‌ను నియామకం చేసిన తరువాత ఈ విషయంలోకి డిటెయిల్డ్‌గా వెళ్లి చర్చించడం బాగుంటుందా, లేదా అనేది మీరు తెలియచేయవలసిందిగా కోరుతున్నాను.

(At this juncture Sri D.S. Redya Naik rose to speak)

Mr. Speaker:- What can I do? Most of the time is taken by your leader. ప్లీజ్, చెప్పిందే చెప్పి రిపిటేషన్ ఎందుకండి?

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- అధ్యక్షా, వారి సప్లిమెంటరీ వాళ్ళకి ఇవ్వండి. లిస్టులో ఉన్న వారికి అవకాశం ఇవ్వాలి కదా.

శ్రీ ఆర్. చంద్రశేఖరరెడ్డి:- అధ్యక్షా, ఈ సబ్జక్టు గత సంవత్సరం అసెంబ్లీలో 304 ద్వారా నేను రెయిజ్ చేశాను. నేను ఈ డిబేట్‌ను ఇనిషియేట్ చేశాను. ప్రెస్‌లో వచ్చిన కార్టూన్ మీద 304 క్రింద నోటీసు ఇచ్చాను. దీని గురించి ఫస్టు నేను మాట్లాడాను. 176 కాజ్ పెట్టు ఉంటే, హైకోర్టుకు వచ్చేసరికి పదివేలు పెరిగాయని మేమే చెప్పాము. సర్ కేసులో .... సర్ వాళ్ళు ... ఇది ఏమిటి సర్?

(అంతరాయము)

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- మీరు చెప్పారా? కాదు మేము.

మిస్టర్ స్పీకర్:- మీరు చెప్పారని మీరు, వారు చెప్పారని వారు చెబుతున్నారు, ఎవరో ఒకరు చెప్పారులెండి.

శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్:- ఏమి చర్య తీసుకున్నారు?

మిస్టర్ స్పీకర్:- రెడ్యానాయక్‌గారు, బాగాలేదండి. అతనిని చెప్పనివ్వండి.

శ్రీ ఆర్. చంద్రశేఖరరెడ్డి:- సబ్జక్టు రెయిజ్ చేసింది మేము, తప్పులు చేసేది మీరు అవగాహన లేకుండా మీరు మాట్లాడుతూ మమ్ములను మాట్లాడవద్దంటే ఎలా? జస్టిస్ సోమశేఖరని అపాయింట్ చేశారు. ఆల్‌రెడీ ఒకసారి దీని మీద డిబేట్ 10 గంటలు జరిగిన తరువాత గవర్నమెంట్‌ను డిమాండ్ చేశాము. సిట్టింగ్ జడ్జితో ఎంక్వైరీ చేయించాలంటే, ముఖ్యమంత్రిగారు సిట్టింగ్ జడ్జిని అపాయింట్ చేశారు. ఎంక్వైరీ జరుగుతూ ఉన్నది. తిరిగి అదే సబ్జక్టును డిబేట్ చేయడం కరెక్టు కాదని నా అభిప్రాయం. రెండవది, దీనిలో ల్యాండ్ అక్విజిషన్‌కు సంబంధించి ఆనాడు సజెస్టు చేశాము. అసలు హోల్ ప్రొసీజర్‌ను తిరిగి వ్రాయవలసిన అవసరం ఉందని, భూసేకరణ చట్టంలో లొసుగులు, లోపాలు ఉన్నాయని, వాటి ఆధారంగా ఎక్కడెక్కడ డబ్బులు దుర్వినియోగం అవుతున్నాయో తిరిగి ఆలోచన చేయమని. మూడవది, హైకోర్టు పెంచిన తరువాత సుప్రీంకోర్టు స్టే చేస్తే, సబ్‌జడ్జి, జిల్లా కలెక్టర్ ఆఫీసును అటాచ్ చేయమని ఆర్డర్ ఇచ్చారు. ఒకసారి అమౌంట్

డిపాజిట్ అయిన తరువాత కోర్టు పర్యావలోకి వస్తుంది. ప్రభుత్వానికి దాని మీద ఇంటర్ ఫియర్ అయ్యే అవకాశం ఉందా? చెప్పండి.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:- అధ్యక్షా, ఇక్కడ అర్థం చేసుకోలేని పరిస్థితి ఒకటి ఉంది. దయచేసి గమనించండి. వారు చెప్పేది 20 ఎకరాలలో చెట్లు పెరిగి, పదివేల చెట్లు ఎక్కువ చేసి, హైకోర్టుకు వెళ్లి 96 వేలకు ఆర్డర్ తెచ్చారని చెబుతున్నారు. ఈ విషయం వారు గత సంవత్సరమే లేవనెత్తారని చెబుతున్నారు, దానిని మేము అంగీకరిస్తున్నాము. అప్పటి నుండి ఇప్పటి వరకు చర్యలు తీసుకోకుండా ఎందుకున్నట్లు? ఈ అమౌంట్ ఎందుకు రాబట్టలేదు? కోర్టులో అఫిడవిట్ ఎందుకు దాఖలు చేయలేదు? 20 ఎకరాలకు హైకోర్టు నిర్ణయించిన ధరకంటే పదింతలు ఎక్కువ అయింది. స్థానిక కోర్టు నిర్ణయించిన దానికంటే 20 ఇంతలు ఎక్కువ చెల్లించారు. అది అర్థం కానిది. మీరు 22.1.97 నాడు విచారణ చేసిందని చెప్పారు. ఇప్పుడు తొమ్మిదవ నెల నడుస్తుంది. తొమ్మిదవ నెల వరకు విచారణ జరగలేదా? ఎంతకాలం, ఆ పేరు మీద విచారణ చేస్తారు? ఈ రూ.94 లక్షలకు ఎంత వడ్డీ అవుతుందో దయచేసి లెక్క కట్టండి. ఒక వైపు ప్రపంచ బ్యాంకు నుండి వడ్డీకి తెచ్చాము. వడ్డీకి తెచ్చి, ఇలా దుర్వినియోగం చేస్తే ఎలా? తరువాత ఈ రాష్ట్రం ఏమి అవుతుంది? ఈ జనాన్ని అమ్ముకునే పని కాక ఏమి అవుతుంది?

మిస్టర్ స్పీకర్:- మంత్రిగారు సమాధానం చెప్పారు. మీ ఛాన్స్ అవగానే ఇంకా వదిలి వేయండి. మిగతా వారు మాట్లాడాలి.

శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు (సిరిసిల్ల):- అధ్యక్షా, నేరస్తులను వెనకేసుకు వచ్చే ఉద్దేశ్యం ప్రభుత్వానికి ఏ కోశానా లేదని మంత్రిగారు చెప్పారు. ఈ విషయంలో నేరస్థులే రాజ్యం చేశారు. నేరస్థులు ఎవరు? ప్రారంభం నుంచి చివరి వరకు అన్ని కోర్టు స్థాయిల్లో ఉన్న జడ్జీలు, రాజకీయ నాయకులు. ఆ హరిజనుడు ఎన్ని ఇళ్లు కట్టుకున్నాడు? ఆ భూకామందు ఎవరో. అది కూడా ఎంక్వైరీ చేయిస్తే తెలుస్తుంది. మధ్య దళారీలు, రాజకీయ నాయకులు, ప్రభుత్వాధికారులు కుమ్మక్కై రాష్ట్ర బొక్కసం నుండి రూ. 96 లక్షలు స్వాహా చేశారు. దీని మీద ఎంక్వైరీ వేశారు. ఎంక్వైరీకి ఒక టైము లిమిట్ పడితే ఆ లోపల చేయడానికి అవకాశం ఉంది. మనం హైకోర్టును రిక్వెస్టు చేయవచ్చు. ఇది చాలా తీవ్రమైనది. వచ్చే రెండు నెలల్లో పూర్తిచేసి, సమర్పించాలని చెప్పడం, తప్పు చేసిన వారిపై పబ్లిక్‌గా కఠినమైన చర్య తీసుకుని, ప్రభుత్వం మరల ఈ శాసనసభకు సమాధానం చెప్పాలి. ఇది పెద్ద కుంభకోణం. ఎట్టి పరిస్థితులలో ఎవరో చేశారని చెప్పి తప్పించుకోవడానికి వీలులేదు. దయచేసి ముఖ్యమంత్రిగారు దీని విషయంలో తక్షణమే చర్య తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ ఎం. కోదండరెడ్డి:- అధ్యక్షా, 1991లో బడుగువర్గాలకు ఇళ్లు కట్టాలని ప్రభుత్వ పాలసీ ఉంది. ఆ ఇళ్లు కట్టే కార్యక్రమం ఏ స్థాయిలో ఉంది? పూర్తి అయిందా, లేదా? చీఫ్‌విప్‌గారు విచారణలో ఉన్న దాని గురించి మనం మాట్లాడకూడదని అన్నారు.

ప్రభుత్వం నిర్దేశించిన కార్యక్రమంలో అడ్డుతగులుతున్నారు. హౌసింగ్ కార్యక్రమంలో అడ్డు తగిలిన వారిమీద ఏమి చర్య తీసుకున్నారు? వారిని ఏ విధంగా శిక్షించారు? భూమి విలువ రూ. 20 లక్షలు అయితే రూ. 76 లక్షలకు ఎవరు ఇచ్చారు? దానిమీద మంత్రిగారు కాని, ముఖ్యమంత్రిగారు కాని, ఫైనాన్సు మినిస్టరుగారు కాని సంతకం చేయలేదంటున్నారు. ఆ సంతకం ఎవరు చేశారు? ఎవరి సంతకం మీద ఈ డబ్బు విడుదల అయింది? రూ. 76 లక్షలు భూమి విలువ అంటే మూడింతలు పెరిగితే, అంత గుడ్డిగా ఏ విధంగా రిలీజ్ చేశారు? వారి మీద ఏమి చర్య తీసుకున్నారో చెప్పడానికి మంత్రిగారు ప్రయత్నం చేయకపోవడంవల్ల అందరికి అనుమానం కలుగుతుంది.

శ్రీ జె.సి. దివాకరరెడ్డి:- అధ్యక్షా, మంత్రిగారు ఒక విషయం స్పష్టంగా చెప్పడం లేదు. సుప్రీంకోర్టు 1/3 వంతు మాత్రమే డిపాజిట్ చేయమని చెప్పిన మాట వాస్తవమా, కాదా? ఒకవైపు సుప్రీంకోర్టులో ఉన్నప్పుడు, ఇంకోవైపు రిటైర్ కాబోయే జడ్జిగారితో విచారణ చేయిస్తున్నారు. ఇప్పుడు ఆయన రిటైరై ఉంటారు. ఆయన తొమ్మిది నెలల నుండి విచారణ చేస్తున్నారు. దానిమీద మాట్లాడకూడదనే మాట సమంజసమైనదేనా? ఇంతకుముందు, హైకోర్టులో ఉన్న దానిని మనం చర్చ చేయడానికి ఎలాంటి అభ్యంతరం లేదని మీరే చెప్పారు. దానిని మంత్రిగారు దాటవేసి, దానిని ఒక కుంటిసాకుగా తీసుకోవడం సమంజసమా అని మీ ద్వారా అడుగుతున్నాను.

10.00 ఉ. శ్రీ కడియం శ్రీహరి:- అధ్యక్షా, అన్ని విషయాలూ సభ దృష్టికి తీసుకొచ్చాను. ప్రధానంగా రెండు విషయాలు మరొక్కసారి క్లారిటీ కోసం చెబుతున్నాను. ముందుగా భూసేకరణ అధికారి ఎకరానికి రూ. 11,500 మాత్రమే ఫిక్స్ చేశారు. అయితే భూ యజమానులు సబ్‌కోర్టు, అనకాపల్లికి వెళ్లడం ద్వారా రూ. 11,500/-, రూ. 55,000/- గా పెంచుతూ ఆర్డర్ ఇచ్చారు. దాంతో సంతృప్తి చెందకుండా వారు హైకోర్టుకు వెళ్లారు. హైకోర్టులో రూ. 55,000/- ధరను ఒక ఎకరానికి రూ. 96,000/- లకు పెంచడం జరిగింది. ఇది ఒక విషయం, ఇంక రెండో విషయం ఏమిటంటే, భూసేకరణ అధికారి మొట్టమొదటగా ఆ భూములలో 176 పెద్ద తాటి చెట్లు, 8 చిన్న తాటి చెట్లు 7 క్యాషూ ట్రీస్ వున్నాయని నిర్ధారణ చేయడం జరిగింది.

కాని సబ్‌సీక్వెంట్‌గా అనకాపల్లి సబ్ కోర్టుకు రాగానే, ఈ చెట్ల సంఖ్యను అనూహ్యంగా పెంచడం జరిగింది. సబ్‌కోర్టు జడ్జిగారు 1000 పెద్ద తాటి చెట్లు, 500 చిన్న తాటి చెట్లు, 25 క్యాషూ ట్రీస్ వున్నట్లుగా ఆయన తన తీర్పులో చెబుతూ వాటికి కూడా ఆయన వెల కట్టడం జరిగింది. ఇది 1991లో జరిగింది. ఈ సబ్‌కోర్టు తీర్పు మీద సంతృప్తి చెందకుండా వారు హైకోర్టుకు వెళ్లగా ఒక ఎకరం ధర రూ. 55,000 నుండి రూ. 96,000 లకు పెంచడం జరిగింది. అంతేకాక, హైకోర్టు చెట్ల సంఖ్యను అనూహ్యంగా పెంచింది. సబ్‌కోర్టు ఎకరానికి 1,000 చెట్లు వున్నట్లుగా నిర్ధారిస్తే దానిని హైకోర్టు 10,000 లకు పెంచింది. 10,000 పెద్ద తాటి చెట్లు, 4,500 చిన్న తాటి చెట్లు వున్నట్లుగా నిర్ధారణ చేస్తూ వాటికి వెల కట్టడం జరిగింది. రూ.76.00 లక్షల అమౌంట్ ఏదైతే వుందో, సబ్‌సీక్వెంట్‌గా సబ్‌కోర్టు, హైకోర్టు చెట్ల సంఖ్యను

పెంచడంవల్ల అది రూ. 96.00 లక్షలకు వచ్చింది. భూమి ధర మాత్రం రూ. 20.00 లక్షలే. రూ. 76.00 లక్షలు చెట్లకు సంబంధించింది. చెట్ల సంఖ్యను ఏ విధంగా పెంచిందీ సబ్‌కోర్టు అనే వివరాలలోకి పోవడంలేదు. But, with due respect, ఈ సంఖ్యను మాత్రం సబ్‌కోర్టు, హైకోర్టు పెంచింది.

(కాంగ్రెసు సభ్యుల నుండి తీవ్ర అంతరాయం)

ఎకరానికి సంబంధించిన భూమి ధరలు పెంచినందువల్ల, ఎకరం భూమిలో వున్న చెట్ల సంఖ్యను కూడా సబ్ కోర్టు, హైకోర్టు పెంచినందువల్ల ఈ మొత్తం రూ. 96.00 లక్షలు వచ్చిందని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. దానిపైన వెంటనే ప్రభుత్వం స్పందించి ఈ రోజు జస్టిస్ సోమశేఖర్‌గారిని విచారణాధికారిగా నియమించాము. ఆయన నోటిఫికేషన్ ఇచ్చారు, సిటింగ్స్ జరుగుతున్నాయి. ఆయన విచారణ చేస్తున్నారు. విచారణ రిజల్ట్ రాగానే ఎవరినీ క్షమించేది లేదు, తప్పనిసరిగా వారిపైన చర్య తీసుకుంటాము.

(ప్రతిపక్ష సభ్యుల నుండి తీవ్ర అంతరాయం)

శ్రీ పువ్వాడ నాగేశ్వరరావు:– అధ్యక్షా, ఇది వీరి హయాంలో ప్రారంభించారు, నిజమే. వారి హయాంలో డబ్బులు ఇచ్చారు. అపాయింట్ చేసిన సిటింగ్ జడ్జిగారు ఇప్పుడు రిటైర్ అయిపోయారు. నేను మిమ్మల్ని కోరేది, ఫైల్స్ మొత్తం మీ దగ్గర పెట్టమనండి. ఆల్ ఫ్లోర్ లీడర్స్‌ను పిలవండి. So that we all can suggest something to the Government.

మిస్టర్ స్పీకర్:– చెట్లు ఎవరి హయాంలో లెక్క పెట్టారో చెప్పండి.

శ్రీ పువ్వాడ నాగేశ్వరరావు:– చెట్లు ఎక్కడ వుంటాయి సర్, ఇది పోతినాయుడు కేసులాగ వుంది సర్. ఫైల్స్ మీ దగ్గర పెట్టించండి. The subject is now being diverted. సర్, తమరికి ఒక మాట మనవి చెయ్యాలి. లాండ్ అక్విజిషన్ ప్రొసీడింగ్స్ ప్రొసీజర్ గురించి తెలుసుకుంటే కొంచం క్లియర్‌గా వుంటుంది. ఏ భూమిని అయినా స్వాధీనం చేసుకోవాలని అనుకున్నపుడు దాంట్లో పర్మనెంట్ కన్‌స్ట్రక్షన్స్ వుంటే, లేకపోతే వాల్యుబుల్ మెటీరియల్ వుంటే, అవన్నీ కలెక్టు చేసి ఎకరానికి ఎంత కంపెన్సేషన్ ఇవ్వాలనేది డిసైడ్ చేస్తారు. అవన్నీ దృష్టిలో పెట్టుకునే రూ. 11,500/– లుగా ఎం.ఆర్.ఒ. డిసైడ్ చేసారు. అది దృష్టిలో పెట్టుకునే సబ్‌కోర్టు, హైకోర్టు వారు కూడా డిసైడ్ చేశారు. ఇవన్నీ నిర్ణయం చేసిన తరువాత ఎకరానికి రూ. 96,000 ఇవ్వాలనేది హైకోర్టు డెసిషన్. రూ. 96 లక్షలు 19 ఎకరాలకు డిపాజిట్ చేయవలసిన అవసరం వుందా అనే దానికి సమాధానం చెప్పడం లేదు. వేరే ల్యాండ్ అక్విజిషన్ పేరుతో చెట్లకు ఇంత అని ఎక్కడా వుండదు, that is the procedure to be adopted. సుప్రీం కోర్టుకు వెళ్ళిన తరువాత వన్‌తర్డ్ డిపాజిట్ చేయమంటే, మొత్తం డిపాజిట్ చేసి ఎందుకు డ్రా చేశారు? ఫైనాన్స్ మినిస్టర్ నుండి, ఫైనాన్స్ సెక్రటరీ నుండి, అందరి సంతకాలు లేనిదే ఒక్క

సెక్రటరీయే దీనిని నిర్ధారణ చేస్తారని అంటే అది జరిగేది కాదు. సెక్రటరీగారు మినిస్టర్‌కు ఫైల్ సర్క్యులేట్ చేయకపోతే as to why the Government did not initiate action against the concerned officer who failed to circulate that file to the concerned Minister or to the Finance Minister or to the Chief Minister, which is essential as per the secretariat procedure? Without circulating the file to the Government, how did that officer sign the file and release the amount of Rs. 96.00 lakhs? Let all the records and files pertaining to the issue be placed before the House. We are prepared to through them. అది లేకుండా ఊరికే వారు చెట్టు పెట్టారు వీరు చెట్టు పెట్టారు అనేది పాయింట్ కాదు. ఇష్యూను రానీయండి. ఇష్యూను డైవర్ట్ చేసి హైకోర్టు చెప్పింది, సబ్‌కోర్టు చెప్పింది, మేము రెడీగా వున్నాము అనేది కరెక్టు కాదు. Let the files be placed on the table of the House. దీని మీద యాక్షన్ తీసుకోవాలి. దీనిని ఒదిలిపెడితే మంచిది కాదు. The statement made by the Hon'ble Chief Minister is not sufficient enough. ఏలేరు స్కామ్‌లో కూడా మిస్‌లీడింగ్‌గా చెప్పారు. ఇది సీరియస్‌గా తీసుకుని యాక్షన్ తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- ఈ హౌస్‌లోనే డిస్కస్ చేసినప్పుడు జుడిషియల్ ఎంక్వైరీకి రిఫర్ చేసాము. అది ఒక భాగం. మినిస్టర్‌గారు డిటెయిల్స్ ఇచ్చారు. ఇక రెండో విషయం సి.బి.సి.ఐ.డి. ఎంక్వైరీ వేసినప్పుడు ఫైనల్‌గా ఇన్‌ఫర్మేషన్ వచ్చింది. సెక్రటరీ ఎవరైతే వున్నారో వారి మీద యాక్షన్ తీసుకున్నాము, ప్రాసిక్యూట్ కూడా చేసాము. I have cleared the file and I am taking the action. ఎవరైతే ఇన్‌వాల్వ్ అయ్యారో, ఆయనను ప్రాసిక్యూట్ చేస్తున్నాము. యాక్షన్ తీసుకుంటున్నాము.

(అంతరాయం)

I have cleared the file.

Sri Gade Venkat Reddy:- But, what is the action?

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- ఏమి యాక్షన్ తీసుకుంటామో మీరే చూస్తారు. రూల్స్ ప్రకారం ఏమి యాక్షన్ తీసుకోవాలో తీసుకుంటాము.

(ప్రతిపక్ష సభ్యుల నుండి తీవ్ర అంతరాయం)

I have cleared the file and I am going to take action.

(తిరిగి అంతరాయం)

మిస్టర్ స్పీకర్:– యాక్షన్ తీసుకుంటామన్న తరువాత ఇంకా ఏముంది?

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:– అప్పుడు కమీషనర్‌గా వున్న వ్యక్తిపైన, నాటి సెక్రటరీ, we have ordered his prosecution.

(తీవ్ర అంతరాయం)

Mr. Speaker:- What more you want? The Government has ordered prosecution. It is very clear.

శ్రీ పి. జనార్థన్‌రెడ్డి:– వేగ్‌గా మాట్లాడితే సరిపోతుందా? మాకు మైకు ఇవ్వండి.

Mr. Speaker:- It is not good. What do you want?

శ్రీ గాదె వెంకటరెడ్డి:– ప్రాసిక్యూషన్ ఆర్డర్ ఎప్పుడు వేసారో చెప్పమనండి.

(ప్రతిపక్ష సభ్యుల నుండి తిరిగి అంతరాయం)

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:– ఏది ఆలోచించకుండా కొంతమంది ఒక పద్ధతి ప్రకారం కాకుండా మాట్లాడుతున్నారు. అది మంచిది కాదు. అంతవరకే చెప్పగలుగుతాను. కాని వారికి సభ్యత లేకపోతే నేను ఏమీ చెప్పలేను. అడిగారు కాబట్టి క్లారిఫై చేయాలను కుని చెప్పాను. ఎన్నోసార్లు చెప్పాను కూడా. గౌరవ సభ్యులకు మీరైనా చెబితే బాగుంటుంది. అపోజిషన్ లీడర్స్ వున్నారు. రన్నింగ్ కామెంటరీ చేయకూడదని, సభ్యుల ప్రవర్తన ఏ విధంగా వుండాలనేది వారికి చెప్పండి. ఎవరయినా సరే, వారి మీద చర్య
10.10 తీసుకోవాలని అనుకున్నాము. అది చెప్పనివ్వకుండా రన్నింగ్ కామెంటరీ చేయడం
ఉ. మంచి పద్ధతి కాదు. దీనివల్ల ప్రజలలో మంచి పేరు వస్తుందని అనుకుంటే అది కూడా చూద్దాము. ప్రజల నుండి ఏమి వస్తుందో చూద్దాము.

(అంతరాయం)

ఇంతకుముందే చెప్పాను. ఆనాడు కమీషనర్‌గా ఉన్న వ్యక్తిపైన ప్రాసిక్యూషన్ ఆర్డర్ వేశాము.

(అంతరాయం)

ఇప్పుడు వారి పేరు ఎందుకు? అప్పుడు ఎవరు కమీషనర్‌గా ఉంటే వారే. ఆనాడు ఎవరయితే పోల్చ్చారో వారు. వారి పేరు ఇప్పుడు అనవసరం.

(అంతరాయం)

ఎప్పుడు అని అంటున్నారు. నిన్న రాత్రి ఫైల్ నాకు వస్తే ఈ రోజు ఉదయం ప్రాసిక్యూషన్‌కి ఆర్డర్ ఇచ్చాను.

Mr. Speaker:- What more you want? The Government has already ordered the prosecution.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- ముఖ్యమంత్రిగారు మాకు మాట్లాడే పద్ధతి గురించి చెబుతూ ఉన్నారు. మాకు పెద్దలంటే గౌరవము. తల్లిదండ్రులంటే గౌరవము. మామ అంటే గౌరవము. వారి పద్ధతి మాది కాదని చెబుతున్నాను. తమ ద్వారా మనవిచేసేది ఏమిటంటే, ఈ విషయం గురించి కాంగ్రెస్ పార్టీవారే లేవనెత్తడం జరిగింది. ఏలేరు స్కాంగానీ, ఇప్పటి విషయం గానీ, ఏదయినప్పటికి ప్రశ్న వేసింది మేమే. ఆయనని ఎప్పుడు సస్పెండ్ చేస్తున్నారు? ఎప్పుడు ప్రాసిక్యూట్ చేశారో చెప్పమనండి. మేము ప్రశ్న వేసిన తరువాత ప్రాసిక్యూట్ చేయడం జరిగింది. కమీషనర్ బాధ్యుడు కాదు. ఎప్పుడయితే సుప్రీంకోర్టులో స్పెషల్ లీవ్ పిటీషన్ వేశారో అప్పుడు స్టే ఇచ్చారు ...

(అంతరాయం)

Mr. Speaker:- Please take your seat. What more you want?

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- నేను అన్‌పార్లమెంటరీ వర్డ్స్ ఏమయినా మాట్లాడుతున్నానా? సుప్రీంకోర్టు స్టే ఇచ్చిన తరువాత సబ్‌కోర్టు ఆర్డర్ ఇచ్చి డబ్బులు తీసుకోవడం జరిగిందని చెప్పడం జరిగింది. కలెక్టర్‌గారి కారు కూడా సీజ్ చేశారని లెటర్ వ్రాశారని చెప్పడం జరిగింది. కలెక్టర్‌గారికి సుప్రీంకోర్టు ఆర్డర్ ఉన్నదని తెలియదా? కలెక్టర్ మీద చర్య ఎందుకు తీసుకోవడం లేదు? అప్పుడు కమీషనర్ ఎవరు? ఎవరిని సస్పెండ్ చేశారు? కమీషనర్ పేరు చెప్పడానికి ధైర్యం లేకపోతే ఈ ముఖ్యమంత్రి అసెంబ్లీలో ఇంక ఏమిటి? ఫైల్స్ అన్నీ టేబుల్ మీద పెడతామని ముఖ్యమంత్రి చెప్పారు. రికార్డులో ఉంది. హైకోర్టులో ఏదయినా డిసీషన్ తీసుకున్నట్లయితే అది ఇక్కడ అమలు చేయాలా లేదా చెప్పడం, అసెంబ్లీలో చర్చ జరుగుతోంది. దయచేసి మొత్తం ఫైల్స్ పెట్టమనండి. అప్పుడు అసలు ఎవరు ఉన్నారనేది బయటపడుతుంది. మంత్రిగారు ఒప్పుకున్నారు. హరిజనుల ఇళ్ల స్థలాలకు సంబంధించింది. 'రే'గారి రిపోర్టు, సిబిఐ రిపోర్టు అన్నీ కూడా టేబుల్ మీద పెట్టమనండి. లేకపోతే ముఖ్యమంత్రి ఆశీస్సుల వల్ల ఇది జరిగిందని మేము చెబుతాము.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:- ముఖ్యమంత్రిగారు ఈనాడు కమీషనర్‌ని ప్రాసిక్యూట్ చేయడానికి ఆర్డర్ వేశామని అన్నారు. అసలు అతను అధికారంలో ఉన్నారా? ఆయన ఎవరు?

మిస్టర్ స్పీకర్:- అధికారంలో ఉన్నా లేకపోయినా ప్రాసిక్యూషన్ నడుస్తుంది.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:- అధికారి ఎవరో చెప్పమనండి. ఈ రోజు ప్రాసిక్యూషన్ ఆర్డర్ ఏమిటో చెప్పమనండి. అసలు ఇదివరకే జ్యుడిషియల్ ఎంక్వయిరీ అన్నారు. దీనిలో జ్యుడిషియల్ ఎంక్వయిరీకి ఏమి ఉంది?

మిస్టర్ స్పీకర్:- లాస్ట్ టైమ్ డిస్కస్ చేసి ఆల్‌రెడీ జ్యుడిషియల్ ఎంక్వయిరీ వేశారు....

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:- అంతా అరచేతిలోనే కనబడుతోంది. పెట్టు పెంచారు. 170 పోయి 1000 అయినాయి. 10,000 అయినాయి. 10,000 లకు లెక్క చూసినా రూ. 96,00/- రేటు చేస్తుంది. 96,000 అయితే 20 లక్షల బదులు 90 లక్షలు అయ్యాయి. ఈ విధంగా పెరుగుతూ పోయినట్లు కనబడుతుంది. పిల్లను చంకలో పెట్టుకొని ఊరంతా వెదికినట్లుంది. మళ్లీ ఎంక్వయిరీ ఏమిటి? ఇది మాకు అర్థం కావడం లేదు. తేడా స్పష్టంగా కనబడుతోంది. తప్పు చేసినట్లు కనబడిన తరువాత అసలువారిమీ చర్య తీసుకోకపోగా మళ్లీ ఎంక్వయిరీ ఏమిటి? డబ్బులు వసూలు చేసే పద్ధతి కావాలి. వసూలు చేయమనండి.

(అంతరాయం)

Mr. Speaker:- Please take your seats.

Sri N. Chandrababu Naidu:- Yesterday night I have received the file and today morning I have ordered for prosecution.

Mr. Speaker:- Question No. 7300.

(అంతరాయం)

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- ల్యాండ్ అక్విజిషన్‌లో ఇప్పుడే కాదు. ఓవర్ ఏ పిరియడ్ ఆఫ్ టైమ్ మామూలుగా మొత్తం అనలైజ్ చేస్తే, ఇటీవల ల్యాండ్ అక్విజిషన్ ప్రొసీడింగ్స్‌లోకాని, కోర్టుకి పోవడంవల్ల కాని వీటన్నింటివల్ల 900 శాతం ఎక్కువ ఇవ్వడం జరుగుతోంది. ప్రొసీజర్ మార్చుకోవలసిన అవసరం ఉంది. అది చేసుకు వస్తున్నాము. అయితే ఈ పర్టిక్యులర్ కేస్‌లో సోమశేఖర అనే జడ్జి ద్వారా ఎంక్వయిరీ

జరుగుతోంది. ప్యారలల్‌గా ఏ చర్య తీసుకోవాలో అని సిబిసిఐడి ఎంక్వయిరీ, ప్రాసిక్యూషన్ ఆర్డర్ చేశాము. ఇంకా ఏమయినా సూచనలు ఉంటే చెప్పమనండి. చేద్దాము. అవసర మయితే ఆ ఫైల్ స్పీకర్‌గార్కి ఇస్తాను. వారంతా చూడమనండి. ఇంకా ఏమయినా ఉంటే చెప్పమనండి. I am prepared to take action.

శ్రీ జె.సి. దివాకరరెడ్డి:- అధికారి పేరు చెప్పమనండి. చెప్పడానికి ముఖ్యమంత్రి భయపడితే ఎలా? ..

Mr. Speaker:- I will show you all the details. How many times you repeat the same thing.

(అంతరాయం)

శ్రీ గాదె వెంకటరెడ్డి:- అన్ని పొలిటికల్ పార్టీలవారము ఇక్కడ స్పీకర్‌వద్ద ఫైల్స్ పెట్టమని కోరాము. మంత్రిగారు ఒప్పుకున్నారు. చాలా సంతోషించవలసిన విషయం. మీరు కూడా ప్రొసీజర్ ప్రకారంగా ఫైల్స్ పెట్టండి అనే మాట అంటారనే అభిప్రాయంతో ఉన్నాము. వేరే కాదు.

Mr. Speaker:- I have no objection if the Government wants to place all the files before the House. My job is to show them to you all.

శ్రీ గాదె వెంకటరెడ్డి:- ప్రభుత్వం ఒప్పుకున్నప్పుడు మీకు అభ్యంతరం ఉండడానికి వీలు లేదు.

Mr. Speaker:- I have no objection if the Government wants to place the records before the House. I am not interested to involve in such matters. It is left to the Government.

(Interruptions)

The Government has agreed to place the records before the House. I have no objection for that. But, I cannot insist upon the Government. It is left to the Government.

Rest of the questions are postponed at the request of the Members.

10·20 ఉ· Today we have to complete Agricultural Policy at any cost. At 12 noon the Minister will reply. I have to get discussion law and order for tomorrow. It can be replied even on Monday.

శ్రీ వంకా సత్యనారాయణ (పెనుగొండ):- మా మీద కోపమెందుకండీ·

మిస్టర్ స్పీకర్:- మీ ఇష్యూస్‌నే తీసుకురావడానికి నేను ప్రయత్నం చేస్తున్నాను· మీ పైన కోపం కాదు·

(అంతరాయం)

I am not angry with anybody. I have got lot of patience. My point is, I want to bring as many as issues before the House. That is way, you complete Agricutural Policy today. Law and Order issue will come tomorrow.

క్వశ్చన్ నెం·39 (4609)

(21-7-98వ తేదీనుండి పోస్ట్‌పోన్ చేయబడినది)

శ్రీ ఎం· కోదండరెడ్డి:- అధ్యక్షా, గౌరవ ముఖ్యమంత్రిగారు అనేక పర్యాయాలు హైదరాబాద్ సిటీలో పారిశుధ్యనిమిత్తం ఆకస్మిక తనిఖీలు చేయడం జరిగింది· రోడ్లపైన చెత్త, చెదారం ఎక్కువగా ఉండి అపరిశుభ్రంగా ఉంచినందుకు అధికారులపై చర్యలు తీసుకోవడం కూడా జరిగింది· ఈ చెత్తాచెదారాలను ఎత్తివేసి స్పెసిఫిక్‌గా ఫలానా చోట డంప్ చేయుటకు హైదరాబాద్ సిటీలో ఎక్కడెక్కడ ఏ ఏ ప్రాంతాలను గుర్తించారు? గతంలో మునిసిపల్ కమిషనర్‌గా పదవిబాధ్యతలు నిర్వహించిన శ్రీమతి రేచల్ ఛటర్జీగారు ఈ చెత్తా చెదారాలను ఎత్తించేందుకు కొన్ని స్కీమ్స్ తయారు చేశారు· పేదవారికి రిక్షాలు ఇచ్చి వారికి జీతం సగం మునిసిపల్ కార్పొరేషన్ భరించగా, సగం కాలనీ వారు భరించే వారు· ఇప్పుడు ఆ స్కీమ్ ఉందా? ఈ స్కీమ్ వల్ల ఎంత మంది లబ్ధి పొందుతున్నారు? ఈ స్కీమ్ విషయమై మునిసిపల్ కార్పొరేషన్ ఎంత సొమ్ము కేటాయించింది? స్పష్టంగా చెప్పండి· అడిక్‌మేట్ ప్రాంతంలో ఒక డంపింగ్ కేంద్రం ఉంది· దీనివల్ల ప్రజలు చాలా ఇబ్బందులకు అనారోగ్యానికి గురౌతున్నారు· ఈ కేంద్రాన్ని షిఫ్ట్ చేయమని అనేక వినతి పత్రాలు అందజేశారు· నేటికీ అక్కడ డంపింగ్ జరుగుతోంది· దీన్ని షిఫ్ట్ చేసే విషయంలో ఏమేమి చర్యలు చేపడతారో తెలియజేయండి··

శ్రీ బండారు సత్యనారాయణమూర్తి:- శ్రీమతి రేచల్ ఛటర్జీ కమీషనర్‌గా ఉన్న కాలంలో మూడు స్కీమ్స్ ఇంట్రడ్యూస్ చేయడం జరిగింది· (1) వాలెంటరీ గార్బేజ్ డిస్పోజల్ స్కీమ్· దీని ద్వారా 380 కాలనీలకు 528 ట్రైసైకిల్స్ ఇచ్చాము· ట్రైసైకిల్

నడిపేవారికి జీతమేమో వెల్ఫేర్ అసోసియేషన్ వారు ఇచ్చే విధంగా, మున్సిపల్ కార్పొరేషన్ ఇచ్చే విధంగా చేశాము. (2) వాలంటరీ స్వీపింగ్ స్కీమ్. దీని ద్వారా స్వీపింగ్ ఎవరైతే కాలనీలో చేసుకొంటారో వారికి అసోసియేషన్ వారు 50 శాతం, మునిసిపల్ కార్పొరేషన్ వారు 50 శాతం ఇవ్వడం జరుగుతుంది. (3) ఎక్స్‌నోరా స్కీమ్. దీనిద్వారా వాలెంటరీగా ఆర్గనైజ్ చేసుకొంటున్నారు. వీరంతడు కలెక్షన్ పాయింట్‌కి తీసుకువచ్చి వేసే విధంగా ఈ స్కీమ్ నడుస్తోంది.

ట్రైసైకిల్, 50 శాతం గార్బేజ్ స్కీమ్ కంటిన్యూ చేస్తున్నారా అని సభ్యులు అడిగారు. మేము ఇదివరకు సాంక్షన్ చేసిన వారికి మాత్రమే పేమెంట్ చేస్తున్నాము. అది వాలెంటరీగా పెట్టాము. ఆ స్కీమ్ కంటిన్యూ చేయడం లేదు. గతంలో ఎక్కడైతే శాంక్షన్ ఇచ్చామో వారికి కార్పొరేషన్ ద్వారా పేమెంట్ చేయడం జరుగుతోందని తెలియజేస్తున్నాను. అడిక్‌మెట్‌లో డంపింగ్ యార్డ్ ఉండేది. ముఖ్యమంత్రిగారి ఆకస్మిక తనిఖీలో చెప్పడం వల్ల ఆ డంపింగ్ యార్డ్‌ని తీసివేయడం జరిగిందని తెలియజేస్తున్నాను.

శ్రీ డి. నాగేందర్:- అధ్యక్షా, జంటనగరాల్లో ఉన్న గార్బేజ్ వేస్ట్‌ని తీసేసి దాని ద్వారా పవర్ జనరేట్ చేయాలని గతంలో ప్రభుత్వం దగ్గర ఒక ప్రపోజల్ ఉన్నట్లు మునిసిపల్ శాఖ మంత్రి, ముఖ్యమంత్రి చెప్పడం జరిగింది. ఆ ప్రపోజల్ ఇప్పుడు ప్రభుత్వం దగ్గర ఉందా? ఉంటే ఎప్పటి లోపు కంప్లీట్ చేస్తారు?

హైదరాబాద్ సిటీలోని స్లమ్ ఏరియాల్లో గార్బేజీ రోజు రోజుకి పెరుగుతోంది.

మిస్టర్ స్పీకర్:- క్వశ్చన్ వేయండి.

శ్రీ డి. నాగేందర్:- అధ్యక్షా, సూరత్‌లో భయంకరమైన ప్లేగు వ్యాధి ఈ చెత్తా చెదారం వల్ల వచ్చింది. అటువంటి ప్రమాదమే మన సిటీలో కూడా వచ్చే సూచనలు కనిపిస్తున్నాయి. ముఖ్యమంత్రిగారే స్వయంగా ఆకస్మిక తనిఖీలు నిర్వహించి గార్బేజీ ఎక్కడైతే నిల్వ ఉంచబడిందో అక్కడ అధికార్ల పనితీరుపై మండిపడుతున్నారు. అయినప్పటికీ అధికార్లు నిర్లక్ష్యం ప్రదర్శించి గార్బేజీని తీసివేయడంలో అలసత్వం ప్రదర్శిస్తున్నారు. గార్బేజీ క్లీనింగ్ కార్యక్రమాలు కేవలం పోష్ కాలనీలలోనే పెట్టారా? లేక స్లమ్ ఏరియాల్లో పెట్టారా? అని ప్రశ్నిస్తున్నాను. అధికార్లకు చెపుతున్నప్పటికీ వారు చర్యలు తీసుకోవడం లేదు. స్లమ్ ఏరియాల్లో పారిశుధ్య విషయమై ప్రభుత్వం చర్యలు చేపడుతుందా? విజయనగర్ కాలనీ మెయిన్ రోడ్డుని పరిశీలించండి. అక్కడ ఎంత చెత్త ఉంటుందో తెలుస్తుంది. హుమాయత్ నగర్, సీతారాంబాగ్ తదితర చోట్ల అట్లాగే ఉంది. మొన్న వచ్చిన వర్షాల వల్ల మన అసెంబ్లీ ముందు కూడా సిల్ట్ వచ్చి చేరింది. దీనిని కలెక్ట్ చేయడానికి ప్రభుత్వం ఒక మంచి కార్యక్రమాన్ని చేపట్టాలి. హైదరాబాద్ సిటీని టూరిస్ట్ సిటీగా మారుస్తానని ముఖ్యమంత్రిగారు అంటున్నారు ఈ హైదరాబాద్ సిటీ 'హైటెక్ సిటీగా' మారుతుందా లేక గార్బేజీ సిటీగా మారుతోందా అని ప్రశ్నిస్తున్నాను.

శ్రీ బండారు సత్యనారాయణమూర్తి:– అధ్యక్షా, సభ్యులు ఈ గార్బేజీని వినియోగించు కోడానికి ఏదైనా ఇండస్ట్రీని ఏర్పాటు చేశారా అని ప్రశ్నించారు· 'సెల్కో ఇంటర్‌నేషనల్' ద్వారా హైదరాబాద్‌లో సాలిడ్‌వేస్ట్ మైనింగ్ ప్రోగ్రాం ద్వారా 810 మేగావాట్ పవర్ తయారు చేయడం మరియు అర్గానిక్ ఫెర్టిలైజర్స్ తయారు చేయడానికి ఎం·ఓ·యు ఎంటర్ అయినాము· వారు 25 శాతం కావాల్సిన గార్బేజ్‌ని లిఫ్ట్ చేసుకోడానికి, 10 రూపాయలు రాయల్టీ పే చేయడానికి, ల్యాండ్ లీజ్ కూడా 5 శాతం రాయల్టీ వారు ఇవ్వడానికి కమిట్ అయినారు· వీరితో ఎం·ఓ·యు ఎంటర్‌అయి సంవత్సరం అయ్యింది· సెల్కో ఇంటర్నేషనల్ వారు తిరిగి ప్రభుత్వంలో గార్బేజ్ లిఫ్టింగ్ 25 శాతం కాదనే 10 శాతం లిఫ్ట్ చేస్తామని నెగోసియేషన్స్ చేశారు దీని విషయం త్వరలో చర్చిస్తాం· సెల్కో ఇంటర్నేషనల్ ద్వారా పవర్ ప్రొడక్షన్ కోసం కృషి చేస్తున్నాం· త్వరలో ఫైనలైజ్ చేస్తాము· హైదరాబాద్ సిటీని పరిశుభ్రముగా చేయుటకు గాను గౌరవ ముఖ్యమంత్రిగారు అనేక కార్యక్రమాలు తీసుకోవడం జరిగింది· హైదరాబాద్‌ని క్లీన్ సిటీగా చేయడానికి ప్రయత్నం చేశారు· ఈ విషయాలన్నీ సభ్యులు శ్రీ నాగేందర్‌గార్కి తెలియనివి కావు· నాగేందర్‌గారు ఆత్మవిమర్శ చేసుకొంటే తప్పకుండా ఒప్పుకొంటారు· సాలిడ్‌వేస్ట్ మైనింగ్ ఇంప్రూవ్ చేయడానికి ఎగ్జిస్టింగ్ అమౌంట్ కాకుండా హడ్కో ద్వారా 14·8 కోట్ల రూపాయలు తీసుకువచ్చి హైడ్రాలిక్ డంపర్స్‌ని పెట్టి వెహికిల్స్ ఇంప్రూవ్ చేసి డంపర్స్ ద్వారా కలక్షన్ పాయింట్స్ అన్ని ఇంప్రూవ్ చేయడం జరుగుతోంది· ఎంతమందికి ట్రై
10·30 ఉ· సైకిల్స్ యిస్తున్నారని అడిగారు· వాస్తవానికి ఈ రోజు 140 కి·మీ రోడ్ వైడనింగ్ కోసం నైట్ టైము పని పెట్టాము· 25 లొకాలిటీస్‌లో మనం ఈ పనిని కాంట్రాక్ట్ బేసిస్‌లో డే అండ్ నైట్ పని చేయిస్తున్నాము· ఇక్కడ కొన్ని ప్రాంతాలను ఇంప్రూవ్ చేయాలన్న ఉద్దేశ్యంతో ఫైనాన్స్ సోర్స్‌ను పెంచుకుని, మొత్తం స్లం ఏరియాలలో, ఏదైతే మెయిన్ రోడ్స్, స్ట్రీట్స్ వున్నాయో వాటిని కోస్టల్ ఏరియాలలో మనం మెయిన్‌టేన్ చేస్తున్న విధంగా చేయాలని నిర్ణయించాము· అందుకొరకు ఆయా స్లం ఏరియాల చుట్టు ప్రక్కల వున్న వాళ్లను కూడా కాంట్రిబ్యూట్ చేయవలసిందిగాను, బాధ్యత వహించవలసిందిగాను అడిగాము· వారే కనుక కొంతమంది స్టాఫ్‌ను ఎంగేజ్ చేసుకున్నట్లయితే వారికి ఎం·సి·హెచ్ ద్వారా కొంత డబ్బు యిచ్చే విధంగా ఏర్పాటు చేయడం జరిగింది· అలాగే స్లం ఏరియాలలో ఇంప్రూవ్‌మెంట్ కోసం, గార్బేజ్ లిఫ్టింగ్ కోసం కార్యక్రమాలను చేపట్టడం జరుగుతోందని కూడా తమ ద్వారా తెలియజేస్తున్నాను· అలాగే త్వరలోనే హైదరాబాదును ఇంకా విస్తరింపజేసి, దీనిని క్లీన్ సిటీగా అభివృద్ధి చేయాలన్న వుద్దేశ్యంతో గార్బేజ్ లిఫ్టింగ్ కూడా ఎక్కువ చేయాలన్న పద్ధతిలోనే మేము వున్నామని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను·

శ్రీ డి· నాగేందర్:– అధ్యక్షా, ఇప్పుడు మంత్రిగారు చెప్పిన దానిని మేము ఒప్పుకుంటున్నాము· అయితే ఇందులో కొన్ని ఇబ్బందులు వున్నాయి· ప్రత్యేకంగా గార్బేజ్‌ను కలెక్టు చేయడం గూర్చి, ప్రయివేటు వారికి మీరు పనిని అప్పగించారు· అయితే ఇందులో కొంత ఇబ్బంది వుంది· ఈ గార్బేజ్ కలెక్టు చేసుకున్న వెహికిల్స్ ఉదయం పూట సిటీలో రోడ్స్‌పై వెళుతుంటే చుట్టు ప్రక్కల ప్రయాణం చేస్తున్న ప్రజలు చాలా ఇబ్బందులు పడవలసి వస్తున్నది· ఆ స్మెల్‌ను భరించలేని పరిస్థితులు వున్నాయి· దాని మూలంగా

రోగాలు వచ్చే అవకాశం కూడా వుంది. అలాగే స్వీపింగ్ కూడా జనాలు రోడ్లపై తిరిగే సమయంలో నిర్వహించబడ ౧ మూలంగా జనులు ఇబ్బందులను ఎదుర్కొన వలసి వస్తున్నది. కనుక సామాన్య మానవుడి ఇబ్బందులను తీర్చే విధంగా తమరు తగు చర్యలు తీసుకోవలసిందిగా తమ ద్వారా మంత్రిగారికి మనవిచేస్తున్నాను.

శ్రీ సి. కృష్ణ యాదవ్ (హిమాయత్‌నగర్):- అధ్యక్షా, గతంలో పోల్చి చూసినట్లయితే, నేడు మన సిటీ, ఈ జంట నగరాలు ఎంత పరిశుభ్రంగా వుంటున్నాయో గమనించవచ్చు. ఆ సందర్భంలో నేను ప్రత్యేకంగా ఈ ప్రభుత్వాన్ని అభినందిస్తున్నాను. అదే సందర్భంలో నేను మంత్రిగారిని, ఎన్ని ఏరియాలలో ప్రైవటైజేషన్ చేశారో తెలుప వలసిందిగా కోరుతున్నాను. అలాగే ఆ పనులు ఇంకా కొనసాగుతున్నదీ లేనిదీ కూడా తెలుప మంటున్నాను. మెన్ రోడ్స్ ప్రైవటైజ్ చేసిన మాట వాస్తవమా? ఇంటీరియల్ ప్రాంతాలలో స్వీపర్స్ వుండటం లేదన్న ఫిర్యాదులు చాలా వున్నాయి. మరి ఈ విషయమై ప్రభుత్వానికి ఏమైనా ఫిర్యాదులు అందాయా? ఇక బతకమ్మకుంటలో గార్బేజ్ డంపింగ్ మూలంగా ఆ ప్రాంతాల ప్రజలు అనారోగ్యంతో చాలా యిబ్బందులు పడుతున్నారు. దానిని అక్కడి నుంచి తొలగించవలసిందిగా ప్రభుత్వాన్ని కోరడం జరిగింది. ముఖ్యమంత్రిగారు కూడా ఈ ప్రాంతాన్ని ఎన్నోసార్లు పర్యటించడం జరిగింది. ఇక్కడి పరిస్థితులను చూశారు. ఈ 12, 14 ఎకరాల భూమిలో గార్బేజ్‌ను డంప్ చేయడం ద్వారా ఆ ప్రాంత ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారు. ఈ సందర్భంలో నేను తెలియజేసేదేమంటే ఇప్పుడు అక్కడి నుంచి ఈ గార్బేజ్‌నంతా కాచిగూడా కబేళా ప్రాంతం వద్దకు తెచ్చి వేస్తున్నారు. ఆ చుట్టుప్రక్కల చాలా స్లం ఏరియాలు వున్నాయి. అందరూ కూడా చాలా ఇబ్బందులు పడుతున్నారు. అనారోగ్యం పాలవుతున్నారు. ఎన్నిసార్లు ఈ విషయమై మునిసిపల్ అధికారులకు తెలిపినా ఎటువంటి చర్యలూ తీసుకోలేదు.

అలాగే ప్రస్తుతం మీ వద్ద పనిచేస్తున్న స్వీపర్స్ సంఖ్య ఎంత? మళ్లీ రిక్రూట్ చేసుకునే ఆలోచన ఏమైనా వుందా? అలాగే బస్తీలలో, కాలనీలలో వాళ్లు రిక్షాలు కావాలని అడిగినప్పటికీ మునిసిపల్ అధికారులు ప్రొవైడ్ చేయడం లేదన్న విషయాన్ని తమ ద్వారా మంత్రిగారి దృష్టికి తెస్తున్నాను. ఈ విషయమై జన్మభూమి కార్యక్రమంలో రెండుసార్లు అధికార్లకు తెలియజేసినప్పటికీ, రిక్షాలు యివ్వడం లేదని తమకు తెలుపు తున్నాను. అలాగే ఇంటీరియర్ ప్లేసెస్‌లో స్వీపర్స్‌ను వేయడానికి చర్యలు తీసుకోవలసిందిగా కోరుతున్నాను. వారికి ప్రయివేటు వారు డబ్బు యిస్తున్నారా? డెయిలీ వేజెస్ పే చేస్తున్నారా? ఎంత డబ్బు యిస్తున్నారు? ఇంకా వేజీను పెంచే ప్రతిపాదన ఏదైనా వుందా? ఈ విషయాలను తెలుపవలసిందిగా తమ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:- ప్రయివేటు వారికి పని అప్పగిస్తే, పని బాగా జరుగు తుందని ఉద్దేశ్యం. ఇవ్వారు బాగుంది అయితే ఇక్కడ వున్న సానిటరీ ఇన్‌స్పెక్టర్స్, ఉద్యోగులు మామూళ్లు యివ్వవలసిందిగా వారిని అడుగుతున్నారనీ, అలా యివ్వక పోయినట్లయితే వారికి వచ్చేటువంటి జీతాలను ఆపుతామంటున్నారనీ, లంచం యివ్వకపోతే జీతాలను ఎల్.బి నగర్ పరిధిలో రెండు నెలలుగా ఆపినట్లుగా తమకు తెలియజేస్తున్నాను.

మరి ఇలాంటి వ్యక్తులపై మీరు ఏమి చర్య తీసుకోబోతున్నారని ప్రశ్నిస్తున్నాను. ప్రత్యేకంగా ఎల్.బి. నగర్‌లో జరిగిన మామూళ్ల విషయమై తమరు తగు చర్య తీసుకోవలసిందిగా మనవిచేస్తున్నాను.

శ్రీ మహమ్మద్ అమానుల్లాఖాన్ (చాంద్రాయణగుట్ట):– అధ్యక్షా, ఈ గార్బేజ్ లిఫ్టింగ్ అన్నది మునిసిపల్ కార్పొరేషన్ యొక్క విధిలో ఒక భాగం. దానిని మీరు కంట్రాక్టుకు యిస్తున్నారంటున్నారు. అసలు ఈ పనిని మీరు నిర్వహిస్తున్నారా? లేక ప్రయివేటు వారికి యిస్తున్నారా? ప్రయివేటు వారికి ఎన్ని టన్నులు గార్బేజ్‌కి ఎంత డబ్బుని యిస్తున్నారు? ఇదంతా ఏదో గందరగోళంగా వుంది. గార్బేజ్ లిఫ్టు చేయకుండానే, చేసినట్లుగా సర్టిఫికేట్స్‌ను కాలనీల నుండి పొంది తమ నుండి డబ్బు సేకరిస్తున్నట్లుగా కూడా మాకు సమాచారం వుంది. అలాగే గార్బేజ్ లిఫ్టింగ్ అండ్ డంపింగ్‌లో కూడా చాలా ఇబ్బందులను మనం ఎదుర్కొంటున్నాము. ఈ గార్బేజ్ లిఫ్టింగ్ మూలంగా జరుగుతున్న అవకతవకలు, ఇబ్బందులు ఎల్.బి.నగర్‌లో మనకు వెల్లడి అయ్యాయి. అలాగే డంపింగ్ విషయంలో కాదిగూడా, గోల్కొండ ప్రాంతాలలోని ప్రజలు చాలా ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. అక్కడి ప్రజలు అనారోగ్యానికి గురి అవుతున్నారు. గోల్కొండ చారిత్రక, పర్యాటక స్థలం, దాని వెనకాల ఈ గార్బేజ్‌ను వేయడం మూలంగా ఆ ప్రాంతపు ప్రాముఖ్యతకి దెబ్బతగులుతుంది. కనుక నేను చెప్పేది ఏమంటే, ఆయా ప్రాంతాలలో గార్బేజ్‌ను డంప్ చేయకుండా ఇంకేదైనా ప్రాంతానికి, అంటే 40, 50 కి.మీ. దూరంలో వేస్తే బాగుంటుందని నా సూచన. గోల్కొండ పర్యాటక స్థలం గనుక ఈ విషయమై తమరు ఆలోచించవలసిందిగా కోరుతున్నాను. వెంటనే తగు చర్యలు తీసుకోవలసిందిగా తమ ద్వారా మంత్రిగారికి మనవిచేస్తున్నాను.

శ్రీ బద్దం బాల్‌రెడ్డి (కార్వాన్):– అధ్యక్షా, ఈ గార్బేజ్‌ను లిఫ్టు చేయడాన్ని ప్రయివేటు వారికి యివ్వడం మూలంగా కార్పొరేషన్ కొంత మెరుగు పడింది. కానీ మెయిన్ రోడ్స్, కాలనీలలో మాత్రమే ఈ శుభ్రత కనపడుతున్నది. మురికివాడల పరిస్థితి అలాగే వుంది. పాత బస్తీ ప్రాంతంలో మురికిని తొలగించే పని జరగడంలేదు. ఈనాడు ఈ గార్బేజ్ అన్నది బాగా పెరిగింది. దానిని తొలగించేందుకు ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవలసి వుంది. ఎల్.బి. నగర్‌లో అబ్జక్షన్ వుంది. అలాగే నా నియోజకవర్గం గోల్కొండ గూర్చి కూడా చెప్పాల్సి వుంది. ఆ ప్రాంతం చారిత్రక ప్రాముఖ్యం కల్గిన ప్రాంతం, పర్యాటకులైన జనుల సందడి ఎక్కువ. ఆ వెనుక కాలనీలు కూడా వున్నాయి. మరి అలాంటి ప్రాంతంలో ఈ గార్బేజ్‌ను డంప్ చేయడం జరుగుతోంది. దాని ద్వారా అక్కడ నివసించే ప్రజలు చాలా ఇబ్బందులుపడుతున్నారు, అనారోగ్యం పాలవుతున్నారు. చాలా మంది హాస్పిటల్స్ పాలు కూడా కావలసి వస్తున్నది. మొన్న నేను బోనాలు పండుగ సందర్భంగా ఆ ప్రాంతానికి వెళ్లడం జరిగింది. అప్పుడు ఆ ప్రాంతంలోని ప్రజలు నాకు ఈ గార్బేజ్ డంపింగ్ విషయమై తాము పడుతున్న ఇబ్బందులను గూర్చి తెలిపారు, ఆ పిట్‌ను అక్కడ క్లోజ్ చేయించమని కోరారు. నిజానికి అక్కడి ప్రజలు చాలా ఇబ్బందులుపడుతున్నారు. కనుక నేను తమరి ద్వారా మంత్రిగారికి మనవిచేస్తున్నాను. దయచేసి అక్కడ ఆ పిట్‌ను క్లోజ్ చేయమని కోరుతున్నాను.

Sri Asaduddin Owaisi:- Speaker Sir, would the Hon'ble Minister be kind enough to say that in the last Budget,

whether the Finance Minister has stated that to clear all this garbage and dump, an Australian technology is going to be used. We are going to get some Australian aid. Is it being used or not? Secondly, Speaker Sir, whenever this garbage is taken away from localities, it is a fact that it is being dumped in the outskirts of the city. What steps are you going to take to stop this?

శ్రీ టి· సత్యనారాయణమూర్తి:- అధ్యక్షా, గౌరవ సభ్యులు కృష్ణయాదవ్ మాట్లాడుతూ స్ట్రెంగ్త్ ఎంత అని అడిగారు· మొత్తం 5,297 మంది కంటింజెన్సీ వర్కర్స్ వున్నారు· 370 మంది సానిటరీ జవానులు, 55 మంది సానిటరీ సూపర్‌వైజర్స్, వున్నారు· ఎన్ని కి·మీ· ప్రైవేటైజ్ చేస్తున్నారని అడిగారు· అలాగే వైట్ స్వీపింగ్ ఎన్ని కి·మీ· అని అడిగారు· 140 కి·మీ· అని ఇందాకే చెప్పాను· 27 లొకాలిటీలను ప్రయివేటైజ్ చేశాము· దానికి ఎంత డబ్బు ఖర్చు అవుతుందని వారడిగారు· సుమారు రెండు కోట్ల రూపాయలు ప్రయివెటైజ్ చేసిన దానికోసం మేము పేమెంట్ చేస్తున్నాము· కృష్ణ యాదవ్‌గారు బతకమ్మ కుంట గార్బేజ్ విషయం అడిగారు· అది తొలగించడం జరిగింది· ఈ విషయం అందరికీ తెలుసు· అది అక్కడ నుంచి తీసి వేయవలసిందిగా ఎం·సిహెచ్· వారికి ఇన్‌స్ట్రక్షన్స్ యిచ్చాము· రాఘవరెడ్డిగారు మాట్లాడుతూ, కాంట్రాక్ట్ బేసిస్‌మీద అపాయింట్ చేసిన వారికి వేజ్ గూర్చి గైడ్‌లైన్స్ అబ్జర్వ్ చేస్తున్నారాని, దానిని ఇంప్లిమెంట్ చేస్తున్నారా అడిగారు· మేము అగ్రిమెంట్ పీరియడ్‌లోనే ఇంప్లిమెంటేషన్ గూర్చి కూడా ఇన్సిస్ట్ చేశాము· వేజ్ ఇంప్లిమెంటేషన్ ప్రకారం కంట్రాక్ట్ లేబర్‌కు పేమెంట్స్ యివ్వడం జరుగుతోందని తమ ద్వారా గౌరవసభ్యులకు తెలియజేస్తున్నాను· కోదండరెడ్డిగారు
10·40 ఉ· మాట్లాడుతూ స్లమ్ ఏరియాల్లో శానిటేషన్ అభివృద్ధి కోసం ప్రయత్నం చేస్తారా అని అడిగారు· పారిశుద్ధ్య పని వారిని తగ్గించాము· ప్రయివేటైజేషన్ చాలా బాగుందని చెప్పి శ్రీ బద్దం బాల్‌రెడ్డిగారు చెప్పారు· ప్రస్తుతం ఉన్న సిబ్బందితో నెగోషియేషన్స్ చేయవలసి ఉంది· వాళ్లను ఒప్పించి డె బై డే ఈ ప్రయివేటైజషన్ మేము పెంచుకొంటాము· నైబర్‌హుడ్‌తో కొంత కోఆర్డినేషన్ పెంచుకొని అవసరం అనుకొంటే వాళ్ల ద్వారా అపాయింటుమెంటు చేసుకొని వారి నుంచి డబ్బు కొంత పేమెంటు చేయడం కోసం నైబర్‌హుడ్ కమిటీస్‌తో మాట్లాడుతున్నాము· నిన్న కమీషనర్‌తో కూడా మాట్లాడినాము· ఇలాంటి లొకాలిటీస్‌ను ఐడింటిఫై చేసి నైబర్‌హుడ్ కమిటీస్‌తో మీటింగ్ పెడుతున్నాము· మొత్తం హైదరాబాద్ సిటీ క్లీన్‌నెస్ కోసం ప్రయత్నం చేస్తున్నాము· వర్షం నీటివలన కాని డ్రయిన్ వాటర్ వల్ల కాని గార్బేజ్ వేయడం వలన గాని వాటర్ పొల్యూషన్ అవుతుంది· గార్బేజ్ గురించి ప్రత్యేక శ్రద్ధతో స్పెషల్ డ్రైవ్ పెట్టి ఇవాళ ఈ కార్యక్రమం చేస్తున్నామని తమరి ద్వారా తెలియజేస్తున్నాను· ఆస్ట్రేలియన్ టెక్నాలజీ మీరు వాడుతున్నారా అని అడిగారు· ప్రస్తుతానికి కమీషనర్‌గారిని లేటెస్టు టెక్నాలజీని ఐడింటిఫై చేయమని చెప్పాము· వారు సింగపూర్, మలేషియా వెళ్లి రావడం జరిగింది· ఒక కమిటీ కూడా రావడం జరిగింది· వారిని లేటెస్టు ఎక్విప్‌మెంటు ఇవ్వమని అడిగాము· ఫారెన్ నుంచి లేటెస్టు ఎక్విప్‌మెంట్స్ తెప్పించి, వ్యాక్యూమ్ క్లీనర్స్‌ను వాడి హైదరాబాదు సిటీని క్లీన్ సిటీగా అభివృద్ధి చేస్తామని గౌరవ సభ్యులు తెలియజేస్తున్నారు·

శ్రీ బద్దం బాల్‌రెడ్డి:- అధ్యక్షా, గోల్కొండ డంపింగ్ యార్డు విషయంలో మంత్రిగారు సమాధానం చెప్పలేదు.

శ్రీ టి. సత్యనారాయణమూర్తి:- అధ్యక్షా, మనకు మూడు డంపింగ్ యార్డులు ఉన్నాయి. 1. ఆటోనగర్, 2. గోల్కొండ, 3. గంటంగూడా. ముఖ్యమంత్రిగారు గోల్కొండ ఏరియాను టూరిజం ప్యాకేజి క్రింద పెట్టాలని ఆలోచిస్తున్నారు. ఆల్టర్‌నేట్ స్పైటు దొరికిన తరువాత గోల్కొండలోని డంపింగ్ యార్డును షిఫ్టు చేయడానికి ప్రయత్నం చేస్తానని తమరి ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

శ్రీ సి. కృష్ణయాదవ్:- అధ్యక్షా, బతకమ్మకుంటలో ఇప్పుడు ఉన్నటువంటి గార్బేజివల్ల అక్కడ ఉన్నటువంటి వారికి ఇబ్బంది కల్గుతుంది. ఇప్పుడు ఆ గార్బేజి తీసుకొని వెళ్లి కబేళా దగ్గర వేస్తున్నారు. వాళ్లకి ఇబ్బంది కల్గుతోంది. 12 ఎకరాల్లో గార్బేజి నింపివేశారు. వాసన రాకుండా జబ్బులు రాకుండా ఏమి చర్యలు తీసుకొంటున్నారు? దాని మీద మట్టి పోసి లెవెల్ చేయండి. మంత్రిగారు ఆకస్మిక తనిఖీకి వచ్చినప్పుడు గార్బేజిని తీసివేస్తామన్నారు. రిక్షాలు అడిగిన వాళ్లకి రిక్షాలు ఇస్తామన్నారు దాని విషయం కూడా చెప్పాలి.

శ్రీ టి. సత్యనారాయణమూర్తి:- అధ్యక్షా, రిక్షాలను కొనసాగించమన్నాము. ఎవరన్నా రిక్షాలు కావాలని అనుకొంటే రిక్షాలు ఇవ్వడం జరుగుతోంది. నేను విజిట్ చేసినపుడు బతకమ్మకుంట గార్బేజిని క్లోజ్ చేయమని చెప్పాము. అక్కడ హైడ్రాలిక్ డంపర్స్ ద్వారా పబ్లిక్ న్యూసెన్సు లేకుండా ఆల్టర్‌నేటివ్ అరేంజిమెంట్సుకు నేను ప్రయత్నం చేస్తానని గౌరవ సభ్యులకు చెబుతున్నాను. శ్రీ నాగేందర్ మాట్లాడుతూ కాచిగూడా వద్ద డంపింగ్ యార్డు వుంది అన్నారు. అది అఫీషియల్ కాదు అక్కడ స్థానికంగా ఉన్న వాళ్లు వేస్తున్నారు. వెంటనే మున్సిపల్ కార్పొరేషన్ వాళ్లను పంపించి డంపింగ్ యార్డును క్లోజ్ చేయమని చెబుతామని మీ ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

శ్రీ మల్‌రెడ్డి రంగారెడ్డి (మలక్‌పేట):- అధ్యక్షా, మంత్రిగారు పోయిన సారి అసెంబ్లీ మీటింగ్సు అప్పుడు కూడా దీని విషయం చెప్పారు. నా నియోజకవర్గంలో హైదరాబాదులో ఉన్నటువంటి అన్నింటికంటే ఎక్కువ గార్బేజి వేసేటటువంటిది ఆటోనగర్‌లో వుంది. ఆ యొక్క గార్బేజిని వేయడంవలన 47 కాలనీలు, 16 గ్రామాలలోని ప్రజలు లేచిపోయేటటువంటి ప్రమాదం వుంది. చాలాసార్లు మంత్రిగారి దృష్టికి కమీషనర్‌గారి దృష్టికి తీసుకొని వచ్చాను. ఇక్కడ కబేళా నుంచి తీసుకొని పోయిన వ్యర్థపదార్థాలు అన్నీ అక్కడ వేయడం జరుగుతోంది. విజయవాడ నేషనల్ హైవే మీద వెహికిల్సు పైన వెళుతూవుంటే రెండు గంటలపాటు ఆ వాసన ఉంటుంది. ఆ రోడ్డు ఎప్పుడు ఉదయం, మధ్యాహ్నం పూట అయినా రష్‌గా వుండే ప్రాంతం. ఆటోనగర్ ప్రాంతంలో ఎన్నో సంవత్సరాల నుంచి వేస్తున్నారు. దానిని వేరే ప్రాంతానికి మార్చడానికి ప్రతిపాదనలు చేశారా? చేయకపోతే అక్కడ ఉన్నటువంటి 47 కాలనీలు 16 గ్రామాల ప్రజలను అక్కడ నుంచి తరలించవలసినటువంటి ప్రమాదం వుంది. దాని మీద ఏమి చర్యలు తీసుకొంటున్నారు?

శ్రీ బి. సత్యనారాయణమూర్తి:- అధ్యక్షా, ఒరిజినల్‌గా ఈ గార్బేజ్ పెట్టినప్పుడు ఆటోనగర్ ఐసోలేటెడ్ ప్రాంతం. తరువాత, తరువాత పెరుగుతూ వచ్చింది. అక్కడ ఉన్న ప్రజలకు ఇబ్బంది కలుగకుండా ఎప్పటికప్పుడు మిషన్ను ద్వారా లెవెల్సు చేసి మన్నువేసి సిష్టమేటిక్‌గా డంపింగ్ యార్డు మెయిన్‌టైన్ చేయాలని ప్రయత్నం చేస్తున్నాము. ఈ రకమైన కార్యక్రమాలు చేపట్టడం ద్వారా స్థానికులకు ఇబ్బంది లేకుండా చేస్తామని చెప్పి మీ ద్వారా తెలియజేస్తున్నాను. ఆల్టర్‌నేటివ్ అరేంజిమెంటు చేయమని చెప్పారు అది కూడా డిపార్టుమెంటు వాళ్లతో మాట్లాడి ఇంకో ప్రాంతానికి షిఫ్టు చేయడానికి ప్రయత్నం చేస్తామని చెప్పి మీ ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

## జీరో అవర్

శ్రీ డి. నాగేందర్:- అధ్యక్షా, అనురాధ అనే అమ్మాయి తనకు అన్యాయం జరుగుతోందని చెప్పి హోం మంత్రిగారికి, మెదక్ ఎస్.పి.కి, సి.ఐ.కి వినతి పత్రాలు సమర్పించారు. ఆ అమ్మాయి పంపించిన వినతి పత్రాలు నా దగ్గర ఉన్నాయి. ఆ అమ్మాయికి వాళ్ల కుటుంబం అంతా కష్టపడి పెళ్లి చేశారు. ఆ అమ్మాయి భర్త అధిక కట్నం కావాలని బాధలు పెడుతున్నారని కొడుతున్నాడని ఎస్.పి.గారి దృష్టికి తీసుకొని రావడం జరిగింది. మెదక్ ఎస్.పి.గారు ఆ అమ్మాయిని తన ఆఫీసులో పొద్దుట నుంచి సాయంత్రం వరకు కూర్చోపెట్టుకొని వుంటే వచ్చేపోయే వాళ్లంతా అనేక విధాలుగా మాట్లాడుతున్నారు. మొన్న వార్తా పత్రికలో ఆ అమ్మాయి పడుతున్న ఇబ్బందులు అన్నీ రావడం జరిగింది. ఆ అమ్మాయి భర్త రేపో, మాపో పెళ్లి చేసుకోవాలని ప్రయత్నం చేస్తున్నాడు. దీని మీద వెంటనే చర్య తీసుకొని ఆ అమ్మాయికి జరుగుతున్నటువంటి అన్యాయాన్ని అరికట్టి భర్తను అరెస్టు చేసి చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని, ఆ అమ్మాయి జీవితాన్ని కాపాడాలని మీ ద్వారా హోం మంత్రిగారిని కోరుతున్నాను.

10.50 ఉ. | శ్రీ ఎ. మాధవరెడ్డి:- అధ్యక్షా, గౌరవసభ్యులు చెప్పిన విషయం మీద తప్పకుండా చర్యలు తీసుకుని ఆ విషయాన్ని గౌరవ సభ్యులకు తెలియచేస్తాను.

శ్రీ వంకా సత్యనారాయణ:- అధ్యక్ష మహాశయా, ఇది చాలా ఇంపార్టెంట్ విషయం. రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్నటువంటి దొపిడీలకు సంబంధించిన క్లూ దీనిలో దొరికింది, అదీ యాక్సిడెంటల్‌గా దొరికింది. రాజస్థాన్ నుండి వచ్చిన ఒక దొంగల ముఠా టెంట్స్ వేసుకుని ఇనుప వ్యాపారం చేస్తున్నామనే పేరుతో నివశిస్తూ రాష్ట్రవ్యాప్తంగా దొపిడీలు చేస్తున్నారు. ఆ విధంగా కాపురం ఉంటున్నటువంటి ముఠా వారికి జరిగిన ఘర్షణలో ఇద్దరు కొట్టుకోవడం, అది చూసి పోలీసులు ఇన్‌వాల్వ్ కావటం జరిగింది. పోలీసులు ఇన్‌వాల్వ్ కాగానే వారు పారిపోవడం జరిగింది. అక్కడి ఆడవారు వారివద్ద ఉన్న డబ్బు అంతా ఒక ట్రంకు పెట్టెలో పెట్టి ఆ పెట్టను ఒక గార్బేజ్‌లో పెట్టడం జరిగింది. దానిని పోలీసులు స్వాధీనం చేసుకుని అందులో మొదట రూ. 58,000 ఉన్నాయని ప్రకటించారు. తరువాత కొందరు గొడవచేస్తే రూ. 2,80,000 అని ఎనౌన్స్ చేశారు. వాస్తవంగా అక్కడ డబ్బుతోపాటు బంగారం, నగలు వంటి విలువైన వస్తువులు కూడా

దొరికాయని, వాటి విలువే లక్షల కొద్దీ ఉంటుందని పేపర్లలో వచ్చింది. వారు 6 బ్యాంకుల నుండి కూడా డబ్బు పట్టుకొచ్చినట్లుగా రుజువైంది. మదనపల్లి, కర్నూలు, తిరుపతి, చిలకలూరిపేట, ఖమ్మం మొదలగు ఊర్లలోని బ్యాంకులలో రూ. 50 మొదలుకొని రూ. 500 నోట్ల వరకు అక్కడ మార్చినట్లు తెలిసింది. ఇన్ని సెంటర్లలో ఎన్నో లక్షల రూపాయలు, బంగారం దొంగతనం చేసి బంగారాన్ని డబ్బుగా మారుస్తున్నప్పుడు ఏలూరులో పోలీసులు పసిగట్టారు. దొంగతనం చేసిన డబ్బు స్వాధీనం చేసుకున్న తరువాత పోలీసులు ఒకసారి రూ. 58,000 మరొకసారి సుమారు రూ. 3,00,000 అని చెప్పటం సరికాదు. పోలీసులు దీనిని దాచటానికి ప్రయత్నిస్తున్నారు. రాష్ట్రవ్యాప్తంగా దొంగతనాలు చేసిన మొత్తం ముఠావారిని పట్టుకునేందుకు ప్రయత్నించకుండా పోలీసులు కేసును తప్పుడు దారులలోకి పోయేట్లు ప్రయత్నం చేస్తున్నారు. ఈ కేసును స్పెషల్ సి.ఐ.డి. వారికి అప్పచెప్పి వీరు రాష్ట్రవ్యాప్తంగా ఎక్కడెక్కడ ఎన్నెన్ని దొంగతనాలు చేశారు, ఏయే బ్యాంకులను దోచారు మొదలైన వివరాలతోపాటు స్వాధీనం చేసుకున్న డబ్బు రూ. 10 లక్షలా, రూ. 20 లక్షలా లేక రూ. 70 లక్షలా అనేది బయటపెట్టాలి. ఏలూరులో దొరికిన డబ్బు పోలీసులు సరిగా కౌంట్ చేయకుండా కౌంటింగ్‌లో తప్పు జరిగిందని చెప్పడం సరికాదు.

శ్రీ ఎ. మాధవరెడ్డి:- గౌరవసభ్యులు ఏలూరులో జరిగిన సంఘటన గురించి చాలా వివరంగా చెప్పారు. కేసులో లోతుపాతులను పరిశీలించుటకు సి.బి.సి.ఐ.డి. ఎంక్వయిరీ వేయాలని సభ్యులు కోరారు. తప్పకుండా సి.బి.సి.ఐ.డి.చే ఎంక్వయిరీ జరిపించి కేసులో అన్ని విషయాలు బయటకు తెచ్చేందుకు ప్రయత్నిస్తాను.

శ్రీ జె. రంగారెడ్డి (మిర్యాలగూడ):- అధ్యక్షా, ఇది చాలా ముఖ్యమైనటువంటి సమస్య, నాగార్జునసాగర్ ఎడమ కాల్వల క్రింద ఉన్న లిఫ్ట్‌ల సమస్య ఇది. తెలంగాణాకు నాగార్జునసాగర్ డ్యామ్ ద్వారా నీరు ఎక్కువగా అందటంలేదు కాబట్టి తెలంగాణాలోని లక్ష ఎకరాలకు లిఫ్ట్‌లద్వారా నీరందించాలని 1954లో మద్రాసు - హైదరాబాదు ప్రభుత్వాలు ఒక ఒప్పందం చేసుకోవడం జరిగింది. ఆ ఒప్పందం ప్రకారం సుమారు 50,000 ఎకరాలకు నీరు సరఫరా చేసేందుకుగాను అవసరమైన లిఫ్ట్‌లను నిర్మాణం చేయటం జరిగింది. దానికనుగుణంగానే 41 లిఫ్ట్‌లు ఎడమ కాలువ క్రింద ఏర్పాటుచేయడం జరిగింది. నల్గొండ జిల్లాలోనేకాక ఖమ్మం జిల్లాలో కూడా లిఫ్ట్‌లు నెలకొల్పారు. వీటి నిర్వహణ బాధ్యత ప్రభుత్వము తీసుకోకుండా రైతులే వాటిని నడుపుకోవాలని 1996లో ప్రభుత్వం నిర్ణయం తీసుకొన్న కారణంగా ప్రస్తుతం 80 శాతం వరకు లిఫ్ట్‌లు నడుపు కోలేని పరిస్థితిలో నేడు రైతులున్నారు. లిఫ్ట్‌లు చాలావరకు మూతపడిన కారణంగా 15,000 ఎకరాలకంటే ఎక్కువ భూములకు నీరు అందటం లేదు. దీనివల్ల నల్గొండ, ఖమ్మం జిల్లాలలో ఉన్న రైతులు బాగా నష్టపోయారు, వీరు చాలా ఇబ్బందులకు గురవు తున్నారు. లిఫ్ట్‌లను రైతులే నడుపుకోవాలని ప్రభుత్వం కోరినందున ఈ పరిస్థితి ఏర్పడింది. అందువల్ల ఆయకట్టులో అంతర్భాగంగా ఈ లిఫ్ట్‌లను కూడా ప్రభుత్వమే మరలా స్వాధీనం చేసుకుని నడిపించాలి. ఈ సమస్యను ముఖ్యమంత్రిగారి దృష్టికి, ఇరిగేషన్ మంత్రిగారి దృష్టికి అనేకమార్లు రైతులు తీసుకువచ్చారు. రైతులు ఈ

విషయమై ఆందోళన చేస్తున్నారు, 400 మంది రైతులు నల్గొండ కలెక్టరేట్ ముందు ధర్నా చేశారు. తొందరగా నిర్ణయం తీసుకోకపోతే రైతులు మరలా నష్టపోయే ప్రమాద ముంది. నల్గొండ జిల్లా డి.డి.ఆర్.సి. మీటింగ్‌లో కూడా ఈ విషయమై ఒక ఏకగ్రీవ తీర్మానం చేయటం జరిగింది. ఆ తీర్మానాన్ని ప్రభుత్వానికి కూడా పంపించాము. ఇది చాలా ముఖ్యసమస్య కాబట్టి ఆ ఏరియా ఎమ్.ఎల్.ఏ.లతో, లిఫ్ట్‌ల అధ్యక్షులు మరియు కార్యదర్శుల వారితో ఒక సమావేశం ఏర్పాటుచేసి లక్ష ఎకరాలకు నీరు ఏ విధంగా అందించాలి, లిఫ్ట్‌లు నడిపించటానికి ఏ విధమైన చర్యలు తీసుకోవాలో నిర్ణయించకపోతే వాటి క్రింద వున్న భూములన్నీ బీడులుగా మారే అవకాశం ఉన్నది. తక్షణమే ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ తుమ్మల నాగేశ్వరరావు:- నిన్న కూడా ఆ జిల్లాలవారితో మాట్లాడాను. మీరు చెప్పినట్లు ఈ విషయంలో సత్వరమే నిర్ణయం చేయాలి. నిర్ణయం చేస్తాము.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:- ఏ నిర్ణయం చేస్తారు?

శ్రీ తుమ్మల నాగేశ్వరరావు:- రాఘవరెడ్డిగారికి అంతా తెలుసు. గతంలో మీరు చెప్పినట్టే నిర్ణయం చేశాము, ఎమ్.ఎల్.ఏ.లు సంతకాలు పెట్టి వారు ఏమి చేయమంటే అది చేశాము. ఇప్పుడు కూడా వారు ఏమి చేయమంటే అది చేస్తాము.

శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు:- అధ్యక్షా, మంత్రిగారు ఈ లిఫ్ట్ ఇరిగేషన్స్ గురించి ఏది చేయమంటే అది చేస్తామని అన్నారు. నీరు అందకపోవటం వలన ఆ రైతు కార్మికులకు ఉపాధిలేదు. తెలంగాణా రీజనల్ కమిటి నిర్ణయం ప్రకారం తెలంగాణా ప్రాంతానికి నాగార్జునసాగర్ నీరు ఇవ్వటంలేదు కాబట్టి 50,000 ఎకరాలకని మొదట, తరువాత లక్ష ఎకరాలకు లిఫ్ట్‌ల ద్వారా నీటిని సరఫరా చేయాలని, వాటి నిర్వహణ కూడా అప్పటి నాగార్జునసాగర్ ప్రాజెక్టులో అంతర్భాగంగా ఉండాలని ప్రభుత్వం నిర్ణయం చేసింది. అందుకొరకు డబ్బులు నీటితీరువా రూపంలో వసూలు చేస్తున్నారు. నాగర్జున సాగర్ ప్రాజెక్ట్‌లో అంతర్భాగంగా దీనిని గుర్తించి నిర్వహణా బాధ్యత ప్రభుత్వమే తీసుకోవాలని, అందుకు అవసరమైన జి.ఓ. కూడా ఇవ్వాలని కోరుతున్నాను.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:- 1954లో నాగార్జునసాగర్ ప్రారంభించేప్పుడు మద్రాసు - హైదరాబాదు ప్రభుత్వాలు ఒక ఒప్పందం చేసుకున్నాయి. నాగార్జునసాగర్‌నుండి తెలంగాణా ప్రాంతాలకు పారకం సరిగా రావటంలేదు కాబట్టి ఎడమ కాలువ క్రింద లక్ష ఎకరాలకు నీరు లిఫ్ట్‌ల ద్వారా అందించాలనే ఒప్పందం ఆనాడు చేసుకోవడం జరిగింది. తరువాత 50,000 ఎకరాలకు మాత్రమే లిఫ్ట్‌ల ద్వారా నీరు వచ్చింది. ఆ లిఫ్ట్‌లు కూడా ఈనాడు నడుపుకోలేని స్థితిలో ఉన్నాయి. తప్పనిసరిగా రాష్ట్ర ప్రభుత్వం వీటిని తన స్వాధీనంలోని తీసుకుని ఈ సమస్యను పరిష్కరించాలి.

11.00 ఉ. శ్రీ బద్దం బాల్‌రెడ్డి:- స్పీకర్ సర్, ఏ.పి. హౌసింగ్ ఫెడరేషన్ పేద, మధ్య తరగతి కుటుంబాలవారు, ఉద్యోగస్తులు ఇళ్లు కట్టుకోడానికి అవకాశం కల్పించే

సంస్థ. అయితే ఆ సంస్థ సుమారు 15 కోట్ల రూపాయల డిపాజిట్లను ప్రైయివేట్ బ్యాంకుల్లోనూ, దివాళా తీసే బ్యాంకుల్లోనూ డిపాజిట్ చేయడం వల్ల ఆరు నెలల నుండి లబ్ధిదారులకు ఇళ్ళ కట్టుకోడానికి లోన్స్ ఇవ్వలేకపోతున్నది. ఎట్టి పరిస్థితుల్లోనూ ఇటువంటి బ్యాంకుల్లో డబ్బు డిపాజిట్ చేయవద్దని రిజర్వ్ బ్యాంకు ఇచ్చిన ఆదేశాలను ఉల్లంఘించి ఇప్పుడున్న హౌసింగ్ ఫెడరేషన్ వారు దాదాపు ఎనిమిది బ్యాంకుల్లో డబ్బు డిపాజిట్ చేశారు. వాటిల్లో సుమారు రూ. 11.58 కోట్లు డిపాజిట్ చేసినట్లు తెలిసింది. లభించినవివరాల ప్రకారం వాసవీ కోపరేటివ్ అర్బన్ బ్యాంకులో రూ. 2.03 కోట్లు, ప్రుడెన్షియల్ కోపరేటివ్ బ్యాంకులో రూ. 15.00 లక్షలు, ఎ.పి. ఎంప్లాయీస్ కోపరేటివ్ బ్యాంకులో రూ. 15.00 లక్షలు, భాగ్యనగర్ కోపరేటివ్ బ్యాంకులో రూ. 2.10 కోట్లు, జవహర్ కోపరేటివ్ అర్బన్ బ్యాంకులో రూ. 4.80 కోట్లు, శ్రీలక్ష్మి మహిళా కోపరేటివ్ అర్బన్ బ్యాంకులో రూ. 2.00 కోట్లు, మెగాసిటీ కోపరేటివ్ అర్బన్ బ్యాంకులో రూ. 10.00 కోట్లు, అదేవిధంగా ట్రినిటీ కోపరేటివ్ అర్బన్ బ్యాంకులో రూ. 25.00 లక్షలు డిపాజిట్ చేశారు. ఇవన్నీ దివాళా తీసే బ్యాంకులు కాబట్టి లబ్ధిదారులకు ఆరు నెలల నుండి ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదు. పైగా అక్కడి ఎంప్లాయీస్ ప్రావిడెంట్ ఫండ్ మొత్తము రూ. 40.00 లక్షలు కూడా ప్రైయివేట్ బ్యాంకుల్లోనే డిపాజిట్ చేశారు. జాతీయ బ్యాంకు అయిన విజయా బ్యాంకులో రూ. 1.60 కోట్లు డిపాజిట్ చేసినా వెంటనే 15 రోజుల్లో విత్‌డ్రా చేసుకున్నారు. డిపాజిట్ చేసిన వెంటనే విత్‌డ్రా చేసుకోవలసిన అవసరం ఎందుకు ఏర్పడింది? అలా విత్‌డ్రా చేసుకోవడంవల్ల వడ్డీ మొత్తం కూడా తగ్గిపోతుంది. హౌస్‌ఫెడ్ వారు వారి ఇష్టానుసారం చేస్తున్నారు. అందులో గృహనిర్మాణ సంఘాల లబ్ధిదారుల షేర్ అమౌంట్ 94 శాతం ఉంటే ప్రభుత్వం వాటా కేవలం 6 శాతం మాత్రమే ఉంది. ఈ ప్రభుత్వ వాటా 6 శాతం డబ్బుతో ఆ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ తన ఇష్టానుసారం వ్యవహరిస్తున్నాడు. 31 జూలై నాటికి బ్యాంకు ఎల్.ఐ.సి.కి కట్టవలసిన డబ్బును ఇంతవరకు కట్టలేని పరిస్థితి ఏర్పడింది. కాబట్టి ఈ హౌస్‌ఫెడ్ బాగుపడాలంటే అవినీతిపరుడైన మేనేజింగ్ డైరెక్టర్‌ను ఇమ్మీడియట్‌గా ట్రాన్స్‌ఫర్ చేయాలి. డబ్బు డిపాజిట్ చేయడం విషయంలో ప్రభుత్వం గతంలో ఎంక్వయిరీ చేసింది. ఇప్పుడు కూడా ఎంక్వయిరీ చేయాలని డిమాండ్ చేస్తున్నాను. ఆ సంస్థకు ఎలక్షన్స్ జరగడం లేదు. దానికి ఎగ్జంప్షన్ ఇచ్చారు. హౌసింగ్ కోపరేటివ్ సొసైటీ యాక్ట్ క్రింద సెక్షన్ 21(ఎ) ప్రకారం ఆ సంస్థకు ఇమ్మీడియట్‌గా ఎలెక్షన్స్ జరిపించాలని మీ ద్వారా కోరుతున్నాను. ఇమ్మీడియట్‌గా చర్య తీసుకుంటేనే ఈ హౌస్‌ఫెడ్‌ను కాపాడగలుగుతాము. లేకపోతే ప్రభుత్వం అవినీతికి పాల్పడుతున్నట్లు కనిపిస్తుంది. ఇప్పుడు సెక్రటరీగా ఉన్న శ్రీ దానం బద్నాం అయ్యే పరిస్థితి ఉంది. మేనేజింగ్ డైరెక్టర్‌ను ట్రాన్స్‌ఫర్ చేసి, ఇమ్మీడియట్‌గా ఎలెక్షన్స్ పెట్టాలి. దీనిమీద ఎ.సి.బి. ఎంక్వయిరీ కూడా వేయాలని కోరుతున్నాను.

శ్రీ బి. గోపాలకృష్ణారెడ్డి:- అధ్యక్షా, గౌరవ సభ్యులు హౌసింగ్ ఫెడరేషన్ బ్యాంకు డిపాజిట్ల గురించి చెప్పారు. తప్పకుండా అన్ని డిటెయిల్స్ తెప్పించుకొని, ఎంక్వయిరీ చేయించి తగిన సమాధానం చెప్పబడుతుంది.

శ్రీ బద్దం బాల్‌రెడ్డి:- ఎం.డి.ని ఇమ్మీడియట్‌గా సస్పెండ్ చేయండి.

మిస్టర్ స్పీకర్:- ఎంక్వయిరీ వేయకుండా సస్పెండ్ ఎలా చేస్తారు?

శ్రీ బద్దం బాల్‌రెడ్డి:- ఎలెక్షన్స్ పెట్టండి· పేపర్లలో వార్తలు వస్తున్నాయి· "దివాళా బ్యాంకుల పాలిటి కల్పతరువు హౌస్‌ఫెడ్" అని వచ్చింది·

శ్రీ టి· గోపాలకృష్ణారెడ్డి:- తప్పకుండా యాక్షన్ తీసుకుంటాము·

شری محمد امان اللہ خان :- ھائیر ایجوکیشن منسٹر صاحب اپنے جواب میں کہا کہ ۲۸۴ جونیئر لکچررس کی جائدادیں خالی تھیں جنکو پر کرنے کیلئے یکم جون ۱۹۹۷ء کو تحریری امتحان رکھا گیا تھا اسکے بعد اگسٹ میں زبانی امتحان رکھا گیا اسکے بعد تقرر کی ایک لسٹ جاری کردی گئی۔ ۲۸۴ جونیئر لکچررس کے اندر صرف ۲۸ جونیئر لکچررس اردو میڈیم کیلئے ہیں اسمیں سے صرف ۲۸ لکچررس کا تقرر کیا گیا اور ۱۷ جائدادیں خالی ہیں۔ اسلئے پر نہیں کئے گئے کہ روسٹر سسٹم کے لحاظ سے یہ جائدادیں ایس ٹی اور ایس سی کیلئے ہیں۔ اردو میڈیم لکچررس کیلئے حکومت نے ایک جی او ایم ایس نمبر ۶۴ سنہ ۱۹۹۲ء میں جاری کیا گیا تھا۔ اسمیں اردو میڈیم لکچررس کے تقررات میں ایس سی اور ایس ٹی کی جائدادوں کو مستثنیٰ کردیا گیا تھا۔ اردو میڈیم لکچررس کے تقررات میں کوئی ریزرویشن نہیں ہے۔ میں حکومت سے مطالبہ کرتا ہوں کہ فوری ۱۷ اردو میڈیم جونیئر لکچررس کے تقررات کو پر کردیا جائے۔

శ్రీ కడియం శ్రీహరి:- 17 ఉర్దూ మీడియం జూనియర్ లెక్చరర్ పోస్టులను ఇంగ్లీష్ మీడియం, తెలుగు మీడియం జూనియర్ లెక్చరర్ పోస్టులుగా మార్చి వేసి, వాటిని ఎస్·సి·, ఎస్·టి·లకు ఇయర్ మార్క్ చేయడానికి వీలుగా ఎగ్జెంప్షన్ ఇస్తామని గౌరవ సభ్యులకు మనవిచేస్తున్నాను·

Sri Asaduddin Owaisi (Charminar):- Speaker Sir, in Armoor village of Armoor Mandal there is a grave yard for the last sixty years. A dispute arose in the year 1980 between the temple management and the grave yard committee there regarding the construction of a boundary wall and the renovation of the temple. At that time, the law and order situation was very grave. So, the elders of both the communities were called to a meeting by the District Collector, Sri K.C. Misra and a committee consisting of 16 members eight members from each community was constituted. This committee made a spot inspection of the grave yard and it was agreed that an area be demarcated wherein grave yard boundary wall shoule be

constructed and at the same time some area should be left for the temple to be renovated. On the wastern side of the grave yard road was also laid based on the said agreement. IN the year 1980 this agreement was signed by the members belonging to both the communities. The District Collector issued proceedings on 2.8.1990. Since then the grave yard committee of Armoor is demanding that the order of the Collector should be implemented. Speaker Sir, on 7.1.1998, the District Collector, Nizamabad has sent the Joint Collector to again talk to the members belonging to both the communities. Accordingly, talks were held on 20.3.1998 both the communities. The Sub-Divisional Officer, Nizamabad, R.D.O., Asst. Director of Survey and Land Records came to construct the boundary wall. The local Rajya Sabha Member had given Rs. 2 lakhs for the construction of the boundary wall. I have to proceedings of the Collector with me. Since the last eighteen years this trouble is going on. I also personally went and met the Collector to request him to implement the proceedings issued in 1980. Because of Parliamentary elections the issue was deferred and the Collector was later transferred. Proceedings were given for Rs. 2 lakhs. The Revenue Department claims that it is Government land, but we claim it to be wakf land. It is a different matter. I request that the order of the Collector issued in the year 1980 be implemented so that in future there would not be any breach of peace. Let there be peace and tranquility in that area, Sir.

11 10 ఉ. శ్రీమతి ఎన్. లక్ష్మీపార్వతి (పాతపట్నం):- అధ్యక్షా, మూడు రోజుల తర్వాత మళ్లీ ఈ రోజు మాట్లాడడానికి అవకాశం వచ్చింది. మహబూబ్‌నగర్ జిల్లాలోని చిన్నచింతకుంట మండల కేంద్రంలో దాదాపు వంద ముస్లిం కుటుంబాలు నివశిస్తున్నాయి అక్కడ 200 సంవత్సరాల నుంచి వున్న తమ పెద్దల సమాధులను ప్రభుత్వంవారు ధ్వంసం చేస్తున్నారనే విషయాన్ని వారు విన్నవించుకున్నారు. 200 సంవత్సరముల నుంచి సమాధులు వున్నటువంటి స్థలాన్ని స్వాధీనం చేసుకోవాలని ఎం.ఆర్.ఓ.గారు పోలీసులను తీసుకెళ్లి, ఆ సమాధులను కూల్చివేయడం జరిగింది. ఈ విధంగా చేయడం వల్ల ఒక మత విశ్వాసాన్ని దెబ్బతీసినట్లయింది. ముస్లింల మత విశ్వాసాలను, నమ్మకాలను ఈ విధంగా ప్రభుత్వం వమ్ము చేయడం దురదృష్టకరమైన విషయం. పైగా అది వక్ఫ్‌బోర్డుకు చెందిన స్థలం. ఆ ప్రదేశం చాలా నీట్‌గా వుంటుంది, ముస్లింసోదరులు ప్రతి రోజూ

అక్కడ ప్రార్థనలు కూడా చేసుకుంటున్నారు. ఇటీవల మండల రెవెన్యూ ఆఫీసర్ మరియు పోలీసులు వెళ్ళి ఆ సమాధులను ధ్వంసం చేసి, ఆ స్థలంలో మండల కార్యాలయానికి సంబంధించిన కాంప్లెక్స్‌ను నిర్మించాలని ప్లాన్ చేస్తున్నారు. ఆ విధంగా జరుగకుండా ఆ స్థలం ముస్లింలకే హ్యాండోవర్ చేసి, కూల్చివేసిన సమాధులను తిరిగి నిర్మించాలని, అక్కడవున్న పరిస్థితులను పరిశీలించి వెంటనే చర్యలు తీసుకోవాలని ప్రభుత్వానికి మీ ద్వారా విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ పాటూరు రామయ్య:- అధ్యక్షా, యిది చాలా తీవ్రమైన విషయం, మా దృష్టికి కూడా వచ్చింది. ముస్లింలకు సంబంధించిన శ్మశాన వాటికలోని సమాధులను కూల్చివేయడం సమంజసం కాదు.

శ్రీ టి. దేవేందర్‌గౌడ్:- అధ్యక్షా, ఈ విషయాన్ని నిన్న గౌరవ సభ్యులు గఫూర్‌గారు కూడా నా దృష్టికి తీసుకవచ్చారు. జిల్లా కలెక్టర్‌తో, మరియు సంబంధిత ఎం.ఎల్.ఏ.గారితో మాట్లాడి ముస్లింలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా ఆ విషయాన్ని సెటిల్ చేయడం జరుగుతుందని గౌరవసభ్యులకు తెలియజేస్తున్నాను.

శ్రీమతి ఎన్. లక్ష్మీపార్వతి:- సంబంధిత ఎం.ఎల్.ఏ. దయాకర్‌రెడ్డిగారు అనుకుంటాను. ఆయన కూడా యిక్కడే వున్నారు. వారు కూడా ఈ విషయాన్ని ప్రభుత్వ దృష్టికి తీసుకపోవడం జరిగింది. ప్రభుత్వంవారు ఈ విషయంపై ఆయనకు హామీ యిచ్చారు. హామీ యిచ్చిన తర్వాత కూడా ఈ విధంగా జరిగింది. 200 సంవత్సరాల నుంచి వున్న సమాధులను కూల్చివేశారు. ముస్లింలు భోజనాలు చేయకుండా ఏడుస్తూ అక్కడ కూర్చున్నారు. అది వక్ఫ్‌బోర్డుకు చెందిన స్థలం అయినప్పటికీ, అక్కడ సమాధులను కూల్చివేసి, మండల రెవెన్యూ కార్యాలయ కాంప్లెక్స్‌ను కట్టడానికి శంకుస్థాపన చేశారు. కాబట్టి ఈ విషయంపై ప్రభుత్వం వెంటనే స్పందించి తగు చర్యలు తీసుకోవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ టి. దేవేందర్‌గౌడ్:- అధ్యక్షా, ఇంతకుముందే నేను క్లియర్‌గా చెప్పాను. జిల్లా కలెక్టర్‌తో మాట్లాడుతాను, అంతవరకు ఎలాంటి కన్‌స్ట్రక్షన్స్ అక్కడ జరగకుండా చూస్తాను.

Sri P. Ashok Gajapathi Raju:- Sir, I want to make a submission to the Chair. This morning, when the Question Hour started, there was ruckus on the price-rise issue, and the Hon'ble Speaker was kind enough to direct those people who raised the issue to raise the same in Zero Hour. Those people who raised the issue in the morning have already made a Zero Hour mention, but they have not talked anything about the prices. The result is that the House lost about twenty minutes time in the morning. I am bringing it to your notice

and through you to the notice of this House, Sir, that this is the way the time of the House is sought to be wasted. I request all the Hon'ble Members through you not to waste the time of the House.

(Interruptions by Congress Members)

Mr. Speaker:- The House is running in a peaceful way. Why do you disturb it again?

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- ప్రస్తుతం రాష్ట్రంలో ధరలు ఆకాశాన్ని తాకుతున్నాయి. మితిమీరిన ధరలున్నాయి. దానిపైన మాపార్టీ తరఫున వాయిదా తీర్మానం ఇవ్వడం జరిగింది. నిత్యావసర వస్తువుల ధరలపై చర్చించాలని కోరాం. ప్రశ్నోత్తర కార్యక్రమాన్ని ప్రక్కకు పెట్టి రోజురోజుకు పెరిగిపోతున్న నిత్యావసర వస్తువుల ధరల గురించి చర్చించాలని కోరడం జరిగింది. మీ సలహా మేరకు, మీరు స్టేట్‌మెంట్ ఇప్పిస్తామని చెప్పడంతో, మీ మీద గౌరవంతో మేము సైలెంట్‌గా కూర్చున్నాం.

Mr. Speaker:- I have passed on your message to the Minister. What I said, I want to clear it.

(Interruptions)

Then, how can I conduct the proceedings? The Minister said something. You raised something. Let the Zero Hour be over. I will clarify.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- ఇది ముఖ్యమైన విషయమని మేము వాయిదా తీర్మానం యిచ్చాం. అసలు ఈ ప్రభుత్వం పనిచేస్తోందా? ధరలను అదుపు చేయలేకపోతున్నారు, అవినీతి పెరిగిపోతోంది, మితిమీరిన ధరలు వున్నాయి.

మిస్టర్ స్పీకర్:- జీరో అవర్‌లో ఏవిధంగా మాట్లాడుతారు? దయచేసి కూర్చోండి.

శ్రీ ఎస్. స్వామిదాసు (తిరువూర్):- అధ్యక్షా, కృష్ణా జిల్లాలో 1977లో ఏర్పాటు చేసిన ఎ.పి.హెవీ మిషనరీ అండ్ ఇంజినీరింగ్ లిమిటెడ్‌కు సంబంధించిన విషయం గురించి చెబుతున్నాను. ఇందులో 750 మంది ఉద్యోగులు పని చేస్తున్నారు. వారి భవిష్యత్తు అంధకారంలో పడిపోయింది. 48 వేల మంది సన్నచిన్నకారు రైతులు అందులో వాటాదారులుగా వున్నారు. కాని సంస్థ నష్టాల ఊబిలో కూరుకపోయింది. దీన్ని సింగరేణి కాలరీస్‌కు బదలాయించారు. దీనిపట్ల సింగరేణి కాలరీస్ యాజమాన్యం ప్రత్యేక

శ్రద్ధ చూపించడం లేదు. రూ. 60 కోట్ల వర్క్స్ ఆర్డర్స్ వచ్చాయి. కాని అక్కడి ఎంప్లాయీస్‌కు జీతాలు లేక వారి మనుగడ ఇబ్బందిగా వుంది. 1994లో సింగరేణి కాలరీస్ యాజమాన్యం రిటైర్ అయిన ఒక ఎంప్లాయీని ఛైర్మన్‌గా నియమించడం జరిగింది. ఆ విషయంలో సరైన నిర్ణయాలు గానీ చర్యలు గానీ తీసుకోలేదు. ఒక దశలో ఆర్డర్స్ లేకపోయినా 370 టన్నుల ఐరన్ షీట్స్‌ను కొనుగోలు చేయడం జరిగింది. ఈ సంస్థలో ఎం.డి.ని గాని, జి.ఎం.ను గాని ఇంతవరకు నియమించలేదు. ప్రతి సంవత్సరం ఈ సంస్థకు దాదాపు రూ. 200 కోట్ల వర్క్స్ ఆర్డర్స్ రావాలి, గతంలో ఈ 'ఆప్మెల్' 18 టన్నుల సామగ్రిని యు.ఎస్.ఎస్.ఆర్.కు ఎక్స్‌పోర్టు చేసిన ఘనత కూడా వుంది. సంస్థలో మంచి నైపుణ్యం గల ఉద్యోగులున్నారు. కంపెనీ సరిగా పనిచేసిందంటే ఎగుమతులు చేసే అవకాశం ఉంది. బి.హెచ్.పి.వి. మరియు బి.హెచ్.ఇ.యల్. వంటి సంస్థలకు కూడా మిషనరీని అందించిన సంస్థ ఇది. దీన్ని నిర్లక్ష్యం చేస్తున్నారు. 750 మంది ఉద్యోగుల భవిష్యత్తు అంధకారంలోవుంది. దీనిమీద సరైన చర్యలు తీసుకోవాలి. లేకుంటే అక్కడవున్నటువంటి రూ. 5 కోట్ల సామాగ్రి స్క్రాప్‌గా మారిపోయే ప్రమాదం
11.20 ఉ. ఉంది. అంతేకాదు అధ్యక్షా, అక్కడ వున్న ఇనుము, ఇనపషీట్లు తుప్పుగా మారి పోతున్నాయి. దీనిపై ప్రభుత్వం స్పందించి దీనిని ఉపయోగించుకోవడంలో అక్కడ వున్న మిషనరీని ఉపయోగించి చేయాల్సిన అవసరం ఉంది. దీనివలన ఆ సంస్థ ఉద్యోగులకు, కృష్ణాజిల్లాలోని 48 వేల మంది వాటాదార్లకు మేలు జరుగుతుంది. దీనిపై ప్రభుత్వం స్పందించి తగు చర్యలు తీసుకోడానికి సింగరేణి కాలరీస్ యాజమాన్యాన్ని ఆదేశించాలి అని కోరుతున్నాను.

శ్రీ పి. అశోక్ గజపతిరాజు:- గౌరవ సభ్యులు చెప్పింది నోట్ చేసుకొన్నాను. తప్పకుండా పరిశీలించి పరిష్కరిస్తాము.

శ్రీమతి టి. శోభారాణి (ఆళ్ళగడ్డ):- అధ్యక్షా, కర్నూలు జిల్లా ఆళ్ళగడ్డ గవర్నమెంట్ హాస్పిటల్లో బర్న్స్ వార్డు లేక పేదప్రజలు చాలా ఇబ్బందిపడుతున్నారు. బర్న్ అయినవారిని 40 కిలోమీటర్ల దూరంలోని నంద్యాల హాస్పిటల్‌కు రిఫర్ చేయడం వలన దారిలోనే వారు చనిపోవడం జరుగుతోంది కాబట్టి ఆళ్ళగడ్డ గవర్నమెంట్ హాస్పిటల్‌కు వెంటనే బర్న్స్ వార్డు శాంక్షన్ చేయించాలని మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను. ఇంతేకాకుండా మా హాస్పిటల్లో గత రెండు సంవత్సరాలుగా ఎక్స్‌రే ప్లాంటు చెడిపోయి చాలా ఇబ్బందిపడుతున్నాము. మా ప్రాంతంలో టిబి రోగులు చాలామంది వుంటారు. వారికి ప్రతినెల ఎక్స్‌రే తీయవలసి ఉంటుంది. జిల్లాలో చాలాచోట్ల ఎక్స్‌రే ప్లాంట్లు చెడిపోయాయని చెబుతున్నారు. వెంటనే వాటిని బాగుచేయించి పేదప్రజలకు అనుకూలంగా వుండేలా చేయాలని మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

డాక్టర్ ఎన్. జనార్ధనరెడ్డి:- అధ్యక్షా, బర్న్స్ వార్డు సామాన్యంగా చిన్న చిన్న హాస్పిటల్‌లో పెట్టాలంటే కష్టం. బర్న్స్ కేసులకు వెంటనే ట్రీట్‌మెంట్ ఇచ్చేట్లు చర్యలు తీసుకొంటాము. ఎక్స్‌రే ప్లాంటు వెంటనే రిపేరు చేయించడానికి చర్యలు తీసుకుంటాము.

శ్రీ గద్దె బాబూరావు (చీపురుపల్లి):– అధ్యక్షా, ఇది వెనుకబడిన జిల్లాలయిన విజయనగరం, శ్రీకాకుళం జిల్లాలకు సంబంధించిన విషయం. ముఖ్యంగా ఇది అశోక్ గజపతిరాజుగారు వినాలి. సంబంధిత మంత్రిగారు సభలో లేరు. ఈ విషయం తోటపల్లి రెగ్యులేటరును రిజర్వాయరు కమ్ బ్యారేజి చేసే స్కీము గురించి. ఇది నాగావళి నది మీద నిర్మించాల్సి ఉంది. ఈ రెగ్యులేటరు 1908 లో విజయనగరం జిల్లాలో నాగావళి నదిపై నిర్మించారు. దీని పరిస్థితి చాలా అధ్వాన్నంగా ఉండి కొత్తగా నిర్మించాల్సిన అవసరం ఉంది. దీనిని రిజర్వాయరు కమ్ బ్యారేజిగా నిర్మించే ప్రతిపాదనను 15.12.78న పెట్టి ఆంధ్రప్రదేశ్, ఒరిస్సా రాష్ట్ర ముఖ్యమంత్రులు ఒప్పందం కుదుర్చుకొన్నారు. దాని ప్రకారం 500 మీటర్ల పొడవున రూ. 135 కోట్లతో రిజర్వాయరు నిర్మిస్తే 16 టి.ఎం.సి. నీటిని వాడుకోడానికి అవకాశం కలుగుతుంది. ఇప్పుడు వున్న రెగ్యులేటర్ వలన కేవలం 64 వేల ఎకరాలకు నీరు అందుతోంది. ఈ రిజర్వాయరు నిర్మిస్తే అదనంగా 1 లక్ష 64 వేల ఎకరాలకు ఉపయోగపడుతుందని మనవిచేస్తున్నాను. ఇది కాకుండా ఈ రిజర్వాయరు కుడికాలువ 162 కిలోమీటర్ల పొడవున వెళ్ళి చంపావతి నదిలో కలుస్తుంది. దానివలన భవిష్యత్తులో అదనంగా ఆయకట్టు వచ్చే అవకాశం ఉంది. కేవలం 13 వేల ఎకరాలు మాత్రమే దీనివలన ముంపుకు గురవుతున్నాయి. 10 వేల ఎకరాల అభివృద్ధి చెందిన భూమి 3 వేల ఎకరాలు బంజరు భూమి ఇందులో వున్నాయి. 82–83లో ఇన్వెస్టిగేషన్ ప్రారంభించి 2.9.92 వరకు డిటెయిల్డ్ ఇన్వెస్టిగేషన్ పూర్తి చేశారు. 1993 మార్చిలో చీఫ్ ఇంజనీర్స్ దీని ప్రింట్స్ ఎస్టిమేట్స్, డిజైన్స్ సెంట్రల్ డిజైన్ ఆర్గనైజేషన్‌కు పంపి అనుమతి తీసుకోవడం జరిగింది. జూలై 94న సెంట్రల్ వాటర్ కమీషన్ అనుమతి కూడా లభించింది. సాయిల్ సర్వే కూడా జరిగింది. దీనివలన మెరకపూడి, చీపురుపల్లి, గరివిడి వంటి అప్పర్ ల్యాండ్స్‌కు ఉపయోగపడి చాలా తక్కువ ఖర్చుతో పూర్తయ్యే ఈ రిజర్వాయరు నిర్మాణానికి మంత్రిగారు సరైన చర్య ఎప్పటిలోగా తీసుకొంటారో సమాధానం చెప్పాలని కోరుతున్నాను.

శ్రీ తుమ్మల నాగేశ్వరరావు:– పూర్తి వివరాలు తీసుకొని నిధుల లభ్యతను బట్టి టేకప్ చేస్తాము. 30 సంవత్సరాల నుండి దీనిని పూర్తి చేయడానికి అన్ని కార్యక్రమాలు చేస్తున్నాము. కొత్త ప్రాజెక్టు కాబట్టి నిధుల లభ్యతను బట్టి టేకప్ చేస్తాము.

శ్రీ ఆర్. దామోదర్‌రెడ్డి (తుంగతుర్తి):– స్పీకర్‌సార్, ఇది ఫారెస్ట్ డిపార్ట్‌మెంట్‌కు సంబంధించిన ఇష్యూ. నేను చెప్పబోయే విషయం ఇదివరకు ఇదేసభలో ప్రస్తావనకు వచ్చింది. ఏప్రిల్ 28న డా. డి.ఎల్. రవీంద్రారెడ్డిగారు జీరో అవర్లో ఇది ప్రస్తావన చేశారు. ఫారెస్ట్ డిపార్ట్‌మెంట్‌లో ఉన్నతాధికారులపైన అవినీతి కుంభకోణం ఉంది. 115 కోట్ల రూపాయల విలువ గల ఈ బ్యాంబూ స్కాండల్ విషయం వారు ప్రస్తావించినప్పుడు మంత్రిగారు హామీ ఇచ్చారు. వెదురు రేటు నిర్ణయం విషయంలో వారు చేసిన అవినీతి వలన రాష్ట్రం 115 కోట్ల రూపాయలు నష్టపోయింది. అప్పుడు మంత్రిగారు ఎసిబి రిపోర్టు సభలో పెడతానని అన్నారు. సెంట్రల్ క్రిమినల్ ఎడ్మినిస్ట్రేషన్ ట్రిబ్యునల్ వారి రిపోర్టు పెడతామని అన్నారు. ఇంతవరకు పెట్టలేదు. నిన్న గనుల శాఖ మంత్రిగారికి సంబంధించిన అవినీతి ప్రస్తావన వచ్చింది. ఈ విషయంలో రంగాచారి,

ముఖర్జీలపై చర్య తీసుకోకుండా క్రింది అధికారులపై యాక్షన్ తీసుకొంటున్నారు. శిక్ష పడవలసిన దొంగలకు పడడం లేదు. రాష్ట్రంలో రంగాచారిగారికి ఎంత పేరుందో అందరికీ తెలుసు. రిపోర్టు సభలో ఎందుకు పెట్టలేదు? ఆ ఫైల్ ముఖ్యమంత్రిగారి దగ్గర ఉన్నట్లు తెలిసింది. అటవీ శాఖమంత్రిగారు వెంటనే ఎసిబి రిపోర్టు ఈ సభలో పెట్టిస్తారా? రేపటి వరకు పెట్టిస్తారా అని మీ ద్వారా మంత్రిగారిని అడుగుతున్నాను.

శ్రీ ఎన్. రామకిషన్‌రావు:- అధ్యక్షా ఇది గత శాసనసభలో ప్రస్తావనకు వచ్చినమాట వాస్తవం. దీనిపైన ఎసిబి రిపోర్టు పెట్టిస్తామని చెప్పాము. ఎప్పుడయితే రవీంద్రారెడ్డిగారు ప్రశ్న వేశారో అప్పుడే ఎసిబికి రాశాము. ఆ ఫైల్స్ వారు తీసుకొని వెళ్లారు. రిపోర్టు రాగానే తప్పకుండా సభలో పెడతాను. నేను గతంలో చెప్పినదానికి కట్టుబడి వుంటాను. మా ప్రభుత్వం తప్పుచేసిన అధికారులపై తప్పకుండా చర్య తీసుకొంటుందని తెలియజేస్తున్నాను.

శ్రీ ఆర్. దామోదర్‌రెడ్డి:- ఫారెస్టు డిపార్టుమెంట్ ఒక ప్యాకేజి తయారు చేసింది. ఇందులో దాదాపు 8 కోట్లు రూపాయలు ఖర్చు చేశారు. ఇంకా రూ. 7 కోట్లు ఖర్చు చేస్తున్నారు. ఫారెస్టు డిపార్టుమెంట్‌లో కంప్యూటర్స్ కొని అలానే వుంచి ఇంతవరకు ఎవరికీ వాటిపై శిక్షణ ఇవ్వలేదు. టాటా కన్సల్టెన్సీకి ఇందుకు 80 లక్షల రూపాయలు ఇచ్చారు. ఇది కూడా దుర్వినియోగం అయింది. కావాలంటే మంత్రిగారిని అడగండి. ఇటువంటి అధికారులపైన ఎందుకు చర్య తీసుకోలేదు? ఎసిబి రిపోర్టు వచ్చే వరకు రంగాచారిగారిని, ముఖర్జీగారిని సస్పెండ్ చేయాలని కోరుతున్నాను.

11.30 ఉ. శ్రీ ఎన్. రామకిషన్‌రావు:- ఎ.సి.బి. రిపోర్టు వచ్చాక తప్పక పెడతాను ....

డాక్టర్ డి.ఎల్. రవీంద్రారెడ్డి:- ఎ.సి.బి. రిపోర్టు వచ్చింది....

Mr. Speaker:- Let me first verify the past assurance. Then only I will be in a position to comment on this.

శ్రీ టి. జీవన్‌రెడ్డి:- మీకంటే ముందు మాకు వస్తున్నాయి. ఎ.సి.బి. రిపోర్టు మంత్రిగారి దగ్గర లేకుంటే మేము పంపుతాము.

Mr. Speaker:- I will ask the Assurances Committee to go into the particular assurance. If any assurance was given by the Government, it will be examined.

శ్రీ ఎం.ఎ. గఫూర్:- ఫారెస్టు మినిస్టరుగారు ఫారెస్టు వర్కర్స్‌ను ఎబ్జార్బ్ చేస్తామని ప్రామిస్ చేసారు, అయినా అది జరగలేదు ...

Mr. Speaker:- That is entirely a different matter.

శ్రీ బద్దం బాల్‌రెడ్డి:- ఎ.సి.బి. కేసు వచ్చినప్పుడు తొందరగా పరిశీలించకపోతే ప్రభుత్వానికే కోట్ల రూపాయల నష్టం వస్తుంది కదా!

Mr. Speaker (Addressing the Minister for Forests Sri N. Ramakishan Rao) You please verify as to whether the ACB Report was submitted or not. If it is submitted, place it before the House.

శ్రీ ఎన్. రామకిషన్‌రావు:- తప్పకుండా నేను కనుక్కొంటాను, వచ్చిందో లేదో కనుకొని తప్పకుండా చర్య తీసుకుంటాం....

శ్రీ బద్దం బాల్‌రెడ్డి:- అధ్యక్షా, ఇమిడియట్ ఆక్షన్ తీసుకొమ్మని చెప్పండి, లేకుంటే ప్రభుత్వానికి కోట్ల రూపాయలు నష్టం వస్తుంది.

మిస్టర్ స్పీకర్:- ఇది జీరో అవర్, జీరో అవర్‌లో ఎవరు పడితే వారు మాట్లాడితే then it is difficult to conduct the House.

శ్రీ దేవినేని రాజశేఖర్ (కంకిపాడు):- అధ్యక్షా, యూనివర్సిటీ ఆఫ్ హెల్త్ సైన్స్‌కు అనుబంధంగా ఒక డెంటల్ కాలేజీని ఇచ్చారు. అయితే దానికి ఇప్పటివరకూ డెంటల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా నుంచి రికగ్నిషన్ రాలేదు. 31 మార్చి 1998లో ఫస్ట్ బ్యాచ్ కూడా పూర్తయింది. అయితే దానికి రికగ్నిషన్ రాకపోవడానికి కారణం స్టేట్ గవర్నమెంట్ నలుగురు ప్రొఫెసర్స్‌ను రిక్రూట్ చేసుకోవలసి వుండగా ఇద్దరినే రిక్రూట్ చేసుకోవడం జరిగింది. ఇది రికగ్నిషన్ రాకపోవడానికి కారణం. దీనివల్ల డెంటల్ కోర్సును పూర్తి చేసినవారు ప్రాక్టీస్ చేసుకొనేందుకుగానీ లేదా పోస్టు గ్రాడ్యుయేషన్ చేసేందుకుగాని వీలు లేకుండా పోయింది. ఫస్టు బ్యాచ్ వారంతా రోడ్ల మీద ఉన్నారు. స్టేట్ గవర్నమెంట్ గనక నలుగురు ప్రొఫెసర్లను రిక్రూట్ చేసుకొంటే ఆ బ్యాచ్ వాళ్ళు ప్రాక్టీస్ చేసుకొనడానికిగానీ పి.జి. చేసేందుకుగానీ వీలౌతుంది. కాబట్టి సంబంధిత మంత్రిగారు ఈ విషయంలో చర్య తీసుకోవాలని కోరుతున్నాను.

Sri P. Ashoka Gajapathi Raju:- Sir, I request the Member to mention the name of that particular institution.

Sri Devineni Rajasekhar:- Sir, the institution's name is University of Health Sciences.

Sri P. Ashoka Gajapathi Raju:- Sir, I had noted down the matter and certainly the Government would look into that.

ఆర్జీల సమర్పణ

శ్రీ ఎం. కోదండరెడ్డి:- అధ్యక్షా, ఫారెస్ట్ డిపార్ట్‌మెంట్‌కు సంబంధించిన 1100 మంది వర్కర్స్‌ను చేస్తామని ఇదే శాసనసభలో ముఖ్యమంత్రిగారు సంబంధిత మంత్రిగారు హామీ ఇచ్చారు. అయితే ఆ హామీని అమలుచేయలేదు. దయచేసి ఆ హామీని అమలు చేయవలసిందిగా కోరుతూ ఈ పిటిషన్‌ను సమర్పిస్తున్నాను.

(పిటిషన్ సమర్పించడమైనది)

శ్రీ కె. సుబ్బరాజు (విజయవాడ - పశ్చిమ):- అధ్యక్షా, ఈ రాష్ట్రంలో వున్న లక్షలాది మంది ముఠా కార్మికులకు సంబంధించిన పిటిషన్ ఇది. నిన్న వేలాది మంది ప్రదర్శన కూడా జరిపారు. ముఠా కార్మికుల సంక్షేమానికి సంబంధించి ప్రభుత్వం 1976 లో ఒక చట్టాన్ని రూపొందించినప్పటికీ అది అమలు జరగడం లేదు. పి.ఎఫ్., గ్రాట్యుటీ, బోనస్ మొదలైన సదుపాయాలను వర్తింపజేస్తూ చట్టాన్ని అమలు చేయాలని ఈ పిటిషన్ ద్వారా వారు కోరుతున్నారు.

(పిటిషన్ సమర్పించడమైనది)

శ్రీ కె. రామకృష్ణ (అనంతపురం):- అధ్యక్షా, హిందూపురం నియోజకవర్గంలోని రహింపుర ఎక్స్‌టెన్షన్ ఏరియాలో సర్వే నెంబర్ 416 భూమిలో 400 మంది పేదలు అనేక సంవత్సరాలుగా వున్నారు. వారికి పట్టాలు ఇవ్వాలని కోరుతూ పిటిషన్‌ను మీ ద్వారా పిటిషన్ కమిటీకి పంపిస్తున్నాను.

(పిటిషన్ సమర్పించడమైనది)

శ్రీ సిహెచ్. రాజిరెడ్డి (జనగాం):- అధ్యక్షా, రాష్ట్ర వ్యాపితంగా 30 వేల మంది డ్రాయింగ్ అండ్ క్రాఫ్ట్ టీచర్స్ అర్హులైన వారు నిరుద్యోగులుగా వున్నారు. ఉద్యోగాల కోసం వారు చాలా కాలంగా ప్రయత్నం చేస్తున్నారు, టెంట్స్ వేసుకొని నిరాహారదీక్షలు చేస్తున్నారు. సెంకడరీ పాఠశాలలో వృత్తి విద్యా కోర్సుల క్రింద వున్న పోస్టులలో వారిని చేర్చుకోవాలని కోరుతున్నారు. వారు ఇచ్చిన పిటిషన్‌ను సమర్పిస్తున్నాను.

(పిటిషన్ సమర్పించడమైనది)

శ్రీ ఎన్. నర్సింహారెడ్డి (నల్గొండ):- అధ్యక్షా, నల్లగొండ పట్టణ పరిధిలోని మామిళ్ళగూడెం వద్ద 1991లో హౌజింగ్ బోర్డువారు 550 ఇళ్ళు కట్టించారు. ఆ కాలనీకి నల్లగొండ మునిసిపాలిటీ వారు మంచినీరు సరఫరా చేయాలి. మంచినీటి కొరకు ప్రజలు సుమారు 94 లక్షల రూపాయలు కూడా కట్టారు. వారు పలుమార్లు

అదికారులకు దరఖాస్తులు కూడా పెట్టుకొన్నారు· వారు ఇచ్చిన పిటీషన్ మీ ద్వారా పిటీషన్ కమిటీకి సమర్పిస్తున్నాను·

(పిటీషన్ సమర్పించడమైనది)

శ్రీ ఎన్· రాఘవరెడ్డి:– అధ్యక్షా, రాష్ట్రవ్యాపితంగా 900 మంది ప్రత్యేక ఉపాధ్యాయులను రూ· 398ల వేతనంపై అపాయింట్ చేశారు· ఇప్పటివరకూ వారిని రెగ్యులరైజ్ చేయలేదు· దయచేసి వారిని రెగ్యులరైజ్ చేయవలసిందిగా కోరుతూ పిటీషన్ ఇస్తున్నాను·

(పిటీషన్ సమర్పించడమైనది,

శ్రీ బద్దం బాల్‌రెడ్డి:– అధ్యక్షా, వరకట్న పిశాచివల్ల ఎంతో మంది మహిళలు ఆత్మహత్యలు చేసుకొంటున్నారు· నగరంలోని సైఫాబాద్ కాలనీలో నివసించే శశి అనే మహిళ వరకట్న మరణానికి గురైనా, ఎఫ్·ఐ·ఆర్· బుక్ అయినా, సంవత్సరం గడిచినా ఆమె భర్తపై ఇప్పటికీ చర్య తీసుకోలేదు· మహిళలు ఆత్మహత్యలకు పాల్పడే ఇలాంటి కేసులలో వెంటనే చర్య తీసుకొని దోషులను శిక్షించాలని కోరుతున్నాను·

(పిటీషన్ సమర్పించడమైనది)

శ్రీమతి ఎన్· లక్ష్మీపార్వతి:– అధ్యక్షా, ఇది శ్రీకాకుళం జిల్లాలోని వజ్రపు కొత్తూరు మండలంలోని బెండి గ్రామంలో ఉరిటి కామయ్య అనే రైతు మరణానికి సంబంధించింది· అప్పుల బాధ తాళలేక ఆయన చనిపోయారు· ఆయనకు ఏడుగురు ఆడపిల్లలు వున్నారు కాబట్టి ప్రభుత్వం తరఫున ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని కోరుతున్నాను·

(పిటీషన్ సమర్పించడమైనది)

శ్రీ పిడతల రాంభూపాల్‌రెడ్డి (గిద్దలూరు):– అధ్యక్షా, గిద్దలూరు నియోజకవర్గంలోని కోనపల్లి గ్రామం వద్ద అడ్డవాగుపై నిర్మిస్తున్న ట్యాంకు నిర్మాణపు పనులలో ప్రజాధనం దుర్వినియోగమౌతోంది· ఈ విషయంలో అక్కడి ప్రజలు ఇచ్చిన పిటీషన్‌ను సమర్పిస్తున్నాను· తగుచర్య తీసుకోవాలని కోరుతున్నాను·

(పిటీషన్ సమర్పించడమైనది)

శ్రీ కె· దయాకరరెడ్డి:– అధ్యక్షా, నా నియోజకవర్గంలోని దేవర్‌కదిర మరియు ధన్వాడ మండలాలలో ప్రైమరీ ఎగ్రికల్చరల్ సొసైటీల అధికారులు, ప్రెసిడెంట్స్ తమ వారికి తప్ప రైతులకు లోన్స్ ఇవ్వడంలేదు, రైతులకు న్యాయం చేయడంలేదు· కాబట్టి దీనిమీద ఎంక్వయిరీ చేయవలసిందిగా కోరుతున్నాను·

(పిటిషన్ సమర్పించడమైనది)

శ్రీ డి. నాగేందర్:- అధ్యక్షా, నా నియోజకవర్గంలోని విజయనగర్ కాలనీలో ఇబ్రహీం బేగ్ అనే వ్యక్తికి బి.33/ఎఫ్.4 నెంబర్ ఫ్లాట్‌ను హౌజింగ్ బోర్డువారు ఎలాట్ చేశారు. కాని నిన్న రాత్రి అకస్మాత్తుగా వచ్చి ఏ నోటీసు కూడా లేకుండా అతనిని వెకేట్ చేయించారు. దీనిమీద చర్య తీసుకోవాలని తమ ద్వారా హౌజింగ్ బోర్డు మినిస్టరుగారికి ఇస్తున్నాను.

(పిటిషన్ సమర్పించడమైనది)

శ్రీ జి. మల్లేష్ (ఆసిఫాబాద్):- అధ్యక్షా, అదిలాబాద్ జిల్లాలోని నెన్నెల మండలంలో గల గుండ్ల సోమారం గ్రామంలో రత్న ప్రతిభాభారతి అనే బాలికపై అత్యాచారం జరిగింది. ఈ విషయంలో ప్రభుత్వం వెంటనే చర్య తీసుకోవాలని కోరుతూ పిటిషన్ సమర్పిస్తున్నాను.

(పిటిషన్ సమర్పించడమైనది)

డాక్టర్ పి.వి. రంగారావు (హనుమకొండ):- మీ పేషీలో ఇచ్చాను అధ్యక్షా. గత రెండు, మూడు నెలలుగా అంతుబట్టని వింత జబ్బుతో - Speaker Sir, people in

11.40 ఉ. my district are getting affected due to some mysterious disease. The Hon'ble Minister for Health visited the Warangal district but the moment he came out of Warangal he forgot the problem. Till today seventy people died due to the mysterious disease which is effecting the children between the age group of 3-15 years. Generally, the children are getting head-ache followed by high fever, vomitting and in some cases diarrhoea and within sixteen hours they are dying.

I request the Hon'ble Speaker to kindly direct the Government to ask the Director of National Health Communcable Diseases, New Delhi to depute an expert team to Warangal district to find out the causes of the disease.

(Petition presented)

Mr. Speaker:- Paper to be laid on the Table of the House is deemed to have been laid. Presentation of the Report of Committee on Welfare of Scheduled Castes is deemed to have been presented.

## సభాసమక్షములో ఉంచిన పత్రము

A copy of the Accounts and Audit Report for the years 1987-88, 1988-89, 1989-90, 1990-91, 1991-92, 1992-93 and 1993-94 of Hyderabad Urban Develpment Authority, as required under Section 24(4) of the A.P. Urban Areas (Development) Act 1975.

## అనుసూచిత కులముల సంక్షేమ సమితి మూడవ నివేదిక సమర్పణ

1. The third Report of the Committee on Welfare of Scheduled Castes (1998-99) of Tenth Legislative Assembly.

## ప్రకటన:
## బిల్లులకు సవరణలను ప్రతిపాదించుట గురించి

Mr. Speaker:- I am to announce to the House that the following Bills will be taken up for consideration in the evening sitting of tomorrow i.e., 25th July, 1998. The amendments to the Bills will be received upto 5.00 p.m. today i.e., 24th July, 1998.

1. The Andhra Pradesh Assigned Lands (Prohibition of Transfers) (Amendment) Bill, 1998. (L.A. Bill 18 of 1998).

2. The Andhra Pradesh (Regulation of Appointments to Public Services and Rationalisation of Staff Pattern and Pay Structure) (Amendment) Bill, 1998. (L.A. Bill 19 of 1998).

3. The Andhra Pradesh Public Employment (Regulation of age of superannuation) (Amendment) Bill, 1998. (L.A. Bill 20 of 1998).

4. The Andhra Pradesh Mutually Aided Co-operative Societies (Amendment) Bill, 1998. (L.A. Bill 21 of 1998).

5. The National Academy of Legal Studies and Research Bill, 1998. (L.A. Bill 22 of 1998).

## ప్రభుత్వ బిల్లు:
## 1998 ఆంధ్రప్రదేశ్ అబ్కారీ సవరణ బిల్లు

Sri N. Raghuram:- Speaker Sir, I beg to move:

"That leave be granted to introduce the Andhra Pradesh Excise (Amendment) Bill, 1998."

Mr. Speaker:- Motion moved. The question is:

"That leave be granted to introduce the Andhra Pradesh Excise (Amendment) Bill, 1998."

(Pause)

The motion was adopted and the Bill was introduced.

## ముఖ్యమంత్రిగారి స్టేట్‌మెంటు:
## ఫ్లోర్ ఏరియా దామాషా హేతుబద్ధీకరణ, భవన నిర్మాణ క్రమబద్ధీకరణ పథకం గురించి

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- అధ్యక్షా, గడిచిన ఒక సంవత్సరం నుంచి ఈ ఎఫ్.ఎస్.ఐ. లేదా ఎఫ్.ఎ.ఆర్. రేషియో గురించి డిస్కస్ చేసుకున్నాము. దీనిమీద 1996లో అసెంబ్లీలో చర్చించాము. అదేవిధంగా డ్రాఫ్టు తయారు చేసి అంతా కూడా ప్రజలలో కూడా సమగ్రంగా డిస్కస్ చెయ్యడం జరిగింది. లెజిస్లేచర్, మీడియా ద్వారా చాలా ఎక్సర్‌సైజ్ చేశాము. ఈ మార్పు వల్ల సింప్లిసిటీ వస్తుంది. స్పీడ్‌గా పర్మిషన్స్ ఇచ్చే అవకాశం ఉంటుంది. టోటల్ ట్రాన్స్‌ఫరెన్సీ ఉంటుంది. గవర్నమెంట్‌కు కూడా డీవియేట్ కావడానికి అవకాశాలు లేవు. గవర్నమెంట్ కూడా రూల్స్ ప్రకారం పోవాలి కానీ అతిక్రమించే వీలులేదు. సైంటిఫిక్‌గా, సిస్టమేటిక్‌గా ఉంటే అవకాశాలు ఉంటాయి. భారత దేశంలో ఇంతవరకూ ఇతర రాష్ట్ర ప్రభుత్వాలు కొంతవరకూ ఎక్సర్‌సైజ్ చేశాయి కానీ టోటల్‌గా సింప్లిఫై చేసింది ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వమే అవుతుంది.

(కాంగ్రెస్ పార్టీ నుండి అంతరాయం)

పాపం ఏదో ఒకటి మాట్లాడడం వారికి అలవాటు అయిపోయింది. రన్నింగ్ కామెంటరీ లేకపోతే నిద్ర కూడా వచ్చే పరిస్థితి ఉండదు. ఏ మంచి పని చేసిన ఓర్వలేకపోతే ఎవరూ వారికి కాపాడలేరు. ఓర్వలేరు.

(కాంగ్రెస్ పార్టీ నుండి అంతరాయం)

దీనివల్ల సబర్బన్ ఏరియాస్‌లో ఎక్కువగా బూస్టర్ కావడానికి, కన్‌స్ట్రక్షన్ యాక్టివిటీస్ పెరగడానికి వీలు ఉంటుంది. ఇంతకుముందు ఫ్లాట్స్ చేసినా, రెండు కేటగిరీస్ క్రింద విభజించారు. 200 చదరపు మీటర్లకంటే తక్కువగా, 200 చదరపు మీటర్ల కంటే ఎక్కువగా అని ఉంది. దానిని పునర్వ్యవస్థీకరించి, 200 చ.మీ. లోపు, 200 చ.మీ నుండి 1000 చ.మీ. వరకూ, 1000 చ.మీ. నుండి 2000 చ.మీ. వరకు మరియు 2000 చ.మీ.లకు మించి అని అయిదు రకాలుగా వర్గీకరించడం జరిగింది. ఇంతకు ముందు హైదరాబాదు మరియు మిగతా అన్ని కార్పొరేషన్స్‌ను అర్బన్ డెవలప్‌మెంట్ కేటగిరీ క్రింద, ఇతర మునిసిపాలిటీలను ఒక కేటగిరీ క్రింద చేర్చడం జరిగింది. ఇప్పుడు దానిని 5 రకాలుగా చేశాము. హైదరాబాదు, విశాఖపట్టణం మునిసిపల్ కార్పొరేషన్స్, ఇతర మునిసిపల్ కార్పొరేషన్లు, పట్టణాభివృద్ధి అధికారవర్గ ప్రాంతాలలోని మునిసిపాలిటీలు, పట్టణాభివృద్ధి అధికార వర్గ ప్రాంతాల క్రింద వచ్చే గ్రామ పంచాయతీలు, అన్ని ఇతర మునిసిపాలిటీలు అని అయిదు రకాలుగా విభజించడం జరిగింది. అదేరకంగా 1000 చ.మీ వరకు పైబడిన ప్లాటులలో 'భవనాల నిర్మాణంపై ఎత్తు విషయంలో నిర్బంధాలను తొలగించడం, మల్టీ లెవెల్ పార్కింగ్‌ను అనుమతించడం ఉంది. ఇంతకుముందు డిస్క్రిషన్ ఉండేది. ఇప్పుడు లేదు. రెసిడెన్షియల్ అపార్ట్‌మెంట్స్‌లో 30 శాతం, కమర్షియల్ ఇన్‌స్టిట్యూషన్స్‌లో 35 శాతం కామన్ ఏరియాలకు ఇవ్వడం జరిగింది. అది కూడా స్టాండర్డయిజ్ చేశాము. కామన్ ఏరియాస్ పేరుతో వారి ఇష్ట ప్రకారం చెయ్యడానికి వీలు లేదు. 1000 చ.మీ. అంతకు పైబడిన ప్లాట్లలో వరుస గృహనిర్మాణాన్ని అనుమతించడం జరుగుతుంది. దీనిలో ఇంతకుముందు ఉన్న దాని ప్రకారం 30 అడుగుల రోడ్డు ఇవ్వాలి. 40 అడుగులకు పెట్టాము. కానీ చాలా మంది రిక్వెస్టు చేస్తే 30 అడుగుల రోడ్డు అని పెట్టి, 10 అడుగులు వదలాలి. ఈ రకంగా వదిలి గ్రూప్ హౌసింగ్ చేసుకోవచ్చు. దానికి పర్మిషన్ ఇచ్చాము. 600 చ.మీ.కు పైగా గ్రూప్ హౌసింగ్‌కు ఇచ్చాము. హైదరాబాదు మున్సిపల్ కార్పొరేషన్‌లో 450 చ.మీ. అవుట్‌సైడ్ 400 చ.మీ.లకు పర్మిషన్ ఇస్తున్నాము. ఇదేకాకుండా పార్కింగ్ స్టాండర్డ్స్ చాలా వరకూ ఇంప్రూవ్ చేశాము. ఆ డిటెయిల్స్ ఇచ్చాము. ఆ స్టాండర్డ్స్ అన్నీ ఇంప్రూవ్ చేశాము. ముఖ్యంగా 100 చ.మీ. వరకు గల ప్లాట్లలో నిర్మాణం చేసుకునే ముందు నిర్ధారించిన ఏక మొత్తం రుసుమును, దస్తావేజులతో పాటు ప్లానును మునిసిపాలిటీకి దాఖలు చేయాలి. వారిని అడిగే అవసరం లేదు. అదేవిధంగా 100 చ.మీ. నుండి 300 చ.మీ. వరకూ వ్యక్తిగత నివాస భవనాలకు లైసెన్సు ఉన్న ఆర్కిటెక్ట్స్, సివిల్ ఇంజనీర్లు, డిప్లమా హోల్డర్లకు, లైసెన్సు గల సర్వేయర్లకు నియమ నిబంధనల ప్రకారం భవన ప్లానును ఆమోదించే అధికారం ఇవ్వడం జరుగుతుంది. సేం డేట్‌న ఇస్తాము. అదేరోజు కట్టుకోవచ్చు. 300 చ.మీ. కంటే ఉండే వాటిలో వ్యక్తిగత నివాస భవనం కోసం 10 శాతం సడలింపు ఇవ్వబడుతుంది. దరఖాస్తుల పరిష్కారం గడువు 15 రోజులు పెట్టాము. 15 రోజులలో పర్మిషన్ ఇస్తాము. రూల్స్ ప్రకారం దరఖాస్తు పెట్టుకోవాలి. గ్రూప్ హౌసింగ్, అపార్ట్‌మెంట్స్, కమర్షియల్ ఇన్‌స్టిట్యూషన్స్ విషయంలో చ.మీ.కు. రూ. 100 చొప్పున సెక్యూరిటీ డిపాజిట్ పెట్టాలి.

పని కంప్లీట్ అయిన తరువాత ఆ డిపాజిట్‌ను ఇస్తాము. టెంపరరీగా వాటర్, కరెంట్ కనెక్షన్స్ ఇస్తారు. కంప్లీట్ అయిన తరువాత డిపార్ట్‌మెంట్‌కు చెబితే నో అబ్జెక్షన్ సర్టిఫికేట్ ఇస్తారు. దీనిమీన రెగ్యులర్ కనెక్షన్స్ ఇస్తారని కూడా తెలియజేసుకుంటున్నాను 11.50 అదేమాదిరిగా హైదరాబాదు కాకుండా వేరే ఏరియాలయితే రూ. 25/– లు పర్ ఉ. స్క్వేర్ మీటర్ పెట్టడం జరిగింది. ఎక్కడైనా ఇల్లు కట్టుకున్న వారికి 300 స్క్వేర్ మీటర్ల వరకు 10 శాతం డీవియేషన్‌కు కూడా పర్మిషన్ ఇచ్చాము. వాస్తు కాని ఇంకేదయినా ఉంటే ఓవరాల్‌గా 10 శాతం డీవియేషన్ ఉన్నా కూడా ఇచ్చాము.

అదేమాదిరిగా ఛేంజాఫ్ ల్యాండ్ యూజ్ కూడా రెగ్యులరైజ్ చేస్తున్నాము. ఇంతకు ముందు ఇండివిడ్యుయల్ హౌస్ కాని, ఇండివిడ్యుయల్ సైట్ కాని పర్మిషన్ ఇచ్చేవారు. ఆ జోనల్ రెగ్యులేషన్స్ అన్ని కూడా వన్స్ ఇన్ ఎ ఇయర్ స్టాండర్డయిజ్ చేస్తున్నాము. ఆ రోడ్‌ని బట్టి పరిస్థితిని. బట్టి ఇవి కమర్షియల్ ఉండాలా, రెసిడెన్షియల్ ఉండాలా, అగ్రికల్చర్, రిక్రియేషన్ ఉండాలా అవన్ని కూడా నోటిఫై చేస్తున్నాము. ఆ ఏరియాలో ఉన్న ఇన్‌స్టిట్యూషన్స్‌కి దేని ప్రకారం పర్మిషన్ ఇస్తారో దాని ప్రకారం వాటిని ఎవరికి అధికారం లేకుండా జోనల్ రెగ్యులేషన్స్ మీద వన్స్ ఇన్ ఎ ఇయర్ నోటిఫికేషన్ ఇవ్వడం, జనవరిలో నోటిఫికేషన్ ఇవ్వడం, ఫిబ్రవరిలో అబ్జెక్షన్ ఇవ్వడం, మార్చి ఏప్రిల్ నుంచి రెగ్యులర్ చేయడం దాని ప్రకారం జరుగుతాయని కూడా నేను తెలియజేసుకుంటున్నాను. ఈ విధంగా మొత్తం అన్ని కూడా ఫైనలైజ్ చేయడం జరిగింది.

అదేమాదిరిగా ఎక్కడైనా కొద్దిగా రోడ్ వైడెనింగ్ కోసం ల్యాండ్ ఇస్తే దీనిలో కొద్దిగా ల్యాండ్ మిగిలిపోయినప్పుడు ట్రాన్స్‌ఫరబుల్ డెవలప్‌మెంట్ రైట్ ఒకటి పెట్టుకున్నాము. మామూలుగా 100 స్క్వేర్ యార్డ్స్ ఉంటే 60, 70 మనకు రోడ్ వైడెనింగ్ వచ్చినప్పుడు 30 కాని, 40 కానీ మిగులుతుంది. దీనికి కూడా ఒక పాలసీ వర్కవుట్ చేసి ఎక్కడ అర్బన్ సెంట్రల్ కోర్ ఏరియా ఉందో అక్కడ ఇంత, ఔట్‌సైడ్ ఉంటే ఇంత అని పెట్టుకుని ఆ రైట్ కూడా ఇస్తున్నాము. ఆ విధంగా వారు కట్టుకోవడానికి ఎఫ్.ఎస్.ఐ. ఎక్కువ ఇచ్చే దానికి ఉపయోగపడుతుందని కూడా మీకు తెలియజేసుకుంటున్నాను. ఇవన్ని ఆగస్టు ఫస్టు నుంచి ఇంప్లిమెంటేషన్‌లోకి వస్తాయి. ఇంప్లిమెంటేషన్‌లోకి వచ్చిన తరువాత ఎవరైనా రూల్స్ ప్రకారం కట్టుకోవాలి. ఎవరైనా రూల్స్ ప్రకారం కట్టుకోకపోతే చాలా క్లియర్‌గా యాక్షన్ ఉంటుంది. డిమాలిషన్ తప్ప ఇంకోటి లేదు. పెనాల్టీ లేదు. ఎవరూ ఏమీ చేయడానికి లేదు. డిమాలిషనే ఉంటుందని తెలియజేసుకుంటున్నాను. ఆ విధంగా సింప్లిఫై చేశాము. ఆ విధంగా సింప్లిఫై చేశాము కాబట్టి దానిని ప్రతి ఒక్కరూ ఉపయోగించుకోవాలని కోరుకుంటున్నాను.

అదేమాదిరిగా ఇంతకుముందు కట్టిన ఇల్లీగల్ కన్‌స్ట్రక్షన్స్ ఉన్నాయి. ఇవన్నీ ఆలోచించి కొన్ని రూల్స్ పెట్టుకోవడం జరిగింది. అయితే దీనిలో ఇంకా డయల్ యువర్ సి.ఎం, దూరదర్శన్ ప్రోగ్రాంలో వచ్చినప్పుడు కాని, కొంతమంది లెటర్స్ వ్రాయడం కాని, ఇంకా ఎక్కువగా ఉన్నాయని సింప్లిఫై చేయమని అన్నారు. అవి కూడా ఆలోచన

చేసిన తరువాత ఎవరైతే ఫ్లాట్ ఓనర్స్ ఉన్నారో వారికి సరళీకృతం చేయమని, అదేమాదిరిగా హైదరాబాదు, వేరే మునిసిపాలిటీలలో ఒకటే రేటు ఉండి, దానిని అగ్రీంచమని కోరారు. అవన్నీ దృష్టిలో పెట్టుకుని కొన్ని మార్పులు తెచ్చామని మీకు తెలియజేసుకుంటున్నాను. ఇందులో మీరు చూసినప్పుడు ఇంతకుముందు ఎన్నో జి.ఓ.లు ఉన్నాయి.

ఈ రోజు మనం చేసింది ఇండివిడ్యుయల్ రెసిడెన్షియల్ బిల్డింగ్స్ ఎవరైతే ఇండివిడ్యుయల్‌గా కట్టుకుని వయొలేషన్స్ ఉంటే అవన్నీ కూడా హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ ఏరియా అయితే రూ. 15 పర్ స్క్వేర్ ఫీట్, ఔట్‌సైడ్ హైదరాబాద్ అయితే రూ.10 లు ఉంటుంది. అదేమాదిరిగా ఇన్‌స్టిట్యూషన్స్ కాని బిల్డింగ్స్ కాని ఇవన్నీ ఉంటే హైదరాబాద్ రూ. 20 లు, ఔట్‌సైడ్ రూ. 15/–లు ఉంటుందని తెలియజేసుకుంటున్నాను ఎవరైనా ఇండివిడ్యుయల్ ప్లాట్స్‌లో ఇళ్ళు ఇల్లీగల్‌గా కట్టుకుని ఉంటే హైదరాబాద్ అయితే స్క్వేర్ ఫీట్‌కి రూ. 15లు, ఔట్‌సైడ్ రూ. 10 లు, ఇన్‌స్టిట్యూషన్స్ కాని అదర్ బిల్డింగ్స్ కాని అయితే హైదరాబాద్‌లో రూ. 20లు, బయట రూ. 15లు అని తెలియ జేసుకుంటున్నాను. కొంతమంది అపార్ట్‌మెంట్స్ ఇవన్నీ కూడా కట్టుకోవడం జరిగింది. Permitted buildings and flats but effected sanction plan having registered sale deed or registered sale agreement..... అవి కూడా మామూలుగా పేపర్లో వ్రాసుకోవడం కాకుండా రిజిస్టర్ చేసినవి ఎబౌ 60 స్క్వేర్ మీటర్స్ ఉంటే హైదరాబాదులో అయితే రూ. 5 వేలు, బిలో 60 స్క్వేర్ మీటర్లయితే హైదరాబాద్‌లో అయితే రూ. 4 వేలు, అదర్ ఏరియాస్‌లో అబౌ 60 స్క్వేర్ మీటర్లయితే రూ. 4 వేలు, బిలో 60 స్క్వేర్ మీటర్లయితే రూ. 3 వేలు. అదేవిధంగా టోటల్ అనాథరైజ్డ్ ఫ్లాట్స్ అండ్ అదర్స్‌కి ఈ ముందు చెప్పిన వాటికి కొద్దిగా డీవియేషన్ ఉంటుంది. 1:3 తీసుకుని అందులో డీవియేట్ అయితే ఆ రేటు ఉంటుంది. అలాకాకుండా 1:3 తీసుకుని 1:6 ఆర్ 7 కట్టుకుంటే దానికి వేరేగా ఉంది. టోటల్ అనాథరైజ్డ్ ప్లాట్స్ కాని, బిల్డింగ్స్ కాని ఇండివిడ్యుయల్ వ్యక్తులు తీసుకుని ఉంటే మునిసిపల్ కార్పొరేషన్ ఆఫ్ హైదరాబాద్‌లో 60 స్క్వేర్ మీటర్లకంటే ఎక్కువ ఉంటే రూ. 10 వేలు, 60 స్క్వేర్ మీటర్లకన్నా తక్కువ ఉంటే రూ. 8 వేలు. అదర్ ఏరియాస్‌లో అబౌ 60 స్క్వేర్ మీటర్స్ ఉంటే రూ. 8 వేలు, 60 కన్నా తక్కువ ఉంటే రూ. 6 వేలు కట్టాలి.

అదేమాదిరిగా ఎవరైతే పర్మిటెడ్ బిల్డింగ్స్ కొన్ని డీవియేషన్ ఉండి షాపింగ్ కొరకు కట్టి ఉంటే వాటికి కూడా రేట్లు ఫిక్స్ చేశాము. షాపింగ్ కాని ఇంకా మిగిలిన కాంప్లెక్స్‌లు గాని సేల్ డీడ్ కాని, సేల్ అగ్రిమెంట్ కాని ఉంటే హైదారాబాద్‌లో రూ. 60 లు పర్ స్క్వేర్ ఫీట్, అదర్ ఏరియాస్‌లో రూ. 40 లు పర్ స్క్వేర్ ఫీట్. అదేమాదిరిగా టోటల్ అనాథరైజ్డ్‌గా కట్టి ఉంటే హైదరాబాద్‌లో రూ. 100 స్క్వేర్ ఫీట్, బయట రూ. 75 ఉంటుంది. ఆ విధంగా ఇవన్నీ కూడా ఫైనలైజ్ చేయడం జరిగింది. అదేవిధంగా ఎవరైతే కమర్షియల్ బిల్డర్స్ ఉన్నారో వారికి ఈ రేట్లు వర్తిస్తాయి. ఈ విధంగా ఇవి ఫైనలైజ్

వేయడమే కాకుండా స్కీం బౌండ్ ప్రోగ్రాం పెట్టాము. ఈ నెల నుంచి 31.8.98 లోపల అందరినీ రెగ్యులరైజ్ చేసుకోమంటున్నాం. అయితే రెగ్యులరైజ్ చేసుకున్నపుడు మొత్తం వారి వారి ప్లాన్స్ ఇచ్చి 20 శాతం ఈ కాలిక్యులేషన్ ఏదయితే ఇస్తున్నామో దాని ప్రకారం వారు పే చేయవలసి ఉంటుంది. మిగతా 80 శాతం 4 నెలల్లో ప్రతినెల 20 శాతం పే చేయవలసి ఉంది. ఆగస్టు నుంచి 5 నెలల టైంలో రాష్ట్రంలో ఉండే ఇల్లీగల్‌గా కట్టిన వాటిని, అనాథరైజ్డ్ కనస్ట్రక్షన్స్‌ని మొత్తం రెగ్యులరైజ్ చేసుకోవలసిందిగా మీ ద్వారా కోరుతున్నాను. మీ ద్వారా ఇల్లీగల్ బిల్డింగ్స్‌ని, అనాథరైజ్డ్ బిల్డింగ్స్‌ని రెగ్యులరైజ్ చేసుకోవడానికి రాబోయే రోజులలో ఎవరి ప్రమేయం లేకుండా ఈ కాల పరిమితి ప్రకారం ఉపయోగపడుతుంది. పకడ్బందీగా రాబోయే రోజులలో పర్మిషన్స్ ఇవ్వడం, ఇవన్నీ రికార్డ్ చేయడం జరుగుతుంది. దీనిపైన వెరిఫికేషన్ కొరకు కూడా ఒక మెకానిజమ్ ఎస్టాబ్లిష్ చేస్తూ టైం టు టైం వెరిఫై చేస్తామని కూడా మీకు తెలియజేసుకుంటున్నాను. దీనివల్ల చాలావరకు రాష్ట్రం మొత్తం మీద ఒక పద్ధతి ప్రకారం ఇళ్ల కన్‌స్ట్రక్షన్ జరుగుతుంది. వీలయినంత వరకు అవినీతి పోతుంది. అదేవిధంగా ఎఫిషియన్సీ రావాలనే ఉద్దేశ్యంతో ప్రవేశపెట్టడం జరిగింది. దీనిలో అనుమానాలుంటే చెప్పవచ్చు. లార్జ్ స్కేల్ బుక్స్ ప్రింట్ చేస్తున్నాము. అందరికీ సర్క్యులేట్ చేస్తాము. ఎవరూ ఎవరి దగ్గరకు పోయే పని లేకుండా ఆ బుక్స్ చాలా సింపుల్‌గా పెడుతున్నాము. దాని ప్రకారం ఫాలో కావచ్చు. దీనిపైన ఇంతకుముందు ఎన్నో జి.ఓ.లు ఉన్నాయి. ఆ జి.ఓ.లన్నీ పోతాయి. సింపుల్‌గా కాంప్రెహెన్సివ్‌గా జీ.వో వస్తుందని తెలియజేస్తున్నాను. రేపు ఫస్ట్ నుంచి జీ.ఓ. ఇంప్లిమెంటేషన్‌లో ఉంటుంది. ఆ విధంగా చాలా సింపుల్‌గా ఉంటుందని తెలియజేసుకుంటూ మీ అందరి దగ్గరా శెలవు తీసుకుంటున్నాను.

12.00 మ. శ్రీ ఎం. కోదండరెడ్డి:– అధ్యక్షా, సభలో ముఖ్యమంత్రిగారు చేసిన ప్రకటన విషయంలో అదరాబదరాగా నిర్ణయం తీసుకున్నది కాదనే మాట ముఖ్యమంత్రిగారు అన్నారు. అందరితో చర్చించిన తరువాతనే నిర్ణయించామని అన్నారు. ఇక్కడ కొన్ని అనుమానాలు ఉన్నాయి. హైదరాబాదు సిటీలో మల్టీస్టోరీడ్ బిల్డింగ్స్ అవసరం ఎంత వరకూ ఉంది? సముద్రతీరం ప్రక్కన గల విశాఖపట్నం, బొంబే వంటి చోట్ల అవసరం. హైదరాబాదు నగరానికి సంబంధించినంత వరకూ చుట్టుప్రక్కల చాలా స్థలం ఉంది. ఇంకా ఎక్స్‌టెండ్ చేసుకునే అవకాశం ఉంది. స్పెసిఫిక్‌గా రెండు, మూడు ప్రశ్నలు అడుగుతున్నాను. ఇన్ని నిర్ణయాలను తీసుకున్న తరువాత మిగతా వసతుల సంగతి కూడా చూడాలి. హైదరాబాదులో శానిటరీ లైన్స్ అస్తవ్యస్తంగా ఉన్నాయి. వాటిని రీమోడలింగ్ చెయ్యాలి. 1930లో ఎప్పుడో వేసిన లైన్స్. వాటిని 1981లోనే రీమోడలింగ్ చెయ్యాలని నిర్ణయించారు. ఏం చెయ్యబోతున్నారు? డ్రింకింగ్ వాటర్ విషయంలో మల్టీస్టోరీడ్ బిల్డింగ్స్‌కు ఏ విధంగా సదుపాయం కల్పిస్తారు? పవర్ విషయం ఎట్లా? ఈ సదుపాయాలు లేకుండా, ఒక డిపార్ట్‌మెంట్‌కు మరొక డిపార్ట్‌మెంట్‌కు సమన్వయం లేకపోతే ఎట్లా? ఎఫ్.ఎస్.ఐ., ఎఫ్.ఎ.ఆర్ నిర్ణయం ఈ అవసరాలు తీర్చకుండా చేస్తే, బిల్డర్స్‌కు లాభం కలుగుతుంది కానీ ఇంకేం కాదు. ప్రభుత్వం అన్ని వసతులు కల్పించాలి.

శానిటేషన్, డ్రింకింగ్ వాటర్, పవర్ విషయంలో ఏం నిర్ణయించారు? ఎట్లా సమకూరుస్తారో చెప్పలేదు. జోనల్ సిస్టం క్రొత్త కాదు. వర్క్‌షాప్స్ కూడా నిర్ణయించారు. జోనల్ సిస్టం నిర్ణయించిన తరువాత ప్రతి రెండు, మూడు సంవత్సరాలకు ఒకసారి రెవ్యూ చేసి, గట్టిగా అమలు చెయ్యాలి. ఎలక్ట్రిసిటీ డిపార్ట్‌మెంట్, మెట్రోవాటర్ వర్క్స్, మునిసిపల్ కార్పొరేషన్, హుడాల మధ్యన సమన్వయం లేదు. ప్రభుత్వానికి గల పవర్ ఆధారంగా జి.ఓ.లను ఆధారంగా తీసుకుని ఇస్తున్నారు. డిపార్ట్‌మెంట్స్‌లో సమన్వయం లేక ఇది జరుగుతోంది. ఇది వాస్తవం. ప్రభుత్వం ఏం నిర్ణయించిందో చెప్పాలి. ముఖ్యంగా కృష్ణా వాటర్స్ పైన 2000 సంవత్సరం వరకూ అధికారం పోతుంది. అందువల్ల ఇటువంటి నిర్ణయాలు తీసుకోకుండా, అమలు చేస్తామంటే ప్రయోజనం ఎట్లా ఉంటుందో, ప్రభుత్వం ఏ విధంగా భావిస్తోందో చెప్పాలి.

శ్రీ ఆర్. చంద్రశేఖరరెడ్డి:– భవన నిర్మాణాల విషయంలో ఇదివరకు ఎవరైనా ఇళ్ళు కట్టుకోవాలంటే లెంగ్తీ ప్రొసీజర్ ఉండేది. దానిని సులభతరం చేస్తూ తీసుకున్న నిర్ణయాన్ని అభినందిస్తున్నాను. హైదరాబాదు వంటి పెద్ద నగరాలలో గ్రామీణ ప్రాంతాల వారు ఇన్వెస్ట్ చేసి, భావి తరాల అవసరాల కోసం ఇళ్ళు నిర్మించేటప్పుడు వారు మోసపోయే అవకాశాలున్నాయి. సిటీలో ఉండే వారికి రూల్స్ తెలుసు. కనుక దీనికి వైడ్ పబ్లిసిటీ ఇవ్వాలి. సినిమాల ద్వారా, బస్ స్టాండ్స్ వద్ద అందరికీ తెలిసేట్లు చర్యలు తీసుకోవాలి. హైదరాబాదులో దాదాపు 30, 35 సార్లు సర్ప్రయిజ్ విజిట్ చెయ్యడం, ప్రజలను కలుసుకుని, వారి అభిప్రాయాలను తెలుసుకుని, ఆ మేరకు ప్రభుత్వానికి గల డిస్క్రిషన్‌ను కూడా వదులుకోవడం జరిగింది. గతంలో లేని అధికారాలను తెచ్చుకునే సందర్భం ఉండగా, ఇప్పుడు ఉన్న వాటినే వదులుకున్నందుకు ప్రభుత్వం తరఫున ముఖ్యమంత్రిగారిని అభినందిస్తున్నాను.

శ్రీ మల్‌రెడ్డి రంగారెడ్డి:– అధ్యక్షా, ముఖ్యమంత్రిగారి నిర్ణయం చారిత్రాత్మక మైనది. ఈ రోజు పేదలు ఇళ్ళు కట్టుకోవాలంటే లోప భూయిష్టమైన చట్టాల వల్ల ఇబ్బందులు పడుతున్నారు.

(కాంగ్రెస్ పార్టీ నుండి అంతరాయం)

చెప్పేది వినండి. ఈనాడు హైదరాబాదులో పేదవాడు ఇల్లు కట్టుకోవాలంటే ప్లాట్ కొన్న దానికంటే ఎక్కువ డబ్బు పెట్టవలసిన అవసరం ఉంటోంది. ఈ నిర్ణయం వల్ల ఆ ఇబ్బంది ఉండదు. బ్రహ్మాండమైన నిర్ణయం. దీనిపై ఎవరూ కూడా క్లారిఫికేషన్ అడుగకుండా యునానిమస్‌గా ఆమోదించాలని నా ఉద్దేశం.

(శ్రీమతి కె. ప్రతిభాభారతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు)

శ్రీ పి. చంద్రశేఖర్:- అధ్యక్షా, 1.7.98న ఇచ్చిన జి.వోలో ఎక్స్‌టెన్షన్ టైం ఆరు నెలలు అని లేదు. 30 రోజులు అని ఉంది. డిక్లరేషన్ సమయం తప్పు ప్రింట్ అయింది. లాస్ట్ సెషన్‌లో ఫైర్ సర్వీసెస్ బిల్లు పాస్ చేశాము. డిఫికల్టీస్ ఏమంటే హైట్ ఉన్న భవనాలలో ఫైర్ యాక్సిడెంట్ ఎక్విప్‌మెంట్ పెట్టే విషయం ఇంప్లిమెంట్ కావడం లేదు. అది కూడా దృష్టిలో పెట్టుకుని, ఫైర్ సర్వీసెస్‌కు డబ్బు ఇచ్చి, ఎక్విప్‌మెంట్ కొనే వీలు కల్పించాలని కోరుతున్నాను.

శ్రీ మహమ్మద్ అమానుల్లాఖాన్:- ఎక్స్‌టెన్షన్ ఆఫ్ టైం సరిగ్గా లేదు. ఆరు నెలల చెయ్యాలి. జనరల్‌గా చెప్పారు. స్లం ఏరియాస్‌కు సంబంధించి మునిసిపల్ వారు ప్రజలను హెరాస్ చేస్తున్నారు. స్లమ్ ఏరియాస్‌లో వారికి పెనాల్టీని ఎక్జెంప్ట్ చేయ్యాలి. స్లమ్ ఏరియాలో వారికి నోటీసులు ఇస్తున్నారు. గడువులోగా రెగ్యులరైజ్ చెయ్యకపోతే నోటీసులు ఇస్తున్నారు. డిమాలిషన్ చేస్తామంటున్నారు. వీకర్ సెక్షన్స్ వారు, ముస్లిమ్ మైనారిటీస్ ఓల్డ్ సిటీలో ఉన్నారు. పెద్ద పెద్ద వాళ్ళకు రేట్లు పెంచండి. వీరికి ఎగ్జెంప్షన్ ఇవ్వండి. ఫీజు లేకుండా వీకర్ సెక్షన్స్ వారికి సంబంధించినవి రెగ్యులరైజ్ చెయ్యండి.

ఛైయిర్‌పర్సన్:- క్లారిఫికేషన్ అడగాలి. ప్లీజ్ రెస్యూమ్ యువర్ సీట్.

శ్రీ మహమ్మద్ అమానుల్లాఖాన్:- మీరు మా రెస్క్యూకి రావాలి. ఒక్క నిమిషం ఇవ్వండి.

12.10 మ. అఫీషియల్స్ చాలా చిక్కులుపెడుతున్నారు. రెగ్యులరైజేషన్ విషయంలో మిడిల్‌మెన్ కూడా కొన్ని చిక్కులుపెడుతున్నారు. మిడిల్‌మెన్ వుండడం వల్ల రెట్టింపు డబ్బు ఖర్చవుతోంది. రూ. 4,000 కడితే రెగ్యులరైజేషన్ చేస్తామన్నప్పటికి రూ. 15,000 దాకా ఖర్చవుతోంది. ఒక్కొక్కసారి అంత డబ్బు ఖర్చుచేసినా పని కావడంలేదు. ఎంసిహెచ్ వారు చిక్కులు పెడుతున్నారు, మిడిల్‌మెన్‌కి కూడా లంచాలు యివ్వవలసి వస్తోంది. ఇందులో వీలైతే ఎంఎల్ఏల యిన్‌వాల్వ్‌మెంట్ పెట్టండి. రెగ్యులరైజేషన్ కొరకు ఒక కమిటీని పెట్టండి. ప్రజలు చాలా సఫర్ అవుతున్నారు. సింపుల్ మెథడ్ ఎడాప్ట్ చేయండి. స్లం ఏరియాస్‌కు ఎగ్జమ్షన్ యివ్వాలి. ఎక్స్‌టెన్షన్ 6 నెలలు యివ్వాలి.

Sri Asaduddin Owaisi:- Madam, the statement made by the Hon'ble Chief Minister is regarding Rationalisation of Floor Area Ratio (FAR). Herein it is stated that Group Housing and Apartments would be permitted on existing roads with the width of 12 meters i.e., 40'. It is very hard to find 40' roads in Hyderabad. Basically what the Government says is that no more flats should come up in Hyderabad. We should go

down to peripheral areas. Now the message behind this policy, I believe, is that only rich people can live in city now. People who are middle class, below middle class should go outside the city. I believe this Western concept is not workable in our country. Let the roads be 30' roads because they are the 30' roads only.

Secondly, the old city is very densely populated area. I request the Government to kindly increase the FAR there. Don't insist on restriction of height. Let that be takenoff. But you insist on setback. That will really help not only the old city but also the areas where people below the above the poverty line are residing.

Thirdly, under the guise of road-widening, you are compensating only Rs. 160/- per square feet. That is very meagre amount. The people residing in those houses are earning their livelihood only on that piece of land doing business. May be for development, but not at the cost of their properties making them paupers over-night. You kindly enhance that compensation.

Fourthly, regarding regularisation of illegal and unauthorised constuctions. There have been many applications pending for the last one and a half year in Circles I and II of the city wherein the concerned officials are demanding bribe. The Hon'ble Minister held a meeting with all the city legislators in which it was decided that the Municipal Corporation of Hyderabad should not insist on only registered documents. It could accept Notary documents also. Because the title disputes lie with the Revenue Department. Let them decide as quickly as possible.

Fifthly, I request the Government to kindly differentiate between unauthorised and illegal. You have done a good thing about slab rate. But you can't say that both unauthorised and illegal are one and the same. Please decrease the penal

amount for unauthorised, and increase the amount for illegal construction. But you cannot put both these in the same box.

Lastly, for individual residential buildings, I request that the penal amount should be decreased in order to ensure that all the structures are regularised.

శ్రీమతి ఎన్. లక్ష్మీపార్వతి:– మేడం స్పీకర్, గవర్నమెంట్ యాక్షన్ తీసుకోవడం మంచిదే. బిల్డింగ్స్ రెగ్యులరైజేషన్ స్కీమ్‌కు సంబంధించి గమనించవలసిన విషయం ఒకటి వుంది. రోడ్ల వైడెనింగ్ పేరుతో గృహాలను కూలగొడుతున్నారు. సిటీలో పాపులేషన్ ఎక్కువగా వుంటుంది. మేజర్ పంచాయతీలలో కొన్ని చోట్ల సాధారణ వ్యాపారస్థులు, రోజుకు పది, పదిహేను రూపాయల సంపాదనతో కుటుంబాన్ని గడిపే వారు వున్న చోట్ల, ఏనాడో కట్టుకున్న చిన్న చిన్న ఇళ్లను, రోడ్లను 30 అడుగులు, 60 అడుగులు వెడల్పుచేసే కార్యక్రమంలో భాగంగా కూల్చివేయడం జరుగుతోంది. దీనివల్ల సుమారు 60 లక్షల మంది సఫర్ అయిన విషయం తమ ద్వారా ప్రభుత్వ దృష్టికి తీసుకువస్తున్నాను. ఈ స్కీముకు సంబంధించి ప్రభుత్వం, మరికొంత స్థలం పెంచి ఇల్లు కట్టుకునే అవకాశం యిస్తే వ్యాపారం ద్వారా కుటుంబాన్ని పోషించుకునే పరిస్థితి వుంటుంది. పేద, మధ్య తరగతి వ్యాపారస్థులు, అదేవిధంగా పేద, మధ్యతరగతి కుటుంబాల వారికి నష్టం జరుగు తోంది. వీరిని ప్రభుత్వం ఏ విధంగా ఆదుకుంటుంది?

శ్రీ బద్దం బాల్‌రెడ్డి:– అధ్యక్షా, టౌన్ ప్లానింగ్ విషయంలో, ఒక ఇల్లు కట్టాలంటే చిత్రగుప్తుని చిట్టా అంత కథ వుంది. ఎప్పుడు ఇల్లు కడతారో ఎప్పుడు కూలగొడతారో ఎవరికీ తెలియదు. పర్మిషన్ తెచ్చుకొని ఇల్లు కట్టుకొని ట్యాక్స్ పేమెంట్ చేస్తున్నా బుల్డోజర్స్ పెట్టి కూలగొడుతున్నారు. ఒకవైపు అనాథరైజ్డ్ కన్‌స్ట్రక్షన్స్‌ను రెగ్యులరైజ్ చేసుకోమని అంటూ వుంటారు. ప్లానింగ్ కొరకు, అప్రూవల్ కొరకు ఎన్నో యిబ్బందులకు గురి చేస్తున్నారు. సంవత్సర కాలంగా ప్రభుత్వం కూడా ప్రయత్నం చేస్తోంది. బిల్డర్స్‌ను పిలిపిస్తున్నారు. ప్రైవేటు వ్యక్తుల సజెషన్స్, ప్రజల సజెషన్స్ తీసుకుంటున్నారు. నేను కాదనడం లేదు. కానీ వాటినన్నింటిని అమలుపరుస్తున్నారా? అమలుపరచడం లేదు. అవినీతిపరులు వుండడం వల్ల ఒక్క కాగితం కదలడం లేదు. రెండు సంవత్సరాలుగా, హుడా నుండి సెక్రటేరియట్‌కు వచ్చిన వందలాది ఫైల్స్ యింతవరకు బయటకు వెళ్లలేదు. బిల్డర్స్ కానివ్వండి, వ్యక్తిగతంగా ఇళ్లు కట్టిన వారు కానివ్వండి, నాలుగు సంవత్సరాల క్రితం రూ. 2 లక్షలతో చేసిన నిర్మాణ వ్యయం నేడు రూ. 10 లక్షలు అవుతోంది. రోజురోజుకూ ధరలు పెరుగుతున్నాయి. దీనికి కారకులు ప్రభుత్వం వారు కాదా అని అడుగుతున్నాను. ఈజీగా (సులభతరం) చేస్తామంటారు ముఖ్యమంత్రి. సింగపూర్‌లో యిమీడియేట్‌గా పర్మిషన్స్ వస్తాయి. అలా యిక్కడ యివ్వమని అనడంలేదు. మునిసిపాలిటీ యాక్ట్ కొత్తగా వచ్చింది కాదు. 1955 నుండి వున్న యాక్ట్ . ఇది.

30 రోజులలో అనుమతి యివ్వవలసి వుంటుంది. 30 రోజులలో పర్మిషన్స్ వస్తున్నాయా, మూడు సంవత్సరాలైనా రావడం లేదు. ఇందుకు కారకులు ఎవరు? బిల్డర్స్ ముఖ్యమంత్రికి మెమోరాండం కూడా యివ్వడం జరిగింది. పర్మిషన్స్ యిచ్చే విషయంలో – కన్‌స్ట్రక్షన్స్ కొరకు – సింగిల్ విండో విధానం ప్రవేశపెట్టవలసిందిగా కోరుతున్నాను. ఎందుకు చెబుతున్నానంటే ఒక బిల్డింగ్ నిర్మాణం కొరకు పర్మిషన్ యివ్వడంలో ఎంతోమంది యిన్‌వాల్వ్ అవుతున్నారు. కార్పొరేషన్, హుడా, వాటర్ వర్క్స్, ఎలక్ట్రిసిటీ బోర్డు, ట్రాఫిక్, ఫైర్ సర్వీసెస్, ఎయిర్ పోర్టు అథారిటీస్ వీరంతా యిన్‌వాల్వ్ అవుతున్నారు. వీరందరి నుండి యన్‌వోసి తెమ్మంటే సంవత్సరాలు గడచినా దొరకడం లేదు. ఒక విషయం తమ దృష్టికి తీసుకువస్తున్నాను.

ఛైయిర్‌పర్సన్:– క్లారిఫికేషన్స్ మాత్రమే అడగండి.

శ్రీ బద్దం బాల్‌రెడ్డి:– సర్వే, ల్యాండ్ రికార్డ్స్ వారు కూడా అనేక అభ్యంతరాలు లేవనెత్తుతారు. 100 సంవత్సరాల క్రితం కట్టిన ప్రైవేట్ బిల్డింగ్ విషయంలో కూడా, గవర్నమెంట్ బిల్డింగ్ అని ఎం.ఆర్.వో వ్రాస్తున్నారు. అవినీతి ప్రభుత్వ దృష్టికి రావడం లేదు. ల్యాండ్ యూజ్‌కి సంబంధించి క్లియరెన్సు లేక యిబ్బందులు పడుతున్నారు. లే అవుట్ రెగ్యులరైజేషన్ హుడా చేస్తుంది. అన్ని పర్మిట్స్ తీసుకొని కన్‌స్ట్రక్షన్ చేయడానికి సంవత్సరాలు పడుతుంది. వారికి ఫుల్ రైట్స్ యివ్వండి. డెవలప్ చేసుకుంటారు, ఫ్లాట్స్ అమ్ముకుంటారు.

చాలా అవకతవకలు జరుగుతున్నాయి. అన్నీ సక్రమంగా జరగాలంటే సింగిల్ విండో విధానాన్ని ప్రవేశపెట్టవలసిందిగా మంత్రిగారిని కోరుతున్నాను. పాత బిల్డింగ్స్, ఎప్పుడో కట్టిన ఇళ్లకు యన్‌వోసి అక్కర లేదు. స్లమ్స్‌లో ఎప్పుడో 20, 30 సంవత్సరాల క్రితం కట్టిన ఇళ్లను రెగ్యులరైజ్ చేయడానికి కూడా కార్పొరేషన్ అధికారులు అవినీతి మార్గాలను అనుసరిస్తున్నారు. రూ. 5,000 యిచ్చే చోట రూ. 10,000 యిచ్చినా పని కావడం లేదు. రెగ్యులరైజేషన్ చేయడం లేదు. రూ. 100 కోట్లు ఆదాయం రావలసిన చోట రూ.20 కోట్లు ఆదాయం కూడా రావడం లేదు. స్లమ్స్‌లో సర్కిల్‌వైజ్ ఎసిపి, అసిస్టెంట్ సిటీ ప్లానర్ కూర్చొని పర్మిషన్స్ యిస్తే డబ్బు వస్తుంది. అక్రమ కట్టడాలను కూడా నిలుపు చేయగలుగుతారు. రెగ్యులరైజేషన్ గడువును జూలై 31 నుండి డిసెంబర్ 31 వరకు పెంచవలసిందిగా కోరుతున్నాను.

12.20 మ. శ్రీ పాటూరు రామయ్య:– అధ్యక్షా, అపార్ట్‌మెంట్స్‌కు సంబంధించి కమర్షియల్ అపార్ట్‌మెంట్స్, రెసిడెన్షియల్ అపార్ట్‌మెంట్స్ వుంటాయి. రెసిడెన్షియల్ అపార్ట్‌మెంట్స్‌లో వుండేవారు కమర్షియల్ యాక్టివిటీస్ చేయకూడదు. స్వంత ఇల్లు కట్టుకోలేని వారే అపార్ట్‌మెంట్ కొనుక్కుంటారు. కమర్షియల్ యాక్టివిటీ పెడితే ఎలక్ట్రిసిటీ, వాటర్‌కు సంబంధించి కమర్షియల్ యాక్టివిటీ ఛార్జెస్ పడతాయి. ఇండివిడ్యువల్‌గా కొన్ని వారు భరించే శక్తి వుండదు. ఆ విషయం ప్రభుత్వం గమనించాలి

డీవియేషన్స్ గురించి చెప్పారు. డీవియేషన్స్ విషయంలో పెనాల్టీస్ వేస్తున్నారు. నేచర్ ఆఫ్ డీవియేషన్ ఏమిటనేది చూడాలి. ఫ్రంట్ ఆఫ్ ది బిల్డింగ్ డీవియేషన్ వుంటే పబ్లిక్ యింటరెస్టుకు యిబ్బంది కాబట్టి పెనాల్టీ వేయవచ్చు. బ్యాక్ సైడ్ డీవియేషన్స్ వల్ల ఎవరికీ నార్మల్‌గా యిబ్బంది వుండదు. అందువల్ల దానిని వేరేగా పెనాల్టీ వేయడం మంచిదని నా అభిప్రాయం.

సెక్యూరిటీ డిపాజిట్‌కు సంబంధించి ఆ భారం కొన్న వారి మీద పడుతుంది. అంటే అపార్ట్‌మెంట్స్ కొన్న వారి మీద పడుతుంది కనుక కొంత మోడరేట్ చేస్తే బాగుంటుందని నా అభిప్రాయం. ఫ్లోర్ ఏరియా రేషియో 40 ఫీట్ పెట్టారు. 5 ఫీట్ సెట్ బ్యాక్ పెట్టుకొని పర్మిషన్ యిస్తే బాగుంటుంది. అనాథరైజ్డ్ కన్‌స్ట్రక్షన్స్ విషయంలో బిల్డర్ పైన పెనాల్టీస్ వేస్తున్నారు. జూబ్లీహిల్స్‌లో ఒక రేటు మరొక చోట యింకొక రేటు ఆ రకంగా వున్నది. అది పూర్తిగా వదవలేదు. అటువంటి వేరియేషన్స్ వుండకూడదు. జూబ్లీ హిల్స్‌లో కానివ్వండి, మిగతా చోట్ల కానివ్వండి ఒకే రకంగా పెనాల్టీస్ వుండాలి తప్ప మరొక రకంగా వుండకూడదు. డెవలప్‌మెంట్ రైట్స్‌కు సంబంధించి పబ్లిక్ యింటరెస్టుతో పబ్లిక్‌కు ఉపయోగపడే వాటికి హ్యుమానిటేరియన్ గ్రౌండ్స్‌లో విడిచిపెట్టాలి. ప్రైవేటు వారు డెవలప్ చేసేదాని నుండి మినహాయించాలి. డెవలప్‌మెంట్ రైట్స్‌ను యింట్రడ్యూస్ చేయ బోతున్నారు కనుక చెబుతున్నాను. ట్రాన్స్‌ఫరబుల్ డెవలప్‌మెంట్ రైట్స్ క్రొత్తగా పెడుతున్నారు. సవివరంగా క్లారిఫై చేయవలసిన అవసరం వున్నది. అక్కడే మేము చెప్పదలచుకుంది చెప్పగలుగుతాము.

శ్రీ కె. సుబ్బరాజు:– అధ్యక్షా, బిల్డింగ్స్‌కు సంబంధించిన రూల్స్ ఈనాడు రాష్ట్ర వ్యాపితంగా ప్రధాన ప్రాంతాలలో చాలా ముఖ్యమైన సమస్యగా వుంది. గౌరవ ముఖ్య మంత్రిగారు చెప్పినట్లు కొన్ని ఎగ్జమ్షన్స్ వచ్చాయి. రాష్ట్ర వ్యాపితంగా వచ్చిన సజెషన్స్‌ను దృష్టిలో పెట్టుకొని కొంతమేరకు వారు ఎగ్జమ్షన్స్ యిచ్చినందుకు నా ధన్యవాదాలను తెలియజేస్తున్నాను. ఇదే సందర్భంలో యింకా కొన్ని ప్రధానాంశాలు పరిగణనలోనికి తీసుకోవలసిన అవసరం వున్నది. పాయింట్ టు పాయింట్ చెప్పాలంటే చాలా టైమ్ పడుతుంది. రెగ్యులరైజేషన్‌కు సంబంధించినంతవరకు రేట్లు యింకా తగ్గించవలసిన అవసరం వుంది. అనాథరైజ్డ్ కాకుండా, యిల్లీగల్ ప్రాంతాల్లో కన్‌స్ట్రక్షన్ చేసేవారు ఎక్కువ డబ్బు పెడితే రెగ్యులరైజేషన్ అవుతుందనేది దృష్టిలో వుంచుకొని మాట్లాడుతున్నారు. ఉదాహరణకు ఒక ప్రాంతంలో రెగ్యులరైజేషన్ కోసం పెడితే, కొన్న స్థలం రేటు కంటే డీవియేషన్ కొరకు కట్టిన ఎమవుంట్ ఎక్కువగా వుంది. దాన్ని తగ్గించవలసిన అవసరం వుంది. పర్మిషన్స్ విషయంలో 15 నుండి 30 రోజుల వరకు అని అన్నారు. ప్రాక్టికల్‌గా చూస్తే 30 రోజుల్లో పర్మిషన్ యివ్వకపోయినా ఫార్మల్‌గా ఒక లెటర్ పంపుతారు. మోడిఫికేషన్ చేయాలనే పేరుతో కాలయాపన జరిగే పరిస్థితి వుంది. ఖచ్చితంగా టైమ్ ప్రకారం చేయవలసిన అవసరం ఎంతయినా వుంది. కమర్షియల్ ఏరియాస్‌కు, రెసిడెన్షియల్ ఏరియాస్‌కు, మిగిలిన ప్రాంతాలకు ఒకే రేటు వుంది. దాన్ని సరిచేయాలి.

హైదరాబాదు నగర పాలక సంస్థను, మిగతా వాటిని వేరు చేశారు· హైదరాబాదు నుండి రంగారెడ్డి జిల్లాలోని ఏడెనిమిది సరౌండింగ్ మునిసిపాలిటీలకు వేరే రేట్లు వర్తింపజేయాలి. మిగతా మునిసిపాలిటీలకు అదే పద్ధతిలో చేయవలసిన అవసరం వున్నది· వేరియేషన్స్‌ను సరిచేయడానికి తగు చర్యలు తీసుకోవలసిందిగా కోరుతున్నాను·

శ్రీ డి· నాగేందర్:- అధ్యక్షా, ముఖ్యంగా జంటనగరాల్లోని ఏ కాలనీ చూసినా, ఏ ప్రాంతం చూసినా 30 ఫీట్, 20 ఫీట్ రోడ్లే ఎక్కువగా కనబడతాయి· ముఖ్యమంత్రిగారు యిప్పుడు యిచ్చిన స్టేట్‌మెంట్‌లో సెక్యూరిటీ డిపాజిట్ క్రింద ఏదయితే మెన్షన్ చేశారో, అది అల్టిమేట్‌గా బిల్డర్స్‌కు వర్తించే విధంగా వ్రాయడం జరిగింది· i.e. security deposit is introduced in case of Group Housing, Apartments, Commercial/Institutional Buildings etc. కానీ అల్టిమేట్‌గా కామన్ మ్యాన్ మీద దీని ఎఫెక్ట్ పడుతుంది· ముఖ్యమంత్రిగారు దాన్ని దృష్టిలో వుంచుకొని యాక్షన్ తీసుకోవలసిందిగా కోరుతున్నాను· అదేవిధంగా 40 ఫీట్ రోడ్స్ సిటీలో ఎక్కడా లేవు· మనది ప్రీ ప్లాన్డ్ సిటీ కాదు· అందువల్ల ఆలోచన చేయాలి· గతంలో కూడా మునిసిపల్ కార్పొరేషన్ ద్వారా కొన్ని జీవోలు రావడం జరిగింది· స్టేట్‌మెంట్‌లో కొన్ని జీవో నంబర్స్ మెన్షన్ చేశారు· G.O.Ms.No. 73, Municipal Administration Department dated 03-03-1997.

Chairperson:- Don't read them. There is no time.

Sri D. Nagender:- I am bringing it to the notice of the Government. ఇందులో సేమ్ జీవోస్ మెన్షన్ చేశారా? లేక మార్పు వచ్చిందా? జీవో యం·యస్·నెం· 382/ఎం·ఎ·, తేదీ 27·7·96, అదేవిధంగా జీవోయంయస్ నెం·73/ ఎం·ఎ·, తేదీ 3·3·97 ఇది కాకుండా యింకొక జీవోను ముఖ్యమంత్రిగారు మెన్షన్ చేశారు· జీవోయంయస్ నం· 373/ఎం·ఎ·, తేదీ 3·3·97· వీటన్నింటినీ దృష్టిలో వుంచుకొని సెక్యూరిటీ డిపాజిట్ విషయంలో ముఖ్యమంత్రి మెన్షన్ చేశారు· దీని విషయంలో సీరియస్‌గా ఆలోచన చేయాలి· దీని ఎఫెక్ట్ అల్టిమేట్‌గا కామన్ మ్యాన్ మీద పడుతుంది·

---

شری ممتاز احمد خان :- میڈم اسپیکر، یہ بہت اچھی ہی بات ہے کہ بغیر اجازت کے تعمیر شدہ عمارات کو باقاعدہ بنانے کیلئے حکومت نے ایک جی او جاری کیا گیا تھا۔ میں حکومت سے مطالبہ کرتا ہوں کہ باقاعدہ بنانے کی مدت کو ۶ مہینہ کا وقت دیا جائے۔ سلم علاقوں کے اندر جو چارجس لگائے گئے ہیں ان چارجس کو بالکل ختم کردیا جائے۔ ۲۰۰ مربع میٹر زمین پر جو عمارتیں تعمیر کئے ہوئے ہیں اسمیں بعض مقامات پر بالکل عارضی عمارتیں بھی شامل ہیں اس پر وہی چارجس لگائے گئے ہیں جو پختہ مکانات پر لگائے گئے ہیں۔ حکومت کو چاہیئے کہ عارضی مکانات پر جو چارجس لگائے گئے ہیں اسکو معاف

کردینا چاہئیے ۔ سڑکوں کی توسیع کرنے کیلئے حکومت نے وقف کی جائدادوں کو حکومت نے بغیر معاوضہ دیئے حاصل کرلی ہے ۔
جس طریقے سے بیگم پیٹھ کے پاس وقف کی زمین تھی اسکو سڑک کی توسیع کیلئے حکومت بغیر وقف بورڈ کے علم کے حاصل کرلی ہے ۔
اولڈ سٹی میں آبادی بہت ہی بڑھ گئی ہے۔ وہاں کی سڑکوں کے مدمقابل اور ایک سڑک بنائی جائے تاکہ اولڈ سٹی کے عوام
کو سہولت حاصل ہوسکے۔ ۲۰ سال پہلے سڑکوں کو توسیع کرنیکا پلان تیار کیا گیا تھا لیکن آجکل آبادی میں کئی گنا اضافہ
ہوگیا ہے اسلئے سڑکوں کی توسیع اور مدمقابل سڑکوں کی تعمیر بھی ضروری ہے تاکہ اس سے اولڈ سٹی کے عوام کو سہولت ہوسکے۔

12.30 మ. శ్రీ సి. కృష్ణయాదవ్:- మేడమ్ స్పీకర్, ముఖ్యమంత్రిగారు ఈ యొక్క అనాథరైజ్డ్ కన్‌స్ట్రక్షన్స్‌ను రెగ్యులర్ చేయడానికి యిచ్చిన స్టేట్‌మెంటును బలపరుస్తూ, కొద్దిగా క్లారిఫై కావలసిన అంశాలను ప్రస్తావిస్తాను. 1985వ సంవత్సరం తర్వాత కట్టిన కట్టడాలు అంటే హైదరాబాదులో వున్న ఎపార్టుమెంట్లు అన్నీ కూడా 1985 తర్వాత వచ్చినవే కనుక యివి కూడా ఈ పరిధిలోకి వస్తాయా అనేది క్లారిఫై కావాలి. బిల్డర్సు కట్టేసి వెళ్లిపోయాక మధ్య తరగతి కుటుంబాలు, ప్రభుత్వోద్యోగులు జీవితాంతం ఆ ఫ్లాటులో వుండేవారు, వీరంతా లోన్స్ తీసుకుని ఈ రోజు రెగ్యులరైజ్ చేసుకోవాలంటే వేలాది రూపాయలు కట్టడానికి అభ్యంతరంగా వుంటోంది. ఇది ఒకసారి ఆలోచించాలని కోరుతున్నాను. తర్వాత, నోటిఫైడ్ స్లమ్సుకు ఎగ్జంప్షను యిచ్చారని తెలుస్తోంది. అయితే నోటిఫై కాని స్లమ్స్ కూడా వున్నాయి. వాటికి కొద్ది ప్రక్కగా కాలనీలు కూడా వున్నాయి. ఆ స్లమ్సు ప్రక్కన ఉన్న కాలనీల వారు రెగ్యులరైజ్ చేసుకోడానికి వెడితే అధికారులు ఎక్కువ డబ్బు కట్టాలని వేధిస్తున్నారని చెబుతున్నారు. వీటిని సింప్లిఫై చేయడానికి ఆలోచించాలని కోరుతున్నాను. అదేవిధంగా అనాథరైజుడు కనస్ట్రక్షన్సును రెగ్యులరైజ్ చేయడానికి టైటిల్ డీడ్ అనేది చాలా ముఖ్యమైనది. మరి నోటరీవి కూడా రెగ్యులర్ చేస్తారా? ఒక సంవత్సరం నుంచి సర్కిల్ 3లో రెగ్యులరైజ్ చేయడానికి డబ్బు కూడా కట్టేక యింతవరకు రశీదు కూడా యివ్వలేదు. డాక్యుమెంట్సు కూడా అధికారుల వద్ద పెట్టుకుని యింతవరకూ యివ్వలేదు. మరి ఎప్పటిలోగా యిస్తారు? జంటనగరాలలో నోటిఫైడ్ స్లమ్స్‌తో బాటు స్లమ్సు కానివి కూడా స్లమ్సులాగానే వున్నాయి. వారు రెగ్యులర్ చేయించుకోడానికి వెడితే అధికారులు మీరు స్లమ్సులోకి రారని చెప్పి, తప్పకుండా డబ్బు కట్టాలంటున్నారు. దీనిని సింప్లిఫై చేయాలని కోరుతున్నాను.

శ్రీ జి. బుచ్చయ్య చౌదరి (రాజమండ్రి):- అధ్యక్షా, రివల్యూషనరీగా భవన నిర్మాణాల స్పేస్ ఇండెక్సులో మార్పు తెచ్చినందుకు ముఖ్యమంత్రిగారిని అభినందిస్తున్నాను. గతంలో 200 చ.మీ. లోపు వారికి ఎగ్జంప్షను యిచ్చారు, రెగ్యులర్ చేశారు. అయితే కాలం సరిపోకపోవడం వల్ల కొన్ని పెండింగు వున్నాయి. 200 మీ.ల పై చిలుకు వారికి తేది. 1-7-98 నుంచి టైము యిచ్చినట్లుగానే వారికి కూడా టైము ఎక్స్టెండ్ చేయాలని కోరుతున్నాను. అదేవిధంగా గతంలో కార్‌పార్కింగ్ స్పేస్ చూపుతూ పర్మిషన్లు తీసుకున్నారు.

వాటిని తర్వాత కమర్షియల్‌గానూ, ఇండివిడ్యువల్‌గానూ వ్యాపారాత్మక కంపార్ట్‌మెంట్స్‌గానూ అద్దెకు యిచ్చి, వెహికిల్స్ రోడ్స్ మీద పెట్టడం వల్ల ట్రాఫిక్ జామ్స్ అవుతున్నాయి. వాటికి రెగ్యులర్ చేయకుండా పార్కింగ్ స్థలాలు ఖాళీ చేయించి పార్కింగుకు యివ్వాలి. హైదరాబాదు, రాజమండ్రి, విశాఖపట్నం, విజయవాడ వంటి అన్ని ప్రాంతాలలో వీటిని వెకేట్ చేయడానికి చర్యలు తీసుకోవాలి. కొంతమంది కోర్టుకు వెళ్లి స్టే తెచ్చుకుంటున్నారు. పర్మిషను పెట్టడం, కోర్టు నుంచి యింజంక్షను తెచ్చి, బిల్డింగ్స్ కట్టుకున్నారు. అక్కడ ఉన్న అధికారులు, మునిసిపాలిటీలోను, కార్పొరేషన్స్‌లోనూ సరిగా పట్టించుకోకపోవడంవల్ల, తిరిగి వారు రెగ్యులర్ చేయించుకునే ప్రమాదం ఉంది. కాబట్టి అనాధరైజుడు నిర్మాణాలకు సహకరించే సిబ్బంది మీద కూడా చర్యలు తీసుకోవాలి.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:– అధ్యక్షా, చాలామంది సజెషన్స్ యిచ్చారు. కొన్ని సజెషన్స్ ముందే ఇన్‌కార్పొరేట్ చేశాము. 30 ఫీట్ రోడ్డు గురించి ఓవైసీగారు చెప్పారు. నేను ముందే చెప్పాను క్లియర్‌గా 30 ఫీట్ రోడ్డులో కూడా గ్రూప్ హౌసింగుకు పర్మిషన్స్ యిచ్చాము. అయితే గ్రూప్ హౌసింగ్ కట్టినప్పుడు వెహికిల్స్ రావడానికి, పోవడానికి ఎప్పటికీ 30 ఫీటుగా వుండదు కాబట్టి, 10 ఫీటు వదలిపెట్టి వారు కట్టుకోవాలి ప్రస్తుతానికి కారు పార్కింగుగా ఉపయోగించుకుంటున్నారు. ఎప్పుడు రోడ్డు వైడెన్ చేసుకుంటే అప్పుడు వీలుగా చేసుకోడానికి 30 ఫీటుగా యిచ్చామని తెలియజేసుకుంటున్నాను.

అదేమాదిరిగా ఇల్లీగల్ కనస్ట్రక్షన్స్‌కు అన్నింటికీ ఈ నెల 30వ తేదీలోగా అని పెట్టాము కానీ, వచ్చే నెలలోపున అందరూ ఫైల్ చేసుకోవాలి ఫస్ట్. ఫైలు చేసుకుని 20 శాతం డబ్బు కట్టిన తర్వాత 4 నెలల టైము వుంటుంది. 4వ నెలలోపుగా టోటల్‌గా డబ్బు కట్టేసి రెగ్యులర్ చేసుకోవాలి. ప్రతి నెల 20 శాతం కట్టినా సరే, ఒకటేసారి కట్టినాసరే, అది వాళ్ల యిష్టం. ఆ విధంగా 4 నెలల్లో రెగ్యులర్ కంపల్సరీగా చేసుకోవాలి. 4 నెలల తర్వాత పొడిగింపు వుండదు. బాల్‌రెడ్డిగారు చెప్పినట్లు 4 నెలల్లో యివి కంప్లీట్ అవుతాయి.

ఎపార్టుమెంట్స్ అన్నీ కూడా మల్టీస్టోరీడ్ బిల్డింగ్స్‌లో యిచ్చాం. అంటే క్రింది ల్యాండ్ ఎక్కువ వుంటే ఆడుకోడానికి, గార్డెనింగుకి బాగుంటుందనే ఉద్దేశంతో చేశాం. ఎఫ్.ఎస్.ఐ., ఎఫ్.ఐ.ఆర్.లు ఏమీ ఛేంజ్ ఉండవు. అయితే ఫైర్ సర్వీసులు మాత్రం యింతకుముందు లేవు కాబట్టి, యిప్పుడు బిల్డింగ్స్‌లో ఎక్కువ యివ్వాలనుకుంటున్నాము. అప్పుడు అవి కూడా ఎక్వయిర్ చేసుకుని, ఫైర్ ఇంజన్స్ పెట్టుకుని చేస్తే ఆ ప్రమాదం వుండదని తెలియజేసుకుంటున్నాను. కోదండరెడ్డిగారు మాట్లాడుతూ మునిసిపల్ ఎడ్మినిస్ట్రేషను డిమాండు మొత్తం మాట్లాడేరు. డ్రింకింగ్ వాటరుకు 59 స్కీమ్స్‌కు రాష్ట్రంలో రూ. 461 కోట్లు ఖర్చు చేశాము. ఇవి కూడా ఒక సంవత్సరంలో కంప్లీట్ చేయబోతున్నాం. రూ. 100 లేక 150 కోట్లు దగ్గర దగ్గరగా డ్రైన్స్ గాని, రోడ్స్ గాని రిపేర్స్‌గా ఖర్చు పెట్టబోతున్నాం. హైదరాబాదులో రూ. 1400 కోట్లు డ్రింకింగ్ వాటర్ కోసం వరల్డు బ్యాంకుతో నెగోషియేట్ చేస్తున్నాం. సివరేజికి యాడ్ ఆన్ టుడే

రూ. 400 కోట్లు వేరియస్ స్కీమ్స్ కంప్లీట్ అవుతున్నాయి. జోనల్ రెగ్యులేషను గురించి మాట్లాడేరు. మనం ఈ రోజు ఆలోచిస్తే, యింతకుముందు అంటే డిస్క్రిషను అందరికీ వుండేది. విపరీతంగా చేసేవారు. ఈ రోజు చూస్తే, 28-3-91 కి బిల్డింగ్‌కి పాయింట్ 95 పర్మిషన్ యిచ్చారు. అంటే ప్లింట్ ఏరియా టోటల్ యిచ్చారు. అదేమాదిరిగా చాలా బిల్డింగ్స్ చూస్తే పాయింట్ 538, అదేమాదిరిగా పాయింట్ 68, పాయింట్ 9, పాయింట్ 71, పాయింట్ 84, తేదీ 29-6-92కు పాయింట్ 88 వుంది. అదేమాదిరిగా 26-10-92న పాయింట్ 7.4. ఈ విధంగా డిస్క్రిషన్ మినిస్టర్లు, అధికారులు, ఆనాటి ముఖ్యమంత్రులు వారి యిష్టప్రకారంగా యిచ్చిన సందర్భాలు వున్నాయి. ఈ రోజు రెగ్యులరైజ్ చేసినందువల్ల ఎవరికీ అధికారం వుండదు. మీకు కూడా పని తగ్గుతుంది. అసెంబ్లీలో యిక్కడకు వచ్చి మాట్లాడే పరిస్థితి పోతుంది. రూల్స్ ప్రకారం యివ్వమంటున్నాం. బిల్డింగ్స్‌కు ఏమేమి ఉండాలో క్లియర్‌గా మెన్షన్ చేశాము. అందులో గవర్నమెంటు, మునిసిపల్, లోకల్ బాడీస్ ల్యాండ్ అని పెట్టాం. Apart from that, surplus land declared under ULC and Agricultural Land Ceiling Act, sites affected under the alignment of Master Plan/ZP Roads/and other public roads, Tank bed and Shikam Lands, Layout open spaces meant for public use, Parking spaces, Totlots/Recreational Areas, Areas earmarkede for Recreational Use in Master Plan/Zonal Development Plans, In case of Multi-storeyed Buildings the aspects of fire safety, NOC from Airport Authority and structural stability etc., will have to be considered by the Competent Authority before regularisation of such structures and 'సబ్జెక్టు టు లీగల్ యిష్యూస్' అని వుంటే తప్ప మిగతా అన్నీ కూడా ఎవరి వద్దకూ పోవలసిన పని లేదు. బద్దం బాల్‌రెడ్డిగారు చెబుతున్నారు ఎన్నో సంవత్సరాలుగా చెబుతున్నారు యివ్వలేదని. యిది కూడా కరెక్టు టైముకు యిస్తారా అని అడుగుతున్నారు. నేను స్పష్టంగా చెప్పాను 100 స్క్వేర్ మీటర్స్ అయితే ఆటోమేటిక్‌గా ఎవరి పర్మిషనూ అవసరం లేదు. టైపు డిజైను ప్రకారం పంపితే ఆటోమేటిగ్గా యిచ్చినట్లే.

శ్రీ పి. రామస్వామి:- 100 స్క్వేర్ మీటర్స్‌కు లే అవుట్ అన్నారు. మరి లేఅవుట్‌లో ఉన్న 100 స్క్వేర్ మీటర్స్‌కే యిస్తారా?

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- లేఅవుట్ అంటూ లేదు, అందరికీ. అన్నీ
12.40 అప్రూవ్డ్ మీరు చెప్పిన పాయింట్ ఆలోచిస్తాను. అదేమాదిరిగా 100 స్క్వేర్
మ. మీటర్లకు ఆటోమేటిక్‌గా అదేరోజు పర్మిషన్ ఇస్తున్నాము. 100 నుండి 300 అయినా కూడా రిజిస్టర్డ్ ఆర్కిటెక్టు పర్మిషన్ ఇస్తే ఆటోమేటిక్‌గా ఇస్తున్నాము. 300 పైన బిల్డింగ్స్ అయితే 15 రోజులలో ఇస్తాము. ఇవ్వకపోయినా కట్టుకోవచ్చు. నోటీసు ఇచ్చి

ఆటోమ్యాటిక్‌గా ఇస్తాము. మీరు చెప్పిన ల్యాండ్ తప్ప ఏ నోటీసు ఇవ్వడంలేదు. Automatically, they have to regularise or otherwise, deemed permission. They can construct. కన్‌స్ట్రక్షన్ చేసుకొనేప్పుడు ఈ రూల్స్ ఫాలో కాకపోతే డిమాలిషన్ ఉంటుంది. ఇక వారి రెస్పాన్సిబిలిటీతో కట్టుకోవచ్చు.

శ్రీమతి ఎన్. లక్ష్మీపార్వతి:- అక్రమ కట్టడాలను డిమాలిష్ చేస్తారా?

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- 100 శాతం డిమాలిష్ చేస్తాము. టెస్ట్ చేయాలని ఎవరన్నా కట్టుకుంటే కట్టుకోవచ్చు.

శ్రీ బద్దం బాల్‌రెడ్డి:- పేదవారు ఇండ్లు కట్టుకొంటుంటే ఎంఆర్‌వో ఎన్‌ఓసి అడుగుతున్నారు.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- గవర్నమెంట్ ల్యాండ్‌లో ఇల్లుకట్టి పర్మిషన్ కావాలంటే ఎవరు ఇస్తారు? అటువంటి ప్రశ్న లేదు. మేము దీనిపై చాలా క్లియర్‌గా వున్నాము. రేపు సెక్రటేరియట్‌లో కూడా కట్టుకుంటారు.

శ్రీ బద్దం బాల్‌రెడ్డి:- మా ఆవేదన అర్థం చేసుకోండి. 50 సంవత్సరాలు, 100 సంవత్సరాల క్రితం కట్టినవాటికి కూడా ఎన్‌ఓసి అడుగుతున్నారు.

శ్రీ పి. రామస్వామి:- గతంలో మంత్రులు, ఎంఎల్ఏలు గవర్నమెంట్ ల్యాండ్‌లో ఇండ్లు కట్టుకున్నారు.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- మంత్రులు, ఎంఎల్ఏలు కట్టుకున్న ఇండ్లు వున్నాయి. అవి కూడా పోతాయి. జోనల్ రెగ్యులేషన్స్ మీద కోదండరెడ్డిగారు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం కాకుండా 2 సంవత్సరాలకు ఒకసారి చేస్తే బాగుంటుందని అంటున్నారు. ఇప్పుడు రోడ్ల వైడెనింగ్ కార్యక్రమం ఎక్కువగా చేస్తున్నాము. రోడ్స్ వైడెనింగ్ చేయక ముందు రెసిడెన్షియల్ ఏరియాగా ఉండేది రోడ్స్ వైడెన్ అయిన తరువాత కమర్షియల్‌గా మారుతోంది. కాబట్టి ఆ ఇండివిడ్యుయల్ కేసులను, ఏరియాలను బట్టి దానిని ఏ విధంగా అప్లయి చేసుకోవాలనేది ఉంటుంది. ఇండివిడ్యుయల్ కేసులకు పర్మిషన్ ఉండదు. రోడ్డు ఉంటుంది తప్ప ఇంకొకటి ఉండదు. ఆ పరిస్థితి చూసి నోటిఫై చేసుకొని ఫైనలైజ్ చేసుకొని పర్మిషన్ ఇస్తామని తెలిపాము. ఇందులో డిపార్ట్‌మెంట్ కోఆర్డినేషన్ అవసరం లేదు. బాల్‌రెడ్డిగారు మాట్లాడుతూ ఇందులో ఎన్నో డిపార్ట్‌మెంట్స్ వారి ఎన్‌ఓసిలు కావాలని అన్నారు. అన్ని డిపార్టుమెంట్స్‌వి అవసరం లేదు. ఫ్లాట్స్ కట్టుకొన్న తరువాత వారు అన్ని వసతులు ఇచ్చారా లేదా అనేది చెక్ చేయడం కోసం టౌన్‌ప్లానింగ్ ఆఫీసర్ నుండి ఎన్.ఓ.సి. తీసుకోవాలని అంటున్నాము. దీనితో టెంపరరీగా వుండే కనెక్షన్లు రెగ్యులరైజ్ చేసుకొంటారు. ఒక్కరి దగ్గరకు పోతే సరిపోతుంది.

అమానుల్లాఖాన్‌గారు మాట్లాడుతూ స్లమ్స్ రెగ్యులరైజేషన్ విషయంలో ఎగ్జంప్షన్ ఇవ్వాలని అన్నారు. ఇప్పుడయితే రూ. 1000 రేటు ఉంది. దానిని రూ. 500 చేద్దాము. ఎవరయితే అది కడతారో ఇమీడియట్‌గా రెగ్యులరైజ్ చేయాలని ఆదేశిస్తాము. ఆఫీసర్స్ హెరాస్‌మెంట్ ఎక్కువ ఉందని అంటున్నారు. ఈ రూల్స్ పుస్తకం దగ్గర పెట్టుకొంటే వాటిని ఫాలో అయితే ఎవరూ హెరాస్ చేసే పరిస్థితి ఉండదు. ఇవి కాక మనకు చాలా సందర్భాలలో, చాలా సమయాలలో దీనిపై ఇష్యూ చేయబడిన జివోలు సుమారు 100 వరకు ఉన్నాయి. జి.వో ఎం.ఎస్.నెం. 39, మల్టీనోరేడ్ బిల్డింగ్స్ ఎగ్జంప్షన్, తేదీ 21.1.82 జివో ఎం.ఎస్.నెం. 683, ఫర్దర్ ఎగ్జంప్షన్, తేదీ 30.7.1987 జివో ఎంఎస్.నెం.5(ఎ) మల్టీ స్టోరేడ్ బిల్డింగ్స్ ఎమెండ్‌మెంట్, తేదీ 29.1.85, జివో ఎంఎస్ నెం. 343 హైట్స్ అండ్ హైయిల్డ్ బిల్డింగ్స్, తేదీ 21.3.97, జిఓ ఎంఎస్ నెం. 392, స్లమ్స్ రెగ్యులరైజేషన్ తేదీ: 27.7.96, జివో ఎంఎస్ నెం. 313 అనాథరైజ్డు కనస్ట్రక్షన్ రెగ్యులరైజేషన్ తేదీ: 11.5.1993 ఇచ్చి వున్నాయి. ఇవన్నీపోయి ఒక్క జివోనే వస్తుంది. బుక్స్ ప్రింట్ చేస్తున్నాము. దీనిని మీరు ఫాలో అయితే ఎటువంటి అభ్యంతరం ఉండదని తెలియజేస్తున్నాను. ఇది ప్రీవియస్ కన్వీనియన్స్ కోసం పెట్టుకున్నారు. దీనిపై ఇకముందు ఎవరి అధికారం, పెత్తనం ఉండదు. ఇండ్లు కట్టుకొనే వారు స్వేచ్ఛగా కట్టుకోవాలనే ఈ విధంగా చేయడం జరిగింది.

ఒవైసీగారు రెండు మూడు మాట్లాడారు. పూర్ మిడిల్‌క్లాసు వారిని ఎవరినీ బయటకు పంపడంలేదు. అందరికీ 30 అడుగులు పెట్టాము. రోడ్ల వైడెనింగ్ గురించి వారు అంటున్నారు. మా దగ్గర రోడ్స్ వైడెనింగ్ ఆపివేసిన తరువాత ప్రజలు ముందుకు వచ్చి రోడ్డు వైడనింగ్‌లో మాకు ఎంఎల్ఏలు అడ్డం పడుతున్నారనే, ఇంకొకరు అడ్డం పడుతున్నారనే చెప్పే పరిస్థితి ఉంది. ఒకప్పుడు వచ్చి ఈ విధంగా బాధపడినవాళ్లు వున్నారు. మా దగ్గర డబ్బులు లేనందున రోడ్లు వైడెనింగ్ చేసే కార్యక్రమం ఆపివేశాము. మా ఏరియాలో కూడా రోడ్స్ వైడెనింగ్ చేయండి అని ప్రజలు వచ్చి అడుగుతున్నారు. మా ఎంఎల్ఏలు అడిగితే కూడా డబ్బులు లేవని స్టాప్ చేశామని చెబుతున్నాము.

శ్రీమతి ఎన్. లక్ష్మీపార్వతి:– వాళ్లు ఎవరో అబద్ధాలు చెప్పారు సార్.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:– అబద్ధాలు కాదు. మీరు ప్రజలలోకి పోవడం లేదు. పోతే తెలుస్తుంది. పోయి రండి మీకు అర్థం అవుతుంది. కొంతమంది అపోజిషన్ ఎంఎల్ఏలు కూడా చెబుతున్నారు. రోడ్స్ వైడెనింగ్ చేయకుండా డబ్బులు తీసుకొని ఆపారని ప్రజలు తిడుతున్నారు అని చెబుతున్నారు. వైడెనింగ్ చేయమని అడుగుతున్నారు. ఎవరయితే పేదవారు వున్నారో వారికి ఇండ్లు కేటాయిస్తాము. షాపులు కట్టిస్తాము. రిహాబిలిటేషన్ చేస్తానని నిన్న కూడా కలక్టర్ల కాన్ఫరెన్స్‌లో చెప్పాను. ఎవరికీ అన్యాయం చేసే సమస్య లేదు. తప్పకుండా ఆదుకొంటామని తెలియజేస్తున్నాను. రోడ్ల వైడెనింగ్ ఎందుకు ఆపామంటే రిహాబిలిటేషన్‌కు డబ్బు చాలదని టెంపరరీగా స్టాప్ చేశాము. ఇది 100 శాతం చేస్తాము. ఆపే సమస్య లేదు. లక్ష్మీపార్వతిగారు రోడ్స్ వైడెనింగ్ గురించి

అడిగారు. చెప్పాను. పేదవారికి రిహాబిలిటేషన్ చేయడం జరుగుతుంది. సుబ్బరాజుగారు మాట్లాడుతూ రేటు తగ్గించమని అడిగారు. ఇవి నామినల్‌గా కేవలం రెగ్యులరైజ్ చేసుకోడానికి రూ. 10, 15 పెట్టాము. చాలావరకు తగ్గించాము. ఇంకా చాలా ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ చేయవలసి ఉంది. రోడ్లు, డ్రైయిన్స్, డ్రింకింగ్ వాటర్ ఇవ్వాలి. కొంత డబ్బు ఖర్చుచేసి వారికి బేసిక్ ఎమినిటీస్ ఇవ్వాల్సిన అవసరం ఉంది కాబట్టి తగ్గించడం మంచిది కాదని మనవిచేస్తున్నాను.

నాగేందర్‌గారు మాట్లాడుతూ తమకు కొన్ని పాయింట్స్ అర్థం కాలేదన్నారు. రన్నింగ్ కామెంటరీ వారికి ఎక్కువ అవుతోంది కాబట్టి వారికి బహుశా అర్థం కాలేదనుకొంటాను. 30 అడుగుల రోడ్ ఉంటుందని చాలాసార్లు చెప్పాను. మరల వారికి చెబుతున్నాను. సెక్యూరిటీ డిపాజిట్ కూడా చెప్పారు. అది కనీసం రూ. 100 లేకపోతే ఇర్రెగ్యులర్‌గా కట్టే అవకాశం ఉంటుంది. చాలావరకు రీజనబుల్‌గా పెట్టాము. ఆ డబ్బు తిరిగి వారికే ఇస్తున్నాము.

1985కు ముందు ఎవరయితే ఇండ్లు కట్టారో హౌస్‌ట్యాక్స్, కరంటు బిల్లు కట్టినవి ఉంటే ఇవన్నీ కలక్టు చేయడంలేదు. ఇది 1985 తరువాత వారికే ఇంప్లిమెంట్ అవుతుంది. ఒక మంచి పాలసీని ఆనందంగా పెట్టుకొన్నాము. దయచేసి మీ నియోజక వర్గాలలోని ప్రజలకు దీనిని ఎడ్యుకేట్ చేసేముందు రూల్స్ మీరు నేర్చుకొని పేదవారికి సహాయం చేయడం మంచిది. ఎవరి దయదాక్షిణ్యం లేకుండా ప్రతి ఒక్కరు స్వేచ్ఛగా ఇండ్లు కట్టుకొనే విధంగా నూటికి నూరుశాతం ట్రాన్స్‌పరెన్సీకి కట్టుబడి వుండాలని దీనిని తెచ్చాము. దీనిని ప్రజల వద్దకు తీసుకొని పోవలసిందిగా మీ అందరినీ కోరుతూ మీ వద్ద సెలవు తీసుకొంటున్నాను. జైహింద్.

(అంతరాయం)

**Chair Person:- Please listen. Please resume your seats.** చాలా డిస్కషన్ జరిగింది. దయచేసి కూర్చోండి. 304కు వెళ్ళేముందు నాన్ అఫీషియల్ రిజల్యూషన్ మూవ్ చేస్తారా? నాగేశ్వరరావుగారూ మోషన్ మూవ్ చేయండి.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:– ఎవరయినా ఇంకా ఫర్‌దర్‌గా ఐడియాస్ ఇవ్వాలని అనుకొంటే సాయంత్రం లోపల రాసి పంపండి. స్టడీ చేస్తాము. అవి కూడా ఇంప్లిమెంట్ చేయడానికి ప్రయత్నం చేస్తానని తెలియజేస్తున్నాను.

(అంతరాయం)

12.50 మ. శ్రీ పి. రామస్వామి:- మేడమ్ స్పీకర్, ఈ హౌజ్లో 2 సంవత్సరాల క్రితం ...

(అంతరాయం)

ఛైయిర్ పర్సన్:- మీరు రిటెన్గా వ్రాసి పంపించండి.

శ్రీ పి. రామస్వామి:- ఈ హౌజ్లో 2 సంవత్సరాల క్రితం సిటీ యొక్క మాస్టర్ ప్లాన్ను రివైజ్ చేయిస్తానని ముఖ్యమంత్రిగారు అన్నారు. అది ఇంతవరకు రివైజ్ కాలేదు. తరువాత రెగ్యులరైజేషన్ చేసే చోట 2 గదులు వేసుకున్న పేద వారికి కూడా రూ. 25,000/- ఖర్చు అవుతోంది.

(అంతరాయం)

ఛైయిర్ పర్సన్:- 304 టేకప్ చేద్దామా వద్దా అనేది చెప్పండి.

శ్రీ పి. రామస్వామి:- పేదవారు రూ. 20,000 పెట్టి ఇల్లు కట్టుకుంటే దానికి రెగ్యులరైజేషన్కు రూ. 25,000/- కట్టవలసి వస్తోంది.

శ్రీ పి. జనార్ధన్రెడ్డి:- మేడమ్ స్పీకర్, నేను మనవి చేసేదేమంటే, మురికి వాడలలో గవర్నమెంటు పట్టాలు ఇచ్చింది. పట్టాలు ఇచ్చిన తరువాత అక్కడ పేదవారు ఇళ్ళు కట్టుకున్నారు. దానిని కూడా రెగ్యులరైజేషన్ చేసుకోవాలంటే ఎట్లా? పట్టాలు ఇచ్చింది దళితులకు, ఇతర బలహీనవర్గాలవారికి, ఇళ్ళు కట్టుకోమని. ఇందిరానగర్ నా కాన్స్టిట్యూయెన్సీలో వుంది. కలెక్టర్ పట్టాలు ఇచ్చారు. కూలీ నాలీ చేసుకునేవారు ఎక్కువ మంది వున్నారు. వారిని కూడా రెగ్యులరైజేషన్ కోసం డబ్బులు కట్టమన్నారు. ఆ విధంగా పట్టాలు ఇవ్వబడిన ప్రజలను ఈ రెగ్యులరైజేషన్ కార్యక్రమంలో పెట్టకండి.

రెండో విషయం, ఎన్నో కాంప్లెక్స్లకు పర్మిషన్లు ఇస్తున్నారు. ఇప్పుడు మా కోదండరెడ్డిగారు చెప్పారు, హైదరాబాదుకు కృష్ణాజలాలు తీసుకురావాలని కోరడం జరిగింది. 4 సంవత్సరాలలో తీసుకువస్తానని అప్పటి మంత్రి మోహన్రెడ్డిగారు చెప్పారు. కాని తీసుకురాలేదు. వరల్డ్ బ్యాంకు వారితో మాట్లాడుతున్నామని ముఖ్యమంత్రిగారు అంటున్నారు. ఆ నీరు ఎప్పుడు తీసుకువస్తారో కట్టే ఇళ్ళకు ఎప్పుడు నీరిస్తారో చెప్పండి.

ఎప్పుడో నిజాం కాలంనాడు వేసిన అండర్గ్రౌండ్ డ్రైనేజ్ సిస్టమ్ అట్లాగే వుంది. దానిని రీ-మోడల్ చేయించడం లేదు. ఆ పనిని ఎప్పుడు చేస్తారో చెప్పండి. ఎవరైతే ఫ్లాట్ ఓనర్స్ వున్నారో, వారు కొంతమంది పెద్ద పెద్ద కాంప్లెక్సులను కట్టి, కట్టిన సమయంలో చూపించిన కారు పార్కింగులు, స్కూటర్ పార్కింగులను తరువాత కన్వర్ట్ చేస్తున్నారు. కారు పార్కింగ్, స్కూటర్ పార్కింగ్ లేక ప్రజలు చాలా ఇబ్బందిపడుతున్నారు.

దానిమీద ఎటువంటి చర్య తీసుకుంటున్నారు? సెక్రటేరియట్‌కు ఎదురుగానే ఒక పెద్ద బిల్డింగ్ కట్టారు. దానిని ఏమీ చేయడం లేదు. ముఖ్యమంత్రిగారు వెళుతూ దానిని చూస్తూ వుంటారు. దాని మీద ఏమి చర్య తీసుకుంటారు?

(అంతరాయం)

శ్రీ డి. నాగేందర్:– మేడమ్ స్పీకర్, ఇదే హౌస్‌లో గౌరవ ముఖ్యమంత్రిగారు ఎన్నో సందర్భాలలో చెప్పడం జరిగింది. హైదరాబాదు సిటీని సుందరంగా తీర్చి దిద్దుతామని. మాకు ఇచ్చిన స్టేట్‌మెంట్‌ను చూస్తే, సిటీ డెవలప్‌మెంట్ ఇష్యూ బాగుంది. అదే సమయంలో నేను రిక్వెస్ట్ చేసేదేమంటే, మనం సిటీని ఇంత డవలప్ చేసినప్పుడు, సిటీ టూరిస్ట్ సిటీగా మారుతున్న సందర్భంలో, హైదరాబాదు సిటీలో ఎన్నో స్లమ్స్ వున్నాయి. అక్కడ పట్టాలు ఇచ్చి హౌసింగ్ కాలనీలు తీసుకుంటామని ఎన్నో సందర్భాలలో ముఖ్య మంత్రిగారు హామీ ఇవ్వడం జరిగింది. ఫూల్‌బాగ్, మురళీధర్‌బాగ్, కట్టెలమండి వంటి ప్రదేశాలను ముఖ్యమంత్రిగారు సర్‌ప్రైజ్ విజిట్‌లో గాని, ఇతర విజిట్స్‌లో గాని విజిట్ చేసినప్పుడు హామీ ఇవ్వడం జరిగింది. అక్కడ పట్టాలు ఇచ్చి, హౌసింగ్ కాలనీ ఏర్పాటు చేస్తే, సిటీ డవలప్ చేసినప్పుడు అది కూడా డవలప్ చేస్తే అందంగా కనపడుతుంది.

తరువాత ఇంకొక విషయం ఏమిటంటే, తమరి ద్వారా ముఖ్యమంత్రిగారిని కోరేది, రెగ్యులరైజేషన్ కోసం మనం కలెక్ట్ చేసే డబ్బును సిటీ డవలప్‌మెంట్‌కు ఉపయోగిస్తే బాగుంటుంది. ఎవరైతే సిటీ డవలప్‌మెంట్ ఇంటరెస్ట్‌తో ఈ డబ్బును కడుతున్నారో, ఈ డబ్బును వేరే రకంగా యూజ్ చేసినప్పుడు, ఆ కట్టిన వారి ఇంటరెస్ట్స్ దెబ్బ తింటాయి, అంతేకాక డెవలప్‌మెంట్ కూడా ఆగిపోతుంది. దీనిని గురించి ముఖ్యమంత్రిగారు ఆలోచించ వలసిందిగా కోరుతున్నాను.

ముఖ్యమంత్రిగారిని ప్రత్యేకంగా మల్టీ స్టోరీడ్ బిల్డింగ్స్ గురించి ఆలోచించ వలసిందిగా తమ ద్వారా కోరుతున్నాను. మల్టీ స్టోరీడ్ బిల్డింగులలో సెక్యూరిటీ మెజర్స్ ఖచ్చితంగా తీసుకోవాలి. ఫైర్ యాక్సిడెంట్స్, ఇతర యాక్సిడెంట్స్ అయినప్పుడు కాంప్రమైజ్ కాకుండా సెక్యూరిటీ మెజర్స్ వుండే విధంగా యాక్షన్ తీసుకోవాలి.

శ్రీ బద్దం బాల్‌రెడ్డి:– మేడమ్ స్పీకర్, మీ ద్వారా మళ్లీ ఒకసారి గౌరవ ముఖ్య మంత్రిగారిని కోరుతున్నాను. ఎగ్జెంప్షన్ గురించి మేము ప్రతిసారీ అడుగుతున్నాము. ఎగ్జెంప్షన్స్‌కు ముఖ్యమంత్రిగారు ఒప్పుకోవడం లేదు. స్లమ్స్‌లో వుండేవారు అనాధరైజ్డ్ కన్‌స్ట్రక్షన్స్‌లో 20 ఏళ్ల నుంచి, 50 ఏళ్ల నుంచీ వుంటున్నారు. వారికి గుడిసెలలో వుండే వారికి రూ. 500/–, చిన్న ఇళ్లలో వుండే వారికి రూ. 1,000/– తీసుకుని రెగ్యులరైజ్ చేసెయ్యండి. మేము ఎగ్జెంప్షన్ అడగడంలేదు.

సామూహిక గృహ నిర్మాణం, అపార్ట్‌మెంట్లు, ఇండస్ట్రియల్ బిల్డింగులు, కమర్షియల్ కాంప్లెక్స్‌లలో చ.మీ. ఒక్కింటికి రూ. 100.00 సెక్యూరిటీ డిపాజిట్ చేయ మంటున్నారు. అది చాలా కష్టం. సిటీలో బిల్డింగ్స్ రాకపోవడానికి అది కారణమవుతుంది. బిల్డర్స్ అంతా వినియోగదారులనుండి డబ్బు వసూలు చేస్తారు. ఎక్కువ ఛార్జీలు అవుతాయి. 600 చ.మీ.కు అయ్యే ఖర్చు 300 చ.మీ.కు వసూలు చేస్తారు. త్రాగేవాడే పన్ను కడతాడు, ఎవరు వుంటారో వారే ఈ మొత్తం కడతారు అనుకుంటే, సామాన్య ప్రజలకు ఇబ్బంది కలుగుతుంది. కాబట్టి సెక్యూరిటీ డిపాజిట్‌ను తీసివేయండి. 2 సంవత్సరాలనుండి కూలంకషంగా చర్చించి అంతో, ఇంతో చేస్తున్నందుకు మిమ్మల్ని నేను అభినందిస్తున్నాను. మన ఇంజనీర్లు లేరా, లేక టౌన్ ప్లానింగ్, సిటీ ప్లానింగ్ వారు లేరా? అందుచేత సెక్యూరిటీ డిపాజిట్‌ను విత్‌డ్రా చేసుకోండి.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:– ఇప్పుడు నాలుగైదు పాయింట్స్ మళ్లీ చెప్పారు. జనార్ధన్‌రెడ్డిగారు మాట్లాడినప్పుడు కారు పార్కింగ్‌ను మిస్–యూజ్ చేస్తున్నారు. ఆ విషయంలో యాక్షన్ తీసుకోవాలని అన్నారు. ఇప్పటికి కూడా ఎవరైనా ఫ్లాట్స్ కట్టి కారు పార్కింగ్‌ను కన్వర్ట్ చేస్తే మాత్రం నిర్దాక్షిణ్యంగా అవన్నీ క్లియర్ చేయిస్తాము. స్కూటర్ పార్కింగ్ కాని, కార్ పార్కింగ్ కాని విధిగా మెయిన్‌టెయిన్ చెయ్యాలి.

తరువాత పట్టాల రెగ్యులరైజేషన్ విషయం ఒకటి చెప్పారు. గవర్నమెంట్ ఇచ్చిన పట్టాలకు ఎగ్జెంప్షన్ ఇవ్వమని అడిగారు. వాట్స్‌కు రూ. 500/– పెట్టాము. బాల్‌రెడ్డిగారు చిన్న ఇల్లు వుంటే తగ్గించమని అన్నారు. అది మేము మళ్లీ ఆలోచిస్తాము.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:– గవర్నమెంటు ఇచ్చిన పట్టాలలోని ఇళ్లకు పూర్తిగా ఫీజును తీసెయ్యండి.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:– ఆ డబ్బులు మనం అక్కడే ఖర్చు పెడతాం. రోడ్లు, డ్రైనేజి, మంచినీరువంటి డెవలప్‌మెంట్ పనులను మనం అక్కడ చేయాలి. ఒక్కపైసా కూడా వసూలు చేయకూడదనుకుంటే గవర్నమెంటుకు చాలా కష్టం.

(అంతరాయం)

1.00 మ. హైదరాబాదులో హౌసెస్ గురించి మాట్లాడారు. 20,000 ఇళ్లు కడుతున్నాము. ఇంకా ఆలోచిస్తున్నాము. రాష్ట్రం మొత్తం ఒక లక్ష ఇళ్లు కట్టాలని అనుకుంటున్నాము. అర్బన్ హౌసింగ్‌కి ఇంతకుముందు తక్కువ అమౌంట్ ఉండినది. ఇప్పుడు ఎక్కువ అమౌంట్ పెట్టాము. లక్ష రూపాయల వరకూ ఇచ్చే అవకాశాలు ఉన్నాయి. వర్క్అవుట్ చేస్తున్నాము అని తెలియజేస్తున్నాను. ఎక్కడయితే డబ్బులు వస్తున్నాయో అక్కడే ఖర్చు పెట్టాలని చెప్పారు. అది బాగానే ఉంటుంది. ఆ మున్సిపాలిటీలోనే ఖర్చు పెడుతున్నాము. అది బాగానే ఉంది. వేరేచోట ఎక్కడికీ తీసుకుపోవడం లేదు. అక్కడి లోకల్ డెవలప్‌మెంట్‌కే ఖర్చుపెడతాము.

సెక్యూరిటీ ప్రొవిజన్స్ గురించి అడిగారు. అన్ని మల్టీ స్టోరీడ్ బిల్డింగ్స్‌లో సెక్యూరిటీ ప్రొవిజన్స్ ఉండే చర్యలు తీసుకుంటాము. స్లమ్ ఏరియాలో రూ. 500/– అని అన్నాము. చిన్న చిన్న బిల్డింగ్స్‌లో నామినల్ రేట్ పెట్టి అది కూడా రెగ్యులరైజ్ చేస్తాము. చాలావరకు సింప్లిఫై చేసి ప్రొసీజర్స్‌ని, ఫైల్స్‌ని తగ్గిస్తున్నాము. సింపుల్ ప్రొసీజర్ పెడుతున్నాము. పనిష్‌మెంట్‌ని క్లియర్‌గా రాబోయే రోజులలో ఇంప్లిమెంట్ చేయ బోతున్నాము....

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:– కృష్ణా నదీ జలాలను ఎప్పుడు తీసుకువస్తారు?....

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:– ఏ సబ్జెక్టు వచ్చినా అందులోకి కాకుండా వేరే సబ్జెక్టులోకి వెళ్ళడం మంచిది కాదు. సభా సాంప్రదాయం కాదు. దయచేసి అందరూ సబ్జెక్టుకే కట్టుబడి ఉండాలి. ఒక ప్రక్కన వరల్డ్ బ్యాంక్ డబ్బు వద్దు అంటూ కృష్ణానదీ జలాల గురించి మాట్లాడే పరిస్థితికి వచ్చారు. వాటిని డీటేల్డ్‌గా డిస్కస్ చేద్దాము.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:– వారు మాట్లాడుతూ వరల్డ్‌బ్యాంక్ అని అన్నారు ...

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:– కోదండరెడ్డిగారికి సమాధానం చెప్పాను. వారు సబ్జెక్టు డైవర్టు అవుతున్నారు .....

(అంతరాయం)

ఈనాడు ఈ పాలసీ చూసిన తరువాత ఏమి చెప్పాలో అర్థం కాకుండా మళ్ళీ కృష్ణా నది వరకు వెళ్ళారు. చాలా దురదృష్టకరం....

(అంతరాయం)

జి.వో.ఎం.ఎస్.నెం.508 క్రింద అర్బన్ ఏరియాని రెగ్యులరైజ్ చేస్తున్నాము. చిన్న చిన్న ఇళ్ళు కట్టుకున్నవారంతా ఉన్నారు. అవన్నీ కూడా ఉచితంగా ఇవ్వాలని అనుకుంటున్నాము. పెద్దవారికి ఇచ్చేది లేదు. బీదవారికి డబ్బులు కట్టించుకోకుండా ఉచితంగా ఇస్తామని చెబుతున్నాము.

ఛైయిర్ పర్సన్:– యిప్పుడు 304 తీసుకుందాం.

(అంతరాయం)

శ్రీ ఎం. కోదండరెడ్డి:– నిత్యావసర వస్తువుల విషయంలో ప్రభుత్వ పాలసీ ఏవి లో చెప్పమనండి. ధరలు పెరిగిపోతున్నాయి. స్టేట్‌మెంట్ ఇస్తామన్నారు.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- ఎస్సెన్షియల్ కమాడిటీస్ మీద డిస్కస్ చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉంది. స్పీకర్‌గారు సమయం ఇస్తే స్టేట్‌మెంట్ ఇవ్వమన్నా ఇస్తాము. చర్చ కావాలంటే చర్చిద్దాము. ఏదయినా సిద్ధంగా ఉన్నాము.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- ఈవినింగ్ సెషన్ పెట్టండి.

ఛైయిర్ పర్సన్:- బి.ఎ.సి.లో డిసైడ్ అయింది ఏదో అదే జరుగుతుంది. ఎలా కావాలంటే అలా మార్చడానికి కాదు కదా. ప్రొసీడింగ్స్ అంతా మన ఇష్టం వచ్చినట్లు మార్చుకోవడానికి వీలులేదు. ఎలా కావాలంటే అలా మార్పుచేయడానికి వీలులేదు. నిర్ణయించిన ప్రకారంగా కార్యక్రమం జరుగుతుంది.

శ్రీ ఆర్. చంద్రశేఖరరెడ్డి:- అగ్రికల్చర్‌కి సంబంధించి చర్చ అసంపూర్తిగా జరిగింది. రేపు అగ్రికల్చర్ మినిస్టర్ ఉండడం లేదు. స్పీకర్ అనుమతితో ఇది తిరిగి సోమవారానికి పోయే అవకాశం ఉంది. కాబట్టి తమ ద్వారా రెక్వెస్ట్ చేస్తున్నాను. ఈనాటి 304ని రేపు తీసుకొని అగ్రికల్చర్‌కి సంబంధించి ఈ రోజు చర్చ పూర్తి చేద్దాము.

(అంతరాయం)

అష్టావధానం చేయలేము. అగ్రికల్చర్ గురించి పూర్తి చేయాలి. అది పూర్తి అయిన తరువాత లా అండ్ ఆర్డర్ పెడదాము. ఈనాడు 304 రేపు తీసుకుందాము. ఈ రోజు అగ్రికల్చర్ గురించి మాట్లాడి పూర్తి చేద్దాము.

Sri P. Ashok Gajapathi Raju:- Madam, I want to bring to the notice of the House that actually we were to discuss on Agriculture on 17th and on 21st we have to take up law and Order. Then, on 22nd we would have taken up short discussion on Financial Assistance from the World Bank. On 23rd Minorities Issues and 24th Police Reforms. Today is 24th, But, we have not completed even the first item. This way, we are doing justice to nothing. The Agricultural season is on and the farmers are very, very agitated. We have to take up other issues of Weaker Sections, Drinking water to Twin Cities, etc. We are hopelessly behind the schedule. I do not know how the House will decide. But, we should do justice at least to something.

Sri P. Nageswara Rao:- What is your proposal?

Sri P. Ashok Gajapathi Raju:- My proposal is that we have started something on Agriculture scenario and at least let us complete agriculture.

Sri P. Nageswara Rao:- Post it to Monday, Madam.

Chair-Person:- Okay.

(Interruptions)

శ్రీ పువ్వాడ నాగేశ్వరరావు:- అంతా ఇష్టం వచ్చినట్లు చేస్తున్నారు. హౌజ్‌లో బిజినెస్ లేదు. బి.ఎ.సి.కి విలువ లేదా? బి.ఎ.సి.లో మనం మాట్లాడుకున్నాం కదా.

Sri P. Ashok Gajapathi Raju:- It is true. బి.ఎ.సి.లో డేట్స్ ఫైనలైజ్ చేశాము. Everything has been decided long back. The problem is everything is coming up on agenda but nothing is completed.

శ్రీ పువ్వాడ నాగేశ్వరరావు:- వారు ఇష్టం వచ్చినట్లు స్టేట్‌మెంట్స్ ఇస్తున్నారు. మేము ఇప్పుడు సిద్ధంగా ఉన్నాము. ఒకవేళ వారికి ఇబ్బంది ఉంటే ....

Sri P. Ashok Gajapathi Raju:- The problem is ...

(Interruptions)

మాకు ఏమి ఇబ్బంది లేదు. దేన్ని తీసుకున్నా ఇబ్బంది లేదు.....

శ్రీ పువ్వాడ నాగేశ్వరరావు:- 304 చర్చకు ఇబ్బందిగా ఉంటే సోమవారంకి పోస్ట్ చేయండి.

శ్రీ పి. అశోక్ గజపతిరాజు:- మాకు ఇబ్బంది లేదు. హౌస్ దృష్టంతా ఇలా ఉందని చెప్పడం తప్ప మరేమీ కాదు. వారంతా ఎలా అంటే అలాగే. స్టేట్‌మెంట్‌పైన రూల్స్ చదివితే ఇంత అయ్యేది కాదు.

శ్రీ పువ్వాడ నాగేశ్వరరావు:- 304 చాలా కాలం నుండి పోస్ట్‌పోన్ అయింది. 304 కావాలని మొన్ననే చర్చ జరిగిన తరువాత అన్ని పార్టీల వారు డిమాండ్ చేసిన తరువాత పోస్ట్ చేశారు. స్పీకర్‌గారూ అంగీకరించారు. ఎంత పట్టుదలనో, వారు రేపు అని అంటున్నారు...

(అంతరాయం)

Sri P. Ashok Gajapathi Raju:- The thing is అసలు మాకు పట్టుదల లేదు. వారు చర్చిద్దామని అంటే చర్చిద్దాము. There is no problem for us. But, we have to keep one thing in view. అగ్రికల్చర్ గురించి డిస్‌కస్ చేయకుండా లా అండ్ ఆర్డర్ గురించి చర్చ చేస్తూ దాన్ని పూర్తి చేయకుండా ఇంకో దానికి వెళితే అదీ పూర్తి కాదు. ఇలా అయితే ప్రజలు హర్షించరు.

## అనధికార తీర్మానములు

### 1. భూ గరిష్ఠ పరిమితి చట్టాన్ని సుప్రీంకోర్టు తీర్పునను సరించి సవరించి అమలు చేయాలని.

శ్రీ డి. చినమల్లయ్య:- అధ్యక్షా, నేను ఈ క్రింది అనధికార తీర్మానమును పెడుతున్నాను.

"సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం భూసంస్కరణలను అమలు చేయవలసిందిగా ఈ సభ ప్రభుత్వానికి సిఫారసు చేయుచున్నది."

### 2. అసంఘటిత రంగంలోని పనివారల ప్రయోజనాల పరిరక్షణకు శాసనాన్ని ప్రవేశపెట్టాలని

శ్రీమతి పి. భారతి:- అధ్యక్షా, నేను ఈ క్రింది అనధికార తీర్మానమును ప్రవేశ పెడుతున్నాను.

"అసంఘటిత రంగంలోని పనివారల ప్రయోజనాల పరిరక్షణకు పెంపుదలకు సమగ్ర శాసనాన్ని ప్రవేశపెట్టుటకు సత్వర చర్యలు తీసికొనవలసిందిగా ఈ సభ ప్రభుత్వమునకు సిఫారసు చేయుచున్నది."

ఛైయిర్ పర్సన్:- మోషన్స్ మూవ్డ్.

## 304వ నియమము క్రింద ప్రస్తావించబడిన అంశము: పశ్చిమ గోదావరి, ఖమ్మం జిల్లాలలోని గిరిజన, గిరిజనేతర ప్రజల సమస్యల గురించి

1.10 మ. శ్రీ పువ్వాడ నాగేశ్వరరావు:- మేడమ్, ఒక అసాధారణ పరిస్థితుల్లో ఈ అంశం చర్చ చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది 1/70 రెగ్యులేషన్ వల్ల 9 జిల్లాల్లో ఉన్నటువంటి గిరిజన, గిరిజనేతర సమస్యలు మన ముందుకు వచ్చాయి. ఈ సంబంధిత విషయమ్మై కొన్ని డ్యాక్యుమెంట్స్ తెచ్చాను. స్పీకర్‌గారి అనుమతితో అవి అందజేస్తాను. బుట్టాయగూడెం మండలంలోని కంసాలికుంట, రేగులకుంట గ్రామ గిరిజనులు తమకి పట్టాలు 1992లో ఇచ్చారనే ప్రస్తుతం భూమిని దున్ననీయడం లేదని, అభ్యంతరాలు పెడుతున్నారని వివరిస్తూ అర్జీపత్రాన్ని మరియు పట్టాల నకలుని అందజేశారు. అవి మీకు పంపిస్తున్నాను. వెస్ట్ గోదావరి, ఖమ్మం, ఈస్ట్ గోదావరి జిల్లాలోని ఒక భాగంలో అలజడులు జరుగుతున్నాయి. ఏ భూమి గిరిజనులది, ఏ భూమి గిరిజనులది కాదనే అంశానికి తావు లేకుండా అన్నీ గిరిజన భూములే. బుట్టాయ గూడెంలో ప్రభుత్వం మిగులు భూములు పంపిణీ చేసింది. ఈ సంబంధిత డాక్యుమెంట్స్ అన్నీ మీకు ఇస్తాను. వెస్ట్ గోదావరి జిల్లాలో హరిజనులు తమకు (గిరిజనులకు) ఇచ్చిన నాలుగెకరాల భూములను దున్ననీయడం లేదని వారికి (గిరిజనులకు) ఇచ్చిన పట్టాల కాపీలను మీకు పంపిస్తున్నాను అదేవిధంగా వెస్ట్ గోదావరి జిల్లాలో కొబ్బరి తోటల మొగులు నరికేసిన అంశాన్ని క్యాసెట్ ద్వారా పిక్చరైజ్ చేశారు. ఆ క్యాసెట్‌ని కూడా మీకు పంపిస్తాను. నేను స్పీకర్‌గారి పర్మిషన్ ముందే తీసుకోవడం జరిగిందని కూడా తెలియజేస్తున్నాను. ఈ డాక్యుమెంటరీ ఎవిడెన్స్‌లను మీకు పంపిస్తున్నాను.

అధ్యక్షా, రెగ్యులేషన్ 1/70 ఒక ప్రత్యేక పరిస్థితుల్లో ఆంధ్రదేశంలో తీసుకు వచ్చారు. 1959 ల్యాండ్ ట్రాన్స్‌ఫర్ రెగ్యులేషన్ వల్ల గిరిజనులకు రక్షణ లేని పరిస్థితి ఉండేది. రెవిన్యూ మంత్రిగారు శ్రద్ధగా వినాలి. చాలాకాలం నుండి ఈ సమస్యలు పెండింగ్‌లో ఉన్నాయి. 1959 ల్యాండ్ ట్రాన్స్‌ఫర్ రెగ్యులేషన్‌లో ఏజంట్ పర్మిషన్, కలెక్టర్ పర్మిషన్ తోటి గిరిజనుల భూములు కొనడానికి అవకాశం వుంది. ఈ క్లాజ్ క్రింద గిరిజనులకు భూమి దక్కకుండా పోతోంది, 1970 చట్టం ప్రకారం Even with the permission of the Collector or anybody ఈ భూములను గిరిజనుల దగ్గర నుండి ఎవరూ కొనడానికి వీలులేదు. కొన్నా అది నల్ అండ్ వాయిడ్ అవుతుంది. ఈ చట్టం యొక్క ముఖ్యోద్దేశం అది. దీనికే మేము కట్టుబడి ఉన్నాము. 1/70 చట్టం ఏ ఉద్దేశ్యంతో తీసుకురాబడిందో గిరిజన భూములు కొనడానికి వీలులేకుండా ఏ షరత్తైతే పెట్టారో అది తూ.చా తప్పకుండా అమలు జరగాలని ఒకవేళ ఎవర్నైనా వాయిలేట్ చేస్తూ కొన్నా కానీ, లేకపోతే గిరిజనులను మోసం చేసి అన్యాక్రాంతం చేయడానికి ప్రయత్నం చేసినా ఆ భూమి వెనక్కిప్పించడానికి అందరం కలిసి చర్యలు తీసుకోడానికి మనం ఆలోచనలు చేయాలి. దీంట్లో ఒక ప్రిజంషన్ క్లాజ్ ఉంది. అది ప్రత్యేక పరిస్థితుల్లో

తేసుకువచ్చారు. ఆ రోజుల్లో నేనూ ఆయా ప్రాంతాలలో నివసించేవాడిని. ప్రిజంషన్ క్లాజ్ ఎందుకు తెచ్చారంటే గిరిజనులు అమాయకులు కాబట్టి వారిని వారి భూమి ఎక్కడుందని అడిగితే వారు ప్రూవ్ చేసుకోలేరు. అందుకని గిరిజనేతరులపై బర్డెన్ ఆఫ్ ప్రూఫ్ పెట్టి మీకు ల్యాండ్ ఎక్కడ నుండి వచ్చిందని ప్రశ్నించవచ్చు. నేను చదివి వినిపిస్తాను. "Notwithstanding anything contained in any enactment or rules in force in the agency tracts any transfer of immovable property situated in the agency tracts by a person whether or not such person/member of Scheduled Tribe shall be absolutely null and void unless such a transfer is made in favour of the person who is a member of the Scheduled Tribe or a society registered under A.P. Societies Act which is composed solely of members belonging to Scheduled Tribes." This is the first clause. అంటే గిరిజనుల భూములు ఏ పరిస్థితుల్లోనూ కొనడానికి వీలులేదు.

(b) Until the contrary is proved any immovable property situated in the agency areas and the possession of a person who is not a member of the Scheduled Tribe shall be presumed to have been acquired by a person of Scheduled Tribe. Unless and otherwise proved. అంటే వేరే రకంగా అక్కడున్న గిరిజనేతరుడు ఇది తన పట్టాభూమని ప్రూవ్ చేసుకోకపోతే ఇది గిరిజనుల నుంచే వచ్చిందని భావించడం జరుగుతుందని ప్రిజంషన్ క్లాజ్ పెట్టారు. అంటే The burden of the proof lies on non-tribals to prove their title deeds. This is the presump/-tion clause. Unfortunately for the last two years, in the tribal tracts ఇప్పుడు 9 జిల్లాలు ఉన్నాయి. ఇంకా డిస్ట్రిక్ట్సుకి ఎక్స్టెండ్ కాలేదు. వెస్ట్ గోదావరి, ఖమ్మం, ఈస్ట్ గోదావరి జిల్లాలకు మాత్రమే ఎక్స్టెండ్ అయ్యింది. దీని ఇంటర్‌ప్రెటేషన్‌లో కొన్ని అపార్థాలకు దారితీస్తున్నాయి. 1/70 రెగ్యులేషన్‌లో ప్రిజంప్షన్ క్లాజ్ కొంతమందికి అవగాహన లేకపోవడం వల్ల షెడ్యూల్డ్ ఏరియాల్లోని భూమంతా గిరిజనుల భూమే అని ప్రచారం చేయడంలో శతాబ్దాల నుండి గిరిజనులు గిరిజనేతరులు సోదరుల వలే సహజీవనం చేస్తున్న ప్రజల మధ్యన అపోహలు సృష్టించడం వల్ల గిరిజనుల ఘర్షణలకు దారి తీశాయి. గత సంవత్సరం మనం చూశాము. ఒక గిరిజన అమ్మాయి ఈ ఘర్షణల్లో చనిపోయింది. మరో గిరిజన రైతు చనిపోయాడు. చాలా ప్రాంతాలు అలజడులకు గురైనాయి. ఈ ప్రిజంషన్ క్లాజ్ పెట్టే ముందు ఒక చరిత్ర ఉంది. 1962వ సంవత్సరంలో ఆనాడు మద్రాసు రాష్ట్రంలో ఉన్నటువంటి ఏజెన్సీ ట్రాక్ట్సుకి సంబంధించిన దాంట్లో ఒక అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ సెటిల్‌మెంట్స్ క్యాప్టెన్ గ్లాస్‌ఫోర్డ్ ఆ ప్రాంతాలను పరిశీలన చేసి 12 కులాలు ఏజెన్సీలో ఉన్నాయని 1862లో నిర్ధారణ చేశారు. బ్రాహ్మణుల

దగ్గర నుండి కోయలు, గొట్టి కోయలు, కొండరెడ్లు తదితరులు ఉన్నారని గుర్తించారు. ఆ కులాల పేర్ల లిస్టును మీకు పంపిస్తాను. గిరిజనుల ప్రయోజనాలను కాపాడడానికి 1917లో ఒక చట్టం తీసుకువచ్చారు. అందులో షెడ్యూల్డ్ ట్రైబ్స్ అంటే హిల్ ట్రైబ్‌గా చెప్పారు. Those who live in hillock areas. This is the definition given in those times. అంటే కొండ కోనలలో ఎవరైతే జీవిస్తారో వారిని
1.20 మ. గిరిజనులని, హిల్ ట్రైబ్స్ అని ఆనాడు అన్నారు. 1950లోని ఈ షెడ్యూల్డ్ ఏరియా చట్టం అన్నది వచ్చింది. అంతకుముందు వున్న ఆధారాలు కూడా మనకు వున్నాయి. 1958లో ప్రెసిడెన్షియల్ ఆర్డరు ద్వారా గిరిజన ఏరియాలుగా వేటినైతే ఇప్పుడు మనం అంటున్నామో, ఆ గిరిజన ప్రాంతాలలో, గిరిజనులు, గిరిజనేతరులు నివసిస్తున్నారు for whatever reason. స్వాతంత్ర్యానికి ముందు, లేకపోతే వంశపారంపర్యంగా, 100, 200 ఏళ్ల నుంచి అక్కడ వారు వున్నారు. ఇప్పుడు వున్నటువంటి భద్రాచలం టౌను ఏదైతే వుందో అది 450 ఏళ్ల చరిత్ర కలిగిన ప్రదేశం. రామదాసు కట్టించిన రాముడి గుడి అక్కడ వుంది. అందుకని there are some areas where ..... (bell) మేడం ఇంకా అసలు విషయానికి రాలేదండీ, మాకు కూడా మీ ద్వారా ఈ ప్రభుత్వాన్ని ఇంప్రూవ్ చేయడం కోసం, అందరికీ అర్థం అయ్యే విధంగా విషయాలను చెప్పే అవకాశం కావాలి.

ఛైయిర్ పర్సన్:- నాగేశ్వరరావుగారూ ముగించండి. 304కు టైము అవసరం వుంటుందని బహుశా గవర్నమెంటుకు చెప్పి, ఈ విషయమ్మై రిక్వెస్టు చేసి వుండవచ్చు.

శ్రీ పువ్వాడ నాగేశ్వరరావు:- చాలా డీటేల్డ్‌గా డిస్కషను చేయవలసిన విషయం ఇది. అందువల్ల ఈ రోజుకు పోస్టు చేయించడం జరిగింది.

ఛైయిర్‌పర్సన్:- ఇంకా ఏడుగురు మాట్లాడాలి. రిప్లయ్ మంత్రిగారు యివ్వాలి. మిగిలిన వారికి కూడా అవకాశం యివ్వాల్సి వుంది.

శ్రీ పువ్వాడ నాగేశ్వరరావు:- మేడం 1969లో ఇదే గవర్నమెంట్ క్రాప్ ప్రోగ్రాము క్రింద జి.ఓ.ఎం.ఎస్.నెం. 993 తేదీ 13.10.1969 ద్వారా రెగ్యులేషన్ వన్ ఆఫ్ 70 రావడానికి 2 నెలల ముందు ఈ ప్రోగ్రాము క్రింద భూములను పంచిపెట్టడం జరిగింది. ఈ ప్రాంతాలలో మరింత వ్యవసాయం చేయడానికి, వ్యవసాయం చేయడాన్ని వారికి అలవాటు చేయడానికిగాను ఈ క్రాప్ ప్రోగ్రాము క్రింద 1969లో భూములు పంచిపెట్టడం జరిగింది. మరో విషయం తమకు మనవిచేస్తున్నాను. ప్రభుత్వం భూములకు వేలంపాటలు కూడా పెట్టింది. ఎటాచ్ చేసినటువంటి నొస్సెటీ భూములు, బాకీలుపడితే, వాటిని కట్టకపోతే వాటిని ఎటాచ్ చేసుకుని, వాటిని వేలంపాట పెట్టింది. పాట ఎవరు పాడితే వారికి భూములు ఇచ్చింది. In the year 1969 ప్రభుత్వమే వారి చేతులతో వారికి ఆ ప్రాంతాలలో

భూములు యిచ్చిన పరిస్థితిని తమకు తెలియజేస్తున్నాను. ఈ రోజు సమస్య అయా గిరిజన ప్రాంతాలలో, షెడ్యూల్ ఏరియాలలో గిరిజనులు, గిరిజనేతర ప్రజలు ఎవరైతే వున్నారో వారు 100, 200 ఏళ్ల నుంచీ అన్నదమ్ముల్లా వున్నారో వాళ్ల మధ్య అపార్థాలు అపోహలు సృష్టించబడి, వాళ్లలో తగాదాలు సృష్టించబడడం వలన వాళ్లలో ఈ భూములు మావేనన్న ఒక భ్రమ ఏర్పడింది. అది నిజమే. అవి నాన్‌ట్రైబల్ అని ప్రూవ్ చేసుకోలేకపోతే ఆ భూములు గిరిజనులకు దక్కేమాట వాస్తవమే. నాన్‌ట్రైబల్ టైటిల్ డీడ్ బియాండ్ డౌట్ అని ప్రూవ్ చేసుకుంటే ఆ భూములు వాళ్లకు చెందుతాయని 2 ఆఫ్ 70 యాక్టు క్రింద వచ్చింది. ఎందుకంటే పొద్దాకా వన్ ఆఫ్ 70 గురించి చెబుతున్నాను. 2 ఆఫ్ 70 క్రింద సెటిల్‌మెంట్ పట్టాలు యిచ్చారు. గిరిజనేతరులకు కూడా యిచ్చారు. అది వచ్చిన తరువాత వీరికి వచ్చిన భూములు ఒకవేళ అమ్ముకోదలచుకుంటే they can have it; they can enjoy it. వాళ్లకు ఆ భూములలో వుండటానికి వీలులేదని ఎక్కడా చెప్పలేదు. They can enjoy it. కానీ అమ్ముకోదలచుకుంటే గిరిజనులకే అమ్మాలనే క్లాజు పెట్టారు. ఈ రోజు ఆ ప్రాంతాలలో వున్న గిరిజన, గిరిజనేతర పేద ప్రజలు, రజకులు, ఆర్టిజాన్స్, నాయీ బ్రాహ్మలు, పేద రైతులు, తమకు నష్టము వచ్చినా, కష్టము వచ్చినా జబ్బు వచ్చినా వైద్యం చేయించుకోవడానికిగానీ, లేకపోతే పిల్లల చదువులకుగానీ, పెళ్లి చేసుకోవడానికి గానీ వాడు కలిగి వున్న 4, లేక 3 ఎకరాల ఆస్తిని తాకట్టు పెట్టుకోవడానికిగానీ, అమ్ముకోవడానికికీ గానీ వీలులేదని ఆంక్షలు విధించారు. మీరు చెప్పింది రైటే. నేను ఒప్పుకుంటాను. I agree that it should be purchased by tribals if it is possible. ఇటువంటి కండిషన్స్ ఆంధ్రదేశంలో వుంటే ఎవరికైనా అమ్ముకోవడానికి మనకు అభ్యంతరం లేదు. షెడ్యూల్ ట్రైబ్స్‌తోబాటు ఈ గవర్నమెంటు మనందరికి గానీ లేక ఆ ఏరియాలలో వున్న షెడ్యూల్డ్ ట్రైబ్స్ మీద మనకు మరింత అప్యాయత వుండాలని ఆలోచించింది. ఐ.టి.డి.ఏ.ల ద్వారా ఒక 100 కోట్ల రూపాయలు ఏటా ఐ.టి.డి.ఏ. దగ్గర పెట్టి గిరిజన, గిరిజనేతర, పేద ప్రజలు ఎవరు అయితే బియాండ్ డౌట్ తమ టైటిల్ డీడ్‌ను ప్రూవ్ చేసుకొంటారో, ఆ గిరిజనేతర పేద ప్రజల ట్రాన్సాక్షన్‌కు, వాళ్ళు అమ్ముకోవడానికి మార్కెట్ రేట్, అమ్ముకోడానికి ఐ.టి.డి.ఏ. కొని గిరిజనులకు యివ్వడానికి కూడా I ha.. ro objection. I am making a positive proposal. ఒకవేళ గిరిజనులు కొనలేకపోతే గవర్నమెంట్ ఐటిడిఏ ద్వారా భూములను కొని గిరిజనులకు యిచ్చే పరిస్థితి లేకపోతే, ఆ గిరిజనేతర, పేదప్రజలు ఎవరైతే వున్నారో వాళ్లకు ఎవరికి పడితే వారికి అమ్ముకునే హక్కు కావాలని నేను కోరుతున్నాను.

(బెల్)

మేడం, నేనే మెయిన్ స్పీకర్‌నండీ. దీనిని మూవ చేశాను. అన్ని పార్టీల వారు మాట్లాడ వలసి వుంది. తరువాత చాలా క్లారిఫికేషన్ కావాలి. అందువల్ల అపార్థానికి దారితీయకుండా వుండేలా చూడండి ఎందుకంటే మనం అంతా గిరిజనుల కొరకు వున్నాము.

ఛైయిర్ పర్సన్:– అవును, అందుకే మీకు సమయం యిచ్చాను.

శ్రీ పువ్వాడ నాగేశ్వరరావు:– గిరిజనేతర పేద ప్రజలకు జరిగే అన్యాయం గురించి, ఆ షెడ్యూల్డ్ ఏరియాలలో వున్నటువంటి ఈ presumption clause wrong interpretation. చేయకుండా రైట్ ఇంటర్ ప్రిటేషన్ చేస్తే మాకు అభ్యంతరం లేదు. we are also for it. ఇవ్వాళ లా అండ్ ఆర్డర్ ప్రాబ్లెం సృష్టించబడింది. నేను ఇందాకే దానికి సంబంధించి డాక్యుమెంట్స్ పంపించాను. గిరిజన భూములలో కూడా దున్నిస్తున్నారు. కొబ్బరి చెట్లు నరికించారు, అరటి చెట్లు నరికించారు. తుమ్మల నాగేశ్వ రావుగారి నియోజకవర్గంలోని దమ్మపేట మండలంలో జరిగిందని నేను మొన్న చెప్పాను. భద్రాచలంలో ఒక దళితుని యొక్క భూమి 4 ఎకరాలు వుంది. నా పెళ్ళైన నాటినుంచి అంటే దాదాపు 36 ఏళ్ళ నుంచి చూస్తున్నాను. ఆ భూమి ఆ దళితుని దగ్గర వుంది. ఆ భూమిని కూడా ఇప్పుడు దున్నించారు. అందువల్ల ఇది అపార్థాలకు దారితీసి లా అండ్ ఆర్డరు ప్రాబ్లంను సృష్టించింది. ఇంకా పెద్ద ఎత్తున అపార్థాలకు, అపోహలకు తావు యిచ్చే వైపుకు అది ప్రయాణం అవుతున్నది. అందుకని this should be settled among us. అన్ని పార్టీల వాళ్ళము ఒక అవగాహనకు వచ్చి, ఈ గిరిజనేతర పేద ప్రజలు అలాగే సామాన్య రైతాంగం, గిరిజనులు కలసి మెలసి ఆ ప్రాంతాలలో జీవించి వుండటానికి ఆ ప్రాంతాలలో లా అండ్ ఆర్డర్ ప్రాబ్లెం సృష్టించబడకుండా వుండటానికి నేను మీ ద్వారా ప్రభుత్వానికి 2, 3 ప్రపోజల్స్ పెడుతున్నాను.

మొదటి అంశం. ఎవరివల్ల అయితే 1978లో లా అండ్ ఆర్డర్ ప్రాబ్లెం సృష్టించ బడిందో, ఆందోళన విషయానికి వచ్చినప్పుడు 5, 10 ఎకరాలు భూమి అని అన్నారు. ఇప్పుడు నేను అంత దూరం పోవడం లేదు. రెండున్నర ఎకరాల మాగాణి, 5 ఎకరాల మెట్టలోపు వున్నటువంటి గిరిజనేతర ప్రజలు, ఈ దళితులు, బలహీనవర్గాల వారు, పేద రైతులు వాళ్ళకు ఈ 70 యాక్టు రాక ముందు నుంచి వుంటేనే యివ్వండి. వాళ్ళు అంతకుముందు నుంచి లేకపోతే యివ్వకండి. అలా 1970కి ముందు నుంచీ వున్న పేద ప్రజలు అక్కడ వుండి వుంటే రెండున్నర ఎకరాల మాగాణి, 5 ఎకరాల మెట్ట భూమి వున్నట్లయితే వారికి రక్షణ కల్పించండి. అందుకోసం పేద రైతాంగాన్ని అక్కడ నుంచి తొలగించకుండా వుండే విధంగా కూడా అవసరమైన ఆలోచన చేయండి. నేను ఇందాక చెప్పినట్లు ఎక్కడయితే టైటిల్ డీడ్స్ ప్రూవ్ చేసుకుని, గిరిజనేతర భూమిగా ప్రూవ్ చేసుకో బడుతుందో ఆ భూమిని ఐ.టి.డి.ఏ. ద్వారా ఇప్పిస్తే ఏ కష్టము వచ్చినా అతను దానిని ఉపయోగించుకోవడానికి అవకాశం వుంటుంది. లేకపోతే మరొకరి ద్వారా రిజిస్ట్రేషన్ చేయించుకొని, అమ్ముకోవడానికి అవకాశం కల్పించే వైపు ప్రయాణం చేయాల్సి వుంటుంది. కనుక నేను ఈ సందర్భంగా చెప్పేదేమంటే ఈ విషయమై అన్ని పార్టీలతో కలిపి ఒక హౌస్ కమిటీ వేసి, భారతదేశంలో వున్నటువంటి అన్ని రాష్ట్రాలలోని ట్రైబల్స్ విషయం

పరిశీలించండి. ఎక్కడయితే బాగా ట్రైబల్స్ ఎక్కువగా వున్నారో అక్కడ Including northeastern region - మధ్యప్రదేశ్‌లోని బస్తర్ జిల్లాలాంటివి, లేకపోతే ఇంకా లెఫ్ట్ ఫ్రంట్ గవర్నమెంట్ వున్న ప్రాంతాలు, కేరళ, బెంగాల్ ప్రాంతాలలో వుండే మంచి చట్టం, గిరిజనులకు అనుకూలంగా వుండే విధంగా ఆ చట్టం చేయడం కోసం మనం ప్రయత్నం చేద్దాము. అందుకోసం హౌస్ కమిటీని వేసి విస్తృత పర్యటన చేసి ఆయా ప్రాంతాల గిరిజనుల, గిరిజనేతరుల మధ్య ఏ రకమైన సామరస్యాన్ని ఇతరులు ఏర్పాటు చేస్తున్నారో మనం కూడా నేర్చుకుంటే, దానిని కూడా ఇక్కడ అమలు జరపడం కోసం నేను ప్రతిపాదన మీ ద్వారా చేస్తున్నాను. సమస్య అంతా కూడా ఇప్పుడు లా అండ్ ఆర్డర్ ప్రాబ్లం అవుతూ వుంది. ఎవరైతే ఇప్పుడు భూమిని అనుభవిస్తున్నారో వారిపై అనుమానం వస్తే వీలైనంత త్వరత్వరగా సర్వే చేయించండి. గిరిజన భూములు గిరిజనులకు యిచ్చి వుంటే ఈ ప్రాబ్లం వచ్చి వుండేది కాదు. అలా కాకుండా దీనిని చాలా కాలం నుంచి నాన్చి నాన్చి వాళ్ళకు అసహనం కలిగించే విధంగా ప్రయత్నం చేయడం వల్ల యిలా జరిగింది. అయినా సరే క్రాప్ ప్రోగ్రాం క్రింద అనుమానం వచ్చిన చోట్ల, ఈ లోపు పంటలు ఆపడం పెట్లు వేసుకోవడానికి వీలు లేకుండా పంటలు కోసుకు వెళ్ళేలాంటి అసాధారణ పరిస్థితులు లా అండ్ ఆర్డరును తమ చేతులలోకి తీసుకునే పరిస్థితి వుంది. ఒక అప్పుడు లా అండ్ ఆర్డరును కాపాడటం సాధ్యం కాదు. ఈ ప్రభుత్వం ఉన్నది ఉన్నట్లుగా త్వరగా సమస్య

1.30 మ. పరిష్కారం చేయడం కోసం, లా అండ్ ఆర్డర్ కాపాడడం కోసం, 50 సంవత్సరాల నుంచి వంశపారంపర్యంగా ఎవరైతే అనుభవిస్తున్నారో వాళ్ళను కొనసాగించడం కోసం ప్రభుత్వం తగినటువంటి చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. గిరిజనులు, గిరిజనేతరులు ప్రజల మధ్య సామరస్యమైన వాతావరణాన్ని సృష్టించడం కోసం అందరం కృషి చేయాలి. గిరిజన ప్రజల కోసం మేము కూడా ఆందోళన చేశాము. పుల్లర్లు వసూలు చేస్తే దానికి వ్యతిరేకంగా, జమీందారి, జాగీరుదారి విధానానికి వ్యతిరేకంగా దెబ్బలాడాము. రైతులకు పట్టాలు ఇవ్వమని దెబ్బలాడాము, జైలుకు వెళ్ళాము. 1948లో రైతులకు పట్టాలు ఇప్పించాము, ఇవాళ వాళ్ళకి రక్షణ లేనటువంటి పరిస్థితి ఏర్పడింది. అందుకని సామాన్య రైతులు, గిరిజనేతర ప్రజలు ఎవరైతే ఉన్నారో వాళ్ళకి రక్షణ కల్పించాలి. షెడ్యూల్డ్ ఏరియాల్లో నాయిబ్రాహ్మణలకు కాని రజకులను (వెనుకబడిన తరగతులు) కాని కనీసం ఇంటి స్థలం ఇవ్వడానికి వీలులేదు. ప్రభుత్వం ఇంటి స్థలం కూడా ఇవ్వలేనటువంటి పరిస్థితి వుంటే ఏమి డెవలప్‌మెంటు జరుగుతోందండీ ఆ ప్రాంతంలో వందల సంవత్సరాల నుంచి ఉన్నటువంటి గిరిజనేతర పేద ప్రజలకు ఏమి న్యాయం చేస్తారు అనే అంశం కూడా ఇవ్వాళ ఉన్నది. ఇది వర్గ సమస్య కాదు, జాతుల సమస్య కాదు, పేద వర్గానికి చెందిన మొత్తం సమస్యను ఈ ప్రభుత్వం పరిశీలన చేసి గిరిజన, గిరిజనేతర రైతాంగానికి మధ్య సామరస్యమైన వాతావరణాన్ని సృష్టించాలి. గిరిజనుల ప్రయోజనాలు కాపాడడం కోసం ఏదైతే 1/70 చట్టం తీసుకురాబడిందో ఆ పరిధిని దృష్టిలో పెట్టుకొని పరిశీలన కొనసాగించడానికి ప్రయత్నం చేయండి. లేకపోతే ఇది మరింత విస్తృతమైన చాలా ప్రమాదకరమైనటువంటి పోకడలు పోయింది. ఆ ప్రాంతంలో అన్ని రాజకీయపార్టీల వాళ్ళం వెళ్ళి దానిని ఆర్పాలి, చల్లార్చాలి. అందుకని చాలా బాధ్యతాయుత విషయంగా

వాళ్ళం వెళ్ళి దానిని ఆర్పాలి, వల్నార్చాలి. అందుకని చాలా బాధ్యతాయుత విషయంగా భావించి నేను మీ ద్వారా ప్రభుత్వానికి నివేదిస్తున్నాను. 1,2,3,4, 5 పాయింట్స్ క్రింద మంత్రిగారు చెప్పదల్చుకొంటే ముందు లా అండ్ ఆర్డర్ కాపడడం కోసం ఏమి చేస్తారు? క్రాష్ ప్రోగ్రాము క్రింద వెంటనే ఏమి చేస్తారు? అలాగే పేద గిరిజనేతర రైతులకు 1970 కంటే ముందు ప్రస్తుతం ఉన్న వాళ్ళను రక్షించడానికి ఏమి చేస్తారు? Those who are having title deeds. ప్రక్షాళనమైన 2/70 క్రింద పట్టాలు పొందినటువంటి టైటిల్ డీడ్స్ ఉన్నటువంటి పేద గిరిజనేతర రైతాంగాన్ని ఆదుకోవడానికి మీరు ఏమి చర్యలు తీసుకొంటారు? తగినటువంటి మార్గంలో మీరు సమాధానం చెబితే మంచిదని మీ ద్వారా ప్రభుత్వానికి నివేదిస్తూ ఉన్నాను. ఈ బాధాకరమైన చర్చ చేయవలసి వచ్చినందుకు మాకు కూడా బాధగానే ఉంది. ఆంధ్రప్రదేశ్‌లో ఈ సమస్య చాలా సున్నితమైనది, చాలా అసాధారణమైన పరిస్థితి కూడా వస్తావుంది. అందరి ప్రయోజనాలకు సానుకూలమైనటు వంటి అంశం పరిష్కారం కావాలి. కష్టజీవులకు సానుకూలంగా పరిష్కారం కావాలి. చట్టాలను, చట్టాలుగా అమలుజరపడం కోసం కావలసినటువంటి చర్యలు తీసుకోవాలి. ఏ స్పీడుతో చట్టం తీసుకొచ్చారో దానిని అమలుజరపడం కోసం ఈ ప్రభుత్వం ప్రయత్నం చేయాలని మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ పాటూరు రామయ్య:- అధ్యక్షా, గిరిజనులకు రక్షణ కల్పించడం కోసం 1917 నుంచి 1959, 1970 రెగ్యులేషన్స్ వచ్చాయి. 1959 రెగ్యులేషన్ సక్రమంగా అమలు జరిగివుంటే 1970లో రెగ్యులేషన్ అవసరం ఉండేది కాదు. ఆనాటి నుంచి కూడా అన్ని వర్గాల భూస్వాములు, ధనిక రైతులు, పెద్ద, పెద్ద వ్యాపారస్థులు 1959 కి ముందే వాళ్ళ భూములను కొల్లగొట్టే పరిస్థితి వస్తే దానికి రక్షణ కావలసి వచ్చింది. అందుకే 1970లో కూడా రెగ్యులేషన్ వచ్చింది. దాన్ని తరువాత మార్చడానికి కోర్టులకు వెళ్ళారు రకరకాలుగా ప్రయత్నాలు చేశారు. వాళ్ళు అంతా వెస్టెడ్ ఇంటరెస్టుతో చేశారు అని మనం అనుకోవాలి. భూస్వాములు వెస్టెడు ఇంటరెస్టుతో వీళ్ళు అందరూ కోర్టులకు వెళ్ళారు అని చేశారు. కాని సుప్రీం కోర్టు డైరక్షన్ కూడా ఇచ్చింది. if the alienations are permitted to the non-tribals there is a danger of large scale exploitation by the new non-tribals again with the result peace will be disturbed in that area అని చెప్పారు. ఈ 1/70 మార్చడం అనేది కూడా వీలుపడదు. శాసనసభకు కూడా పడదు. మనం ఇప్పుడు అనుకోవడం అనేది కుదరదు, కుదిరినా ఉపయోగం లేదు. కాకపోతే నాగేశ్వరరావు చెప్పినట్లు ట్రిబులుస్, డిస్టర్‌బెన్సు అనేది మనం ఎట్లా అరికట్టాలో ఆలోచించాలి తప్ప 1/70ని మారుస్తామని అనుకొంటే ఇప్పుడు ఇది సాధ్యం అయ్యేది కాదు. ఒకవేళ అటువంటి ప్రయత్నం ఉన్నా కూడా మేము వ్యతిరేకం. ఎందువల్ల అంటే చట్టంలో చిన్న లొసుగు వుంటే దాని వలన అందరు లబ్ధి పొందుతున్నారు. ఇప్పుడు మనకు ఉన్న చట్టాల అనుభవమే చెబుతావుంది. అందువల్ల పేదలకు ఉపయోగపడే విధంగా లేకుండా నిర్వీర్యం

అయిపోతున్నాయి. ఏ మాత్రం అవకాశం ఇచ్చినా అది గిరిజనులకు ఉపయోగపడదు. అందువల్ల దానిని మేము వ్యతిరేకిస్తున్నాము. దళితులకు మనం రక్షణ కల్పించాలి నీటి వనరులు ఉన్నటువంటి 2 1/2 ఎకరాల మాగాణి భూమికి 5 ఎకరాలు మెట్ట భూమికి వాళ్ళ ఆక్యుపేషన్‌లో వుంటే వాళ్ళ జోలికి పోవద్దు అని మనం గిరిజనులకు చెబుతాము. మేము చెప్పిన మాట విన్నారు. మా సంఘాలు ఒప్పించాయి. అట్లాగే మనందరం కలసి గిరిజనులకు అప్పీల్ చేద్దాము వేరే చట్టం అక్కరలేదు. పశ్చిమగోదావరి జిల్లాలో మా సంఘం తరఫున అధికారుల దగ్గరకు పోయి మొట్టమొదట భూస్వాముల దగ్గర భూములు బయటకు తీయమంటే ఎస్.సి.ల దగ్గరకు పోయి భూములు బయటకు తీశాము తీసుకోండి. అని చెప్పి గిరిజనులకు ఇస్తే "వాళ్ళు, మేము కలసి ఉండవలసిన వాళ్ళము ఎస్.సి.లవి మేము తీసుకోమని" తిరస్కరించారు. గిరిజనులను ఒప్పించి మనం ఆ విధంగా చేయవలసి వుంటుంది ఒకసారి చట్టరీత్యా ఏమి ఉన్నాయి అనేది వస్తే వాళ్ళ మాటే చట్టం. గిరిజనులు మాట వినరు. అంటే గట్టికట్టుబాటుగా ఉంటారు కాబట్టి అదేచట్టంగా అమలు అవుతుంది. ఆ నీరుతోటి అంతా కలిపితే 5 శాతం, 10 శాతం, మొత్తం అటువంటివి భూములు ఉంటాయి. 5 శాతం, 10 శాతం భూముల రక్షణ కోసం భూస్వాములు ఆక్రమించుకొన్నటువంటి వందల ఎకరాల గురించి మనం వాళ్ళకి మేలు చేస్తే మాత్రం కుదరదు. వాస్తవమైన పరిస్థితి కూడా కాదు. ఇప్పుడు పట్టా భూములు అంటున్న మాట నిజమే. అప్రూవ్డ్ పట్టా భూములు వుంటే వాళ్ళ దగ్గరకు పోవడానికి వీలులేదు. చట్ట రీత్యా నాకు చెందాలని గిరిజనుడు భూమిని ఐడింటిఫై చేస్తే అక్కడే సమస్య వస్తుంది. నేను 40, 50 సంవత్సరాల నుంచి నా క్రిందనే ఉన్నది ఇంత ఖర్చు పెట్టానని, వ్యవసాయం చేస్తున్నానని చెప్పవచ్చు. నిజంగా చెప్పాలంటే ఇప్పటి దాకా చేసుకొన్నాడు సరిపోతుంది. మొట్టమొదట సారాయి పోయించో, నాలుగు రూపాయలు ఇచ్చో కొన్నాడు. ఆ విధంగా గిరిజనులకు ఇచ్చిన వారు ఎంతో మంది ఉన్నారు. 50 సంవత్సరాల నుంచి చేసుకొన్నారు గిరిజనులకు ఇచ్చిన దాని కంటే ఎక్కువగానే సంపాదించుకొని వుంటారు. ఆ మాట కూడా మేము అనటం లేదు.
1.40 మ. భూస్వామి ఆ భూమి తనకు ఎట్లా వచ్చిందో ప్రూవ్ చేసుకోవాలని అంటున్నాము. ప్రూవ్ అయ్యేదాకా ఆ భూమిని ఏమి చేయాలనేది మరొక సమస్య. నాగేశ్వరరావుగారు చెప్పినట్లు ఏరియా మొత్తం సర్వే జరగాలి. సర్వే జరిగినట్లయితే ఈ సమస్యలన్నీ ఎప్పుడో పరిష్కారం అయ్యేవి. సర్వే చేయటంలో జాప్యం జరుగుతుందనేది వాస్తవం. వివాదాస్పద భూములను జనరల్ సర్వేతో ముడిపెట్టకుండా వాటి వరకు ప్రత్యేకంగా ఒక సర్వేను వెంటనే జరిపించాలి. ఈ భూములు ఎవరివో రుజువయ్యేదాకా, ఒక నిర్ధారణకు వచ్చేదాకా ఆగవలసిన అవసరం లేదు. నిర్ధారణకు వచ్చేవరకు స్టేటస్ కో మెయింటైన్ చేసే పద్ధతి సరికాదు. ప్రభుత్వం వెంటనే ఆ భూమిని స్వాధీనం చేసుకుని అవసరం అయితే సి.ఆర్.పి.సి. 145 ప్రయోగించవచ్చు. ప్రభుత్వం భూమిని ముందు స్వాధీనం చేసుకున్నప్పుడే ఆ ఇష్యూ సెటిల్ చేయాలి. ఎవరిదో ఋజువు చేయాలనే బర్డెన్ ప్రభుత్వంపై ఉంటుంది. ఈ సమస్యను పరిష్కారం చేయాలనే కమిట్‌మెంట్ ప్రభుత్వానికి ఉండాలి. ముందు ప్రభుత్వం భూమిని స్వాధీనం చేసుకున్న తరువాత భూమి వారికి చెందుతుందో,

వేరికి చెందుతుందో నిర్ధారణ చేయండి. ఇది కీలకమైన పాయింట్, ప్రభుత్వం దీనిని గురించి ముఖ్యంగా ఆలోచించాలి.

ప్రభుత్వానికి మరొక విజ్ఞప్తి చేస్తున్నాను. ఎటువంటి సందర్భాలలోనైనా పేద గిరిజన భూములలో సమస్యలు వచ్చినప్పుడల్లా లా అండ్ ఆర్డర్ పేరుతో పోలీసు బలగాలను ప్రయోగించవద్దు. పోలీసుల ద్వారా మనం వివాదాలను పరిష్కరించలేము. వివాదాలు వీరి ద్వారా పరిష్కారం కాకపోగా ఇంకా జటిలం అవుతాయి. బలవంతుల చేతులలో ఉన్న పోలీసులు బలవంతుల కొరకే ఉపయోగపడతారు కాని బలహీనుల ప్రయోజనాల కొరకు వారు ఉపయోగపడతారంటే మా అనుభవంలో వచ్చిన ప్రజా ఉద్యమాలు ఎందుకు వచ్చాయో మాకు అంతుబట్టకుండా ఉంది. ఉదాహరణకు ఒక సంఘటన చెబుతాను. బుట్టాయ పాలెంలోని దొరమామిడి గ్రామంలో భూవివాదంలో గిరిజనులు ఏడాది క్రితం నుండి సంబంధిత భూమి తన భూమేనని పేర్కొంటే అక్కడ ఉన్న డి.ఎస్.పి. వేళ్లను కాల్చివేస్తానని అన్నారు. అప్పుడు అక్కడే ఉన్న రెవెన్యూ అధికారులు ఓపికపట్టి తాము ఆ అంశాన్ని తేలుస్తామంటేగాని అతడు ఆగలేదు. పోలీసు డిపార్ట్‌మెంట్ ద్వారా ఈ సమస్యలను పరిష్కరించాలనుకోవడం పొరపాటు, అది మన తొందరపాటు చర్యే అవుతుంది. పోలీసుల పద్ధతిలో, పోలీసు బలగం ప్రయోగంతో ఈ సమస్య పరిష్కారం అవుతుందనుకోవటం పొరపాటు. మొత్తం వివాదాస్పద భూమిని ప్రభుత్వం స్వాధీనం చేసుకోవటం ద్వారానే ఈ సమస్య పరిష్కారం అవుతుంది.

అమ్ముకునే హక్కు తమకు లేదని గిరిజనులు భావించనవసరం లేదు. ప్రభుత్వానికి వారి భూములను అమ్ముకునే ప్రొవిజన్ ఉంది. వారి భూములను ప్రభుత్వం తప్ప ఎవరూ కొనడానికి వీలులేదు. ఈ పద్ధతిలో కూడా ప్రభుత్వం ఆలోచించాలి. ఈ చర్చ సందర్భంగా నేను ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసేదేమంటే తాత్సారం చేసే పద్ధతి పనికిరాదు. ఈశాన్య రాష్ట్రాలలో నేడున్న పరిస్థితులు మనము చూస్తున్నాము. గిరిజన ప్రాంతాలలో ఉన్నవారు మాటలు చేతకానివారుగా, జాగ్రత్త లేనివారుగా, అమాయకులైనవారుగా మనం అనుకుంటే పొరపాటు. వారి హక్కుల కొరకు వారు పోరాడడానికి సిద్ధంగా ఉన్నారు. అది దృష్టిలో పెట్టుకోకుండా అణచివేయగలమని అనుకుంటే పొరపాటే. ఒక స్కీమ్ వేయండి. ఒక టైమ్ బౌండ్ ప్రోగ్రామ్ పెట్టుకొని పరిష్కారం చేయండి, తాత్సారం చేయకూడదు. రాష్ట్ర స్థాయిలో, జిల్లా స్థాయిలలోనే కాకుండా క్రింది స్థాయిలో కూడా ఒక అఖిల పక్ష కమిటీని వేయండి. రాష్ట్ర స్థాయిలో ఉంటే అఖిల పక్ష కమిటీ గైడ్ చేయటానికి, జిల్లా స్థాయిలోని అఖిల పక్ష కమిటీ క్రిందిస్థాయి కమిటీలను ఆపరేట్ చేయటానికి, గ్రాస్ రూట్, లెవెల్లో ఉండే అఖిల పక్ష కమిటీలు అక్కడ స్థానికంగా ఉండే సమస్యలను వాస్తవ రూపంలో చెప్పడానికి వీలుంటుంది. ఆ పద్ధతి మంచిది. అసలు సమస్య ఏ విధంగా పరిష్కారం అవుతుందంటే ప్రభుత్వం ఆ భూమిని స్వాధీనం చేసుకోవటం ద్వారానే తప్ప పోలీసులను ప్రయోగించటంవలన కాదు.

శ్రీ బద్దం బాల్‌రెడ్డి:- అధ్యక్షా, ఇది సున్నితమైన సమస్య. బ్రిటీష్ వారి పాలనా కాలంలో ఏజన్సీ ఏరియాలుగా పేర్కొన్న ప్రాంతాలనే ప్రస్తుతం కూడా షెడ్యూల్డ్ ఏరియాలుగా వ్యవహరిస్తున్నాము. ఈ షెడ్యూల్డ్ ఏరియాల, గిరిజనుల అభివృద్ధికి కృషిచేసే ముందు 100 ఏళ్ల చరిత్ర తెలుసుకోవాలి. బ్రిటీష్ వారి కాలంలో గ్లాస్‌ఫోర్డ్ అనే వ్యక్తి ల్యాండ్ సర్వే చేయించటం జరిగింది. 1862 లో సర్వే జరిపి అక్కడి ప్రజల స్థితిగతులపై, వారి పేదరికం వంటి అనేక విషయాలపై ఆనాటి ప్రభుత్వానికి ఒక రిపోర్టు వారు ఆనాడు సబ్‌మిట్ చేశారు. ఏజన్సీ ప్రాంతాలలో అనేకమైన కులాలవారు ఉన్నారు. బలహీన వర్గాలవారు కూడా ఉన్న విషయం మనం గుర్తించాలి. ఏజన్సీ ప్రాంతాలలో గిరిజనులు, గిరిజనేతరులు అన్నప్పుడు బలహీనవర్గాల వారైన చాకలి, మంగలి మరియు ఇతర కులాల వారు వస్తారు. ఎప్పటినుండో గిరిజనులతోపాటు వారు ఈ రోజుకు కూడా అక్కడే వ్యవసాయం చేసు కుంటున్నారు. వంద సంవత్సరాలకు పైబడిన వారు కూడా గిరిజనులతో కలిసి ఉన్నారు కాబట్టి వారిని కూడా షెలో కలుపుకోండని మనం వారికి హితబోధ చేయాలి. అన్ని పార్టీల వారితో ఒక కమిటీని ఏర్పాటుచేసి వారికి తెలియపరచాలి. సి.పి.ఐ., సి.పి.ఎం. వారు కూడా ఈ విషయాన్ని చెబుతూ వచ్చారు. ప్రభుత్వం వీలైనంత త్వరగా అఖిలపక్ష
1.50 మ. కమిటీలను ఏర్పాటుచేయటానికి ముందుకు వస్తుందని భావిస్తున్నాను. అన్నీ కూడా లా అండ్ ఆర్డర్‌తోనే, పోలీసులతోనే చేస్తామంటే మాత్రం సాధించలేము. పోలీసుల వ్యవహారం ఎలా ఉంటుందంటే "జిస్కా లాఠీ ఉస్కా భైన్స్". అంటే "కర్ర ఉన్న వాడిదే బర్రె" అని అర్థం. బలవంతులకే పోలీసు సపోర్టు ఉంటుంది. వారు అధికారంలో ఎవరుంటే వారికే సపోర్ట్ ఇస్తారు. ఈరోజు తెలుగుదేశం ఉంది కాబట్టి వారికే సపోర్టు. రేపు కాంగ్రెస్ వస్తే కాంగ్రెస్‌కే సపోర్టు. ధనవంతులకు పోలీసు సపోర్టు ఉంటుంది కాని పేదవారికి పోలీసు సపోర్టు ఉండదు. కాబట్టి మీరు పోలీసుల మీద విశ్వాసం తొలగించు కోండి. హోం మినిస్టర్‌గారు కూడా దయచేసి వినాలి. అటువంటి పరిస్థితి రావద్దని, రానివ్వవద్దని కోరుతున్నాను. కాబట్టి అఖిలపక్ష పార్టీలతో కమిటీని ఏర్పాటుచేసి, వారు మారుమూల ప్రాంతాలలో నివసిస్తున్న గిరిజనుల దగ్గరకు వెళ్లి వారికి నచ్చ చెప్పాలి. వంద సంవత్సరాలు పైగా ఉన్న చట్టం ఇది. ఈరోజు కొత్తగా చేసింది కాదు. 1862 లో చేసిన చట్టం ఇది. దీనిని గమనించాలి. అయితే 1/70 చట్టం విషయంలో కొత్తగా అమెండ్ మెంట్ చేయడానికి ప్రయత్నం చేయకూడదు. అలా చేయడకూడదని మేము పదే పదే చెబు తున్నాము. గతశతాబ్దం నుండి చెబుతున్నా ప్రభుత్వం ప్రయత్నం చేస్తున్నట్లు మాకు కనిపిస్తున్నది. అలా చేయవద్దని కోరుతున్నాను. అలా చేస్తే అక్కడ శాంతిభద్రతల పరిస్థితి ఏర్పడుతుంది. అక్కడ ఎటువంటి ఇబ్బందులు పెట్టే ప్రయత్నం చేయకూడదు. 1958 చట్టానికి రెగ్యులేషన్ మాడిఫికేషన్ చేశారు. మాడిఫికేషన్ చేసిన తరువాత 1/70 చేశారు. 1/70 క్రింద ఉన్న దళితులు, వెనుకబడిన వర్గాల వారికి హక్కు కల్పించాలి. ఎవరైతే గిరిజనుల భూములు గిరిజనేతరులు కొన్నారో వాటిని వారికే అమ్మాలని 1/70 లో మీరు పొందుపరిచారు. అలా పొందుపరిచిన తరువాత 1970 నుండి 1998 వరకు 28 సంవత్స రాలు అయినప్పటికీ గిరిజనుడు కనీసం ఒక ఎకరా భూమి అయినా కొనగలిగాడా? ఒక

ఇల్లయినా కొనగలిగాడా? ఆస్తి సంపాదించాడా? లేదు. ఎందుకంటే అతని దగ్గర డబ్బు లేదు. రెక్కాడితే గాని డొక్కాడని పరిస్థితి. తినడానికే తిండి లేనప్పుడు ఇవన్నీ ఎలా కొంటాడు? అటువంటి గిరిజనులను దోపిడీ విధానంతో సర్వనాశనం చేస్తున్నాము మనం. కాబట్టి ప్రభుత్వం స్వయంగా ముందుకొచ్చి గిరిజనుల భూముల్లో ఎవరున్నారో వారి దగ్గరనుండి ఆ భూములను తీసుకోండి. వారిని వెళ్ళగొట్టమని నేను చెప్పడం లేదు. వారికి ప్రత్యామ్నాయంగా ఎక్కడయినా ప్రభుత్వ భూములను ఇవ్వండి. లేకపోతే డబ్బు ఇవ్వండి. వారు ఎక్కడికయినా పోయి బ్రతక గలుగుతారు. ఇది చేయకుండా శాంతిభద్రతలు భగ్న మయ్యాయని, గిరిజనేతరులపై అత్యాచారాలు జరుగుతున్నాయని పెద్ద భూస్వాములు ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తే దానికి తలొగ్గడం ప్రభుత్వానికి సమంజసం కాదు. వారు ప్రభుత్వాన్ని ఇరకాటంలో పెట్టడం మంచి పద్ధతి కాదు. గిరిజనులు, గిరిజనేతరుల మధ్య ప్రభుత్వం సామరస్యం నెలకొల్పడానికి ప్రయత్నం చేయాలి. మీరు పోలీసు ఫోర్సును పెట్టి, వైర్‌లెస్ సెట్లు పెట్టి, జీపులు పెట్టి ఇంకా ఏమేమో చేస్తున్నారు. కాని ఎంత పోలీసు ఫోర్సు పెడితే, ఎన్ని జీపులు ఇస్తే, ఎన్ని వైర్‌లెస్ సెట్లు ఇస్తే అక్కడ శాంతిభద్రతలను కాపాడగలుగుతాము? 20 సంవత్సరాలనుండి చూస్తున్నాము. నక్సలైట్లను అణచివేయడానికి ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తున్నప్పటికీ అణచలేకపోతున్నది. వారు ఎంతో మంది అమాయకులను పొట్టనబెట్టుకుంటూనే ఉన్నారు. కాబట్టి గిరిజనుల, గిరిజనేతరుల మధ్య వార్ జరగకుండా చూడవలసిన బాధ్యత మీ మీద ఉంది. కాబట్టి ఇప్పటికయినా గిరిజనులు భూములు ఎన్ని ఉన్నాయి, గిరిజనేతరుల భూములెన్ని ఉన్నాయి, గిరిజనేతరులను గిరిజన భూములనుండి పంపించడానికి ఏ విధమైన చర్యలు తీసుకోవాలి, ఏరకంగా ఆ భూములను ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలి, స్వాధీనం చేసుకున్న తరువాత వాటిని గిరిజనులకు ఉచితంగా ఇవ్వాలి అనే విషయాల మీద నిర్ణయం తీసుకోకుండా దశాబ్దాలుగా కాలయాపన చేస్తే రాబోయే రోజుల్లో వారిని రెచ్చగొట్టిన వారమవుతాము. వారిని రెచ్చగొట్టడానికి మనమే అవకాశం కల్పించినవారమవుతాము. కాబట్టి వారిని రెచ్చగొట్టే విధానం కల్పించ వద్దని ఈ విషయంలో ప్రభుత్వం త్వరగా ఒక నిర్ణయానికి రావాలని మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

ఆంధ్రప్రదేశ్‌లో ఉన్న జనాభాలో 6.3 శాతం గిరిజనులున్నారు. వారు రాష్ట్రంలోని తొమ్మిది జిల్లాలలోని షెడ్యూల్డ్ ప్రాంతాలలో ఉన్నారు. దాదాపు 26 లక్షల జనాభా ఉన్న గిరిజనులకు రక్షణ కల్పించవలసిన అవసరముంది. వారి అభివృద్ధికి ఎన్ని పథకాలు చేపట్టినా వారు పొందలేని పరిస్థితి ఉంది. అందువల్ల ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఉద్యమాలు చేసే పరిస్థితి ఏర్పడింది. దానిని నిర్మూలించవలసిన బాధ్యత ప్రభుత్వం మీద ఉంది. ఈ విషయంలో మీరు తీసుకోబోయే నిర్ణయం చిత్తశుద్ధితో ఉండాలి. ఏదో 304 క్రింద చర్చకు పెట్టాము చర్చలకే పరిమితమవుతామంటే అది మంచి పద్ధతి కాదు. ప్రతిపక్ష నాయకులుగా, అఖిలపక్ష నాయకులుగా మేము మీ ముందుకు వస్తాము. జిల్లాలలోని అన్ని పార్టీల నాయకులను పిలవండి. మారుమూల గ్రామాలనుండి కూడా

కమిటీలను వేయండి ఆ కమిటీల ద్వారా మీరు ఈ సమస్యను పరిష్కరించాలని కోరుతున్నాను. ఈ సందర్భంలో మంత్రిగారికి విన్నవించేదేమంటే ఆ భూముల్లో సన్న, చిన్నకారు రైతులైన ఎస్.సి., బి.సి.లు ఉంటే, వారిని తొలగించకండి. వారు ఆ భూములను సాగుచేసుకొనడానికి వారికి రక్షణ కల్పించండి. 1970 తరువాత వచ్చిన వారితో ఏమాత్రం బేరసారాలుచేయవలసిన అవసరం లేదు. వారిని ప్రక్కన పెట్టవచ్చు. ఎందుకంటే చట్టం చేసిన తరువాత చట్టం గురించి తెలిసిన వారి కోసం ఎందుకు కొమ్ముకాయాలి? వారికి ఎందుకు రక్షణ కల్పించాలి? అలాంటి వారికి అవకాశం కల్పించకూడదు. కాబట్టి గిరిజనుల, గిరిజనేతరుల మధ్య ఏ మాత్రం మనస్పర్థలు లేకుండా చేయాలని కోరుతున్నాను.

శ్రీ గాదె వెంకటరెడ్డి:- మేడమ్ స్పీకర్, ట్రైబల్, నాన్ ట్రైబల్ సమస్య చాలా సున్నితమయిన సమస్య. మనం ఈ సమస్యకు పరిష్కారం చేయడానికి ప్రయత్నం చేసేటప్పుడు దాని పూర్వాపరాలు కూడా తెలుసుకోవాలసిన అవసరముందని మనవిచేస్తున్నాను. ఆనాడు అసిస్టెంటు సెటిల్మెంట్ కమీషనర్ గ్రాస్పర్ 1862లో ఒక రిపోర్టు తయారు చేశారు. ఆ రిపోర్టు ప్రకారం రెండు ప్రధానమయిన అంశాలున్నాయి. ఆ రిపోర్టు ప్రకారం 10.75 లక్షల వేస్ట్ ల్యాండ్ అంటే వ్యవసాయం చేయనటువంటి భూమి. వ్యవసాయం చేసుకునే భూమి 1,88,014 ఎకరాలుందని వారు చెప్పడం జరిగింది. ఆ విషయంలో ఎటువంటి వివాదం లేదు. అయితే అందులో గమనించలసిన విషయమేమంటే ఆ ప్రాంతంలో 13, 14 కులాల వారు నివసిస్తున్నారని ఆయన పేర్కొనడం జరిగింది. అందులో వెలమలు, బ్రాహ్మణులు, కమ్మలు, రెడ్లు, చాకలి, మంగలి తదితరులున్నారు. ఆ షెడ్యూలు ఏరియాలో ఉన్న వారందరూ ఒకే కులానికి చెందిన వారు కాదు. కాని వారంతా సమన్వయంతో నివసిస్తున్నారన్న విషయాన్ని మనం డిస్ప్యూట్ చేయవలసిన అవసరం లేదు. దానిని దృష్టిలో పెట్టుకొని వారికి సౌకర్యాలు కల్పించడానికి షెడ్యూల్డ్ డిస్ట్రిక్ట్ యాక్ట్, 74 వచ్చిందని మీ దృష్టికి తీసుకువస్తున్నాను. బ్రిటీష్ కాలంలో చుట్టుప్రక్కల వున్నటువంటి
2.00 మ. కొన్ని జిల్లాల్లో ఏజన్సీ ఏరియాలకు సంబంధించి కొన్ని బౌండరీస్‌ను ఏర్పాటు చేయడం జరిగింది. మొట్టమొదటిసారిగా రెగ్యులేషన్ యాక్ట్ 1/70 వల్ల వచ్చింది. దాని ప్రకారం 1959 లో చేసిన యాక్ట్ వల్ల ఎస్.సి.లకు సంక్రమించిన అధికారాలు ఏమిటి? I do not want to repeat those things. అది అందరికీ తెలిసిన విషయమే. 1959 యాక్ట్ ప్రకారం విజయనగరం, విశాఖపట్నం, తూర్పుగోదావరి, పశ్చిమ గోదావరి మరియు ఖమ్మంలోని భద్రాచలం వరకు ఏజన్సీ ఏరియాగా గుర్తించడం జరిగింది. అయితే తర్వాత 1963లో ఒక అమెండ్‌మెంట్ తీసుకువచ్చారు. దాని ప్రకారం వరంగల్, ఆదిలాబాద్ జిల్లాలను ఏజన్సీ ఏరియాలో చేర్చడం జరిగింది. ఈ షెడ్యూల్డ్ తెగలకు కనీసం తినడానికి తిండిలేదని, కష్టించి పనిచేస్తేగాని డొక్కాడని వారనే విషయాన్ని మనం దృష్టిలో ఉంచుకోవాలి. Amelioration of the Scheduled Castes and Scheduled Tribes is the primary task of the Government అనే పాయింట్ మీద ఏ ప్రభుత్వం అయినప్పటికీ, మన రాజ్యాంగంలోని ఐదవ షెడ్యూల్‌లో గిరిజనుల విషయాన్ని చేర్చి, వారి

వికాసం కోసం అభివృద్ధి కార్యక్రమాలు చేయాలని రూపొందించడం జరిగింది. ఆమేరకు మనం చేశాం, ఇప్పుడు కూడా ప్రయత్నం చేస్తూనే వున్నాం. వారందరికి సరైన అవకాశాలు కలుగచేయాలనే ఉద్దేశ్యంతో క్రాష్ ప్రోగ్రాముకు కూడా ఏర్పాటుచేయడం జరిగింది. జి.ఓ.నెం. 993, 13.10.1969 ప్రకారం భూమి స్వాధీనంలో వుండి సాగు చేస్తుంటే, అర్హులైన వారందరికీ పట్టాలు ఇవ్వాలని నిర్ణయించడం జరిగింది. ఏ విధంగా ల్యాండ్‌ను పంపిణీ చేయాలి, అస్సైన్‌మెంట్ కమిటీల ద్వారా చేయాలా, ఏవిధంగా చేయాలి, అస్సైన్‌మెంట్ కమిటీలో ఎవరెవరు సభ్యులుగా వుండాలో అన్ని విషయాలు క్లియర్‌గా వున్నాయి. నేను వివరాల్లోకి వెళ్ళడం లేదు. ప్రధానమైన విషయం ఏమంటే, యాక్టు 1959 ప్రకారం గవర్నమెంట్ పర్మిషన్‌తో ట్రైబల్స్‌కు చెందిన భూములను కూడా నాన్ ట్రైబల్స్ కొనుగోలు చేసే పాయింట్ గురించి ఆలోచించాలి. No question of any transaction between tribal and non tribal to safeguard the interest of the tribals. 1/70 ప్రకారం గిరిజనుల హక్కులను హరింపచేయకుండా టోటల్ ల్యాండ్‌ను వారు సాగుచేసుకొనేందుకు యివ్వాలన్నది ముఖ్యోద్దేశ్యమని మనవి చేస్తున్నాను. దీన్ని పరిపూర్ణంగా అమలు చేయవలసిన బాధ్యత ప్రభుత్వం మీద ఉన్నది. 1.88 లక్షల ఎకరాల భూమి కల్టివేషన్‌లో వుందని చెప్పారు. గిరిజనులకు, గిరిజనేతరులకు ల్యాండ్ విషయంలో సమస్య వచ్చింది. ఈ విషయంపై చర్చ కూడా జరిగింది. ఒక కేబినెట్ సబ్ కమిటీని కూడా ఏర్పాటు చేయడం జరిగింది. రెప్రజెంటేషన్స్ తీసుకున్నారు. అయితే కమిటీ సమస్యలున్న ప్రాంతాలకు యింతవరకు వెళ్ళలేరు. ఎందుకు వెళ్ళలేదనే విషయం గురించి మంత్రిగారు సమాధానం చెప్పవలసిందిగా కోరుతున్నాను. గిరిజనులకు, గిరిజనేతరులకు భూములకు సంబంధించి వున్న సమస్యలను కమిటీ పరిష్కరించకుండా ఏమి చేస్తోంది. సమస్యలున్న ప్రాంతాలకు వెళ్ళి, అక్కడ ఉన్న సంబంధిత వ్యక్తులను కలిసి, కూర్చొని మాట్లాడి, రెప్రజెంటేషన్స్ తీసుకొని పరిష్కారం గురించి ఆలోచించాలి. ఆవిధంగా మీరు చర్యలు తీసుకోకపోతే అక్కడ రావణకాష్టం రగులుకుంటుంది. ఆ రావణకాష్టాన్ని ఆపాలి. ఈ విషయంపై ముఖ్యమంత్రిగారు ఒక స్టేట్‌మెంట్ యిస్తామన్నారు కాని ఇంతవరకు యివ్వలేదు. ఈ సమస్యను పరిష్కరించడం కోసం ముఖ్యమంత్రి అందరినీ పిలిస్తే మేము కూడా వెళ్ళాము, పరిష్కారం కోసం ప్రధానమైన నిర్ణయాలు చెప్పాము. మొత్తం భూమిని సర్వేచేసి, ట్రైబల్స్‌కు చెందిన భూమి నాన్ ట్రైబల్స్ స్వాధీనంలో ఉందా, లేదా అని తెలుసుకోవడానికి రికార్డులను వెరిఫై చేయాలి, సర్వే నంబర్స్‌ను డెమార్‌కేషన్ చేయాలి, కాబట్టి ఈ విషయంపై చర్చించడానికి ఆల్ పార్టీస్ మీటింగ్ పెట్టవలసిన అవసరం ఉందని మనవిచేస్తున్నాను. స్టేట్ లెవెల్‌లో, జిల్లా స్థాయిలో కమిటీలు వేయండి, అవసరమనుకుంటే అన్ని రాష్ట్రాలను తిరగాలని మన నాగేశ్వరరావుగారు చెప్పారు. అంత అవసరం లేదని నేను అనుకుంటున్నాను. ఇక్కడ వుండే అందరినీ సంప్రదించి, సముచితమైన నిర్ణయాలు తీసుకొని గిరిజనులకు న్యాయం జరిగేలా ప్రయత్నం చేయాలని మనవిచేస్తున్నాను. ల్యాండ్స్‌కు సంబంధించి వేరే ఏమయినా అంటే మరొక రకంగా డిస్ప్యూట్స్ వుంటే వాటిని ప్రక్కన పెట్టండి, అయితే గిరిజనులకు చెందిన

భూముల విషయంలో ఇతర కులాలవారికి ఏవిధంగా ఇస్తున్నామో, అదే పద్ధతిలో గిరిజనుల భూములను ఎవరైతే స్వాధీనం చేసుకున్నారో వారినుంచి తిరిగి యిప్పించాలి. స్వాధీనంలో వున్న వారికి మార్కెట్ రేట్ల ప్రకారం అంటే, యిరిగేటెడ్ ల్యాండయితే రూ. 50 వేల వరకు వుండవచ్చు, మెట్ట పొలం అయితే కొంత తక్కువగా అంటే, రూ. 5 వేలు లేదా పది వేలు ఉండవచ్చు, కాబట్టి మార్కెట్ రేట్ల ప్రకారం ఆ భూములను కొని గిరిజనులకు యిచ్చే విధంగా మనం చర్యలు తీసుకోవాలి. ఇది చాలా ప్రధానమైన విషయం. మరి మంత్రి దేవేందర్‌గౌడ్‌గారు ఏవిధంగా ఈ సమస్యను పరిష్కరిస్తారో చూడాలి.

మీరు ఒక పెద్ద నోట్‌ను యిచ్చారు. సెక్రటరీలు, కలెక్టర్లు యిచ్చిన సూచనలు, సలహాల ఆధారంగా మీరు ఈ నోట్‌ను ప్రిపేర్ చేశారు. గిరిజనులకు, గిరిజనేతరులకు మధ్య రాజకీయాలు పెంచకుండా, వారి సమస్యను శాశ్వతంగా పరిష్కారం చేయాలి. తరతరాలనుంచి దరిద్రం అనుభవిస్తున్నటువంటి గిరిజనుల సమస్యలను పరిష్కరించడానికి చిత్తశుద్ధితో ప్రయత్నం చేయాలి. ఒక అఖిలపక్ష పార్టీ సమావేశాన్ని ఏర్పాటుచేయండి, నిర్ణయాలు తీసుకోండి. మేము కూడా అందుకు సహకరిస్తాం. ఇంతకుముందు ఒక సబ్ కమిటీని కూడా వేశారు. అసెంబ్లీలో చర్చ కూడా జరిగింది. అయితే యింతవరకు ప్రభుత్వం నుంచి ఏటువంటి సమాధానం రాలేదు. ఈ విషయంలో ప్రభుత్వం తాత్సారం చేస్తోంది. ఒక సమస్యను శాసనసభలో చర్చించిన తర్వాత ప్రభుత్వం నుంచి తప్పకుండా రిప్లై రావాలి. మళ్లీ ఆ విషయాన్ని జీరో అవర్‌లోనో, లేకపోతే 304 క్రింద రెయిజ్ చేస్తేనే తప్ప ప్రభుత్వంలో కదలిక రావడం లేదు. ఈ విషయంలో ప్రభుత్వం ఇంతవరకు ఏమీ చేసిందంటే ఒక 'పెద్ద జీరో' అని మనవిచేస్తున్నాను. ఇటువంటి విషయాలలో తాత్సారం పనికి రాదు. అక్కడ కక్షలు పెరుగుతున్నాయి, ఇందులో ప్రభుత్వ విధానమేమిటి? సమాధానం యివ్వ వలసిన బాధ్యత ఉంది. పరిస్థితి ఈ విధంగా వుంటే లా అండ్ ఆర్డర్ చెడిపోతుంది. చూస్తూ ఊరుకుంటే ఎలా? Appeasement policy and indecisive policy is not good for any responsible Government. లా అండ్ ఆర్డర్‌ను మెయిన్‌టెయిన్ చేస్తూ, అందరికీ రక్షణ కల్పించి, ఈ సున్నితమైన సమస్యను పరిష్కరించవలసిందిగా మా పార్టీ తరఫున కోరుతున్నాను.

శ్రీమతి ఎన్. లక్ష్మీపార్వతి:- అధ్యక్షా, గిరిజనులు, గిరిజనేతరుల సమస్యకంటే నా సమస్య ఎక్కువగా ఉంది. ఇంటిదగ్గర సెక్యూరిటీ కోసం, ఇక్కడ గిరిజనుల కోసం పోరాటం. ఇంతకుముందు ఈ గిరిజనుల సమస్య గురించి అనుమతించండని స్పీకర్‌గారిని అడగడం జరిగింది. అదేరోజు 304 క్రింద పర్మిట్ చేయండని కోరాం. ఈ రోజు మీరు నాకు మాట్లాడడానికి అవకాశం యిచ్చినందుకు ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను. గిరిజనుల సమస్యకు సంబంధించి అన్ని పార్టీలు రాజకీయాలకు అతీతంగా దీనిమీద సమగ్రంగా చర్చించవలసిన అవసరం ఉంది.

Sri Gade Venkat Reddy:- I have forgotten one important issue. Don't mistake me. అక్కడ రజకులున్నారు, కమ్మరివారు, ఆర్టిజాన్స్ వున్నారు, హరిజనులున్నారు, వెనుకబడిన తరగతుల వారున్నారు. వాళ్లకు లిమిటెడ్‌గా మాగాణి అయితే రెండున్నర ఎకరాలు, మెట్టయితే అయిదు ఎకరాలు వారి స్వాధీనంలో వుంటే వాళ్లకు కూడా రక్షణ కల్పించాలి. దీన్ని ట్రైబల్స్ కూడా అంగీకరించినట్లు నోట్‌లో చెప్పారు. కాబట్టి ఈ విషయంలో తగు చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

2.10 మ. శ్రీమతి ఎన్. లక్ష్మీపార్వతి:- మేడమ్, సి.పి.ఐ., సి.పి.ఎం. కాంగ్రెస్ పార్టీల నాయకులు అన్ని విషయాల గురించి సమగ్రంగా చెప్పారు. ఇక్కడ ఒక జి.ఒ.ను ప్రభుత్వం పరిశీలించవలసిన అవసరం ఉంది. జి.ఒ.నెం.41, 951లో షెడ్యూల్ ఏరియాలలో రెగ్యులేషన్‌యాక్ట్ అమలులో గిరిజనేతరులు వత్తిడి తెచ్చినపుడు, ప్రభుత్వం స్పందించి తాత్కాలికంగా జి.ఒ.లను వెలువరించడం జరిగింది. ఈ జి.ఒ.లు తాత్కాలిక ఉపయోగానికే తప్ప కోర్టులలో విలువలేదు. జి.ఒ. 951 ద్వారా హరిజనుల, షెడ్యూల్డ్ ఏరియాలలో సేద్యం చేసుకుంటే వారిని తొలగించాలని ఆర్డర్స్ పాస్ చేయడం అయినది. దీనిని రాష్ట్రప్రభుత్వం గుర్తించవలసిన అవసరం ఉంది. ఇటీవల తీవ్రమవుతున్న పరిస్థితుల దృష్ట్యా ప్రభుత్వం త్వరగా స్పందించాలి. షెడ్యూల్డ్ ఏరియాలలో, గిరిజనులు ఉన్నటువంటి ఏరియాలలో గిరిజనేతరులు ఎక్కువగా ఉన్నా, గిరిజనేతరులు ఎక్కువగా ఉన్న ఏరియాలలో గిరిజనులు ఎక్కువగా ఉన్న చోట్ల 1/70 యాక్టు అనువర్తించని చోట్ల కూడా శాంతిభద్రతలు క్షీణించే ప్రమాదకరమైన పరిస్థితి రాబోతుంది. గిరిజనులు, గిరిజనేతరులు అనేది బ్రిటిష్ హయాంలోనే మొదలు అయింది. ఇంతకుముందు నవాబుల కాలంలో ఏజెన్సీ ఏరియాలలో గిరిజనులు, వేరే కులంవారు అని లేకుండా అందరూ ఎంతో సామరస్య జీవనం చేశారు. దానికి ఎన్నో ఉదాహరణలుంటాయి. రెండు వందల సంవత్సరాల క్రితం బ్రిటిషువారు వచ్చినపుడు, గ్లాస్ ఆక్స్‌ఫోర్డ్ అనే అతను అక్కడ సర్వే జరిపి, ఇక్కడ సారవంతమైన భూములున్నాయని అన్నారు. గిరిజనులు అమాయకులు అవడంవల్ల వారు అనేక ఇబ్బందులపాలౌతున్నారు. మధ్యదళారీలు, వారికి వంద లేదా రెండు వందలు రూపాయలు ఇచ్చి ఈ భూములను చౌకగా వ్రాయించుకోవడం జరిగింది. మలేరియా వ్యాధి ఎక్కువగా ఉన్నటువంటి ఏరియాలలో ఒక చట్టంలో సవరణ తీసుకురావాలని మద్రాసు ప్రభుత్వానికి సూచన చేయడం జరిగింది. కెప్టెన్ గ్లాస్‌ఫోర్డ్ సూచన ప్రకారం 1969లో స్వాతంత్ర్యం వచ్చిన తరువాత, 1/70 యాక్టు ప్రకారం భారత రాజ్యాంగం, ఈ షెడ్యూల్డ్ ఏరియాస్, వాటి పరిపాలన, వాటి నిబంధనలు, దీనికి సంబంధించి, గిరిజనులకు సంబంధించి ఒక రూలింగు ఇస్తూ, వారు కమిటీ ద్వారా గవర్నర్, రాష్ట్రపతి కూడా ఈ రూలు పాటించడానికి అవకాశం ఉందని రూలు వేయడం జరిగింది. చట్టంలో మార్పుచేయడం జరిగితే దానిని సక్రమంగా అమలు జరుపలేమని రామయ్యగారు చెప్పారు. చట్టంలో మార్పులు రాకపోతే గిరిజనులు నిలదీసి అడిగే పరిస్థితి లేదనే వాస్తవాన్ని మనం గమనించాలి. ఇన్ని సవరణలు రాబట్టి గిరిజనులకు న్యాయం కలుగలేదు. వారి భూములు ఇంకొకరు తీసుకోవడానికి వీలులేదనే, మనం చట్టాన్ని మార్చుకోవడం వల్ల ఈ పరిస్థితి వచ్చిందని మనం గమనించాలి. చట్టంలో ఉండే లొసుగులను మార్చుకోవడం తప్పుకాదు. 2/70 యాక్టులో కూడా గిరిజనులు అనుభవిస్తున్న సమస్యలను ప్రభుత్వం గుర్తించవలసిన అవసరం ఉంది. ఎన్.టి.ఆర్.గారు ఈ ఇస్యూమీద స్పందించడం జరిగింది. నాకు దీని గురించి బాగా

తెలియకపోయినా కొత్తగూడెం థర్మల్ విద్యుత్‌కేంద్రం ఓపెనింగుకు వెళ్ళినపుడు ఆయన చెప్పారు. ఈ సారవంతమైన భూములను మరొకరు కొనకూడదని, చట్టం రావడంవల్ల, ఈ భూములు నిస్సారంగా ఉన్నాయని, అక్కడ గిరిజనులకు కూడా ఉపయోగం లేకుండా అయిందని, ఏదైనా పరిశ్రమ స్థాపించాలనుకునే వారికి చాలా ఇబ్బందికరమైన సమస్యగా పరిణమించిందని, అందువల్ల దీనిమీద రాజ్యాంగంలో మార్పు తీసుకురావలసిన అవసరం ఉందని ఆయనచెప్పడం జరిగింది. గిరిజనులు పేద వారైనందువల్ల మధ్యదళారీలు మోసం చేయడం జరిగింది. మొదట్లో గిరిజనులు, ఎక్కువగా వలస పోవడం జరుగుతూ ఉండేది. కేవలం పది రూపాయలకోసం తాకట్టు పెట్టి అమ్ముకోవడం జరుగుతూ ఉండేది. 1969వ సంవత్సరం వరకు గిరిజనులు, గిరిజనేతరులు కలిసి సహజీవనం చేస్తూ ఉన్నారు. అంతకుముందు రానటువంటి ఇబ్బందులు ఇప్పుడు ఎందుకు వస్తున్నాయనే దానిని గమనించాలి. వారి మధ్య ఉంటూ, వాళ్ళను రెచ్చగొట్టే వారు తయారయ్యారు. అదే విధంగా డబ్బుకోసం కూడా రెచ్చగొట్టే వారు తయారు అయ్యారు. వారిద్దరు అన్నదమ్ముల లాగ మెలగవలసిన వారి మధ్య ఇటువంటి చిచ్చు రగలటానికి కారణం అయింది. 1/70 యాక్టు ఎవరూ కాదనడం లేదు. గిరిజనేతరులు కూడా కాదనడం లేదు. దానిలో సవరణలు చేయవలసిన అవసరం ఉందని అందరూ అంగీకరించవలసిన విషయం. ఆ యాక్టు ప్రకారం వాళ్ళకు సంబంధించిన భూములు ఎవరు తీసుకున్నా, ప్రభుత్వం ఎందుకు యాక్షన్ తీసుకోవడం లేదు? అప్పుడు బదలాయింపు సీక్రెట్‌గా జరిగేది కాదు. గిరిజనుడి భూమి గిరిజనేతరులు తీసుకునే విషయం ఓపెన్‌గా జరిగేది. కనుక వెంటనే ప్రభుత్వ దృష్టికి తీసుకు వస్తే ప్రభుత్వం యాక్షన్ తీసుకోవడానికి అవకాశం ఉంది. వెంటనే గిరిజనుడికి భూమి హ్యాండోవర్ చేసే అవకాశం ఉంది. బదలాయింపు అంతా జరిగిపోయింది. ఎంతమంది భూస్వాములు ఉన్నారనే విషయం సర్వే చేయవలసిన అవసరం ఉంది. నలుగురు, అయిదుగురు రైతులలో ఒక ధనవంతుడు ఉండవచ్చు. దాదాపుగా గిరిజనులకంటే గిరిజనేతరులు చాలామంది పేదవారున్నారు. వారు చాలా అవస్థలు పడుతున్నారు. షెడ్యూల్డ్ కులాలలో చాలామంది ఇబ్బందులు పడుతున్నారు. వారి పిల్లల పెళ్ళిళ్ళకు, పిల్లలను కాలేజీలలో చేర్పించాలన్నా ఎకరం పొలం అమ్ముకునే పరిస్థితి ఉంది. ఆడపిల్లకు కట్నం ఇవ్వాలంటే, ఈ భూమి వద్దని డబ్బు కావాలని అంటున్నారు. ఇక్కడ పంట వేస్తే, వాళ్ళు వచ్చి దోచుకుపోవడం, ఇటువంటి పరిస్థితులలో గిరిజనులకు వాస్తవం చెప్పి, మీ భూములు మీరు తీసుకోండి. 1969 వరకు చట్టం ప్రకారం గిరిజనేతరులకు సంబంధించిన భూములను వారికి అప్పజెప్పాలి. భూబదలాయింపు గిరిజనులు, గిరిజనేతరుల మధ్య లేకపోతే, 2/70 యాక్టు అవసరం వచ్చి ఉండేది కాదు. అది రాకపోతే గిరిజనులు పూర్తిగా పేదవారు అయ్యే పరిస్థితి వస్తుంది. ఒకప్పుడు వ్యవసాయం చేయలేని పరిస్థితులలో బ్రిటిష్ గవర్నమెంట్ జమీందార్లను పిలవడం జరిగింది. వందల వేల ఎకరాలు అప్పజెప్పి దానినంతా భూములుగా మార్చమని చెప్పడం జరిగింది. తరువాత జమీందారీ వ్యవస్థ పోయింది. సీలింగు క్రింద ల్యాండ్సును గవర్నమెంట్ తీసుకోవడం జరిగింది. వాటిని

పేదవారికి పంచడం జరిగింది. 1/70 యాక్టుప్రకారం ఈ భూమిని ఎవరు కొనకూడదని రూలు వచ్చినపుడు, ఈ భూములను ఎవరు కొన్నారో సర్వే చేస్తే తెలిపోతుంది. 1969 వరకు ఉన్న చట్టాన్ని అమలుచేయండి. గొడవ లేకుండా పోతుంది. ఇది తాత్సారం చేస్తే క్రొద్దీ, ఈ సమస్య జటిలం అవడమే కాకుండా, ఎవరికి వారికి అన్యాయం అయిపోతున్నా మనే భావన కలుగుతుంది. ఈ నెల 15వ తేదీన టి.వి.లో ఒక ఇంటర్వ్యూ చూశాను. ఖమ్మం జిల్లాల్లో ఒక గ్రామంలో గిరిజనులు విల్లమ్ములు ధరించి వెళ్లి, అక్కడున్న పెట్లు కూల్చివేస్తే, గిరిజనేతరులు ఒక స్టేట్‌మెంట్ ఇచ్చారు. వాళ్లు విల్లమ్ములు తీసుకువస్తే, మేము కత్తులు పట్టుకునే పరిస్థితి రాబోతుందని, మేము చేసిన పాపం ఏమిటని అన్నారు. మేము 200 సంవత్సరాల నుంచి ఇక్కడ కాపురాలు ఉంటున్నాము. చట్టప్రకారం గవర్నమెంటు మాకు ఇచ్చింది. గవర్నమెంట్ జి.ఓ. ప్రకారం మమ్ములను వ్యవసాయం చేసుకోమని పిలిస్తేనే మేము వచ్చామని అన్నారు. అందువల్ల మేము చేసిన తప్పు ఏమిటని, మేము అన్యాయం అయిపోతున్నామని, హింసకు హింసే తప్ప ప్రతి మార్గం లేదని అన్నారు. అందువల్ల దీనిని ప్రభుత్వం సీరియస్ విషయంగా గుర్తించవలసిన అవసరం ఉంది. రాజకీయాలకు అతీతంగా, ఈ చట్టంలో ఉన్న లొసుగులను సవరించుకొని, గిరిజనులకు వారి భూములను వారికి అందించాలి. అదేవిధంగా 1969 వరకు ఉన్న చట్టాన్ని అమలుజరిపి గిరిజనేతరులకు కూడా న్యాయం చేయవలసిన అవసరం ఉందని నా అభిప్రాయం.

2.20 మ. శ్రీ వి. సింగన్నదొర(పోలవరం):- మేడమ్ స్పీకర్, ఆంధ్రరాష్ట్రంలోని పశ్చిమగోదావరి జిల్లాలోగల పోలవరం నియోజకవర్గంలోగల మూడు మండలాలలో గిరిజనులు, గిరిజనేతరుల సమస్య చాలా తీవ్రంగా ఉంది. ప్రతిపక్ష సభ్యులు పువ్వాడగారు, పోతూరి రామయ్యగారు, బాల్‌రెడ్డిగారు, గాదె వెంకటరెడ్డిగారు అక్ట్ 1/70కి సవరణ చేయకూడదని గిరిజనులపట్ల వారు చూపిన ఉదార స్వభావంవల్ల వారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ముఖ్యంగా గిరిజనులకు చెందిన భూముల్ని అర్జెంట్‌గా సర్వే చేయించి తొందరగా వారికి అందేలా చూడాలి. కారణం ఏమిటంటే మా మూడు మండలాలలో తీవ్ర పరిస్థితి ఉంది. ఈ దారుణ పరిస్థితి వల్ల మూడు మండలాలలో వ్యవసాయం చేయకుండా వుండడంవల్ల వేలాది ఎకరాల భూమి బీడు భూములుగా మారి పోవడం జరిగింది. ప్రభుత్వం మూడు మండలాలలో జాయింట్ కలెక్టర్‌ను, జిల్లా యంత్రాంగాన్ని పెట్టి సర్వే చేయించి దాదాపు 3 వేల ఎకరాల భూములలో గిరిజనులకు పట్టాలు ఇవ్వడం జరిగింది. అయినా కొన్ని ప్రాంతాలలో స్వార్థపరులు వారి స్వార్థం కోసం గిరిజనులను ప్రలోభపెట్టి బుట్టాయిగూడెం మండలంలోని కంసాలికుంట, దేగులకుంట, పోలవరం మండలంలోని వుడకలకుంట మొదలైనచోట్ల పట్టాలు ఇచ్చిన భూములలో కూడా గిరిజనులు దున్నకుండా చేస్తున్నారు. ఈ పరిస్థితులలో చట్టంలోని నిబంధనల గురించి పెద్దలంతా వివరంగా చెప్పడం జరిగింది. అందువల్ల నేను వివరాల్లోకి

పోను. అయితే ఆనాటినుంచి కూడా మా గిరిజన ప్రాంతంలో మేము గిరిజనేతరులతో కలిసి అన్నదమ్ములలాగా సహజీవనం చేస్తున్న సమయంలో కొన్ని ఇబ్బందులు వచ్చాయి. ఆనాడు ఏజెన్సీ ప్రాంతంగురించి 1964లో గ్లాస్‌ఫోర్డ్‌గారు మద్రాసు ప్రభుత్వానికి ఒక సమగ్రమైన నివేదికను పంపడం జరిగింది. ఆ రిపోర్టు ప్రకారం అప్పర్ గోదావరి ప్రాంతంలో 1,88,014 ఎకరాల భూమి రైతుల అధీనంలో గిరిజనులు కానీ లేక గిరిజనేతరులైన రైతుల అధీనంలోగానీ వుండింది. ఆనాడు 10 లక్షల 73 వేల 599 ఎకరాల ప్రభుత్వ బంజరు భూమి వున్నట్లుగా గ్లాస్‌ఫోర్డ్‌గారు నివేదిక పంపించారు. 1839లో ఏజెన్సీ ప్రాంతాన్ని అభివృద్ధి చేయాలన్న ఉద్దేశంతో అప్పటి ప్రభుత్వాలు పునరాలోచన చేసి ఈ భూముల్ని బ్రిటీష్‌వారు ముఠాదారులకు, మాళీలకు, జమీందారులకు అప్పగించి, వారి ద్వారా ఆ ప్రాంతంలో ఉన్న గిరిజనులు, గిరిజనేతరులకు అన్ని హక్కులు కల్పించి పట్టాలు ఇవ్వడం జరిగింది. అప్పటినుంచి గిరిజనులు, గిరిజనేతరులు ఏజెన్సీ ప్రాంతంలో వుండడం జరిగింది. అయితే ఈనాడు ఏజెన్సీ ప్రాంతంలో తలెత్తిన ఉద్రిక్తతలకు కారణం ఏమిటంటే 1970లో తెచ్చిన చట్ట సవరణలో ప్రిజెంప్షన్ క్లాజ్‌ను ప్రవేశపెట్టడం జరిగింది. దేశంలోని కేంద్రపాలిత ప్రాంతాలతో సహా 32 రాష్ట్రాలు వుంటే 26 రాష్ట్రాలలో గిరిజనులు వున్నారు. కేవలం 6 రాష్ట్రాలలో మాత్రం గిరిజనులు లేరు. గోవా, హర్యానా, పంజాబ్, చండీఘర్, ఢిల్లీ, పాండిచ్చేరి – ఈ 6 రాష్ట్రాలలో గిరిజనులు లేరు. కేంద్రపాలిత ప్రాంతాలల్లో కలిపి వెరసి మొత్తం 26 రాష్ట్రాలలో గిరిజనులు వున్నారు. అయితే 26 రాష్ట్రాలల్లోనూ ఎక్కడాలేని విధంగా ఈ ప్రిజెంప్షన్ క్లాజ్ అనేది ఒక్క ఆంధ్ర రాష్ట్రంలోనే ఉంది. ప్రిజెంప్షన్ క్లాజ్ వుండడంవల్ల గిరిజనులు, గిరిజనేతరుల మధ్య ఉద్రిక్త వాతావరణం ఏర్పడింది.

చైయిర్‌పర్సన్:– ముగించండి...

శ్రీ పి. సింగన్నదొర:– మా ప్రాంతంలో జరుగుతోంది. వివరంగా చెప్పాలి, పది నిమిషాల టైం ఇవ్వండి. ఉద్రిక్త పరిస్థితి వుంది కాబట్టి స్పెషల్ డ్రైవ్ పెట్టి గిరిజనులకు చెందవలసిన భూముల్ని తొందరగా సర్వేచేయించి గిరిజనులకు రావలసిన భూముల్ని గిరిజనులకు అప్పగించాలి. ఇక ఎల్.టి.ఆర్. కేసులన్నింటినీ ప్రత్యేక కోర్టులు ఏర్పాటు చేసి తొందరగా డిస్పోజ్ చేయాలి. ఇక 1962లో గ్లాస్‌ఫోర్డ్ నివేదిక ఇవ్వడం జరిగింది. అప్పటినుంచి ఎవరైతే గిరిజనులు టైటిల్ డీడ్స్ కలిగివున్నారో వారందరికీ రక్షణ కల్పించ వలసిన అవసరం ఉంది. నాకంటే ముందు మాట్లాడిన కొంతమంది పెద్దలు బలహీన వర్గాల వారికి, దళితులకు రక్షణ కల్పించాలని అన్నారు. మంగళ్ళు, చాకళ్ళు ఇలాంటివారికి వృత్తిరీత్యా కొన్ని ఇనాములు వున్నాయి. ఆనాటినుంచి జమీందార్లుగాని, ప్రభుత్వంగాని, ముఠాదార్లుగాని వారికి ఇనాములు ఇచ్చారు. ఆ ఇనాము భూముల విషయంలో కూడా ఇప్పుడు ఇబ్బందులు కలుగుతున్నాయి. ఇనాముభూముల్ని కూడా దున్ననివ్వడం లేదు. వారికి కూడా రక్షణ కల్పించాలి. పెద్దలు బాల్‌రెడ్డిగారు, లక్ష్మీపార్వతిగారు,

గాదె వెంకటరెడ్డిగారు చెప్పారు. 2 1/2 ఎకరాల పల్లం, 5 ఎకరాల మెరక వున్న బలహీన వర్గాలవారి భూములు కాపాడాలన్నారు. చట్టంలో మార్పురానిదే వారికి ఏ విధంగా ఇప్పించ గలరు? ఎందుకంటే వారు ప్రభుత్వం వద్దకు, జి.సి. కార్పొరేషన్ వద్దకు లేదా బ్యాంకుకు అప్పుకోసం వెళ్ళాలంటే పట్టా వుండాలి. చట్టంలో మార్పు లేనిది అది ఎట్లా సాధ్యమౌతుంది? వారికి అన్ని విధాలుగా హక్కు కల్పించే విధానం ఎట్లా సాధ్యమౌతుందో పెద్దలందరూ ఆలోచించాలని తమద్వారా మనవిచేస్తున్నాను. ఇక గాదె వెంకటరెడ్డిగారు ఇతర రాష్ట్రాలకు వెళ్ళవలసిన అవసరంలేదన్న అభిప్రాయాన్ని వ్యక్తపరిచారు. ఇతర రాష్ట్రాలకు వెళ్ళవలసిన అవసరం ఉంది. ఎందుకంటె 26 రాష్ట్రాలలోనూ గిరిజన ప్రాంతాలు వుంటే అక్కడి పరిస్థితులు ఎలా వున్నాయి. మన దగ్గర పరిస్థితి ఏమిటో తెలుసుకోవలసిన అవసరం ఉంది...

ఛెయిర్‌పర్సన్:— మీరు ట్రయిబల్ వెల్ఫేర్ కమిటీలో వెళ్ళవచ్చు...

శ్రీ పి. సింగన్నదొర:— కేరళ రాష్ట్రంలో గిరిజనుల పరిస్థితి ఏమిటి? ఇతరవాళ్ళ వారి పరిస్థితి ఏమిటి అనేది తెలుసుకోవలసిన అవసరం ఉంది. మన దగ్గర చట్టం వచ్చి ఇన్ని సంవత్సరాలైనా సరిగ్గా ఇంప్లిమెంట్ కాకపోవడంల్ల వేలాది మంది గిరిజన రైతులు నష్టపోతున్నారు. అందువల్ల మనం ఇతర రాష్ట్రాలలో పర్యటన చేసి అక్కడ గిరిజనుల హక్కుల్ని ఏ విధంగా కాపాడుతున్నారు. అక్కడ గిరిజనులకు ఏ రకంగా ప్రొటెక్షన్ కల్పిస్తున్నారు. గిరిజనేతరులకు ఏ రకంగా ప్రొటెక్షన్ కల్పిస్తున్నారు అనేది తెలుసుకోవలసిన అవసరం ఉంది. మన రాష్ట్రంలోని 9 జిల్లాలలో అన్నింటికంటే ఎక్కువగా నా నియోజకవర్గంలోని మూడు మండలాలలో విపరీత స్థాయిలో ఉద్రిక్త పరిస్థితి ఉంది. పెద్దలు రామయ్యగారు చెప్పారు. వారు అన్నట్లు స్టేటస్‌కో అక్కరలేదు. భూముల్ని ప్రభుత్వం వారి హాండోవర్ చేసి 144 సెక్షన్ పెట్టి వ్యవసాయం చేయించాలి అంటున్నారు. ఒకప్రక్క పోలీసులు అక్కరలేదు అంటున్నారు. మరోప్రక్క 144వ సెక్షన్ పెట్టాలంటున్నారు. ఇది ఎట్లా సాధ్యం. ఒకప్రక్క పోలీసులు అవసంర లేదంటారు. ఇంకొక ప్రక్క 144 సెక్షన్ అంటారు. ట్రయిబల్ ల్యాండ్స్‌కి రక్షణ కావాలి. గ్రాఫ్‌ఫోర్డ్ రిపోర్టును పరిశీలించాలి..

ఛెయిర్‌పర్సన్:— ఇక ముగించండి.

శ్రీ పి. సింగన్నదొర:— స్టేటస్‌కో మెయిన్‌టెన్ చెయ్యాలి. ఉద్రిక్తత ఉంది. లా అండ్ ఆర్డర్ మెయిన్‌టెయిన్ చెయ్యాలి. వ్యవసాయం జరిగేలా చూడాలని మనవిచేస్తున్నాను.

శ్రీ బి. దేవేందర్‌గౌడ్:– అధ్యక్షా, ఈ రోజు ఈ ట్రైబల్, నాన్ ట్రైబల్ సమస్యమీద అన్ని రాజకీయ పార్టీలనాయకులు ఈ రోజు కొన్ని సూచనలుచేశారు. ఈ సమస్య ఈనాడు క్రొత్తగా వచ్చింది కాదు. అనేక సంవత్సరాలుగా చారిత్రాత్మకంగా అక్కడ స్థానికంగా గల పరిస్థితులకు అనుగుణంగా ప్రభుత్వాలు అన్నీ కూడా సామాజిక న్యాయాన్ని చెయ్యడానికి ప్రయత్నం చేశాయి. దానికి అనుగుణంగా చాలా చట్టాలు తేవడం జరిగింది. అయితే ఈ మధ్యకాలంలో ఏజెన్సీ ఏరియాలలో చాలా ఉద్రిక్త పరిస్థితులు రావడం, వాటిని పరిష్కరించడానికి ప్రభుత్వం కూడా చాలా సందర్భాలలో అన్ని రాజకీయ పార్టీల సలహాలు, సూచనలు మొదటినుంచీ కూడా కోరుతూనే ఉంది. ఇది చాలా జటిలమైన సమస్య. ఇమ్మీడియెట్‌గా ఒక్కసారిగా డెసిషన్ తీసుకుంటే పరిష్కారం అయ్యేది కాదు. కనుకనే ఒక క్యాబినెట్ సబ్‌కమిటీ వేశాము. ముఖ్యంగా పశ్చిమగోదావరి జిల్లాలో ఈ గొడవలు ఎక్కువయిన తరువాత వేశాము. సబ్ కమిటీలో మేము నాలుగుసార్లు మీట్ అయినాము. హైదరాబాదులోని పొలిటికల్ పార్టీస్‌తో చర్చించాము. ఆ తరువాత సమావేశానికి డి.జి.పి. చీఫ్ సెక్రటరీ, సంబంధిత ఎస్.పి., కలెక్టర్స్‌ను పిలిచి చాలా సుదీర్ఘంగా చర్చించిన తరువాత కొన్ని గైడ్‌లైన్స్ ఫ్రేం చేశాము. ముఖ్యమంత్రిగారు స్వయంగా రెండుసార్లు రాజకీయ పార్టీల సమావేశం పెట్టారు. మొన్న కూడా ఒక సమావేశం పెట్టారు. ఈ ప్రభుత్వం ఈ సమస్యకు అత్యంత ప్రాధాన్యతను ఇస్తోంది. కాకపోతే సమస్య జటిలతను దృష్టిలో పెట్టుకుని ఎవరికీ అన్యాయం జరగకుండా ప్రశాంత వాతావరణంలో సమస్య పరిష్కారం జరగాలనే ప్రయత్నం చూస్తోంది. క్యాబినెట్ సబ్‌కమిటీ మీట్ అయిన తరువాత, అన్ని రాజకీయ పార్టీలతో చర్చించిన తరువాత, గైడ్‌లైన్స్ కొన్ని పెట్టాము. వాటిప్రకారం ఆల్‌పార్టీస్ కమిటీని వెయ్యాలని అనుకున్నాము. జిల్లా స్థాయిలోనే కాకుండా గ్రామస్థాయిలో కూడా ఆల్ పార్టీస్ కమిటీస్ పెట్టాలని, స్పష్టంగా కలెక్టర్లకు ఆదేశాలు ఇచ్చాము. ఇదేకాకుండా ముఖ్యంగా వెస్ట్ గోదావరి జిల్లాలో 101 గ్రామాలున్నాయి. పోలవరం, బుట్టాయిగూడెం, జీలుగుమిల్లి వంటివి ఉన్నాయి. 101 గ్రామాలలో కమిటీలను వేయించిన తరువాత కంప్లీట్‌గా ల్యాండ్ వెరిఫికేషన్ చెయ్యాలని చెప్పాము. టోటల్‌ల్యాండ్ వెరిఫికేషన్ జరగకపోతే ఈ సమస్య పరిష్కారం కాదని అనిపించింది. అధికారులు, ఫీల్డ్ లెవెల్‌లో ఆఫీసర్స్, అన్ని రాజకీయ పార్టీలవారి అభిప్రాయాలు తీసుకున్న తరువాత మొత్తం ఈ వెరిఫికేషన్ స్టార్ట్ చెయ్యాలని చెప్పడం జరిగింది. దాని ప్రకారం మ్యాప్స్ తయారుచెయ్యమని చెప్పాము. గ్రామలవారీగా అడంగల్ టోటల్‌గా పబ్లికేషన్ చెయ్యాలని చెప్పాము. ఏ సర్వే నెంబర్‌లో ఎవరు పొసెషన్‌లో ఉన్నారు. వారికి ఉన్న హక్కులు ఏమిటి అనేది స్పష్టంగా ప్రిపేర్ చెయ్యాలని చెప్పాము. టాంటాం వేసి, విలేజెస్‌కు అధికారులు వెళ్ళి పూర్తిగా అడంగల్ వివరాలు, వెరిఫికేషన్, సర్వే నెంబర్‌వారీగా చేస్తే పరిష్కారం అవుతుందని చెప్పాము. విలేజ్ సమావేశాలలో ఏదయినా అబ్జెక్షన్ వస్తే రికార్డు చెయ్యాలని చెప్పాము. ఆ ప్రకారం మన రికార్డ్స్ ఏం చెబుతున్నాయో, పరిస్థితులు వాటికి ఇంకొక రకంగా ఉంటే, మ్యాప్స్ చూసుకునే అవకాశం ఇవ్వాలని చెబుతున్నాము. ఆ విధంగా వెరిఫికేషన్ ప్రారంభించాము. మొత్తం 38 చోట్ల ట్రైబల్

విలేజెస్ ఉన్నాయి. నాన్ ట్రైబల్స్ లేనివి ప్రక్కన పెట్టి 63 గ్రామాలలో ఈ కార్యక్రమం ప్రారంభించాము. 15 గ్రామాలలో టోటల్ వెరిఫికేషన్ అయింది. 34 గ్రామాలలో విలేజ్ మ్యాప్స్ తయారయినాయి. 15 గ్రామాలలో ఆల్‌మోస్టు అడ్వాన్స్ స్టేజ్‌లో ఉండి, కంప్యూటరైజేషన్ స్టేజ్‌లో ఉంది. అక్కడి ప్రజలు బాగానే సహకరిస్తున్నారు. కొన్ని ప్రాంతాలలో అక్కడక్కడా కొన్ని ఇబ్బందులు ఉన్నాయి. ఇప్పటికి 3437 ఎకరాలలో ల్యాండ్ వెరిఫికేషన్ అయింది. 2383 ఎకరాలు ట్రైబల్స్‌కు పంచాలి. నాన్ ట్రైబల్ ఆక్యుపేషన్‌లో ఉంటే వాటిని తీసుకుని ఎలిజిబుల్ ట్రైబల్స్‌కు ఇవ్వడం జరుగుతుంది. ఈ మధ్య ఖమ్మంజిల్లాలో సమస్య బయలుదేరింది. అక్కడి అధికారులకు చాలా స్పష్టంగా చెప్పాము. వెస్టు గోదావరిలో ఫాలో అయిన విధానమే ఫాలో కావాలని చెప్పాము. దాని ప్రకారం మాకు తెలిసిన సమాచారం మేరకు 1613 ఎకవరాలు నాన్ ట్రైబల్స్ నుంచి తీసుకుని ట్రైబల్స్‌కు ఇచ్చాము. ఇంకా సర్వే జరుగుతోంది. ఈ విధంగా చట్టప్రకారం పరిష్కారం చేపట్టి, కార్యక్రమాలు చేపడుతూ, సమస్య పరిష్కరించడానికి ప్రయత్నం చేస్తున్నాము. అయితే ఇక్కడ కొన్ని ఇబ్బందులున్నాయి. 1/70 యాక్టు ఉంది. ప్రెసిడెంట్ ప్రొమల్గేషన్. ఇక్కడ మనం నిర్ణయించినా వెంటనే మార్చే పరిస్థితి లేదు. ఏ విధంగా పరిష్కారం చెయ్యాలి అనే దానికి పెద్దలు చెబుతున్నది ఒకటే. అక్కడ ఎస్.సి.లు, వీకర్ సెక్షన్స్ వారు 5 ఎకరాలకు తక్కువగల ట్రైబల్స్ ఉన్నారు. నిరుపేదలు ఉన్నారు. వారిని డిస్టర్బ్‌చేస్తే, సాంఘిక సమస్యలు వస్తున్నాయి. వారిని డిస్టర్బ్ కాకుండా ప్రయత్నం చెయ్యాలి. ముఖ్యమంత్రిగారి మీటింగ్‌లో రాజకీయ పార్టీలవారు ఒక కన్‌క్లూజన్‌కు రావడం జరిగింది.

2.40 మ. పెద్దలు గాదె వెంకటరెడ్డిగారు, రామయ్యగారు, పువ్వాడ నాగేశ్వరరావుగారు లక్ష్మీపార్వతిగారు ప్రతి ఒక్కరు కూడా 2 1/2 ఎకరాల గురించి చెప్పారు. అందరూ యునానిమస్‌గా ఉంటే మాకు అభ్యంతరం లేదు. ఎన్నో సంవత్సరాలుగా చరిత్రాత్మకంగా ఉన్న పేద వారున్నారు. వారి చేతులలో ల్యాండ్స్ ఉన్నాయి. వారిని డిస్టర్బ్ చేయడానికి వీలులేకుండా ఏమి చేస్తే బాగుంటుందో ఆలోచన చేసి మనం ఇంటర్నల్‌గా గ్రామ స్థాయిలోనే పరిష్కారం జరిగేట్లు ప్రయత్నం చేయాలని అందరమూ కూడా ఏకాభిప్రాయంగా ఉన్నాము. ప్రభుత్వం కూడా దానికి అంగీకరిస్తూ, ఏ విధంగా చేస్తే బాగుంటుందో ఆలోచన చేసి మనం పేదల హక్కులను రక్షించాలని చెప్పి భావిస్తున్నది. అదే విధంగా మనం ల్యాండ్ పర్చేజింగ్ స్కీమ్ ఒకటి ప్రవేశపెట్టాలని గౌరవ ముఖ్యమంత్రిగారు అంగీకరించారు. నాన్ ట్రైబల్స్ ఎవరైనా భూమి అమ్ముకుంటే, ఐ.టి.డి.ఎ.ల ద్వారా కాని ప్రభుత్వం ఇంకా కొంత నిధులు ఏర్పాటు చేసి ఆ భూమి కొనుక్కుని మళ్ళీ ట్రైబల్స్‌కు ఇచ్చే విధంగా కొంత ఏర్పాటు చేస్తాము. నాన్ ట్రైబల్స్ తమ భూములను అమ్ముకుపోతాము అంటున్నారు. ప్రభుత్వం వాటికి సమగ్రంగా ఒక స్కీము తయారు చేస్తున్నది. దానికి ఐ.టి.డి.ఎ. నిధులు కాని ఇంకా ఏ నిధులు కాని క్రియేట్ చేయాలని మేము భావిస్తున్నాము.

హౌస్ కమిటీ వేయాలని అన్నారు. మాకు అభ్యంతరం లేదు. కాని హౌస్ కమిటీ ఏమి చేస్తుంది. కాంగ్రెస్‌పార్టీ కాని, మిగతా పార్టీలు కాని అందరూ యునానిమస్‌గా ఉంటే మాకు కమిటీ వేయడానికి ఎలాంటి అభ్యంతరం లేదు. ఆ నిర్ణయం మీకు వదిలి పెడుతున్నాము. మరి నిర్ణయం తీసుకోండి. అదే విధంగా రామయ్యగారు ఒక సూచన చేశారు. ప్రత్యేక నాగేశ్వరరావుగారు చెబుతూ, ఐ.టి.డి.ఎ. ద్వారా రెండున్నర ఎకరాలు వెట్ ల్యాండ్, 5 ఎకరాలు డ్రై ల్యాండ్ ఉన్న వారిని డిస్టర్బ్ చేయకూడదన్నారు. నేను ఇంతకు ముందే మనవిచేశాను. హౌస్‌కమిటీ ఇంతకుముందు చెప్పినట్లు మీకే వదిలిపెడు తున్నాను. రామయ్యగారు ఒక సూచన చేశారు. ఎన్నో సంవత్సరాలుగా పేద గిరిజనులు ఉన్నారు. గిరిజనులకు ప్రభుత్వపరంగా ఎలాంటి యాక్షన్ తీసుకోనందుకు వారంతట వారు స్వయంగా భూములు తీసుకోవడానికి మొదలు పెడుతున్నారని అంటున్నారు. అది ఏ మాత్రం అంగీకరించము. ఇక్కడ మేము చాలా స్పష్టంగా ఉండవలసిన అవసరం ఉంది. 145 పెట్టమని అడుగుతున్నారు. మరి కాంప్లికేటెడ్ ల్యాండ్ ఏవయినా స్పెసిఫిక్‌గా ఉంటే అక్కడ పెట్టడానికి మాకు అభ్యంతరం లేదు. డిస్‌ప్యూట్ వచ్చిన ప్రతి చోటా 145 పెట్టడం మొదలుపెడితే ఎంక్వైర్ ఏజెన్సీ 145 పెట్టవలసి వస్తుంది. అది ఫీల్డ్ ఎక్స్‌పీరియన్స్ అని ఈ సందర్భంలో మనవిచేస్తున్నాను.

గవర్నమెంట్ ఎక్కడైతే 145 పెడుతుందనే మెసేజ్ ఇస్తుందో ప్రతి ల్యాండ్ దగ్గరకు పోయి గొడవ చేయడం మొదలుపెడతారు. ఆ విధంగా చేయడం మొదలుపెడితే టోటల్ ఏజెన్సీ ప్రాంతం డిస్టర్బ్ అవుతుంది. ఎంక్వైర్ సర్వే మొదలు పెట్టాము. కావాలంటే స్పీడప్ చేద్దాం. అవసరం అయితే ఇంకా కొంతమంది అధికారులను పంపించి త్వరగా దానిని కంప్లీట్ చేసుకుందాము కాని డిస్‌ప్యూట్ ఏరియాలకు మొత్తం 145 డిక్లేర్ చేస్తే కాంప్లికేట్ అవుతుంది.

శ్రీ పాయం రామయ్య:– ఏరియా అంతా 145 పెట్టమని కాదు. డిస్‌ప్యూట్ ఐడెంటిఫై చేసినపోట గవర్నమెంట్ స్వాధీనం చేసుకుని మీకు అవసరం అయితే పెట్టమని చెప్పాము. నేను మంత్రిగారికి క్లారిటీ కోసం చెబుతున్నాను.

ఛెయిర్‌పర్సన్:– మినిస్టర్‌గారి రిప్లయ్ అయిన తరువాత క్లారిఫికేషన్‌లో చెప్పండి.

శ్రీ పాయం రామయ్య:– నేను చెప్పిన దానిని పొరపాటుగా అర్థం చేసుకున్నారు. నేను క్లారిటీ ఇవ్వాలనుకున్నాను. డిస్‌ప్యూట్ వచ్చి ఇది మా భూమి అని గిరిజనులు కోరినా, ఒక భూస్వామి ఇది నా భూమి నేను అమ్ముకుంటానని గొడవ పెడితే ఏళ్లూ, పూళ్లూ విచారణ చేసేవరకు రావద్దు అంటే ఏమిటి అర్థం? అందుకని గవర్నమెంట్ చేతులలో పెట్టుకోండి. మీకు ప్లెండింగ్ ఉంది. అది త్వరగా విచారణ చేయడానికి ఉంటుంది. అక్కడ అవసరం అయితే 145 పెట్టుకోమని చెప్పాను.

శ్రీ టి. దేవేందర్‌గౌడ్:– గ్రామ కమిటీలు ఏర్పాటుచేశాము. గ్రామాలవారీగా వెరిఫికేషన్ చేస్తున్నాము. అధికారులే గ్రామాలకు వెళుతున్నారు. తహసీలు ఆఫీసులో చేసే

విధంగా కాకుండా గ్రామ చావడిలో కూర్చుని కంప్లీట్ విలేజర్స్‌ని పిలిపించి చేస్తున్నారు. వారు స్పష్టంగా చెబుతున్నారు. ఈ పర్టిక్యులర్ సర్వే నెంబరులో వీరి పేర్లు ఉన్నాయి. మిగతా గవర్నమెంట్ ల్యాండ్ అని అంటున్నారు. ఎవరైనా గవర్నమెంట్ ల్యాండ్ ఆక్యుపై చేసి ఉంటే వారిమీద ఇమీడియట్‌గా చర్య తీసుకుని అక్కడ నుంచి తీయించి ట్రైబల్స్‌కి ఇప్పించడం జరుగుతోంది. ఆ విధంగా ఐడెంటిఫై చేసిన ల్యాండ్స్ అక్కడ నుంచి తీయించ డానికి ఇబ్బందులు పెడుతుంటే మీరు అన్నట్లు ఆ టైటిల్ ప్రూవ్ చేసేంతవరకు 145 పెట్టవచ్చు కాని టోటల్‌గా 145 పెడితే బాగుండదని నా అభిప్రాయం. మేము చాలా స్పష్టంగా చెబుతున్నాము. లా ఆఫ్ ల్యాండ్ చట్టం ఏదయితే ఉన్నదో ఆ చట్టం అమలు జరగాలి. చట్టానికి వ్యతిరేకంగా ఎవరున్నా ఏమాత్రం దానిని మేము అంగీకరించము. ఎవరికి వారు తమ ఇష్టం వచ్చినట్లు ఏజెన్సీ ఏరియాలో ఏ కార్యక్రమాలు చేసినా ప్రభుత్వం అంగీకరించదని చాలా స్పష్టంగా ఈ సందర్భంలో తెలియజేస్తున్నాను. ఏదయినా ఉంటే ప్రభుత్వ దృష్టికి తెస్తే దానిపైన చర్య తీసుకుంటాము. గవర్నమెంట్ మెషినరీ ఉంది. ఇంకా కావాలంటే నలుగురు అధికారులను పెడతాము. కావలసిన ఇమీడియట్ చర్య తీసుకోకపోతే చెప్పండి. మేము అక్కడ యాక్షన్ తీసుకుంటాము. ఎవరికి వారు రాజకీయ పార్టీలు ముందుకుపోయి ఈ సమస్యను ఇంకా జటిలం చేస్తామంటే వుయార్ నాట్ గోయింగ్ టు అగ్రీ ఫరిట్. నేను చాలా స్పష్టంగా తెలియజేస్తున్నాను. మీ అందరి సమక్షంలో తెలియజేస్తున్నాను. రాజకీయ పార్టీల వారమందరమూ కూర్చుందాము. కాకపోతే మీ కమిటీలున్నాయి. మీ పార్టీ ప్రతినిధులు ఉన్నారు. విలేజ్ కమిటీలున్నాయి. జిల్లా కమిటీలున్నాయి. రాష్ట్రస్థాయిలో మనం అందరమూ కూర్చుని మాట్లాడవాము. ఎవరూ కూడా తమ చేతులలోకి మాత్రం చట్టం తీసుకోవడానికి ప్రభుత్వం అంగీకరించదని చాలా స్పష్టంగా ఈ సందర్భంలో చెప్పదలచుకున్నాను. మీరు ఒక సజెషన్ ఇచ్చారు. 2 1/2 ఎకరాలు, 5 ఎకరాలు పేదవారి పేర, నాన్ ట్రైబల్ చేతిలో ఉన్నా డిస్టర్బ్ చేయకూడదన్నారు. ఇన్‌క్లూడింగ్ సి.పి.ఎమ్ యునానిమస్‌గా ప్రతిపాదనలు ఇచ్చారు. అలాంటి విషయంలో యూనిటీగా ఉన్న దగ్గర ఫర్వాలేదు. కాని ఇంకో రకంగా ఈ సమస్య జటిలం చేస్తామంటే మంచి పద్ధతి కాదు. ఇది చాలా క్రిటికల్ సమస్య. దీనిని అందరమూ అర్థం చేసుకుని ఏదోరకంగా పరిష్కారం చేసుకుందాము. ట్రైబల్స్ గురించి మా అందరికి బాధ్యత ఉంది. మొట్టమొదటిసారిగా మా ప్రభుత్వం వచ్చిన తరువాత 1253 మంది వి.ఎ.ఓ.లను ఓన్లీ ట్రైబల్స్‌ను అపాయింట్ చేశాము. ట్రైబల్స్‌కి న్యాయం చేయాలని రికార్డులు సక్రమంగా ఉండాలని వారిలో చదువుకున్న పిల్లలను సెలక్టు చేసి ఈనాడు ట్రైబల్స్‌ను వి.ఎ.ఓ.లుగా పెడుతున్నాము. కొన్ని సమస్యలు మిగతావారు సృష్టిస్తున్నారనే ఉద్దేశ్యంతో న్యాయం చేయడానికి ఆ విధంగా ప్రయత్నం చేద్దాం. చట్టానికి అనుగుణంగా చట్టపరిధిలో ఈ సమస్య పరిష్కారం చేయడానికి మనం ప్రయత్నం చేయాలని మిమ్మలను కోరుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- ఇక్కడి విషయం గిరిజన, గిరిజనేతరులకు సంబంధించి చాలా సీరియస్ సమస్య. ఇంతకు ముందు కూడా పోలవరం మండలంలో ఫైరింగ్ జరిగింది. పోలీసువారు ఫైరింగ్ చేస్తుంటే గిరిజన మహిళ చనిపోవడం జరిగింది. గిరిజనులు కూడా పెద్ద ఎత్తున ఆందోళన చేస్తున్నారు. అదే విధంగా గిరిజనేతరులు అందరూ కూడా ఆందోళన చేసి ఎమ్.ఆర్.ఓ. ని 6 రోజులపాటు రూమ్‌లో పెట్టి లాక్ చేయడం జరిగింది. దేవేందర్‌గౌడ్ గారు మంచి ఉపన్యాసం చేశారు. గిరిజనులను బాగా వి.ఎ.ఓ.లుగా రిక్రూట్ చేశామని చెప్పడం జరిగింది. తెలుగుదేశం ప్రభుత్వంలో ముఖ్యంగా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయిన తరువాత నేను గమనించిన విషయం. తీవ్రమైన విషయాలు, ఆందోళనకరమైన విషయాలు వచ్చినప్పుడు మాకన్నా ప్రతిపక్షాల కన్నా ముందు రియాక్ట్ అవుతారు. కాని కార్యక్రమం చేసే విధానంలో అడ్రస్ ఉండదు. అదే విధంగా పోలవరంలో పోలీసువారు ఫైరింగ్ చేసినప్పుడు ఒక గిరిజన మహిళ చనిపోవడం జరిగింది. గిరిజనులకు, గిరిజనేతరులకు గొడవలు, తగాదాలు మొదలయ్యి కొట్టుకోవడం జరిగింది. పోలీసువారు అర్ధరాత్రి ఫైరింగ్ చేయడం జరిగింది. అలాంటి సమయంలో సమస్య పరిష్కారం కావడానికి ముఖ్యమంత్రిగారు క్యాబినెట్ సబ్‌కమిటీ వేశారు. వారిచ్చిన లిస్ట్ ప్రకారం దేవేందర్‌గౌడ్‌గారున్నారు. గిరిజన శాఖామంత్రి ఉన్నారు.

2.50 మ. మీరు ఏర్పాటు చేసిన కేబినెట్ ఇంతవరకు ఉన్నత విద్యాశాఖమంత్రి బాలయోగిగారు కూడా సభ్యులుగా ఉన్నారు. అయితే మొన్న జరిగిన పార్లమెంట్ ఎన్నికలలో ఆయన నెగ్గి స్పీకర్‌గా కూడా ఎంపికయ్యారు. తర్వాత కేబినెట్ సబ్‌కమిటీ సభ్యత్వానికి, శాసనసభ సభ్యత్వానికి అదేవిధంగా మంత్రిపదవికి రాజీనామా చేసినప్పటికీ ఆయన ఇంకా కమిటీలో సభ్యులుగా కొనసాగుతున్నట్లు చూపిస్తున్నారు. గిరిజనులు, గిరిజనేతరుల సమస్యకు సంబంధించి 45 రోజుల్లో రిపోర్టు సబ్‌మిట్ చేస్తామని చెప్పారు. అసలు సబ్‌కమిటీ సమస్య వచ్చిన ప్రాంతాలకు వెళ్ళలేదు. ఇక మీరు ఏ విధంగా సమస్యను పరిష్కరిస్తారు? పోలవరం గిరిజన ప్రాంతంలో ఈ సంఘటన జరిగింది. సబ్‌కమిటీ అక్కడికి వెళ్ళి చూడలేదు. రిపోర్ట్ తయారుచేయలేదు.

ఛెయిర్‌పర్సన్:- మీరు క్లారిఫికేషన్స్ అడగండి. వేరే విషయాలు చర్చించవద్దు.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- వాస్తవాలు చెబితే కూడా తప్పంటే ఎలా? ఈ సమస్యను చట్టప్రకారం పరిష్కరిస్తామని అంటున్నారు. అయితే సమస్య సమస్యగానే మిగిలిపోయింది. ఇందాక మా పార్టీ అభిప్రాయాన్ని పెద్దలు వెంకటరెడ్డిగారు చెప్పారు. సమస్యను పరిష్కరించడానికి కేబినెట్ సబ్‌కమిటీ వేశారు. స్పాట్‌కు వెళ్ళి చూడండి, విషయాలను సేకరించండి, చట్టరీత్యా చర్యలు తీసుకోవడానికి మీకు అధికారాలున్నాయి. గిరిజనులకు, గిరిజనేతరులకు మధ్య వున్న భూసమస్యను పరిష్కరించడానికి ప్రయత్నం చేయండి. ఎవరెవరికి భూములు యివ్వాలో నిర్ణయించండి. అవసరమైతే ఒక హౌస్ కమిటీని వేయండి. స్పాట్‌కు వెళ్ళి వచ్చిన తర్వాత మీరు తీసుకున్న నిర్ణయాలు ఏమిటో మాకు తెలియజేయండి.

ఈ సమస్యను ఏ విధంగా పరిష్కరిస్తారో చెప్పండి. అసలు అక్కడికి కేబినెట్ సబ్‌కమిటీకి వెళ్తుందా, లేదా? లేకపోతే అక్కడికి ఇంతకుముందే వెళ్లి వచ్చిందా? ఏదీ చెప్పలేదు. బాలయోగిగారు రాజీనామా చేశారు. ఆయన స్థానంలో ఎవ్వరిని పెట్టాము? అసలు కేబినెట్ సబ్‌కమిటీ వుందా, లేదా, చెప్పండి.

శ్రీ వంకా సత్యనారాయణ:- ఏజెన్సీ ఏరియాలో పేదవాళ్లకు రెండున్నర ఎకరాలు (మాగాణి విషయంలో) అదేవిధంగా అయిదెకరాల మెట్ట పొలం ఉంటే, దాన్ని వారికే వదిలి పెట్టాలనే విషయంపై మన హౌస్‌లోని అన్ని పార్టీలవారు ఏకగ్రీవంగా అంగీకరించారు. అయితే ఇది అమలుకావడానికి మీరు ఏర్పాటుచేసే యంత్రాంగం ఏమిటి? ఇది సాధ్యమేనా? ఈ చట్టం అమలు అవుతుందా? అవసరమైన మార్పులు చేయకుంటే అది సాధ్యమేనా?

ఇక రెండవ విషయం ఏమంటే, ప్రభుత్వ బంజరుభూములను భూస్వాములు ఆక్రమించుకొనివుంటే, వాటిని వెంటనే స్వాధీనం చేసుకొని గిరిజనులకు యివ్వాలని అన్నారు. అయితే నిజంగా, న్యాయసమ్మతంగా, గత 50 సంవత్సరాల నుంచి సాగుదారులుగా వుంటూ పట్టాలున్నవారు ఆ భూమి మాది అని క్లెయిమ్ చేస్తే, అక్కడ 145 సెక్షన్ (సి.ఆర్.పి.సి.) పెట్టడానికి సాధ్యమవుతుందా? ఇదేరకమైన సమస్యలు కేరళ మరియు బెంగాల్ రాష్ట్రాలలో ఉన్నాయి. అక్కడికి వెళ్లి స్టడీచేస్తే ఈ సమస్యకు పరిష్కారం దొరుకుతుంది. ఈ సమస్యకు సంబంధించి ఒక యూనిఫార్మిటీ రావాలంటే అక్కడ ఉన్న చట్టాలను పరిశీలించాలి. అవి ఏ విధంగా అమలు అవుతున్నాయో తెలుసుకోవాలి. దీన్ని మన రాష్ట్రంలో అమలుచేయాలంటే కొంత అనుభవం కావాలి. కాబట్టి ఒక హౌస్ కమిటీని వేయడం న్యాయసమ్మతం. మా కామ్రేడ్స్‌ను కన్‌విన్స్ చేయాలంటే, కేరళ, బెంగాల్ రాష్ట్రాల లోని చట్టములు అమలు తీరును పరిశీలించి చర్యలు తీసుకోవాలి.

శ్రీ డి. రాజగోపాల్(ఆచంట):- పశ్చిమగోదావరి జిల్లాలో గిరిజనులు, గిరిజనేతరుల మధ్య వున్న భూసమస్యలు పరిష్కరించాలంటే, అక్కడ ఉన్నటువంటి కలెక్టర్‌కు, జాయింట్ కలెక్టర్‌కు సాధ్యం కాదనే ఉద్దేశ్యంతో రెండు సంవత్సరాల క్రితం ఒక స్పెషల్ ఆఫీసర్‌ను నియమించాలని నిర్ణయించారు. స్పెషల్ ఆఫీసర్‌ను ఎపుడు వేస్తారు? ఇంకొక విషయం ఏమంటే రాష్ట్రంలో కొన్ని అపోహలున్నాయి. గిరిజనుల హక్కులను కాపాడడానికి యాక్టు 1/59 ను అమలు చేస్తారా? లేక యాక్టు 1/70ను అమలుచేస్తారా? ఈ విషయంలో మీ పాలసీ ఏమిటి?

శ్రీమతి ఎన్. లక్ష్మీపార్వతి:- దీనిలో సవరణలు తీసుకురావాలంటే కష్టమని మంత్రిగారు అంటున్నారు. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత మన నూతన రాజ్యాంగంలో గిరిజనులకు సంబంధించిన విషయాలను 5వ షెడ్యూల్‌లో చేర్చడం జరిగింది. ఈ విషయాలకు సంబంధించి సవరణలుచేయాలంటే రాష్ట్రపతిగారి, లేదా గవర్నరుగాని చేయాలని, మా చేతిలో

ఏమీ లేదని మంత్రిగారు అంటున్నారు. రాష్ట్రపతిగారిని ఈ విషయం గురించి ప్రభుత్వం కలిసిందా? లేదా చెప్పాలి. అదే విధంగా ఈ విషయాన్ని గవర్నర్‌గారి దృష్టికి తీసుకెళ్ళారా? ప్రభుత్వం నుంచి స్పష్టమైన సమాధానం రాలేదు. సంఘటనలు జరుగుతున్న సమయంలో ప్రభుత్వంవారు పోలీసులను పంపించి, గిరిజనులను జంతువులను తరిమినట్లు తరుము తున్నారు. ఇది చాలా సున్నితమైన సమస్య. గిరిజనులను, గిరిజనేతరులను, యిద్దరినీ కూర్చోబెట్టి, చర్చలు జరిపి సమస్యను పరిష్కరించాలి. జనార్ధన్‌రెడ్డిగారు చెప్పినట్లు ఒక సభాసంఘాన్ని వేస్తే బాగుంటుంది. సబ్‌కమిటీ సరిగా పనిచేయకపోతే దానిమీద నమ్మకం పోయే ప్రమాదం ఉంది. ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే సవరణలు తీసుకురావాలని కోరుతున్నాను.

శ్రీ పాటూరు రామయ్య:- గౌరవ మంత్రిగారు యిచ్చిన లెక్కలు చాలా చక్కగా ఉన్నాయి. కొంత ప్రోగ్రెస్ ఉంది. భూములను తీసుకోవడం, పంచడంలో కొంత ప్రోగ్రెస్ ఉంది. గిరిజనుల కోర్కెలు చాలా సమంజసంగా ఉన్నాయి. ఇపుడు మీరు చేస్తున్నటువంటి ప్రాసెస్‌ను వేగంచేస్తే సమస్య త్వరగా పరిష్కారం అవుతుంది. లేకపోతే జటిలమయ్యే ప్రమాదం ఉంది.

ఇంకొకమాట చెప్పదలచుకున్నాను. భూముల తగాదాల విషయంలో వాళ్ళు, వీళ్ళు ఎవరూ జోక్యం చేసుకోకూడదు. జాగ్రత్త సుమా, అని మంత్రిగారు అన్నారు. ఎన్నో తరాల నుంచి గిరిజనులు పేదరికాన్ని అనుభవిస్తున్నారు. వారికి అన్యాయం జరుగుతుంటే ఎలా చూస్తూ వుంటాం? ఇక్కడ గిరిజనులు, 'గిరిజనేతరులు' అని అనడం తప్పు. గిరిజనులు, 'గిరిజనేతర భూస్వాములు' అని అనాలి. ఆ విధంగా అంటేనే స్పష్టంగా ఉంటుంది. సులభంగా అర్థం అవుతుంది కూడా. పశ్చిమ గోదావరి జిల్లాలో మూడు మండలాల్లో ఎం.ఆర్.ఓ. ఆఫీసులకు తాళాలు వేసి, అధికారులను అడ్డుకుంటే మీరు ఏమి చేశారు? చెప్పండి. ఎవ్వరూ అక్కడికి పోరాదంటే ఎలా? అన్యాయం జరుగుతుంటే చూస్తూ ఉండాలా? అక్కడ దోపిడీ జరుగుతోంది. వాళ్ళకు ఒక రకమైన రక్షణ, వీళ్ళకు మరొర రకమైన రక్షణా? కాబట్టి మంత్రిగారు కాస్త ఓపిగ్గా, సౌమ్యంగా చెప్పవలసిన అవసరం ఉందని మనవిచేస్తున్నాను.

3.00 మ. శ్రీ ఎం.బి. చౌహాన్(దేవరకొండ):- అధ్యక్షా, మంత్రివర్యులు కేబినెట్ సబ్‌కమిటీ గురించి చెప్పారు. ఇప్పుడు పోలవరం, బుట్టాయిగూడెం, జీడుగుమిల్లి, ఈ మూడు మండలాల్లో దాదాపు 80 శాతం భూములు బీడు భూములుగా వున్నాయి. రెవిన్యూ అధికారులు, ఆర్.డి.వో. డి.యస్.పి. సి.ఐ. యస్.ఐ. అందరూ వుండగానే పొలాలను ధ్వంసంచేసి, పంట కోసుకుపోతూ ఉంటే, సమస్య పరిష్కారం చేయకపోతే ఎలా? వంకా సత్యనారాయణగారు తెల్పినట్లుగా మీరు ఈ విషయంలో ఏమి సొల్యూషన్‌కు వచ్చారు? రెండున్నర ఎకరాలు మాగాణి, ఐదున్నర ఎకరాల మెట్ట యిచ్చే

విషయంలో, అది ఆచరణలో అమలుజరిగేట్లు చూడడానికి హౌస్ కమిటీ వేస్తారా? రెవిన్యూ అధికారులు వుండగానే ఇదంతా జరుగుతూ ఉంది.

శ్రీ ఎస్. జయరాజు(నాగూర్):– అధ్యక్షా, గిరిజన, గిరిజనేతరుల సమస్యమీద సుదీర్ఘంగా చర్చ జరిగింది. తమద్వారా మంత్రిగారిని రెండు క్లారిఫికేషన్స్ అడగదలచు కున్నాను. 9 ఐ.టి.డి.ఎ.ల పరిధిలో, పశ్చిమ గోదావరి, ఖమ్మం జిల్లాలో మాత్రమే కాకుండా మా జిల్లాలో కూడా కొన్ని సమస్యలు షెడ్యూల్ ఏరియాలో ఉన్నాయి. షెడ్యూల్ ఏరియాను కాపాడడం కోసం స్పెషల్ డెప్యూటీ కలెక్టర్ల్ అనే ఆఫీసర్ల్ వున్నారు. వారు నామ మాత్రంగానే వున్నందున వారి అధికారాలను పటిష్ఠపరచవలసిన అవసరం ఉంది. సమస్యలు సమస్యలుగానే వున్నాయి. కొన్ని సంఘటనలు జరుగుతున్నాయి. ఉదాహరణకు నా కాన్స్టిట్యూయెన్సీ పరిధిలో 1992లో ఐదుగురు వ్యక్తులు భూతగాదాల కారణంగా మరణించడం జరిగింది. గత సంవత్సరం కూడా కొన్ని ఘర్షణలు జరిగాయి. గిరిజన, గిరిజనేతర సమస్యల పరిష్కారం విషయంలో స్పెషల్ డెప్యూటీ కలెక్టర్లకు ప్రత్యేకాధికారాలు యిస్తూ, చట్టబద్ధత కల్పిస్తూ, తగాదాలను ఎక్కడికక్కడ తీర్చవలసిన అవసరం ఉందని తమద్వారా కోరుతున్నాను. అట్లాగే తమద్వారా మరొక విషయం కూడా మనవిచేయదలచు కున్నాను. ప్రధానంగా ఈ శాసనసభలో పదిహేను మంది గిరిజన శాసనసభ్యులు వున్నారు. గిరిజన సమస్యలమీద వారికి మాట్లాడడానికి ఏమాత్రం అవకాశం లేని పరిస్థితిని కల్పించడం జరుగుతోంది. ఉదాహరణకు ఆల్ పార్టీ లీడర్స్‌ను తీసుకుపోతున్నారు. ఆ వివరాలను గిరిజన శాసనసభ్యులు తెలుసుకొనే వీలు కల్పించవలసిందిగా కోరుతున్నాను. అక్కడి స్థానిక సమస్యలు మాకు తెలిసినంతగా మిగిలిన వారికి తెలియవు. గిరిజన భూములకు సంబంధించి అంతకుముందు ఎన్నడూ లేని విధంగా 24,133 కేసులు దాఖలు చేశారు. 10,464 కేసులు ఖమ్మం జిల్లాలో దాఖలు అయినాయి. అందులో 562 కేసులు అపరిష్కృతంగా ఉన్నాయి. యస్.సి.డి. కోర్టులో గిరిజనులకు అనుకూలంగా తీర్పు వచ్చిన సందర్భాలలో ప్రభుత్వం ఉన్నత న్యాయస్థానాలకు వెడుతోంది. గిరిజనులకు వ్యతిరేకంగా తీర్పు వచ్చినప్పుడు ప్రభుత్వం ఉన్నత న్యాయస్థానాలకు పోవడంలేదు. ఈ రంకగా అప్పీలు దాఖలు చేయకుండా, వారికి న్యాయం చేయకుండా కోర్టుల్లో వారికి అన్యాయం జరుగుతూ ఉంటే ప్రభుత్వం యొక్క స్టాండింగ్ కౌన్సిల్స్ ఈ విధంగా చేస్తున్న విషయాన్ని ముఖ్యమంత్రిగారు జిల్లా కలెక్టర్ల కాన్ఫరెన్సులో చెప్పారు. గిరిజనులకు, గిరిజనేతరులకు మధ్య సామరస్యం కొనసాగడానికి ప్రభుత్వం ఏ విధంగా అవకాశం కల్పిస్తుంది? వారికి, వీరికి మధ్య వైషమ్యాలు పెరగడానికి ప్రభుత్వమే కారణం. వైషమ్యాలు తగ్గించడానికి, న్యాయం చేకూర్చడానికి కృషి చేయవలసిందిగా కోరుతున్నాను. వారి భూములను సర్వే చేయించండి. గిరిజనేతరులు, పెద్ద భూస్వాములు వున్నచోట వారిని ఆల్టర్నేటివ్ చూపించండి. 1970 తరువాత వున్న వారికి ఒక్క పైసా యివ్వవద్దు. మీ దగ్గర లెక్కలు చక్కగా పెట్టుకోకుండా, అదీ యిదీ చేస్తామని అనడం సమంజసం కాదు. ముఖ్యమంత్రిగారు సబ్‌కమిటీ వేశారు. కమిటీ వేసిన తరువాత ఈ రోజు వరకు అక్కడకు వెళ్ళి చూడలేదు. గిరిజనులకు ఎలా సేవ్ చేస్తారు?

శ్రీ టి. దేవేందర్‌గౌడ్:- అధ్యక్షా, గౌరవసభ్యులు కొన్ని క్లారిఫికేషన్స్ అడిగారు. జనార్ధన్‌రెడ్డిగారు మాట్లాడుతూ క్యాబినెట్ సబ్ కమిటీ వేసిన తరువాత ఎన్నిసార్లు వెళ్లారు అని అడిగారు. సబ్‌కమిటీ వేసిన తరువాతనే గ్రీవెన్స్ ఫ్రేమ్ చేసి డెవలప్‌మెంట్ అంతా ఎప్పటికప్పుడు రెగ్యులర్‌గా మానిటర్ చేసుకుంటూ, ప్రోగ్రెస్ అంతా ఫాలో అవుతూ వచ్చాము. కేబినెట్ సబ్ కమిటీతో అక్కడకు ఒకసారి పోదామని కూడా అనుకున్నాము. మా అధికారులు ఒక ఎడ్వయిజ్ యిచ్చారు. గ్రీవెన్స్ వెరిఫికేషన్, అన్నీ జరుగుతూ ఉన్నాయి. కేబినెట్ సబ్‌కమిటీ వెళ్లినా అక్కడున్న టెన్షన్ వాతావరణంలో, వారు, వీరు రావడంతో యింతకంటే ఫర్దర్‌గా ఏమీ చెప్పే పరిస్థితులు వుండవు. మేము లోకల్‌గా సమస్య తీర్చిన తరువాత ఎప్పుడైనా రావచ్చు అనే మాట చెప్పడం జరిగింది. అందువల్ల ఆగేము తప్ప మరొకటి కాదు. ఇంతకంటే మంచి సజెషన్స్ వుంటే యివ్వండి. మేము గ్రీవెన్స్ ఫ్రేమ్ చేశాము. ఈ సమస్యను పరిష్కరించడం కోసం యింతకంటే బెస్ట్ సజెషన్ ఏదీ యిచ్చినా తీసుకోవడానికి సిద్ధంగా ఉన్నాము. కేబినెట్ సబ్ కమిటీ నుండి బాలయోగిగారి పేరు తీసివేయలేదని అన్నారు. కేబినెట్ సబ్ కమిటీలో ఎవరెవరు వున్నారనేది యిచ్చాము. నేను తమద్వారా జనార్ధన్‌రెడ్డిగారికి ఒక విషయం తెలియజేస్తున్నాను. ఆల్ పార్టీ లీడర్స్‌తో ఒక కమిటీగా అక్కడకు పోదాము. అసెంబ్లీ సెషన్స్ తరువాత పోదాము. ఫీల్డ్‌లో ఏమి జరుగు తోందనేది నా దగ్గర సెంట్ పర్సెంట్ సమాచారం ఉంది. నేను వెస్ట్ గోదావరి జిల్లాకు వెళ్లి చూసి వచ్చి ఏ సమాచారం చెప్పగలనో, అదే సమాచారం అసెంబ్లీలో వుండి యిప్పుడు కూడా చెప్పగలను. నేను కలెక్టర్స్ కాన్ఫరెన్సులో వుండగా చిన్న యిన్సిడెంట్ జరుగుతే, చాలా గొడవగా ఉంది. ఫైర్ ఓపెన్ చేసేవరకు పరిస్థితి వచ్చింది', అని అధికారులు చెబితే, ఏ విధంగా అయినాసరే పాసిఫై చేయండి అని, రెవిన్యూ అధికారుల ముందు పెట్టండని చెప్పడం జరిగింది. గొడవ లేకుండా చూడండి అని మెసేజ్ వెంటనే అక్కడకు పంపడం జరిగింది. ప్రతి డెవలప్‌మెంట్ మా నాలెడ్జ్‌లో ఉంది. అక్కడి వారిలో కాన్ఫిడెన్స్ క్రియేట్ చేయడంకోసం అక్కడకు వెళ్లడానికి అభ్యంతరం లేదు. అన్ని పార్టీల వారితో కలిసి అక్కడకు వెడదామని శ్రేయం సమక్షంలో కూడా చెప్పడం జరిగింది. ఆ విధంగా అందరం వెడదాము. సమస్య పరిష్కరింపబడాలనేది మనందరి ఉద్దేశం. ఇందులో రాజకీయంగా బేధాభిప్రాయాలేమీ లేవు. వాటిని పరిష్కరించడానికి ప్రయత్నం చేద్దామని మనవి చేస్తున్నాను. అదేవిధంగా ముఖ్యంగా వన్ ఆఫ్ సెవెన్ ఏ విధంగా పరిష్కారం చేస్తారని
3.10 మ. అడిగేరు. ఇంతకు ముందే చెప్పాను. హౌస్ కమిటీ వేయమని అడిగేరు. హౌసు కమిటీ వేయడానికి మాకు ఎలాంటి అభ్యంతరం లేదు. హౌస్ కమిటీ వేయమన్నా కూడా మేము రిక్వెస్టు చేస్తున్నాను.

అదే విధంగా రెండున్నర ఎకరాలు, ఐదున్నర ఎకరాలు ఎస్.సి, లకు బి.సి.లకు డిస్ట్రిబ్యూట్ చేసే విషయంలో వీకర్ సెక్షన్సు ఇంటరెస్టు దెబ్బ తినకుండా ఎడ్వకేట్ జనరల్‌తో మాట్లాడి ట్రైబల్సు రైట్సు ప్రొటెక్టు చేస్తూ, ఎ.జి.గారి అభిప్రాయం కూడా

తీసుకుని ఎగ్జిక్యూట్ చేయడానికి అభ్యంతరం లేదు. ఈ సమస్య ప్రాధాన్యతను గుర్తించి అన్ని రాజకీయ పార్టీలు సహకరించి ఈ సమస్యను పరిష్కరించుదామని తెలియజేస్తున్నాను.

ఛైయిర్‌పర్సన్:- సభ్యులకు ఒక సూచన. ఈ హౌస్ కమిటీకి సంబంధించి నిర్ణయం కోసం ఈ అంశాన్ని గౌరవ స్పీకరుగారికి వదలివేద్దాము. The House is adjourned to meet again at 9.00 a.m. tomorrow.

(Then the House adjourned at 3.12 p.m. to meet again at 9.00 a.m. tomorrow, i.e., 25-7-1998.)

పేజి·నెం·

9· ముఖ్యమంత్రిగారి స్టేట్‌మెంటు: ·· 478
ఫ్లోర్ ఏరియా దామాషా హేతుబద్ధీకరణ,
భవన నిర్మాణ క్రమబద్ధీకరణ
పథకం గురించి·

10· అనధికార తీర్మానము: ·· 502

1· భూగరిష్ట పరిమితి చట్టాన్ని సుప్రీం కోర్టు
తీర్పుననుసరించి సవరించి అమలు చేయాలని·

2· అసంఘటిత రంగంలోని పనివారల ప్రయోజనాల
పరిరక్షణకు శాసనాన్ని ప్రవేశ పెట్టాలని·
(ప్రతిపాదించబడినవి)

11· 304వ నియమము క్రింద ప్రస్తావించబడిన
అంశము: ·· 503

అనుసూచిత ప్రదేశాలలోని గిరిజనుల మరియు
గిరిజనేతరుల సమస్యల గురించి·

"Published under Rule 310 of the Rules of Procedure and Conduct of Business In the Andhra Pradesh Legislative Assembly and printed at the Assembly Press, Public Gardens, Hyderabad."

J. 212